జనరల్ స్టడీస్ ప్రాక్టీస్ టెస్ట్స్
తెలుగు మీడియం
EENADU Epratibha
SCAN HERE
www.epratibha.net | 800 800 1640

# ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAILY
కరీంనగర్ 12-3-2025 బుధవారం సిటీ సంపుటి 51. సంచిక 211
రూ. 6-50. పేజీలు 12 www.eenadu.net
Karimnagar, Visakhapatnam, Hyderabad, Vijayawada, Tirupati, Ananthapuramu, Rajamahendravaram, Suryapet, Guntur, Nellore, Srikakulam, Kurnool, Tadepalligudem, Warangal, Kadapa, Nizamabad, Khammam, Ongole, Mahaboobnagar, Chennai, Bengaluru

55 మసాలాలు ఒక్క ప్రియ
కీమా మటన్ మసాలా
Follow on | www.priyafoods.com | Order on Whatsapp 9949000722



అభివృద్ధి, సంక్షేమం అస్త్రాలుగా

## సర్కారు..

ప్రభుత్వ వైఫల్యాలపై నిలదీస్తామంటున్న

## విపక్షాలు

- నేటి నుంచి వాడీవేడిగా అసెంబ్లీ సమావేశాలు

ఈనాడు, హైదరాబాద్: తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. చేపట్టిన అభివృద్ధి పనులు, వివిధ సంక్షేమ పథకాలే అస్త్రాలుగా అధికార పక్షం సన్నద్ధమవుతోండగా.. గత 14 నెలల కాంగ్రెస్ ప్రభుత్వ పాలనా వైఫల్యాలపై నిలదీస్తామంటూ ప్రతిపక్ష భారాస, భాజపా సమాయత్తమవుతున్నాయి. మొత్తంమీద బడ్జెట్ సమావేశాలు వాడీవేడిగా జరిగే అవకాశాలున్నాయి. మొదటి రోజున గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ శాసనసభ, మండలి సంయుక్త సమావేశాలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. ఆ వెంటనే సభ వాయిదా పడనుంది. ...మిగతా 2లో

# పాక్‌లో రైలు హైజాక్



బలోచిస్థాన్ మిలిటెంట్లు (ప్రతీకాత్మక చిత్రం)

## కాల్పుల్లో 30 మంది భద్రతా సిబ్బంది మృతి?

- బలోచ్ మిలిటెంట్ల చెరలో 182 మంది!
- 80 మందిని కాపాడిన ప్రభుత్వ దళాలు
- 13 మంది తీవ్రవాదుల హతం



ప్రతీకాత్మక చిత్రం

కరాచీ: పాకిస్థాన్‌లో వేర్పాటువాద బలోచ్ మిలిటెంట్లు మంగళవారం చెలరేగిపోయారు. ప్రయాణికుల రైలుపై దాడికి దిగి, హైజాక్ చేశారు. ఆరుగురు భద్రతా సిబ్బందిని చంపేశారు. అయితే, ఈ సంఖ్య 30 దాకా ఉండొచ్చని అనధికార సమాచారం. మిలిటెంట్లు 182 మందిని బందీలుగా పట్టుకున్నారు. వీరిలో ఎక్కువమంది భద్రతా సిబ్బందే ఉన్నారు. దాడి సమయంలో జాఫర్ ఎక్స్‌ప్రెస్‌లో దాదాపు 500 మంది వరకు ప్రయాణికులున్నారు. కాగా, పాకిస్థాన్ భద్రతా బలగాలు అక్కడికి చేరుకుని, 13 మంది మిలిటెంట్లను మట్టుబెట్టాయి. 80 మంది ప్రయాణికుల్ని సురక్షితంగా కాపాడాయి. రక్షణ చర్యలు కొనసాగుతున్నాయి. సమస్యాత్మక బలోచిస్థాన్ ప్రావిన్సులోని పర్వత ప్రాంతమైన క్వెట్టా నుంచి ఖైబర్ పఖ్తుంఖ్వా ప్రావిన్సులోని పెషావర్‌కు రైలు వెళ్తుండగా మిలిటెంట్లు దాడికి తెగబడ్డారు. ఈ రైలు మార్గంలో 17 సొరంగాలు ఉండగా.. 8వ సొరంగం వద్ద మిలిటెంట్లు ట్రాక్‌ను పేల్చి జాఫర్ ఎక్స్‌ప్రెస్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్నారు. ఆ తర్వాత రైలును చుట్టుముట్టి భారీ స్థాయిలో కాల్పులు జరిపారు. ఈ కాల్పుల్లో రైలు డ్రైవరు సహా పలువురు ప్రయాణికులు గాయపడినట్లు తెలుస్తోంది.

### అందర్నీ చంపేస్తాం..

ఈ దాడి తమ పనే అని వేర్పాటువాద మిలిటెంట్ గ్రూపు ...మిగతా 2లో





మిలిటెంట్లు హైజాక్ చేసిన రైలులోని ప్రయాణికుల కోసం క్వెట్టా రైల్వేస్టేషన్‌లో ఆరాతీస్తున్న వారి బంధువులు

# రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

**15 నుంచి ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తుల స్వీకరణ**

- జూన్ 2న లబ్ధిదారులకు మంజూరు పత్రాల పంపిణీ
- ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడి



ఈనాడు, హైదరాబాద్: రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా రాష్ట్రంలో ఐదు లక్షల మంది ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగులకు రూ.6 వేల కోట్లు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టివిక్రమార్క వెల్లడించారు. మంగళవారం హైదరాబాద్ కోఠిలోని చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ‘‘యువత అభ్యున్నతి గురించి గత భారాస ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్లను పూర్తిగా నిర్లక్ష్యం చేయడం వల్ల నిరుద్యోగ యువతీ, యువకులు స్వయంఉపాధి పథకాలు అందక ఇబ్బందులు పడ్డారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా రాజీవ్ యువ వికాసం పథకం ద్వారా ...మిగతా 11లో

### బ్రిటిష్ రెసిడెన్సీ ఆకృతిలో వర్సిటీ భవనాలు

- 13 అంతస్తుల్లో తరగతి గదుల సముదాయం
- జీ ప్లస్ 10 అంతస్తుల్లో హాస్టల్ భవనం
- 8.74 లక్షల చదరపు అడుగుల్లో భవనాల నిర్మాణం
- రూ.540 కోట్లతో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం సమగ్రాభివృద్ధికి నిర్ణయం 11లో

# ప్రాణాలు తీస్తున్న లిఫ్ట్

- రాష్ట్రంలో ఊసే లేని ఎలివేటర్ల పర్యవేక్షణ వ్యవస్థ
- కాగితాలకే పరిమితమైన తెలంగాణ లిఫ్ట్ యాక్ట్ 2015 బిల్లు
- లిఫ్టలలో నాణ్యత లోపాలు.. నిర్వహణ లేమితో ఇక్కట్లు



ఇటీవల హైదరాబాద్‌లో లిఫ్ట్‌కు.. అపార్ట్‌మెంట్ గోడకు మధ్య చిక్కుకున్న బాలుడు

ఈనాడు, హైదరాబాద్: నాంపల్లిలో ఇటీవల లిఫ్ట్‌కు, అపార్ట్‌మెంట్ గోడకు మధ్య చిక్కుకుని ఆరేళ్ల బాలుడి దుర్మరణం.. తాజాగా సిరిసిల్లలో కమాండెంట్ గంగారాం లిఫ్ట్ ప్రమాదంలో మృతి.. ఇలా తరచూ జరుగుతున్న విషాదాలు ఎలివేటర్ల నిర్వహణ లోపాలకు అద్దం పడుతున్నాయి. అపార్ట్‌మెంట్ల సంస్కృతి పెరుగుతున్న నేపథ్యంలో లిఫ్టల ఏర్పాటు అవశ్యంగా మారినా.. నాణ్యత లేమి, నిర్వహణలోపాలు ఇలాంటి ప్రమాదాలకు ఆస్కారమిస్తున్నాయి. ఎలివేటర్ల ఏర్పాటుకు సంబంధించిన చట్టాలేవీ రాష్ట్రంలో లేకపోవడం పెద్దలోపంగా పరిణమించింది. ...మిగతా 2లో

### కమాండెంట్‌ను బలితీసుకున్న లిఫ్ట్

- పైకి రాకున్నా.. తెరుచుకున్న గ్రిల్స్
- పట్టుతప్పి క్యాబిన్‌పై పడి మరణించిన గంగారాం 8లో



### పాత సెల్‌ఫోన్లతో సైబర్ నేరాలు!

- ఆదిలాబాద్ జిల్లాలో ఐదుగురి అరెస్టు
- 2,125 మొబైళ్లు, 107 సిమ్‌కార్డుల స్వాధీనం 3లో

బిల్లు మంజూరుకు రూ.50 వేలు..

### జిరాక్సు కాగితానికి రూ.1,500

- లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డీఈ, సీనియర్ అసిస్టెంట్
- ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఘటనలు 12లో

అప్పుల పేరు చెప్పి తప్పించుకోవడం రేవంత్, రాహుల్‌ల అసమర్థతకు నిదర్శనం: కిషన్‌రెడ్డి ధ్వజం 11లో

# కాంగ్రెస్ సర్కారు అన్ని రంగాల్లోనూ విఫలం

- మనం ఇవ్వని హామీలూ అమలుచేశాం
- ఈ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాల పైనా చేతులెత్తేసింది
- సభలో ప్రజాసమస్యలపై నిలదీయాలి
- బీసీ, ఎస్సీ రిజర్వేషన్ల బిల్లులకు మద్దతు
- భారాస శాసనసభాపక్ష సమావేశంలో కేసీఆర్ దిశానిర్దేశం



ఈనాడు, హైదరాబాద్: గత 14 నెలల పాలనలో రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని రంగాల్లోనూ విఫలమైందని భారాస అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ధ్వజమెత్తారు. ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇవ్వని హామీలను కూడా భారాస ప్రభుత్వ హయాంలో అమలు చేశామని.. కాంగ్రెస్ సర్కారు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలనే అమలు చేయలేక చేతులెత్తేసిందని విమర్శించారు. బుధవారం నుంచి అసెంబ్లీ, మండలి సమావేశాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో.. మంగళవారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేసీఆర్ అధ్యక్షతన భారాస శాసనసభాపక్ష సమావేశం జరిగింది. సుమారు 3 గంటల పాటు జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. ...మిగతా 2లో

### ఇల్లు చల్లగా...



వేసవి మొదలైంది... వేడీ పెరిగింది. బయటెలా ఉన్నా... ఇంటికొచ్చేసరికి హాయిగా ఉండాలి కదా... దీనికోసం కొద్దిపాటి ఏర్పాట్లు చేసుకోండి.. మీ ఇంటిని చల్లగా మార్చుకోండి.

### క్యాన్సర్ కణం పని ఖాళీ!



క్యాన్సర్ కణాల పనిపట్టేదిశగా మరో ముందడుగు పడింది. విశృంఖల కణాల ఉపరితల గ్రాహకాల్లో చేసే మార్పులతో అల్ట్రాసౌండ్ చికిత్స మరింత మెరుగవుతుందని శాస్త్రవేత్తలు గుర్తించారు.

- ప్రత్యేక కథనాలు 3, 8 పేజీల్లో

# టాప్-100లో 96 మంది పురుషులే

- తొలి పది మందిలో అందరూ వారే..
- వెంకట హరవర్ధన్‌రెడ్డికి మొదటి ర్యాంకు
- గ్రూప్-2 ఫలితాల విడుదల



వెంకట హరవర్ధన్‌రెడ్డి

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి నిర్వహించిన రాతపరీక్షల్లో అభ్యర్థులు పొందిన మార్కుల ఆధారంగా జనరల్ ర్యాంకు జాబితా(జీఆర్ఎల్)ను టీజీపీఎస్సీ మంగళవారం విడుదల చేసింది. మొత్తం 600 మార్కులకు నాలుగు పేపర్లుగా నిర్వహించిన పరీక్షల్లో మల్టీ జోన్-1కు చెందిన నారు వెంకట హరవర్ధన్‌రెడ్డి 447.088 మార్కులతో టాపర్‌గా నిలిచారు. ...మిగతా 8లో

గ్రూప్-2 ర్యాంకర్ల విజయ గాథలు 8లో

# కష్టాలకు కంకర పరిచారు

- 2022-24లో మంజూరైన రహదారుల పనుల్లో సింహభాగం అసంపూర్తిగానే
- కంకరు పరచి వదిలేసిన గుత్తేదారులు
- దుమ్ము, ధూళితో వాహనదారులకు ఇబ్బందులు

ఈనాడు, మహబూబాబాద్, ఆసిఫాబాద్, ఈటీవీ, ఖమ్మం: గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లోని రహదారులను తారురోడ్లుగా మార్చేందుకు చేపట్టిన పనులు ముందుకు సాగడం లేదు. ములుగు జిల్లా ఏటూరునాగారం, ఆదిలాబాద్ జిల్లా ఉట్నూరు, కొత్తగూడెం జిల్లా భద్రాచలం ఐటీడీఏ ఇంజినీరింగ్ విభాగం సమక్షంలో చేపట్టిన పనుల్లో నిర్లిప్తత నెలకొంది. గత ప్రభుత్వ హయాంలో 2022-23, 2023-24 కాలంలో భారీగా పనులు మంజూరు చేస్తూ రూ.కోట్ల నిధులు కేటాయించారు. 2023లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు శంకుస్థాపనలు చేశారు. వెంటనే పనులు మొదలవ్వగా.. గుత్తేదారులు కంకర పోసి తారు వేయకుండా వదిలేశారు. ఇంకొన్ని చోట్ల అడ్డుగా ఉన్నాయని చెట్లను తొలగించి పాత రోడ్లను చదును చేశారు. మరికొన్ని ప్రాంతాల్లో అటవీశాఖ అనుమతులు లేవంటూ పక్కన పెట్టారు.

### ఇదీ పరిస్థితి..

ఏటూరునాగారం ఐటీడీఏ ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్‌లో 2022-23లో 186, 2023-24లో 291 రోడ్డు పనులను గత ప్రభుత్వం మంజూరు చేసింది. ...మిగతా 12లో



ఆర్అండ్‌బీ ప్రారంభించిన లింగాపూర్-తిర్యాణి రహదారి గత రెండేళ్లుగా కంకరతోనే ఉంది. ఆసిఫాబాద్-తిర్యాణి 30 కిలోమీటర్ల తారురోడ్డు పనులు 2016లో ప్రారంభించారు. ఇందులో 10 కిలోమీటర్ల పనులు కంకరకే పరిమితమయ్యాయి. ఆదిలాబాద్-మంచిర్యాల జిల్లాలను అనుసంధానించేలా జైనూర్, సిర్పూర్(యు), తిర్యాణి, తాండూర్ మండలాల వరకు తారురోడ్డు ఉంది. ఈ మార్గంలో కొత్త రహదారి కోసం డీఎంఎఫ్‌టీ నిధులు 2022-23లో రూ.5 కోట్లు ఖర్చు చేశారు. ప్రస్తుతం పలుచోట్ల రోడ్డు నామరూపాల్లేకుండా పోయింది. 10 కిలోమీటర్ల మేర కంకర ఉంది. వాంకిడి మండలంలోని గోండ్‌కోసార 2 కిలోమీటర్లు, బంబారా నుంచి రాజీవ్‌నగర్ 2 కిలోమీటర్ల రహదారి పనులకు కంకర వేసి ఆర్నెల్లు దాటింది.

ఫిరాయింపు ఎమ్మెల్యేల అంశంపై స్పీకర్ కార్యాలయానికి సుప్రీంకోర్టు నోటీసులు 3లో

## ఇదీ సంగతి!





# సొరంగంలో ఇక రోబోల సేవలు

- కమ్యూనికేషన్ వ్యవస్థను సిద్ధం చేస్తున్న సంస్థ ప్రతినిధులు
- గుర్‌ప్రీత్‌సింగ్ మృతదేహం లభించినచోట మళ్లీ తవ్వకాలు



మాస్టర్ రోబో

ఈనాడు, మహబూబ్‌నగర్, అచ్చంపేట, గ్రామీణం, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచన మేరకు ఎస్ఎల్‌బీసీ సొరంగంలో రోబోలను వినియోగించేందుకు అంతా సిద్ధం చేస్తున్నారు. హైదరాబాద్‌కు చెందిన అన్వి రోబోటిక్ సంస్థకు చెందిన ప్రతినిధులు సహాయక చర్యల్లో రోబోల వినియోగంపై ఇప్పటికే అధ్యయనం చేశారు. ఈ మేరకు మంగళవారం రోబోలకు సంబంధించిన ఇన్‌స్టలేషన్ సామగ్రితో టన్నెల్ వద్దకు చేరుకున్నారు. మాస్టర్ రోబో, కంప్యూటర్లు, ఇతర సాంకేతిక సామగ్రిని క్యాంపు కార్యాలయంలో సిద్ధంగా ఉంచారు. సంస్థ ప్రతినిధులు విజయ్, అక్షయ్... లోకో ట్రైన్‌లో సొరంగంలోకి వెళ్లారు. కమ్యూనికేషన్ వ్యవస్థకు సంబంధించిన పరికరాలను అక్కడ బిగించారు. బుధవారం ఉదయానికి మూడు ప్రత్యేక రోబోలు టన్నెల్‌కు చేరుకోనున్నాయి. బురద తొలగించడం, మట్టిని తవ్వడం, ఇనుప సామగ్రిని కత్తిరించడం, రాళ్లను పగలగొట్టడం వంటి పనుల్లో ఇవి సాయపడతాయని సంస్థ ప్రతినిధులు తెలిపారు. మట్టి, మెటీరియల్, రాళ్లను ప్రత్యేక పైపుల ద్వారా ...మిగతా 3లో

## చందాలు వేస్తేనే గొంతు తడిసేది

ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలం ఆకుర్ల గ్రామంలో సుమారు 1,100పైగా జనాభా ఉంది. స్థానికంగా భూగర్భ జలాలు అడుగంటిపోయాయి. గత 15 రోజులుగా బోర్లేవీ పనిచేయడంలేదు. దీంతో ఒక్కో వీధి వారు ఒక్కోసారి తలా కొన్ని డబ్బులను చందా వేసుకొని డీజిల్ కొంటున్నారు. గ్రామ పంచాయతీ ట్రాక్టరులో డీజిల్ పోయించి పక్కనే ఉన్న సావాపూర్ గ్రామంలోని పంట పొలాల నుంచి నీటిని తెచ్చుకుంటున్నారు. ‘ఇలా రోజుకు ఐదు ట్యాంకర్లను తీసుకురావాల్సి వస్తోందని. మిషన్ భగీరథ పథకం ఉన్నమాటే గానీ ఊరికి సరిపడా నీళ్లు రాకపోవడంతో ఊరు దాటాల్సిన పరిస్థితి ఏర్పడిందని’ స్థానికులు వాపోతున్నారు.

– ఈనాడు, ఆదిలాబాద్
– న్యూస్‌టుడే, జైనథ్





పొలాల్లో నీటిని ట్యాంకరులో నింపుతున్న గ్రామస్థులు



అదే నీటిని పట్టుకోవడానికి బారులుదీరిన గ్రామస్థులు

(c) eenadu

# ఎండలు మండేవేళ ఇల్లు చల్లగా!



## చిన్న చిట్కాలు పాటిస్తే ఆరోగ్యం.. ఆనందం

మార్చి ప్రారంభంలోనే ఎండల తీవ్రత కనిపిస్తోంది. బయటే కాదు... ఇంట్లోనూ వేడి, ఉక్కపోతతో ఉండలేని పరిస్థితి. ఇప్పుడు ఇంటిని చల్లగా ఉంచడం చాలా ముఖ్యం. ఇలా చేయడం ఆరోగ్యానికి, పర్యావరణానికి కూడా మేలు చేస్తుంది. ఏసీ, కూలర్లు లేకుండానే ఉష్ణోగ్రతను కట్టిపడేయాలంటే ఇలా చేసి చూడండి...

### వేడిని అడ్డుకునే పైకప్పు...

● వేసవిలో వేడి ఇంట్లోకి రాకుండా చేయడంలో ఇంటి పైకప్పును చల్లగా ఉంచడం కీలకం. దీనికోసం కూల్ రూఫ్ టైల్స్, మెంబ్రేన్ కవర్ లేదా పెయింట్‌ను వినియోగించాలి. ఇవి పైకప్పుపై పడే సూర్యకిరణాలను వెనక్కి పంపుతాయి.

● పట్టణ ప్రాంతాల్లో ఉష్ణోగ్రత తీవ్రత ఎక్కువగా ఉంటుంది. అన్ని ఇళ్లపై కూల్ రూఫ్ ఏర్పాటు చేసుకుంటే వేడి ఒకే చోట నిల్వ ఉండకుండా వాతావరణంలోకి వెనక్కి వెళుతుంది. ఫలితంగా 5 నుంచి 6 డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గుతుంది.

● టైల్స్ ఒకసారి ఏర్పాటు చేసుకుంటే దాదాపు 15 నుంచి 20 ఏళ్లపాటు మన్నిక ఉంటుంది. మెంబ్రేన్ కవర్ 3 నుంచి 5 ఏళ్లు వినియోగించొచ్చు. వేసవి ముగిసిన తర్వాత దీన్ని తీసేసి తిరిగి మరుసటి ఏడాది ఉపయోగించుకునే అవకాశముంటుంది. పెయింట్(సర్టిఫైడ్) ఒకసారి వేస్తే 3 ఏళ్లపాటు వాడుక ఉంటుంది.

- ఈనాడు, అమరావతి

### ఐస్‌క్యూబ్స్.. ఎల్ఈడీ బల్బులు...

● టేబుల్ ఫ్యాన్ ముందు ఒక గిన్నెలో ఐస్ క్యూబ్స్ ఉంచితే....గాలి ఐస్‌ను తాకి చల్లని అనుభూతినిస్తుంది.

● మంచం మీద కూడా కాటన్ షీట్లు వాడడం మంచిది. ఇవి వేడిని నియంత్రిస్తాయి.

● ఇన్కాండెసెంట్, హాలోజెన్ లైట్లు 90 శాతం వేడిని విడుదల చేస్తాయి. వీటి బదులు ఎల్ఈడీ బల్బులను వాడుకోవాలి.

● ఇంట్లో ఓవెన్ వంటి వేడి ఉత్పత్తి చేసే పరికరాల వాడకాన్ని తగ్గించాలి. డ్రైయర్ వాడకుండా, బట్టలను ఎండలో ఆరవేయాలి.

### మొక్కల పెంపకం...

☛ ఇంటి పైకప్పుపై చిన్న చిన్న మొక్కల పెంపకం (గ్రీన్ రూఫ్) వల్ల వేడి లోపలికి ప్రవేశించకుండా అడ్డుకోవచ్చు. కూరగాయల సాగును చేపట్టొచ్చు.

☛ మొక్కల పెంపకం ఆహ్లాదంతో పాటు వేడి నుంచి ఉపశమనాన్ని కలిగిస్తుంది.

☛ ఇక్కడో జాగ్రత్త...నీరు పైకప్పులోకి ఇంకకుండా మట్టి అడుగుభాగంలో పాలిథిన్ కవర్‌ను వినియోగించాలి.

### తేలికపాటి రంగులు..

తెలుపు లేదా తేలికపాటి రంగులు ఉష్ణోగ్రతను తక్కువగా పీల్చుకుంటాయి. వీటిని గోడలకు వేయడం ద్వారా ఇంట్లోకి వేడి రాకుండా నియంత్రించొచ్చు.

### బ్లైండ్స్.. కర్టెన్స్...

☛ ఉత్తర, పశ్చిమ ముఖంగా ఉన్న కిటికీలపై బ్లైండ్స్ లేదా బ్లాక్-అవుట్ కర్టెన్స్ వినియోగించాలి. ఇవి వేసవి తాపాన్ని లోపలకు రాకుండా ఉపయోగపడతాయి.

☛ పెద్ద మొక్కలతో కిటికీలు, గోడలను కవర్ చేయడం ద్వారా కూడా మంచి ఫలితాలు ఉంటాయి.

### గ్లేజ్డ్ గ్లాసు..

☛ కిటికీలకు డబుల్ లేదా ట్రిబుల్ గ్లేజ్డ్ గ్లాసును వినియోగించాలి. ఈ తరహా కిటికీల్లో గ్లాసుల మధ్య పొరల్లో గాలిని లేదా గ్యాస్ లేయర్‌ను నింపుతారు.

☛ గదుల్లో ఎదురెదురుగా పెద్ద కిటికీలను ఏర్పాటు చేస్తే గాలి స్వేచ్ఛగా ప్రసరిస్తుంది. ఇది వేడి ఒకచోట నిల్వ ఉండకుండా చేస్తుంది.

☛ తలుపులు, కిటికీల చుట్టూ గ్యాప్‌లు ఉంటే వాటిని సీలింగ్ స్ట్రిప్స్ ఉపయోగించి మూసివేయాలి.

### కూల్‌రూఫ్‌తో సత్ఫలితాలు..



తెలంగాణతో పోలిస్తే ఆంధ్రప్రదేశ్‌లో ఉష్ణ తీవ్రత ఎక్కువ. ఇటీవల రెండు రాష్ట్రాల్లో చేపట్టిన పరిశీలనల్లో కూల్ రూఫ్ విధానాల అమలు కారణంగా తెలంగాణలో ఉష్ణోగ్రత తగ్గుదల 4 డిగ్రీలుగా ఉంటే ఆంధ్రప్రదేశ్‌లో 6 నుంచి 8 డిగ్రీల వరకు ఉన్నట్లు గుర్తించాం. కూల్ రూఫ్‌పై సోలార్ ప్యానెళ్లు ఏర్పాటు చేయడం వల్ల విద్యుదుత్పత్తి కూడా పెరుగుతుంది. పట్టణ ప్రాంతాల్లో కూల్ రూఫ్‌ను ప్రోత్సహిస్తే హీట్ ఐలాండ్ ప్రభావాన్ని కూడా తగ్గించొచ్చు. ఇది ఆరోగ్యాన్ని మెరుగుపరచడంతో పాటు ఏసీల అవసరాన్ని తగ్గిస్తుంది. ఫలితంగా ఖర్చులు తగ్గుతాయి.

– పవన్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్, అడ్మినిస్ట్రేటివ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా, హైదరాబాద్






# స్పీకర్ కార్యాలయానికి సుప్రీంకోర్టు నోటీసులు

## ఫిరాయింపు ఎమ్మెల్యేలపై 25లోగా కౌంటర్ల దాఖలుకు ఆదేశం

ఈనాడు, హైదరాబాద్: భారాస నుంచి కాంగ్రెస్‌లోకి ఫిరాయించిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ భారాస నేతలు దాఖలు చేసిన పిటిషన్లపై స్పీకర్ కార్యాలయానికి సుప్రీంకోర్టు నోటీసులు అందాయి. సదరు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోకపోవడంపై ఈ నెల 25లోగా కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. భారాస నుంచి గెలుపొందిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ పిటిషన్ దాఖలు చేయగా, ఎమ్మెల్యేలు పాడి కౌశిక్‌రెడ్డి, వివేకానందలు హైకోర్టు తీర్పుపై ఎస్ఎల్‌పీ దాఖలు చేశారు. వీటిపై విచారించిన సుప్రీంకోర్టు ఇటీవల నోటీసులు జారీ చేసింది. తాజాగా తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రీ వాటిని స్పీకర్ కార్యాలయానికి అందజేసింది.

# ఆర్ఆర్ఆర్ ఉత్తరభాగానికి రెండు నెలల్లో అన్ని అనుమతులు

● నితిన్‌గడ్కరీ హామీ ఇచ్చారన్న మంత్రి కోమటిరెడ్డి

ఈనాడు, దిల్లీ: రీజినల్ రింగ్‌రోడ్డు (ఆర్ఆర్ఆర్) ఉత్తరభాగానికి రెండు నెలల్లో అన్ని అనుమతులు మంజూరుచేసి కేంద్ర క్యాబినెట్‌కి పంపుతామని కేంద్ర మంత్రి నితిన్‌గడ్కరీ హామీ ఇచ్చినట్లు తెలంగాణ రహదారులు, భవనాలశాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి వెల్లడించారు. ఆయన మంగళవారం ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, గడ్డం వంశీకృష్ణ, రఘువీర్‌రెడ్డి, రఘురాంరెడ్డిలతో కలిసి దిల్లీలో గడ్కరీని కలిశారు. తాము విన్నవించిన ఆరు అంశాలపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు.

◆ ఆర్ఆర్ఆర్ ఉత్తర భాగంలో 95% భూసేకరణ పూర్తయింది. కేంద్రం నుంచి అనుమతి వచ్చాక రైతులకు పరిహారం చెల్లిస్తాం. దక్షిణ భాగానికి అలైన్‌మెంట్ ప్రతిపాదనలు పంపాలని గడ్కరీ సూచించారు.

◆ హైదరాబాద్-విజయవాడ-మచిలీపట్నం రహదారిని (ఎన్‌హెచ్ 65) ఆరు వరుసల విస్తరణకు కన్సల్టెంట్‌ను పిలిచినట్లు కేంద్ర మంత్రి చెప్పారు. విజయవాడ వరకు భూసేకరణ పూర్తయినందున తక్షణం విస్తరణ పనులకు టెండర్లు పిలవాలని విజ్ఞప్తిచేశా. ఆమేరకు విజయవాడ వరకు ఒక ప్యాకేజీ, విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు మరో ప్యాకేజీ కింద పనులు చేపట్టడానికి రెండు నెలల్లో టెండర్లు పిలవాలని గడ్కరీ అధికారులను ఆదేశించారు.



గడ్కరీకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న వంశీకృష్ణ, కోమటిరెడ్డి. చిత్రంలో చామల, రఘురాంరెడ్డి

### రామ్మోహన్‌నాయుడికి ధన్యవాదాలు

అనంతరం కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎంపీలు పౌరవిమానయానశాఖ మంత్రి రామ్మోహన్‌నాయుడిని కలిసి మామునూరు ఎయిర్‌పోర్టు నిర్మాణానికి పచ్చజెండా ఊపినందుకు ధన్యవాదాలు తెలిపారు. మరో 15 రోజుల్లో భూసేకరణ పూర్తవుతుందని చెప్పారు.

◆ దిల్లీలో 5.5 ఎకరాల్లో నూతన తెలంగాణ భవన్ నిర్మాణానికి వారం పదిరోజుల్లో టెండర్లు పిలవనున్నట్లు కోమటిరెడ్డి చెప్పారు.

### అనర్హత వేటు తప్పించుకోవడానికే అసెంబ్లీకి కేసీఆర్

వరుసగా అసెంబ్లీకి గైర్హాజరైతే అనర్హత వేటు పడుతుందనే భయంతోనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పుడు అసెంబ్లీకి రావడానికి సిద్ధమయ్యారని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి పదేళ్లు కొనసాగుతారని, మార్పు అనేది ప్రతిపక్షాల దుష్ప్రచారమేనని కొట్టిపడేశారు.

### 12 ఆర్ఓబీలు... 5 రోప్‌వేల మంజూరుకు సుముఖత

◆ సేతుబంధన్ పథకం కింద రూ.887.45 కోట్ల విలువైన 12 ఆర్ఓబీల మంజూరుకు కేంద్ర మంత్రి అంగీకరించారు.

◆ 62 కిలోమీటర్ల శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్ డీపీఆర్ తయారీని వేగవంతంచేయాలని కోరగా.. దానిపై ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటుచేయాలని అధికారులను ఆదేశించారు.

◆ కృష్ణా నదిపై కొల్లాపూర్ వద్ద రూ.1,200 కోట్లతో కేబుల్ వంతెన నిర్మాణానికి టెండర్లు పిలవడానికి ఏర్పాటు చేస్తున్నట్లు గడ్కరీ చెప్పారు.

◆ పర్వతమాల ప్రాజెక్టు కింద యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి ఆలయం (2 కి.మీ.), భువనగిరి కోట (1 కి.మీ.), నల్గొండ పట్టణంలోని హనుమాన్ కొండ (2 కి.మీ.), నాగార్జున కొండ (5 కి.మీ.), రామగిరి కోట (2 కి.మీ.)కు రోప్‌వేలు అడిగాం. వాటిపై కేంద్ర మంత్రి సుముఖత వ్యక్తంచేశారు.

◆ ఎన్‌హెచ్ 163లో హైదరాబాద్ నుంచి మన్నెగూడ వరకు నాలుగు వరుసల రహదారి నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి కేంద్ర మంత్రి అంగీకరించారు.

# పాత సెల్‌ఫోన్లతో సైబర్ నేరాలు!

● ఆదిలాబాద్ జిల్లాలో ఐదుగురి అరెస్టు

● 2,125 మొబైళ్లు, 107 సిమ్‌కార్డుల స్వాధీనం

ఈటీవీ-ఆదిలాబాద్: "పాత ఇనుప సామాన్లు కొంటాం. పాడైన సెల్‌ఫోన్లు తీసుకుంటాం. టిఫిన్ బాక్సులిస్తాం. షర్బత్ తాగడానికి గ్లాస్ సెట్ ఇస్తాం" అంటూ సెల్‌ఫోన్లను సేకరిస్తూ... వాటిలో ఉండే సిమ్‌కార్డులను సైబర్ నేరాలకు ఉపయోగిస్తున్న బిహార్ ముఠా గుట్టు రట్టయింది. ఆరుగురు సభ్యుల ముఠా ఆదిలాబాద్ జిల్లాలో ఉల్లిపాయలు, ఎల్లిపాయలు అమ్మేవాళ్లుగా అవతారమెత్తి పాత ఫోన్లను కొంటోంది. పాడైన మొబైళ్లు ఎందుకు కొంటున్నారనే అనుమానంతో ఆదిలాబాద్ జిల్లా సైబర్ క్రైం బృందం కూపీలాగడంతో వీటిని వినియోగిస్తూ బిహార్ కేంద్రంగా వివిధ నేరాలను పాల్పడుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. ఆదిలాబాద్‌లో తిరుగుతున్న బిహార్ రాష్ట్రం కతిహార్ జిల్లాకు చెందిన ఐదుగురిని సోమవారం సాయంత్రం అరెస్టు చేసి, కేసు నమోదు చేశారు. కీలక పాత్రధారి పరారయ్యాడు. వారి నుంచి 2,125 పాత మొబైళ్లు, 107 సిమ్‌కార్డులు, 600 మొబైల్ బ్యాటరీలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు మంగళవారం విలేకరులతో ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్ మాట్లాడుతూ... "చాలామంది వాడకంలో లేని 2జీ, 3జీ పాతఫోన్లలో సిమ్‌కార్డులను అలాగే వదిలేస్తున్నారు. ఈ ఫోన్లను కొంటున్న నిందితులు వాటిలోని సిమ్‌కార్డుల ద్వారా దేశంలోని వివిధ ప్రాంతాల్లో సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. ఈ ఫోన్లను ట్రాక్ చేస్తే పోలీసులకు వాటిని తొలిసారి కొన్నవారి చిరునామానే వస్తుంది. అందుకే పాత, పాడైన ఫోన్లలో సిమ్‌కార్డులు లేకుండా చూసుకోవాలి" అని స్పష్టం చేశారు. నిందితులను చాకచక్యంగా పట్టుకున్న క్రైం బ్రాంచి డీఎస్పీ హసీబుల్లా, డీఎస్పీ జీవన్ రెడ్డి, సీఐలు కరుణాకర్, చంద్రశేఖర్ సహా సభ్యులు చేసిన కృషిని ఎస్పీ అభినందించారు.



పోలీసులు స్వాధీనం చేసుకున్న పాత సెల్‌ఫోన్లు ★ నిందితుల బైక్‌లను పరిశీలిస్తున్న ఆదిలాబాద్ ఎస్పీ అఖిల్ మహాజన్

# 'కంపా' బడ్జెట్ ప్రతిపాదనలు రూ.280 కోట్లే..

● గతేడాది కేటాయింపు రూ.419 కోట్లు

ఈనాడు, హైదరాబాద్: అటవీ ప్రాంతాలు, వన్యప్రాణుల సంరక్షణ కోసం రాష్ట్ర బడ్జెట్‌లో కంపా(కాంపన్సేటరీ అఫారెస్టేషన్ ఫండ్ మేనేజ్‌మెంట్, ప్లానింగ్ అథారిటీ) ప్రతిపాదనలు గణనీయంగా తగ్గాయి. 2024-25 బడ్జెట్‌లో రూ.419.42 కోట్లు కేటాయించగా, 2025-26 బడ్జెట్‌కు అటవీశాఖ నుంచి వెళ్లిన ప్రతిపాదనలే రూ.280 కోట్లుగా ఉన్నాయి. దీంతో అడవులు, వన్యప్రాణుల సంరక్షణపై ప్రభావం చూపే అవకాశం ఉంది. అభయారణ్యాలకు 2024-25లో 26.53 కోట్లు కేటాయించగా.. ఈసారి రూ.29.08 కోట్లు కేటాయించాలని ప్రతిపాదించారు. అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణకూ ఈసారి నిధులు తగ్గే అవకాశం ఉంది. ఫైర్ మేనేజ్‌మెంట్‌కు 2024-25లో రూ.20.17 కోట్లు కేటాయించగా.. ఈసారి ప్రతిపాదనలు రూ.16.48 కోట్లకే పరిమితమయ్యాయి.

# నేడు పీజీఈసెట్ నోటిఫికేషన్ విడుదల

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో ఎంటెక్, ఎంఫార్మసీ, ఎంఆర్క్ కోర్సుల్లో ప్రవేశానికి పీజీఈసెట్ నోటిఫికేషన్‌ను బుధవారం విడుదల చేయనున్నట్లు కన్వీనర్ ఆచార్య ఎ.అరుణకుమారి తెలిపారు. పూర్తి సమాచారం బుధవారం ఉదయం 11 గంటల నుంచి వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుందని, ఈ నెల 17 నుంచి దరఖాస్తులను స్వీకరిస్తామని పేర్కొన్నారు.

# గిరిజన వర్సిటీ ఉపకులపతిగా శ్రీనివాస్



ఈనాడు, హైదరాబాద్: సమ్మక్క-సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయం(ఎస్ఎస్‌సీటీయూ) తొలి ఉపకులపతిగా ఆచార్య వైఎల్.శ్రీనివాస్ నియమితులయ్యారు. ఈ మేరకు కేంద్ర విద్యాశాఖ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పదవిలో ఆయన ఐదేళ్లపాటు లేదా 70 ఏళ్ల వయసు వరకు ఉంటారు. నిజామాబాద్ జిల్లా బోధన్‌కు చెందిన శ్రీనివాస్ ఎంఏ ఆంగ్లం, ఎంఫిల్, పీహెచ్‌డీని ఉస్మానియా వర్సిటీలో పూర్తిచేశారు. అదే వర్సిటీ ఆంగ్ల విభాగంలో 1992లో సహాయ ఆచార్యుడిగా చేరారు. అక్కడ బోర్డు ఆఫ్ స్టడీస్ ఛైర్మన్‌గా, ఆంగ్ల విభాగాధిపతిగా బాధ్యతలు నిర్వర్తించారు. పలు వర్సిటీల్లో బోర్డు ఆఫ్ ఛైర్మన్‌గా వ్యవహరించారు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని అరోరా డీమ్డ్ వర్సిటీలో వైస్‌ఛాన్స్‌లర్‌గా ఉన్నారు.

# సొరంగంలో ఇక రోబోల సేవలు

(మొదటి పేజీ తరువాయి)

బయటకు పంపించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. సహాయక సిబ్బంది వెళ్లలేని ప్రాంతాలకు రోబోలను పంపిస్తామని కలెక్టర్ సంతోష్ తెలిపారు.

### మరోసారి టన్నెల్‌లోకి జాగిలాలు

కేరళ నుంచి రప్పించిన ప్రత్యేక జాగిలాలను టన్నెల్‌లోకి మరోసారి పంపించారు. వాసన ద్వారా మానవ అవశేషాలను పసిగట్టే ప్రత్యేక లక్షణాలున్న ఈ జాగిలాలతో సంఘటన జరిగిన ప్రాంతంలో పరిశీలింపజేశారు. పలుచోట్ల అవి వాసనను పసిగట్టాయి. ఈ మేరకు ఆయా ప్రాంతాల్లో తవ్వకాలు జరుగుతున్నాయి. గుర్‌ప్రీత్ సింగ్ మృతదేహం లభించినచోట తవ్వకాలు చేస్తుండగా దుర్వాసన వస్తోందని తెలిసింది. అక్కడ మరొకరి అవశేషాలు కనిపించే అవకాశం ఉండటంతో శిథిలాలను తొలగిస్తున్నారు. మట్టిని తీస్తున్నారు. విపత్తు నిర్వహణ శాఖ ప్రధాన ముఖ్యకార్యదర్శి అర్వింద్‌కుమార్ మంగళవారం సహాయ బృందాల ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు.



సొరంగంలో టీబీఎం వెనక భాగంలో పొక్లెయిన్‌తో మట్టి తొలగింపు పనులు

# ప్రభుత్వ సామగ్రి జప్తునకు కోర్టు ఆదేశాలు

● భూసేకరణలో రైతులకు అందని రూ.44.72 కోట్ల పరిహారం

వరంగల్ న్యాయవిభాగం, న్యూస్‌టుడే: జాతీయ రహదారుల సంస్థ, జనగామ ఆర్డీఓ కార్యాలయాల్లోని విలువైన సామగ్రి జప్తునకు జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి ద్వివేది రవీంద్రశర్మ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు. హైదరాబాద్-వరంగల్ జాతీయ రహదారి నిర్మాణానికి జనగామ జిల్లా లింగాలఘనపురం మండలం నెల్లుట్లకు చెందిన 66 మంది రైతులకు చెందిన 46 ఎకరాల భూమిని సేకరించారు. భూసేకరణ సమయంలో చదరపు మీటర్ భూమికి రూ.74 చొప్పున పరిహారం చెల్లించాలని జనగామ ఆర్డీవో నిర్ణయించారు. ఈ పరిహారాన్ని పెంచాలంటూ రైతులు కలెక్టర్‌కు వినతిపత్రాలు అందజేశారు. కలెక్టర్ భూసేకరణను రెండు కేటగిరీలుగా గుర్తించి ఒక దానికి రూ.714కు, మరో దానికి రూ.296 చొప్పున పరిహారం చెల్లించాలంటూ 2023 ఫిబ్రవరి 4న ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు రైతులకు రూ.44,72,03,879 చెల్లించాల్సి ఉంది. గడువులోగా పరిహారం చెల్లించలేదు. దీంతో రైతు సామ వీరారెడ్డి.. తనకు రావాల్సిన పరిహారం కింద ఆర్డీవో, జాతీయ రహదారుల సంస్థ కార్యాలయాల్లోని కంప్యూటర్లు, బీరువాలు, కుర్చీలు తదితర వస్తువులను స్వాధీనం చేసుకునేందుకు అనుమతి ఇవ్వాలంటూ 2023 నవంబరులో జనగామ జిల్లా కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో రైతులు, ఆర్డీవో, జాతీయ రహదారుల సంస్థ వాదనలు విన్న తర్వాత న్యాయమూర్తి వస్తువుల జప్తునకు ఆదేశాలు జారీ చేశారు.

### మీపై మీరు నియంత్రణ సాధిస్తేనే..



మీ ఆహారం, నిద్ర, శరీరంపై మీరు పూర్తి నియంత్రణ కలిగి ఉండండి. లేకపోతే- మీ ఉద్యోగం, వ్యాపారం, సామ్రాజ్యంపై మీరు నియంత్రణ సాధించడం అసాధ్యం! అన్నింటికంటే ముందుగా మీపై మీరు పట్టు సాధించండి.

- ఎల్లా లూయిస్, హై పర్ఫార్మెన్స్ కోచ్






(c) eenadu

ఈనాడు

# దేశ ప్రతిష్ఠకు మాయనిమచ్చ!

భౌగోళిక, సాంస్కృతిక వైవిధ్యానికి పెట్టనికోట భారతావని. ప్రాకృతిక వర్ణచిత్రాలను ఆస్వాదించడానికైనా, చారిత్రక గుర్తులను తడిమిచూస్తూ నాటి మానవ జీవితాలను మననం చేసుకోవడానికైనా ఆసేతుహిమాచలం ఎన్నో అవకాశాలు... తిలకించిన వారందరినీ ఆనందాశ్చర్యాల్లో ముంచెత్తే ఎన్నెన్నో అద్భుత ప్రదేశాలు! ఆయా ప్రాంతాల్లో వసతులను మెరుగుపరచి, కాస్త ప్రచారం కల్పిస్తే- పర్యాటకం విస్తరిస్తుంది. విభిన్న రంగాల్లో ఉపాధి సృష్టికి అక్కరకొస్తూ, మన ఆర్థిక వ్యవస్థ ప్రగతికి అది అమితంగా దోహదపడుతుంది. అందుకే 'దేఖో అప్నా దేశ్, ప్రసాద్, స్వదేశ్' వంటి కార్యక్రమాల ద్వారా పర్యాటకాభివృద్ధికి కేంద్రం చేయూతనిస్తోంది. ఆ మేరకు రూ.6800 కోట్లతో 120 ప్రాజెక్టులు చేపట్టిన ప్రభుత్వం- పలు ప్రదేశాల్లో పర్యాటకులకోసం మౌలిక సదుపాయాలను కల్పిస్తోంది. ఈ క్రమంలో 2019లో పర్యాటకం ద్వారా దేశానికి రూ.17.43 లక్షల కోట్లు సమకూరితే- 2024లో రూ.21.15 లక్షల కోట్లు అందివచ్చినట్లు అంచనా. 2034 నాటికి ఈ మొత్తం రూ.43.25 లక్షల కోట్లకు చేరవచ్చన్నది అధ్యయనాల సారాంశం. ఇదంతా సంతోషకరమే కానీ, విదేశీ యాత్రికులపై జరుగుతున్న కిరాతక దాడులే దేశ ప్రతిష్ఠకు కళంకాలవుతున్నాయి!

అలనాటి విజయనగర సామ్రాజ్య వైభవదీప్తి హంపి. 'తెలుగు వల్లభుడు' కృష్ణదేవరాయల వీరవిహారాన్ని జ్ఞప్తికి తెచ్చే నగరమది. 'ప్రపంచంలో దీనికి సాటిరాగలిగిన సుందర ప్రాంతం మరొకటి లేదు' అని 15వ శతాబ్ది పర్షియన్ రాయబారి అబ్దుల్ రజాక్ కీర్తించిన హంపి- 'యునెస్కో' ప్రపంచ వారసత్వ ప్రదేశాల్లో ఒకటైంది. అలాంటి చోట మొన్న గురువారం ఒక ఇజ్రాయెలీ పర్యాటకురాలు, మరొక మహిళపై అత్యాచారం చేసిన మృగాళ్లు- బాధితురాళ్లతో పాటు ఉన్నవారిపై దాడిచేసి ఒకరిని చంపేశారు. ఈ భయంకర ఘటన మూలంగా హంపీలో హోలీ సంబరాలు చేసుకుందామని వచ్చిన విదేశీ పర్యాటకులు వెనుదిరిగి వెళ్లిపోతున్నారు. నిరుడు ఝార్ఖండ్‌లో ఇలాగే తన భర్తతో పాటు ఉన్న స్పానిష్ పర్యాటకురాలిపై అఘాయిత్యానికి ఒడిగట్టారు కొందరు దుండగులు. దిల్లీలో స్విట్జర్లాండ్ మహిళ క్రూరంగా హత్యకు గురైతే- గోవాలో డచ్ వనిత ఒకరు లైంగిక, భౌతిక దాడి పాలబడ్డారు. మూడేళ్ల నాడు నెల్లూరు జిల్లాలో లిథుయేనియా అమ్మాయిపై అత్యాచార యత్నం చేశాడొక కీచకుడు. ఈ ఘోరాలు... 'అతిథి దేవోభవ' అన్న భారతీయ సంస్కృతి ఔన్నత్యాన్ని మసకబార్చే దారుణాలు!

మళ్లీమళ్లీ ఇండియాకు రావాలన్న మధురానుభూతుల్ని మిగల్చాల్సిన పర్యాటక ప్రాంతాల్లో ఇలా విదేశీయులపై జుగుప్సాకర ఘోరాలు జరగడం హేయం. దేశానికి తీరని అపఖ్యాతిని తీసుకొస్తున్న అలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించగలుగుతున్నామా అంటే అదీ లేదు. అధికారిక లెక్కల ప్రకారం, 2016-2022 మధ్యకాలంలో మన దేశంలో 148 మంది విదేశీ వనితలపై అత్యాచారాలు జరిగితే- ఏడంటే ఏడు కేసుల్లోనే శిక్షలు పడ్డాయి. ఆ ఏడేళ్లలో 79 మంది విదేశీయులు మన గడ్డపై హత్యలకు గురైతే- మూడు కేసుల్లోనే అపరాధులకు తగిన దండన విధించారు. అంతర్జాతీయంగా భారతావని కీర్తిప్రతిష్ఠలు ఇనుమడించాలంటే, పర్యాటక రంగం దెబ్బతినకూడదంటే ఈ దుస్థితిని నివారించి తీరాలి. విదేశీ పర్యాటకుల భద్రత నిమిత్తం కేంద్రం జారీచేస్తున్న మార్గదర్శకాలకు అనుగుణంగా రాష్ట్రాలు అన్ని చర్యలూ తీసుకోవాలి. పర్యాటక ప్రాంతాల్లో పోలీసు పహారా పెంచడంతో పాటు బస ఇతర వసతులను విస్తృతపరచాలి. చుట్టపుచూపుగా మనింటికి వచ్చిన వారినెంత బాగా చూసుకుంటామో- మన దేశం మీద ఆపేక్షతో ఇక్కడ పర్యటించే విదేశీయులనూ అంతే ప్రేమాభిమానాలతో ఆదరించాలి!



ప్రజాస్వామ్యంలో విశ్వవిద్యాలయాలు, పౌరసమాజం చాలా ముఖ్యమైనవి. ప్రశ్నించడానికి అవకాశాన్ని ఇస్తాయవి. అన్నిటికీ సమాధానం చెప్పగల వ్యక్తి గొప్ప నాయకుడైపోడు. సమాధానాలు కనుక్కునేలా స్ఫూర్తినిచ్చి ప్రోత్సహించేవాళ్లు మంచి నాయకులవుతారు.

– అభిజిత్ బెనర్జీ, ఆర్థికవేత్త

# జీవుడు... శివుడు!

ప్రయత్నించేవారికి ఎక్కడా ఎదురన్నదే ఉండదు. ప్రయత్నహీనుడికి ప్రపంచంలో ఏదీ సాధ్యపడదు. పరమాత్మ అయినా ప్రయత్నించేవారి పక్షమే వహిస్తాడు. మానవజన్మ అమూల్యమైంది. అది అర్థం చేసుకోనివారి బతుకు, మనిషిగా పుట్టినా మూగజీవాల్లాగే ముగిసిపోతుంది. భీతితో భద్రమైన జీవితాన్ని కోరుకునేవారు, భవ్యమైన భవిష్యత్తుకు అర్హులు కారు. సాహసాలకు, సవాళ్లకు సిద్ధపడేవారే సమున్నత లక్ష్యాలను సాకారం చేసుకోగలరు. మనల్ని మహత్కార్యాలు సాధించేందుకే సర్వేశ్వరుడు సృష్టించాడు. అందుకే 'ఓ జీవుడా! నువ్వు ప్రకృతి రథచక్రాల కిందపడి నశించే అల్పకీటకానివి కావు. ప్రకృతిని శాసించగల పరమాత్మవు. నువ్వు బద్ధుడవు కావు, ముక్తుడవు. కర్మాధీనుడవు కావు, కర్మాతీతుడవు. మృత్యురూపుడవు కాదు, మృత్యుంజయుడవు. భృత్యుడవు కావు, రాజాధిరాజువు. ఒక్కమాటలో చెప్పాలంటే నువ్వు జీవుడవు కావు, సాక్షాత్తూ శివుడవు' అని మన సనాతన ధర్మం ఘోషిస్తోంది.



అంతర్యామి

భయం, బలహీనత, ప్రలోభం, ప్రమత్తత మనల్ని పరాధీనులుగా మారుస్తున్నాయి. పరాజితులుగా మిగులుస్తున్నాయి. అందుకే 'అవివేకం, బద్ధకం, నిద్ర, ఆలస్యం, జడత్వం, అజాగ్రత్త, మూర్ఖత్వం లాంటి తమోగుణ లక్షణాలున్న వారికి జ్ఞానం అసాధ్యం. అభివృద్ధి అసంభవం' అన్నారు తమ 'వివేక చూడామణి'లో ఆదిశంకరాచార్యులు. 'ఏం సాధిస్తాంలే!' అనుకునేవాడు ఉన్నచోటే ఉండిపోతాడు. 'ఎందుకు సాధ్యం కాదు?' అనుకుని సాహసించేవాడు ఉన్నతుడవుతాడు. మన శక్తిసంపత్తులేంటో తెలియకపోవటం, అల్పులమన్న ఆత్మన్యూనతలో అలమటించటం మన వైఫల్యాలకు ప్రధాన కారణాలు. శిష్యుడిగా స్వీకరించేందుకు ద్రోణాచార్యుడు నిరాకరించినా, ఏకలవ్యుడు పట్టుదలతో ఆయన మట్టి బొమ్మను ఎదుట పెట్టుకుని విలువిద్య నేర్చుకున్నాడు. ఆ గురువుకు సమంగా చిరకీర్తిని సముపార్జించాడు. కోదండరాముడి దర్శనం కానిదే కన్నుమూసేది లేదని రాలని పండుటాకులా నిరీక్షించింది శబరి. కడకు రఘురాముణ్ని దర్శించుకుని, సేవించుకుని తరించింది. ఇలా ఏ యుగంలోనైనా మనిషి సంకల్పానికి సర్వేశ్వరుడు తప్పక సహకరిస్తాడు.

దృఢదీక్ష, కర్తవ్యనిష్ఠ విజయసౌధానికి మూలస్తంభాలు. మనసుకు ఇచ్చుకునే సంకేతాల్ని బట్టే మానవుడి సాధ్యాసాధ్యాలు ఆధారపడి ఉంటాయి. సంకేతాలు సానుకూలమైనవైతే సత్ఫలితాలు, ప్రతికూలమైనవైతే దుష్ఫలితాలు సంభవిస్తాయి.

వజ్రకఠోరమైన సంకల్పం కోసం విరామమెరుగక శ్రమించేవారే ధీరులు. అలాంటి ధీమంతులు జింకల్లా కల్లోలపడుతూ, నక్కల్లా కుతంత్రాలు పన్నుతూ జీవించరు. కలహాలకు, కపటాలకు తావు లేకుండా మృగరాజులా మహాగంభీరంగా ముందుకు సాగిపోతారు. అసాధ్యాలను సుసాధ్యం చేస్తారు. మనిషి నుంచి మనీషిగా ఎదుగుతారు. అందుకే స్వామి వివేకానంద 'అమృతపుత్రులారా! మనం మణుల అన్వేషణకు వెళ్తూ, మిణుగురుల వెలుగులకు ఆకర్షితులమవటం అవమానకరం. శక్తిసాధకాలు అయిన మన శరీరాలు నిరుపయోగంగా అంత్యదశలో ఎముకల గూడును మోసుకుపోవడం వల్ల ప్రయోజనం లేదు. మేల్కొండి! గమ్యం చేరే వరకు విశ్రమించకండి' అని నినదించారు.

– బి.సైదులు

# పలుచనవుతున్న పెద్దన్న పరపతి

**రెండు ప్రపంచ యుద్ధాలతో మిగిలిన దేశాలు చితికిపోయినా అమెరికా చెక్కుచెదరలేదు. అపార ఆర్థిక, సైనిక సంపత్తితో ప్రపంచ నాయకత్వ బాధ్యతను తన భుజస్కంధాలపైకి తీసుకుంది. అగ్రరాజ్యంగా వెలుగొందుతూ వచ్చిన అమెరికా ప్రభ కొంతకాలంగా మసకబారుతోంది. దీనికితోడు రాజనీతిజ్ఞత కొరవడిన ట్రంప్ నిర్ణయాలతో అమెరికా భవిష్యత్తుపై నీలినీడలు కమ్ముకుంటున్నాయి.**

రెండో ప్రపంచ యుద్ధానంతరం బ్రిటిష్ సామ్రాజ్యం అస్తమించి సోవియట్ యూనియన్ నాయకత్వంలో కమ్యూనిస్టు దేశాలు సంఘటితమయ్యాయి. అప్పుడు ఉదారవాద ప్రజాస్వామ్యానికి అమెరికా పట్టుగొమ్మగా నిలిచింది. ప్రజాస్వామ్యం పేరిట ఐరోపా మిత్రులతో కలిసి ప్రపంచ దేశాల మధ్య వివాదాలను పరిష్కరిస్తూ పెద్దన్నగా అవతరించింది. ఐక్యరాజ్యసమితితోపాటు పలు అంతర్జాతీయ సంస్థలకు భారీ విరాళాలిస్తూ బడుగు దేశాల అభివృద్ధికి ఆర్థిక సాయం చేస్తూ వచ్చింది. మానవతా సహాయంలోనూ ముందుంది. సముద్ర జలాలు, గగనతలం, అంతరిక్షం, సైబర్ సీమ యావత్ ప్రపంచానికీ చెందినవని ఐరాస, అనుబంధ సంస్థలు చేసిన తీర్మానాలకు అమెరికా అండగా నిలిచి, అవి సక్రమంగా అమలయ్యేలా చూస్తూవచ్చింది. మానవ హక్కులు, స్వేచ్ఛ, ప్రజాస్వామ్యాల కోసం కొంతవరకూ బలమైన వాణిని వినిపించింది.



## మారిన పంథా

ప్రజాస్వామ్యానికి తానే నిజమైన ప్రతినిధినంటూ అమెరికా రెండు ప్రపంచ యుద్ధాల తరవాత కూడా కొరియా, వియత్నాం యుద్ధాల్లోకి దూకింది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో సోవియట్ యూనియన్‌ను సైనికంగా, ఆర్థికంగా, దౌత్యపరంగా ఎదిరించడానికి ఐరోపా దేశాలతో 'నాటో' సైనిక కూటమిని ఏర్పరచింది. రష్యా, చైనా, ఇరాన్, ఉత్తర కొరియాలు నిరంకుశత్వానికి ప్రతీకలంటూ, ప్రజాస్వామ్యం కోసం ఆ దేశాలను ఎదిరించడానికని తానే నియంతలను బలపరచడం ఒక విచిత్రం! ప్రజాస్వామ్య భారతంకన్నా సైనిక నియంతల పాలనలోని పాకిస్థానే అమెరికాకు ముద్దు కావడం దీనికి ఉదాహరణ. అమెరికా విదేశాంగ విధానం 70 ఏళ్లుగా మారుతూ వస్తోంది. పరిస్థితులూ మారుతూ వచ్చాయి. నేడు చైనా ఆర్థికంగా, సైనికంగా అమెరికాను సవాలుచేసే స్థాయికి ఎదిగింది. ఈలోపు అమెరికా ఏకాకితనంలోకి జారిపోసాగింది. విశాల పసిఫిక్ భాగస్వామ్య ఒప్పందం(టీపీపీ), పారిస్ వాతావరణ తీర్మానం, ఇరాన్‌తో అణు ఒప్పందం, ప్రపంచ ఆరోగ్య సంస్థ నుంచి అమెరికా వైదొలగింది. యూఎస్ఎయిడ్‌కు స్వస్తి చెప్పడంతో పాటు ఇరాక్, అఫ్గానిస్థాన్ యుద్ధాల నుంచీ అగ్రరాజ్యం అర్ధాంతరంగా వైదొలగడం దీనికి నిదర్శనం.

డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తరవాత ప్రపంచానికి అమెరికా మరింత వేగంగా దూరమైపోతోంది. ఆర్థిక, విదేశాంగ విధానాలూ, సైనిక వ్యూహంలో మార్పులు వస్తున్నాయి. ట్రంప్ నేడు ప్రపంచ దేశాలన్నింటిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటున్నారు. పనామా కాల్వను, గ్రీన్‌లాండ్‌నూ స్వాధీనం చేసుకుంటామన్నారు. కెనడా, మెక్సికోలు తమ దేశంలో కలసిపోవాలనీ, గాజా నుంచి పాలస్తీనీయులు వెళ్లిపోవాలనీ వ్యాఖ్యానించారు. అమెరికా నుంచి వలసదారులను వెళ్లగొడతామంటూ గగ్గోలు రేపారు. ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా నిర్ణయాలు తీసుకున్నందుకు ఏకంగా అంతర్జాతీయ క్రిమినల్ కోర్టుపైనే ఆంక్షలు విధిస్తానని హెచ్చరించారు ట్రంప్! ఉక్రెయిన్‌కు సాయంచేస్తూ పోతే మూడో ప్రపంచ యుద్ధం వస్తుందనడం, ఇంతవరకు చేసిన సాయానికి ప్రతిగా ఆ దేశంలోని అరుదైన ఖనిజ వనరులను తమకివ్వాలని ఆయన డిమాండ్ చేయడం ప్రపంచాన్ని నివ్వెరపరచింది.

## ప్రపంచాధిపత్యానికి గండి

అమెరికా 21వ శతాబ్ది తొలినాళ్ల వరకు ప్రపంచంలో అన్ని రంగాల్లో తిరుగులేని శక్తిగా నిలిచింది. ఆ దేశానికి ఐరోపా సమాఖ్య, జపాన్, ఆస్ట్రేలియాలు జతకలిసి మరింత బలాన్నిచ్చాయి. కాలక్రమంలో వ్యూహపరమైన పొరపాట్లు, ప్రపంచ గతి మారిపోవడం వల్ల అమెరికా కూటమి రాజకీయ ఆధిక్యత కోల్పోసాగింది. 2008 ఆర్థిక సంక్షోభం, కొవిడ్ మహమ్మారి ప్రపంచంతోపాటు అమెరికా ఆర్థిక పరిస్థితినీ తలకిందులు చేశాయి. దాంతో ప్రపంచమంతటా తన మాటను నెగ్గించుకునే సత్తాను అమెరికా కోల్పోతోంది. సిరియా, అఫ్గానిస్థాన్‌లలో దాని జోక్యం విఫలమైంది. భారీగా చేతి చమురూ వదిలిపోయింది.

ఆర్థిక ప్రపంచీకరణ, అంతర్జాతీయంగా సైనిక జోక్యాల వల్ల తమ దేశానికి నష్టమే తప్ప, వీసమెత్తు లాభంలేదనే అభిప్రాయం అమెరికన్లలో వ్యక్తమవుతోంది. అందుకే, ఈ రెండు బాధ్యతలను వదిలించుకోవాలని అక్కడి ఓటరు భావించాడు. ప్రపంచ నాయకత్వమనే కాడిని కిందపడేయడమే మంచిదని బలంగా నమ్మాడు. అదే ట్రంప్ తాజా విజయానికి ప్రధాన కారణమైంది. వారి మనోభావాలకు అనుగుణంగా, ఆయన అధ్యక్ష పదవిని చేపట్టిన మొదటి 21 రోజుల్లోనే ఏకంగా 61 కార్యనిర్వాహక ఉత్తర్వులు జారీచేశారు! వాటి ప్రభావం మిగతా ప్రపంచంపైనే కాక అమెరికాపైనా గాఢంగా ఉండబోతోంది.

## ఆర్థికశక్తిగా ఉంటే సరిపోతుందా?

ప్రజాస్వామ్యం, మానవ హక్కుల కోసమని అమెరికా ఇతర దేశాల్లో సైనిక జోక్యం చేసుకున్నమాట నిజమే. అయితే, వాటి విలువలను ఎంతవరకు నిలబెట్టిందని ప్రశ్నిస్తే మాత్రం సందిగ్ధ సమాధానమే వస్తుంది. రష్యా, చైనా, ఇరాన్, ఉత్తర కొరియా వంటి నిరంకుశాధికార దేశాలకన్నా అమెరికా నైతికంగా ఒక మెట్టు పైనే ఉంది. కానీ, తనకు సంబంధంలేని యుద్ధాల్లోనూ తలదూర్చాల్సిన పరిస్థితి వాషింగ్టన్‌కు ఎదురవుతుంటుంది. ఎందుకంటే, ఇతర చోట్ల జరిగే సంఘర్షణలను అలానే వదిలేస్తే భవిష్యత్తులో అమెరికాను సవాలు చేయగల శక్తులు అవతరించవచ్చు. వాటిని ముందుగానే తుంచివేయడం అమెరికాకు మేలు చేస్తుంది. ఇందుకు భారీగా ఖర్చు పెట్టాలి. ఒకప్పుడు తిరుగులేని ఆర్థిక శక్తిగా ఉన్నప్పటి అమెరికా వేరు, ఇప్పుడు 36లక్షల కోట్ల డాలర్ల రుణభారంతో సతమతమవుతున్న అమెరికా వేరు. అయినాసరే, ఇప్పటికీ ప్రపంచంలో సాటిలేని ఆర్థిక, సైనిక శక్తి అమెరికాయే. స్వతహాగా వ్యాపారి అయిన ట్రంప్ లాభనష్టాలనే బేరీజు వేసుకుంటున్నారు. దీర్ఘదృష్టితో సరైన నిర్ణయాలు, విధానాలు చేపట్టగల రాజనీతిజ్ఞుడు ఆయనలో కనిపించడం లేదు. అందుకే ఆయన నిర్ణయాల్లో విపరీత ధోరణులు దర్శనమిస్తున్నాయి. కేవలం ఆర్థికశక్తిగా అమెరికాను నిలబెడితే సరిపోతుందా, ఆ బలిమితోనే అగ్రరాజ్యంగా నిలవడం సాధ్యమవుతుందా అని ప్రశ్నించుకోవాల్సింది ట్రంపే!



లెఫ్టినెంట్ జనరల్ (విశ్రాంత) కమ్ముల రామచంద్రరావు
సైనిక ప్రధాన కార్యాలయ
మానవ వనరుల విభాగం మాజీ డైరెక్టర్ జనరల్



# నాన్న... ఒక ఖాళీ సీసా!

కన్నతండ్రి బిడ్డని గుర్తుపట్టని పరిస్థితి ఎప్పుడొస్తుంది? సరదా వీడియోలతో అలరించే యూట్యూబర్ భువన్ బామ్‌కి ఆ దుస్థితి ఎదురైంది. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో అతడు ఎంతో భావోద్వేగానికి లోనవుతూ తన అనుభవాలను చెప్పాడు. 'యూట్యూబ్ ఛానెల్ నాకు బాగా పేరు తెచ్చింది. ఇంటి ముందు ఎప్పుడూ అభిమానులు గుమికూడి ఉండేవారు. కానీ, మూసిన మా తలుపుల వెనుక జరిగే కథ వేరు. తాగుడు మానెయ్యమని అమ్మా నేనూ ఎంత బతిమాలినా నాన్న వినేవాడు కాదు. వేళాపాళా లేకుండా తాగి, ఆ మత్తులో సామాన్లు విసిరేస్తూ అరచి గొడవచేసేవాడు. అది బయటికి వినిపిస్తుందేమోనని సిగ్గుపడి స్నేహితులను కలవడానికి కూడా వెళ్లేవాణ్ని కాదు. ఒక దశలో ఇల్లు వదిలి వెళ్లిపోవాలనుకున్నా. చివరికి నా సంపాదనతో ఇల్లు కొన్న రోజే నాన్నకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చింది. కొన్ని నెలల పాటు నన్ను గుర్తు పట్టలేదు. అప్పుడు నేను పడ్డ వేదన ఇంతా అంతా కాదు' అంటూ కన్నీటి పర్యంతమయ్యాడు భువన్. ఇల్లు కొన్న కొన్నాళ్లకే కొవిడ్‌కి అమ్మానాన్నలిద్దరినీ పోగొట్టుకున్నాడతను. తండ్రితో తాను ప్రవర్తించిన పద్ధతి సరికాదేమో, ఆయనకు ముందే మంచి వైద్యం అందించాల్సిందేమో... అన్న అపరాధ భావం తనని జీవితాంతం వేధిస్తుందని చెప్పాడు భువన్.

ఇది ఒక్క భువన్ కథ కాదు, ఎందరో ఆల్కహాలిక్‌ల పిల్లల వ్యథ. మద్యపానం అనే వ్యసనానికి బాధితులైనవారి పిల్లలు చాలామంది ఇదే విధమైన అపరాధభావంతో బాధపడతారు. తమ తప్పేమీ లేకపోయినా న్యూనత, నిస్సహాయత వారి వ్యక్తిత్వంలో భాగంగా మారతాయి. వారితో పాటు పెరిగి పెద్దవై, వారి జీవితాలను, వ్యక్తిగత సంబంధాలను లోతుగా ప్రభావితం చేస్తాయి. తాగకుండానే ఆ సమస్యకు పరోక్ష బాధితులవుతారు. అలాంటి వారికి తోడ్పడేందుకు 'బుజ్జి', 'ఆవిష్కరణ' లాంటి పలు పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి.

భర్త తాగుడులో పడి తనను తాను మర్చిపోతే, ఇంటి బాధ్యతలను మోయలేక భార్య సతమతమవుతుంటుంది. కొన్నిసార్లు వదిలి వెళ్లిపోతుంది. అటువంటప్పుడు పిల్లల మనోభావాలను పట్టించుకునేదెవరు? తాగక ముందు తండ్రి చూపే ఆప్యాయత, తాగినప్పుడు చూపే చిరాకు, కోపం... చిన్నారి బుజ్జికి అయోమయం, భయం కలిగిస్తుంటాయి. 'ఎవరిని నమ్మను? తాగే నాన్ననా? తాగని నాన్ననా?' అని ప్రశ్నించుకుంటుంది. తాగి విసిరేసిన సీసాలు ఇల్లంతా పడి ఉంటే, తండ్రిని ఖాళీ సీసాలతో పోల్చుకుంటుంది బుజ్జి. ఆ బాధనుంచి ఆమె ఎలా తేరుకుంటుందో మిగిలిన కథ చెబుతుంది. బుజ్జిలాంటి పిల్లలకు పలు కోణాల్లో ఉపయోగపడే సమాచారం ఆ పుస్తకాల్లో ఉంది. మద్యపానం కేవలం వ్యసనం కాదనీ, జబ్బు కూడాననీ చెబుతాయివి. అందులో పిల్లల పాత్ర ఏమీ ఉండదని చెప్పి వారిలో అపరాధ భావాన్ని పోగొడతాయి. వ్యసనపరుల పిల్లలు తాము ఎదుర్కొంటున్న ఆ పరిస్థితుల నుంచి ఎలా బయటపడాలో, అందుకు తమను తాము ఎలా మలచుకోవాలో ఈ పుస్తకాలు నేర్పిస్తాయి.

– శ్రీదేవీ మురళీధర్



## బొగ్గుతోనే ఎక్కువ

**సమస్త రంగాలకు విద్యుత్తు ప్రాణవాయువు లాంటిది. అది లేకుంటే ఏ దేశ అభివృద్ధి అయినా కుంటువడుతుంది. అయితే, కరెంటు ఉత్పత్తికి చాలా దేశాలు బొగ్గుపైనే ఆధారపడుతున్నాయి. దాని మూలంగా పర్యావరణానికి తీవ్ర హాని తలెత్తుతోంది. ఈ విషయాన్ని గుర్తించి ఇకపై కొత్తగా థర్మల్ విద్యుత్ కేంద్రాలను నెలకొల్పకూడదని చైనా నిర్ణయించింది. భారత్ సైతం సౌర, పవన వంటి పునరుత్పాదక ఇంధన వనరులపై దృష్టి సారించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం డిసెంబర్ నాటికి ఇండియాలో 1.37 లక్షల కోట్ల యూనిట్ల విద్యుత్ ఉత్పత్తి అయితే, అందులో సింహభాగం బొగ్గు నుంచే వచ్చింది. ఆయా వనరుల నుంచి కరెంటు ఉత్పత్తి... (శాతాల్లో)**

| | |
|---|---|
| బొగ్గు | 69.94 |
| పునరుత్పాదక వనరులు (హైడ్రో మినహా) | 13.73 |
| హైడ్రో | 9.09 |
| న్యూక్లియర్ | 3.12 |
| సహజవాయువు | 1.92 |
| లిగ్నైట్ | 1.79 |
| భూటాన్ నుంచి దిగుమతి | 0.38 |
| డీజిల్ | 0.02 |

(ఆధారం: లోక్‌సభలో కేంద్రం వెల్లడించిన వివరాలు)

# భావి భారత ఆరోగ్యానికి గుదిబండ!

భారతదేశ జనాభాలో 27.3శాతం యువతే. కాబట్టి, దేశ ఆర్థికాభివృద్ధికి అవసరమైన నిపుణులు, శ్రామికులు పుష్కలంగా దొరుకుతారనీ, వారు 2047కల్లా 'వికసిత భారత్' లక్ష్యసాధనకు సారథులవుతారనీ ఆశపడుతున్నాం. కానీ, బాలల్లో పెరుగుతున్న పోషకాహార లోపం, స్థూలకాయం ఈ కలను వమ్ముచేసే ప్రమాదముంది. దీన్ని వెంటనే ఎదుర్కోవాలి. 5-9 ఏళ్ల వయసు బాలల్లో 2.1శాతం, 10-19 ఏళ్ల ప్రాయంలోని వారిలో 2.4శాతం స్థూలకాయంతో బాధపడుతున్నారని 2016-18 నాటి సమగ్ర జాతీయ పోషకాహార సర్వే వెల్లడించింది. 8.5శాతం బాలబాలికలు, 6.2శాతం టీనేజ్ కుర్రకారు అధిక బరువుతో బాధపడుతున్నారు. శరీర బరువు, ఎత్తు మధ్య నిష్పత్తి(బీఎంఐ) 25 నుంచి 29.9 వరకు ఉంటే అధిక బరువుగా, ముప్పై మించితే స్థూలకాయంగా పరిగణిస్తారు. పల్లెలు, పట్టణాల్లో శారీరక శ్రమ తగ్గిపోవడానికి తోడు చిప్స్ వంటి వ్యర్థాహారాలను, అతిగా ప్రాసెస్ చేసిన ఆహారాలను తీసుకోవడం సర్వసాధారణమైపోయింది. పర్యవసానంగా స్థూలకాయుల సంఖ్య పెరిగిపోతోంది.

**పోషకాహార లోపం వల్ల భారతీయ చిన్నారుల్లో ఎదుగుదల సరిగ్గా ఉండటం లేదని చాలా కాలంగా ఆందోళన చెందుతూ వచ్చాం. ఇప్పుడు పిల్లల్లో స్థూలకాయ సమస్య పెరుగుతుండటం మరింత భయపెడుతోంది. పట్టణాలూ గ్రామాలనే తేడా లేకుండా అన్నిచోట్లా బాల్యానికి గుదిబండగా మారుతున్న ఒబెసిటీని అధిగమించడం అత్యావశ్యకం.**



## అతిశుద్ధితో అనర్థమే...

ఆహార పదార్థాలను అతిగా శుద్ధిచేయడం శ్రేయస్కరం కాదు. ఇలాంటి వాటిని అల్ట్రా ప్రాసెస్డ్ ఫుడ్స్(యూపీఎఫ్) అంటారు. వీటివల్ల స్థూలకాయంతోపాటు అధిక రక్తపోటు, మధుమేహం పెరిగిపోతున్నాయని 2025 ఆర్థిక సర్వే హెచ్చరించింది. భారతీయుల్లో అనారోగ్యకర ఆహార అలవాట్లు పెరుగుతున్నాయనీ అది ఆందోళన వ్యక్తం చేసింది. 2006-19 మధ్య యూపీఎఫ్‌ల వినియోగం ఏటా 33శాతం చొప్పున పెరుగుతూ వచ్చినట్లు విశ్లేషించింది. ఉప్పు, చక్కెర, కొవ్వు పదార్థాలు అధికంగా ఉండే యూపీఎఫ్ పొట్లాలు వీధివీధినా ముఖ్యంగా పాఠశాలలు, కళాశాలల దగ్గర విరివిగా లభ్యమవుతూ పిల్లల ఆరోగ్యాన్ని చెడగొడుతున్నాయి.

దేశంలో పోషకాహార లోపాన్ని పారదోలడానికి కేంద్రం 2018లో పోషణ్ అభియాన్‌ను ప్రారంభించింది. ఇలాంటి కార్యక్రమాలెన్నో అమలవుతున్నాయి. రెండో దశ పోషణ్ అభియాన్ బాలల్లో పోషకాహార లోపంతోపాటు స్థూలకాయాన్నీ సరిదిద్దాలని లక్షిస్తోంది. చిన్న వయసులో పోషకాహార లోపాన్ని ఎదుర్కొన్నవారు ఆ తరవాత వేగంగా బరువు పెరిగితే, వారి జీవక్రియలో మార్పులు వచ్చి మధుమేహం వంటి వ్యాధులు చుట్టుముట్టే ప్రమాదముంది. కాబట్టి, సరైన ఆహారం తీసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. ఈ వాస్తవాన్ని ప్రధాని మోదీ గుర్తించబట్టే పోషణ్ అభియాన్‌ను ప్రోత్సహిస్తున్నారు. వ్యర్థాహారాలకు దూరంగా ఉండి పౌష్టికాహారం తీసుకోవాల్సిందిగా బాలబాలికలకు, టీనేజర్లకు తెలియజెప్పడానికి సినీ, క్రీడా తారలు, సంఘ ప్రముఖులు, ప్రభావశీలురు రంగంలోకి దిగాలి. ప్రభుత్వం చేపట్టిన పోషణ కార్యక్రమాలకు ప్రోత్సాహమివ్వాలి. ప్రజలందరికీ పోషకాహార ప్రాముఖ్యాన్ని తెలియజెప్పి, వారు జీవనశైలిని మార్చుకునేలా ప్రేరణ ఇవ్వాలి.

యువతకు ఆరోగ్యకరమైన ఆహారం ఎంత విలువైనదో తెలియజెప్పడం చాలా అవసరం. బాల్యంలోనే బలవర్ధకమైన ఆహారం తీసుకోవడం అలవాటైతే, పెద్దయ్యేకొద్దీ స్థూలకాయం బారిన పడే ప్రమాదం నుంచి తప్పించుకోవచ్చు. ఈ దిశగా పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్, ఐక్యరాజ్యసమితి బాలల నిధి(యూనిసెఫ్) సంస్థ, భారత వైద్య పరిశోధన మండలి, జాతీయ పోషకాహార సంస్థ సంయుక్తంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నాయి. విద్యాసంస్థల చుట్టుపక్కల వ్యర్థాహారాల విక్రయాలను నిషేధించడానికి జోరుగా కృషి జరుగుతోంది. అన్ని రాష్ట్రాల్లో యువతీయువకుల భాగస్వామ్యంతో ప్రత్యేక కార్యాచరణ చేపడుతున్నారు.

## ముందుచూపే మందు...

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం పుష్టికరంగా ఉండేలా చూడాలి. పోషకాహారం గురించి సామాజిక మాధ్యమాల్లో పెద్దయెత్తున ప్రచారం చేపట్టాలి. ఆహార ప్యాకెట్లపై చక్కెర, ఉప్పు, కొవ్వు శాతాలను కనపడేలా ముద్రిస్తే, తామేం తింటున్నదీ వినియోగదారులు తెలుసుకోగలుగుతారు. అతిగా ప్రాసెస్ చేసిన ఆహారాలు, తీపి పానీయాల మీద పన్నులు పెంచాలి. ఉత్పత్తిదారులే హానికర పదార్థాలను తొలగించి ఆరోగ్యకరమైన తినుబండారాలను విక్రయించేలా చూడాలి. ప్రజల్లో మంచి ఆహార అలవాట్లను ప్రోత్సహించాలి. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల్లో ఇందుకు అనువైన వాతావరణాన్ని సృష్టించాలి.

స్థూలకాయ నిరోధానికి ప్రాథమికస్థాయి నుంచే ఆరోగ్య కార్యకర్తలు నడుం బిగించాలి. బాల్యంలోనే స్థూలకాయం ఏర్పడితే పెద్దయ్యేకొద్దీ వివిధ రుగ్మతలు చుట్టుముడతాయి. ఫలితంగా దేశంలో రక్తపోటు, హృద్రోగం, మధుమేహం వంటి వ్యాధులు పెరుగుతాయి. వాటిని ఎదుర్కోవడానికి అధిక బడ్జెట్లను కేటాయించాల్సి వస్తుంది. కాబట్టి, ఈ పరిస్థితిని నివారించడానికి ప్రభుత్వాలు ముందుచూపుతో పకడ్బందీ కార్యాచరణ చేపట్టాలి. ప్రజల సహకారంతో ఆరోగ్య భారతాన్ని ఆవిష్కరించాలి.



ఆచార్య మోనికా అరోడా
వైస్ ప్రెసిడెంట్ (రీసెర్చ్),
పబ్లిక్ హెల్త్ ఫౌండేషన్ ఆఫ్ ఇండియా

# భలే మ్యూజిక్..!

**'ఫొటోలో వాళ్లంతా చేతిలో రకరకాల కూరగాయలు పట్టుకున్నారేంటి? ఏదైనా మంచి ఫుడ్ తయారు చేయబోతున్నారా?' – అలా అనుకుంటే మీరు పొరపాటు పడినట్లే. 'కూరగాయలతో వంట కాకుండా ఇంకేం చేస్తారు మరి?' అనుకుంటున్నారా? అయితే ఆ విశేషాలేంటో తెలుసుకుందాం పదండి!**

ఆస్ట్రియా దేశంలో ఓ మ్యూజిక్ బ్యాండ్ ఉంది. 'మన దగ్గర కూడా బ్యాండ్స్ చాలానే ఉంటాయి కదా.. మరి దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాల్సింది ఏముంటుంది?' అనే కదా మీ సందేహం. ప్రపంచంలో చాలా మ్యూజిక్ బ్యాండ్స్ ఉండొచ్చు కానీ వీళ్లు మాత్రం కాస్త ప్రత్యేకం. ఎందుకంటే.. వీళ్ల మ్యూజిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ కూరగాయలే. ఆశ్చర్యంగా ఉంది కదూ.. కానీ నిజమే! ఉల్లిపాయలు, క్యారెట్, ముల్లంగి, క్యాప్సికమ్, కీరదోస, క్యాబేజీ తదితర కూరగాయలతోనే సంగీత స్వరాలను సృష్టిస్తున్నారు. అందుకే వీళ్ల బ్యాండ్ పేరును 'వెజిటబుల్ ఆర్కెస్ట్రా' అని పెట్టుకున్నారు. వాటి సాయంతో కొన్నిసార్లు జంతువుల శబ్దాలు కూడా చేస్తారు. ఈ బ్యాండ్ 27 సంవత్సరాల నుంచి ఉంది. ప్రస్తుతం ఈ గ్రూప్‌లో 11 మంది సభ్యులు ఉన్నారు. అనేక దేశాల్లో 344 కన్సర్ట్‌లు నిర్వహించారు. కూరగాయలతో మ్యూజిక్ చేస్తూ, ఎక్కువ కన్సర్ట్‌లు నిర్వహించినందుకు 'గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్'లోనూ స్థానం సంపాదించారు. 'ప్రదర్శన పూర్తయ్యాక ఆ కూరగాయలను ఏం చేస్తారు మరి?' అని మీకు సందేహం వచ్చే ఉంటుంది.. వాటిని వాళ్లే వండుకొని తినేస్తారట. ఇంకా మిగిలిపోతే.. ఎవరికైనా పంచుతామని చెబుతున్నారు. వాద్యాలు కాకుండా ఇలా వెజిటబుల్స్‌తో మ్యూజిక్ అనే ఆలోచన భలే వెరైటీగా ఉంది కదూ! ★

హాయ్! బుజ్జీ!!



## బొమ్మల్లో ఏముందో?

కింద ఇచ్చిన బొమ్మల ఆధారంగా వాటి పేర్లను ఖాళీ గడుల్లో నింపగలరా?





(c) eenadu



# నిధులే బలం.. గళమెత్తుతాం

ఈనాడు, కరీంనగర్

- నేటి నుంచి బడ్జెట్ సమావేశాలు
- శాసనసభ్యుల మనోగతం

నియోజకవర్గానికి అవసరమైన నిధులు తీసుకొచ్చే విధంగా అసెంబ్లీలో తమ వాణిని బలంగా వినిపిస్తామని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. బాధ్యతలు చేపట్టి ఏడాది దాటడంతో కీలక సమస్యల పరిష్కారానికి శాసనసభను వేదికగా మలుచుకుంటామంటున్నారు. ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చడానికి ఈ బడ్జెట్ సమావేశాల్ని వేదికగా ఉపయోగించుకుంటామని చెప్పారు.. బుధవారం నుంచి శాసనసభ బడ్జెట్ సమావేశాల ప్రారంభం నేపథ్యంలో శాసనసభ్యుల మనోగతమిలా..



**రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తా :** 14 నెలలుగా అభివృద్ధికి సంబంధించి నిధులు రాలేదు. చాలా పనులు పెండింగ్‌లో ఉన్నాయి. ఆడిటోరియం నిర్మాణం ఆగిపోయింది. మానేరు రివర్ ఫ్రంట్‌కు కేటాయించిన నిధులు ఎందుకు ఖర్చు చేయడం లేదో ప్రశ్నిస్తా. నియోజకవర్గానికి అవసరమైన నిధులు ఎందుకు ఇవ్వడం లేదో ప్రస్తావించడంతోపాటు ఎస్సారెస్పీ ద్వారా నీళ్లు రాక పొలాలు ఎండిపోతున్న తీరుపై రైతుల పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తా.

**-గంగుల కమలాకర్, ఎమ్మెల్యే, కరీంనగర్**



**రహదారులు, తాగునీటికి నిధులు కోరుతా :** నియోజకవర్గంలో రహదారుల నిర్మాణం, వేసవిలో తాగునీటి కష్టాలను తీర్చడానికి నిధులు కోరుతా. మిషన్ భగీరథ వల్ల గ్రామాల్లో ఉన్న ఇబ్బందులను ప్రస్తావిస్తా. కల్వల ప్రాజెక్ట్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని విన్నవిస్తా. అంతర్గత రహదారులకు పెద్దమొత్తంలో నిధులు అవసరం. గతంలో ప్రతిపాదనలు అందించా.. వాటికి నిధులు తేవడానికి సమావేశాలను ఉపయోగించుకుంటా.

**- కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్యే, మానకొండూర్**



**మౌలిక వసతులపై.. :** గత సమావేశాల్లో పలు అంశాలను ప్రస్తావించగా ఇంటిగ్రేటెడ్ స్కూల్‌కు రూ.200 కోట్ల నిధులు వచ్చాయి. గంగాధరకు డిగ్రీ కళాశాల మంజూరైంది. కొండగట్టుకు నిధులు వస్తున్నాయి. వీటితోపాటు నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు పెద్దమొత్తంగా నిధులు ఇవ్వమని సభలో కోరుతా. సాగునీటి ప్రాజెక్ట్‌లకు తగినన్ని నిధులు అందిస్తే వీలైనంత తొందరగా పెండింగ్ పనులు పూర్తవుతాయనే విషయాన్ని ప్రస్తావించి నిధులు తీసుకొస్తా.

**- మేడిపల్లి సత్యం, ఎమ్మెల్యే, చొప్పదండి**



**పంటలకు నీళ్లివ్వాలని.. :** మా నియోజకవర్గంలో చివరి గ్రామాలకు సాగు నీరందడం లేదు. పంటలకు నీళ్లివ్వాలని డిమాండ్ చేస్తా. నేను కొట్లాడితే మంజూరు చేసిన దళితబంధు డబ్బులు ఇంకా లబ్ధిదారుల ఖాతాల్లో ఎందుకు వేయలేదో ప్రశ్నిస్తా. ఉప్పల్, శనిగరం, చల్లూరు, వావిలాల గ్రామాలను మండల కేంద్రాలుగా మార్చాలని సభలో కోరుతా. కల్వల ప్రాజెక్టు నిర్మించాలని చెబుతా. కమలాపూర్‌లో అసంపూర్తిగా ఉన్న బస్టాండ్‌కు నిధులు మంజూరు చేయమని ప్రస్తావిస్తా.

**-పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యే, హుజూరాబాద్**

## రేపు దివ్యాంగులకు అవగాహన సదస్సు

**కరీంనగర్ మంకమ్మతోట, న్యూస్‌టుడే:** జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి ఆదేశాల మేరకు యూనిక్ డిసెబిలిటీ ఐడీ కార్డు (యూడీఐడీ)పై ఈనెల 13న అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు జిల్లా మహిళా, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ సంక్షేమ అధికారి సబితకుమారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. డీఆర్‌డీవో, గవర్నమెంట్ జనరల్ ఆసుపత్రి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఆడిటోరియంలో గురువారం ఉదయం 11 గంటలకు సదస్సు ఉంటుందని తెలిపారు. జిల్లాలోని దివ్యాంగులందరు హాజరుకావాలని కోరారు.


ఈనాడు

కరీంనగర్

బుధవారం మార్చి 12, 2025




# సేవల్లో మార్పు.. అది నా మార్కు

- భూకబ్జాలపైనా ప్రత్యేక దృష్టి
- ఈనాడు-ముఖాముఖిలో సీపీ గౌష్ ఆలం



ఈనాడు, కరీంనగర్

శాంతిభద్రతల పరిరక్షణ.. నేరాల అదుపునకు చర్యలు.. ఆర్థిక నేరాలపై దృష్టి. ఇలా భిన్నమైన పంథాలో పోలీసు సేవల్లో మార్పు చూపిస్తామని కరీంనగర్ పోలీసు కమిషనర్ గౌష్ ఆలం అన్నారు. ఇటీవల సీపీగా బాధ్యతలు చేపట్టిన ఆయన 'ఈనాడు-ముఖాముఖి'లో మాట్లాడుతూ.. సంస్కరణలు, సాంకేతిక సాయంతో అసలైన మార్కును కనబరుస్తామని చెప్పారు. గంజాయిపై కొరడా ఝుళిపిస్తామని.. దొడ్డిదారిన తరలిస్తున్న ఇసుక ఇతర రవాణాలపై నిఘా పెంచుతామన్నారు. కమాండ్ కంట్రోల్ వ్యవస్థను మరింత మెరుగుపరుస్తూనే ట్రాఫిక్ చిక్కుముడులను విప్పుతామంటున్న సీపీ మాటలిలా..

### సత్వర స్పందనతో..

పోలీసు యూనిఫామ్ బాధ్యతలు సరిగ్గా నిర్వహిస్తాం. ఏ ఫిర్యాదు అందినా సత్వర స్పందనతో బాధితుడికి అండగా ఉంటాం. ముఖ్యంగా ప్రజాభిప్రాయాలకు అధిక ప్రాధాన్యమిస్తాం. మా పనితీరుకు కొలమానంగా దీన్ని భావిస్తాం. అందుకనే డీజీపీ ఆదేశాలతో ప్రతి ఠాణాలో క్యూఆర్ కోడ్ వ్యవస్థను ఏర్పాటు చేశాం. దాన్ని పక్కాగా అమలు చేస్తూ ప్రజలకు అందే సేవలపై పారదర్శకంగా వ్యవహరిస్తాం.

● మా పనితీరు విషయంలో ప్రజాభిప్రాయాలను గౌరవిస్తూ వారికి న్యాయం చేస్తాం. ప్రస్తుతం డయల్ 100కు ఎలా స్పందిస్తున్నామో.. అదేవిధంగా క్యూఆర్ కోడ్ ద్వారా అందే సలహాలు, సూచనలు స్వీకరిస్తూ మంచి పోలీసింగ్‌ను కరీంనగర్ కమిషనరేట్‌లో చూపిస్తాం. కేవలం పోలీసులనేది ఒక వైపు మాత్రమే కాకుండా ప్రజలు అనే మరో వైపునకు కూడా కచ్చితంగా ప్రాధాన్యమిస్తాం. ప్రజలు చెప్పింది తప్పకుండా వింటాం.

### భద్రతకు ప్రాధాన్యం

మహిళల భద్రతకు ప్రాధాన్యమిస్తాం. షీటీంల పనితీరు మరింత పకడ్బందీగా కొనసాగిస్తాం. ప్రజల శాంతిభద్రతల పరంగా ఎలాంటి విఘాతాలు తలెత్తకుండా తగిన కార్యాచరణను అన్నింటా అమలు చేస్తాం. టాస్క్‌ఫోర్స్ బృందాల పర్యవేక్షణ పెరుగుతుంది. పెట్రోలింగ్ వ్యవస్థను పక్కాగా కొనసాగిస్తాం. రహదారుల ప్రమాదాల నివారణకు అవసరమైన చోట భద్రత చర్యలను ఇతర శాఖల సమన్వయంతో చేపడతాం.

### ఆర్థిక నేరాలపైన..

ఇప్పటి వరకు అమలవుతున్న ఎకనామిక్ అఫెన్స్ వింగ్(ఈఓడబ్ల్యూ)ను యథావిధిగా కొనసాగిస్తాం. ఇందుకోసం ఏర్పాటు చేసిన ప్రత్యేక బృందాలు ఆర్థిక నేరాలు, భూకబ్జాలపై ప్రత్యేక దృష్టిపెడతాయి. వీటితోపాటు చిట్‌ఫండ్స్ మోసాలతోపాటు వడ్డీవ్యాపారులపై నజర్ పెడతాం. సామాన్యులను ఇబ్బందిపెట్టే ఏ చర్యను కూడా కొనసాగనివ్వం.

● పట్టణ ప్రాంతం ఎక్కువగా ఉన్న కరీంనగర్‌లో నేరాల తగ్గుదల పరంగా ప్రత్యేక ప్రణాళికను అమలు చేస్తాం. గతేడాది 7,300 వరకు కేసులయ్యాయి. ముఖ్యంగా సైబర్ నేరాల విషయంలో మరింత ప్రజలను జాగృతం చేస్తాం. ఆధునిక సాంకేతికతను పోలీసు సేవల్లో సమగ్రంగా ఉపయోగించుకుంటాం. గతంలో మాదిరిగా డ్రోన్‌ల ద్వారా అసాంఘిక కార్యాకలాపాలను గుర్తిస్తాం. సీసీ కెమెరాలు సరిగ్గా పనిచేసే విధంగా వ్యవస్థను ప్రక్షాళన చేస్తాం. నిఘా పెంచుతాం.

● పోలీసుల సంక్షేమానికి అవసరమైన చర్యలు తీసుకుంటాం. న్యాయం కోసం ఠాణా మెట్లు ఎక్కే వారికి అండగా నిల్చొంటాం. పోలీసు అంటే ఒకరకమైన భద్రత, బాధ్యత అనే భరోసాను కల్పిస్తాం. ఎక్కడైనా పోలీసుల పనితీరుపై ఆధారాలతో సహా ఫిర్యాదులు అందితే తప్పకుండా చర్యలుంటాయి. అవినీతి అక్రమాలకు పాల్పడిన వారిని ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించం. కఠిన చర్యలు తీసుకుంటాం.

## ఇంటర్ పరీక్ష కేంద్రాల్లో గోడ గడియారాలు



ఇంటర్ పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈసారి సాధారణ చేతిగడియారాలు కూడా పరీక్ష కేంద్రాల్లోకి తీసుకురావద్దనే ఆంక్షలను రాష్ట్ర ఇంటర్ బోర్డు నిర్ణయించింది. పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు సమయం తెలియడంలేదని వారితోపాటు తల్లిదండ్రుల నుంచి ఆక్షేపణలు రావడంతో ఇంటర్ బోర్డు అధికారులు ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టారు. కేంద్రాల్లో గోడగడియారాలను ఏర్పాటు చేయాలనే ఆదేశాలు ఇచ్చారు. జిల్లాలో మొత్తం 58 పరీక్ష కేంద్రాల్లో వీటిని ఏర్పాటు చేశారు. సోమవారం నుంచి వీటిని ఏర్పాటు చేయడంతో విద్యార్థులు సమయభావాన్ని పాటిస్తూ పరీక్షలను ప్రశాంతంగా రాస్తున్నారు.

**- న్యూస్‌టుడే, కరీంనగర్ విద్యావిభాగం**

## చేనేత కార్మికులకు రూ.కోటి రుణమాఫీ

న్యూస్‌టుడే, కరీంనగర్ పట్టణం



జిల్లాలో చేనేత కార్మికులు బ్యాంకుల నుంచి వ్యక్తిగతంగా తీసుకున్న రూ.లక్షలోపు రుణాలను మాఫీ చేస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ఉత్తర్వులు కూడా జారీ చేసింది. 2017 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 తేదీ నాటికి రుణాలు పొందిన వారికి ప్రభుత్వం ప్రకటించిన మాఫీ వర్తించనుంది. జిల్లాలో ఎంతమందికి లబ్ధి చేకూరనుందనే వివరాలతో కథనం.

జిల్లాలో రూ.1.09 కోట్లు చేనేత కార్మికులకు మాఫీ వర్తించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. 159 మంది వేర్వేరు బ్యాంకుల్లో రూ.30 వేల నుంచి రూ.లక్ష వరకు వ్యక్తిగత అవసరాలకు రుణాలు పొందారు. ఇందులో సగానికి పైగా కార్మికులు తీసుకున్న రుణాలను బ్యాంకుల్లో చెల్లించారు. వారందరికి చెల్లించిన రుణాలను తిరిగి వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసే అవకాశముంది.

● ప్రభుత్వం ప్రకటించిన విధంగా చేనేత కార్మికులు తీసుకున్న రుణాలు మాఫీ చేస్తూ ఆ డబ్బును బ్యాంకులో జమ చేస్తారు. కానీ రుణాలకు వడ్డీ డబ్బును ప్రభుత్వం ఇస్తుందా? కార్మికులు చెల్లించాలా తేలాల్సి ఉంది.

● ప్రభుత్వం కేటాయించే డబ్బును బ్యాంకులకు జమ చేస్తారు. జిల్లా స్థాయి కమిటీ సమావేశం తర్వాత నిర్ణయం తీసుకుంటారు. ఆ తర్వాత బ్యాంకు అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి ఆయా బ్యాంకుల వారీగా చెల్లించాల్సిన డబ్బులను విభజించి జమ చేస్తారు.

● ఈ విషయంపై జిల్లా చేనేత శాఖ సహాయ సంచాలకుడు విద్యాసాగర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయి ఆదేశాలు రాగానే, రుణ మాఫీ వర్తింపజేస్తామని వివరించారు. వడ్డీ విషయంలో నిర్ణయం రావాల్సి ఉంటుందని పేర్కొన్నారు.

## వినియోగంలో పాత భవనం.. పొంచి ఉన్న ప్రమాదం

### కరీంనగర్ ప్రభుత్వ పాఠశాలలో దుస్థితి ఇది

కరీంనగర్ డాక్టర్స్ వీధిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలోని కొన్ని గదులు శిథిలావస్థలోకి చేరి ఎప్పుడు కూలుతాయో తెలియని పరిస్థితి నెలకొంది. వీటిలోని వరండాను బోధనేతర సిబ్బంది వినియోగిస్తుండగా, కార్యాలయం పాత దస్త్రాలు కొన్ని ప్రయోగ పరికరాలు అందులోనే పెట్టారు. ఈ గదుల పైకప్పు శిథిలాలు కొన్ని చోట్ల కూలిపడుతున్నాయి. ఆంగ్లం, ఉర్దూ మాధ్యమాల్లో మొత్తం 235 మంది విద్యార్థులు చదివే ఈ బడిలో 6 గదులతో నిర్మించిన కొత్త భవనంలో తరగతులు నిర్వహిస్తున్నారు. అదే భవనంలో ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయుల గది కూడా ఉంది. కొత్త గదులు సరిపోకపోవడంతో నాలుగు గదులు రేకుల షెడ్ల కింద నిర్వహిస్తున్నారు. పాత భవనం కింద బోధనేతర సిబ్బందితోపాటు కొందరు ఉపాధ్యాయులు కూర్చుంటుంటారు. కొన్ని సార్లు విద్యార్థులు అటు, ఇటు తిరుగుతుంటారు. పైన పెంకులు కింద పడితే ప్రమాదం జరిగే అవకాశముంది. ప్రస్తుతం ఈ బడిలో స్మార్ట్‌సిటీ పనులు జరుగుతుండటంతో శిథిలమైన గదులను కూల్చివేయాలని డీఈవో నగర పాలక సంస్థకు లేఖ పంపించినా స్పందన లేదు. **- న్యూస్‌టుడే, కరీంనగర్ విద్యావిభాగం**



శిథిలావస్థకు చేరిన బోధనేతర సిబ్బంది గది



శిథిల పైకప్పు కింద కూర్చున్న బోధనేతర సిబ్బంది, ఉపాధ్యాయులు

## వేగంగా విద్యుత్తు సమస్యల పరిష్కారం

న్యూస్‌టుడే, భగత్‌నగర్



పరికరాలతో అత్యవసర బృందం

ప్రకృతి వైపరీత్యాలు, సాంకేతిక సమస్యతో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఏర్పడుతుంది. కొన్ని సార్లు గంటలపాటు కరెంటు సరఫరా నిలిచిపోతుంది. వినియోగదారులకు అంతరాయ సమయాన్ని తగ్గించడానికి యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు తీసుకోవడానికి ఎన్పీడీసీఎల్ అత్యవసర బృందాలను (ఎమర్జెన్సీ రిస్టోర్ టీం) అందుబాటులోకి తెచ్చింది. బృందంలో ఎలాంటి సేవలు అందిస్తుందో ఎస్ఈ ఎం.రమేశ్‌బాబు వివరించారు.

● కరీంనగర్‌కు రెండు, సిరిసిల్ల సబ్ డివిజన్‌కు ఒక వాహనాన్ని కేటాయించారు. అత్యవసర బృందంలో ఆరుగురు సభ్యులు ఉంటారు. వీరు 24 గంటలపాటు అందుబాటులో ఉంటారు. అంబులెన్స్ తరహాలో ఈ వాహనంలో ఉండే బృంద సభ్యులు నిమిషాల్లో చేరుకొని సమస్యను పరిష్కరించి, విద్యుత్తు సరఫరాను త్వరితగతిన పునరుద్ధరిస్తారు. ఈ వాహనాల్లో మరమ్మతుకు అవసరమైన పరికరాలు థర్మోవిజన్ కెమెరాలు, రంపాలు, టార్చ్ లైట్లు, నిచ్చెనలు, ఇన్సులేటర్లు, కండక్టర్లు, కేబుళ్లు ఉంటాయి. వీటి సహాయంతో సిబ్బంది సమస్యను వేగంగా పరిష్కరిస్తారు. కరీంనగర్ సర్కిల్ కార్యాలయంలో ఒక వాహనాన్ని ఎస్ఈ ప్రారంభించారు. సమస్య ప్రాంతాన్ని క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా వీరు తెలుసుకుంటారు.

## రమణీయం.. నారసింహుడి కల్యాణం

**ధర్మపురి, న్యూస్‌టుడే:** జగిత్యాల జిల్లాలోని ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో ముఖ్యఘట్టమైన స్వామివారి కల్యాణ మహోత్సవం మంగళవారం రాత్రి రమణీయంగా జరిగింది. రాష్ట్ర నలుమూలల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలి రాగా.. ఈ ఏడాది నూతన వేదిక శ్రీమఠం స్థలంలో స్వామివారి కల్యాణం నిర్వహించారు. శ్రీ యోగానంద, ఉగ్రానంద నారసింహస్వాములతో పాటు, వేంకటేశ్వర స్వాముల ఉత్సవమూర్తులను పుర వీధుల గుండా ఊరేగించారు. అనంతరం కల్యాణ వేదికపైఉత్సవ మూర్తులను ఆసీనులను చేశారు. దేవస్థానం యాజ్ఞికాచార్యులు కందాళై పురుషోత్తమాచార్యులు, వేద పండితులు బొజ్జా రమేష్‌శర్మ, నంబి శ్రీనివాసాచార్యులు, అర్చకులు, పండితులు సాయంత్రం 7 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు కల్యాణం జరిపారు.



స్వామివారి కల్యాణ క్రతువులో వేద పండితులు

## కాలువలో వ్యర్థం.. అవగాహన లేదని అర్థం



తాగి పడేసే ప్లాస్టిక్ సీసాలు.. టిఫిన్ తిన్న తర్వాత ప్లాస్టిక్ కవర్లు.. ఇల్లు ఊడిచి ఆ చెత్తంతా ఎదురుగా ఉన్న మురుగుకాలువల్లో వేస్తే అదంతా ఎక్కడికి వెళ్తోందనే విషయాన్ని నగర పౌరులు ఆలోచించడంలేదు. ఆ వ్యర్థాలన్నీ ఒక చోట పోగై మురుగు నిలిచి దుర్వాసన వస్తుందని, దోమలు వస్తాయనే విషయాన్ని గ్రహించడం లేదు. తడి, పొడి చెత్తను పారిశుద్ధ్య కార్మికులకు ఇవ్వాలని నగరపాలక అధికారులు అవగాహన కల్పిస్తున్నా మార్పు మాత్రం కనిపించడం లేదు. అందుకు నిదర్శనమే ఆదర్శనగర్-కోర్టు రోడ్డులో మురుగు కాలువల్లోంచి వెలువడిన కవర్లు, ప్లాస్టిక్ సీసాలు.

**- న్యూస్‌టుడే, కరీంనగర్ కార్పొరేషన్**

## ఆహ్లాదం అటకెక్కింది



నగరపాలక సంస్థ పరిధిలోని మహాత్మా జ్యోతిబా పులే సర్కస్ మైదానంలోని పార్కులో ఆట పరికరాల మరమ్మతులను అటకెక్కించారు. లోనికి ప్రవేశించే వారికి దర్జాగా టికెట్ తీసుకుంటుండగా పిల్లలు ఆడుకునే ఆట పరికరాలను మాత్రం బాగు చేయించడం లేదు. గత నెల రోజులుగా ఇలాగే ఉండగా నిర్వాహకులు నిర్లక్ష్యంగా ఉంటున్నారు. ఇప్పటికైనా అధికారులు పరిశీలించి ఆట పరికరాలను వినియోగంలోకి తేచ్చే విధంగా చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. **- న్యూస్‌టుడే, సుభాష్‌నగర్**


ద్వాదశ దినకర్మ

తేది: 01-03-2025 శనివారం రోజున ఉ॥ గం॥ 7:30 ని॥లకు మా తండ్రి గారైన **శ్రీ బిర్వార్ హన్మంతరావు** (Rtd. Physical Director) గారు పరమపదించినారని తెలుపుటకు చింతిస్తున్నాము.

తేది: 12-03-2025 బుధవారము మ॥ 1:00 గం॥లకు ద్వాదశ దినకర్మ జరుపబడును. కావున తామెల్లరు విచ్చేసి మా తండ్రి గారి ఆత్మకు శాంతి చేకూర్చగలరని మనవి.



కీ॥శే॥ బిర్వార్ హన్మంతరావు గారు
(Rtd. Physical Director)
జననం: 6-1-1944 మరణం: 1-3-2025

కార్యస్థలం: మినీ పద్మనాయక ఫంక్షన్ హాల్, జ్యోతినగర్, కరీంనగర్. Cell: 79935 51996, 92469 35364

భార్య: బిర్వార్ సుధాదేవి

కుమారుడు-కోడలు: డా॥ బిర్వార్ పురుషోత్తం-డా॥ రాజశ్రీ

కూతురు-అల్లుడు: జంగేటి మమత-మురళిమనోహర్‌రావు (USA)

కుమారుడు-కోడలు: బిర్వార్ శ్రీనివాస్‌రావు-అక్షణ

సోదరులు-మరదళ్ళు: బిర్వార్ లత-(కీ॥శే॥ సత్యనారాయణ, Rtd. Excise CI)

బిర్వార్ నాగేశ్వర్‌రావు, Ex. కార్పొరేటర్-జయ

మనుమలు, మనుమరాండ్లు మరియు కుటుంబ సభ్యులు

నోట్: ఇదే కార్డుగా భావించి రాగలరు

Dr. PURUSHOTHAM NEUROPSYCHIATRY CENTER
సివిల్ హాస్పిటల్ రోడ్, కరీంనగర్


## మరణ ధ్రువీకరణ.. ఆలస్యంగా విచారణ

న్యూస్‌టుడే, కార్పొరేషన్

జిల్లాలోని పురపాలికలు, నగరపాలికలో జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం జరుగుతోంది. ఆసుపత్రుల నుంచి వచ్చే నివేదికల ఆధారంగా ఆన్‌లైన్‌లో రికార్డులు ఉంటే ఎలాంటి సమస్యలు ఉండటం లేదు. రికార్డుల్లో లేకుండా ఆన్‌లైన్ లేని వాటికి అన్ని రకాల పత్రాలు తీసుకొని దరఖాస్తు చేసే వరకు దరఖాస్తుదారులు ముప్పు తిప్పలు పడుతున్నారు. ముఖ్యంగా మరణ ధ్రువీకరణ పత్రం పొందాలంటే రోజుల తరబడి వేచి ఉండాల్సి వస్తోంది.

ఇంటి వద్ద అనారోగ్యం, ప్రమాదాల బారిన పడిన వారు మార్గమధ్యలో చనిపోతే ఆసుపత్రి రికార్డులో ఉండదు. వీటికి నేరుగా నగర, పురపాలికల్లో దరఖాస్తు చేయాల్సి ఉంటుంది. దీనికోసం ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల వాంగ్మూలం, నోటరీ, చనిపోయిన వారి ఆధార్‌కార్డు, దరఖాస్తుదారుడి ఆధార్‌కార్డులపై గెజిటెడ్ సంతకం చేసి, దరఖాస్తు పూరించి నగర పాలికల్లో అయితే ఇన్‌వార్డులో ఇవ్వాలి. ఆ తర్వాత క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాత రికార్డులో నమోదు చేస్తారు.



కరీంనగర్ నగరపాలక కార్యాలయం

### వార్డు అధికారులను ఆదేశించాం

వార్డు అధికారులు ఆయా డివిజన్లలో మరణ ధ్రువీకరణ దరఖాస్తులు వెంటనే తీసుకెళ్లి విచారణ చేయాలని ఆదేశించాం. వారం రోజుల్లోనే జారీ చేయాల్సి ఉంటుందనే విషయాన్ని వారికి వివరించాం. ఎమ్మెల్సీ ఎన్నికల విధులు ఉండటంతో జాప్యం జరిగింది.

**- మల్లీశ్వరి, ఏఎస్‌వో, కరీంనగర్ నగరపాలిక**

### ఆన్‌లైన్ నమోదులో జాప్యం..

నగర పాలక సంస్థ పరిధిలో 60 డివిజన్లకు 60 మంది వార్డు అధికారులు ఉన్నారు. ఆయా డివిజన్లకు సంబంధించిన అన్ని పనులు వీరే చూడాల్సి ఉంటుంది. నెల రోజుల నుంచి మరణ ధ్రువీకరణల దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేయాలని కమిషనర్ ఆదేశాలు జారీ చేశారు. దీంతోపాటు విలీన గ్రామాలకు సంబంధించినవి కూడా ఆయా ఇన్‌ఛార్జి వార్డు అధికారులే పరిశీలించాల్సి ఉండగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.

● నెలకు సుమారు 300 దరఖాస్తులు మరణ ధ్రువీకరణలకు దరఖాస్తులు వస్తుండగా, ఇందులో డివిజన్‌కు అయిదారు ఉంటాయని చెబుతున్నారు. కొందరు వార్డు అధికారులు ఇన్‌వార్డులో వచ్చిన దరఖాస్తులు తీసుకెళ్లి విచారణ చేయడంలేదు. ఒకవేళ చేసినా అందులో కావాల్సిన పత్రాలను నామమాత్రంగా పరిశీలిస్తున్నట్లు సమాచారం. ఒక్కో దరఖాస్తు రోజుల తరబడి పెండింగ్ ఉంటుండగా, ఆన్‌లైన్‌లోకి నమోదు చేయడానికి పది రోజుల సమయం పడుతుందని తెలిసింది.

### ఎన్నాళ్లీ అవస్థలు

వార్డు అధికారులకు మరణ ధ్రువీకరణ పత్రాలను క్షేత్రస్థాయిలో విచారణ చేసేందుకు కొందరికి అవగాహన లేకపోవడంతో దరఖాస్తుదారులు అవస్థలు పడుతున్నారు. గతంలో నగరవ్యాప్తంగా మొత్తం ఏడుగురు జవాన్లు ఉండగా ఏ రోజుకారోజు విచారణ చేసి జనన, మరణ ధ్రువీకరణ విభాగంలో అప్పగించే వారు. వాటిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడంతోనే వారం రోజుల్లోనే మీసేవ ద్వారా మరణ ధ్రువీకరణ తీసుకోవడానికి వీలు ఉండేది. ప్రస్తుతం అలా లేకపోవడం, వార్డు అధికారి ఎవరో డివిజన్ ప్రజలకు తెలియకపోవడం, విచారణలో జాప్యం చేస్తున్నారు.

## చదువుతోనే సమాజంలో గుర్తింపు





మహిళా ఉద్యోగినికి బహుమతి అందజేస్తున్నకలెక్టర్ పమేలా సత్పతి, చిత్రంలో జడ్జి ప్రతిమ

**కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని జిల్లా జడ్జి ప్రతిమ అన్నారు. గెజిటెడ్ అధికారుల యూనియన్, నాన్‌గెజిటెడ్ ఉద్యోగుల యూనియన్ ఆధ్వర్యంలో టీఎన్జీవో భవనంలో మంగళవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి హాజరైన జిల్లా జడ్జి ప్రతిమ మాట్లాడుతూ.. మహిళలు తప్పనిసరిగా చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. బాలురతో సమానంగా బాలికలను పెంచి ఉన్నత చదువులు చెప్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. చదువుతోనే సమాజంలో గుర్తింపు వస్తుందని, ఏ రంగంలో ఉన్నా బాధ్యతలు మరచిపోవద్దని, అవకాశాలు సద్వినియోగం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ.. మహిళలు అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ లక్ష్యాలను సాధించాలని చెప్పారు. కార్యక్రమానికి ముందు ఉద్యోగులకు టీజీవోల సంఘం భవనంలో ఆటల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు ఇచ్చారు. జిల్లా సంక్షేమాధికారి సబిత, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, టీజీవోల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మడిపల్లి కాళీచరణ్, అర్జ రవీందర్, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, కార్యదర్శి సంగెం లక్ష్మణరావు, తదితరులు పాల్గొన్నారు.




అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి

మీ ఉన్నతికై శ్రమించిన, మీ కుటుంబ సభ్యుల / ఆత్మీయుల అంత్యక్రియలు, నిర్యాణం, వర్ధంతి, జయంతి ప్రకటనలు ఈనాడులో తక్కువ ఖర్చుతో ప్రకటనలు ప్రచురణ కొరకు

వివరాలకు సంప్రదించండి

ఈనాడు ప్రకటనల విభాగం

కరీంనగర్: Cell: 99590 97631
80087 09949, 80087 09950
96764 66002, 91549 92462


(c) eenadu

# ఉపయోగమెంతో.. అపాయమూ అంతే!

## లిఫ్ట్‌ల వాడకంపై అవగాహన కీలకం

ఈనాడు, కరీంనగర్

● గతేడాది అక్టోబరు 24న కరీంనగర్ ముకరంపురలోని ఓ భవనంలో నివాసముంటున్న ఒడిశాకు చెందిన బనమాలి మాతాన్(54) లిఫ్ట్‌లో ఇరుక్కొని అక్కడికక్కడే మృతిచెందాడు. ఓ హోటల్‌లో పనిచేసే ఆయన మొదటి అంతస్తు నుంచి పెంట్‌హౌస్‌కు వెళ్లే క్రమంలో లిఫ్ట్ ఒక్కసారిగా కిందకు జారడంతో ఈ ఘటన జరిగింది. నిర్వహణ సరిగా లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగిందని మృతుడి సంబంధీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

● తాజాగా సిరిసిల్లలో 17వ బెటాలియన్ కమాండెంట్ గంగారాం ఓ అపార్ట్‌మెంట్‌లో లిఫ్ట్ తలుపులు తెరుచుకున్నాయని అందులోకి వెళ్లి.. అమాంతంగా కిందకుపడి మృతి చెందిన సంఘటన కలకలం సృష్టించింది.

లిఫ్ట్‌ల నిర్వహణ విషయంలో తలెత్తుతున్న లోపాలకు ఈ ప్రమాదం నిదర్శనం. కరీంనగర్, గోదావరిఖని, జగిత్యాల, కోరుట్ల, పెద్దపల్లిలాంటి పట్టణాల్లోని అపార్ట్‌మెంట్లు, వ్యాపార సముదాయాల్లోని లిఫ్ట్‌ల పరంగా పలువురు చిన్న చిన్న ప్రమాదాల బారిన పడుతున్న సందర్భాలున్నాయి.

### కొరవడిన పర్యవేక్షణ

ఉమ్మడి జిల్లా పరిధిలో దాదాపుగా 12 వేలకుపైగా లిఫ్ట్‌లున్నాయి. ఇందులో గ్రిల్, ఆటోమేటిక్ డోర్‌లాక్, స్ప్రింగ్ డోర్ లాంటివే ఎక్కువగా వాడుతున్నారు. కొన్నేళ్ల కిందటి గ్రిల్స్‌వే ఎక్కువగా ఉన్నాయి. ఇవి తరచూ మొరాయిస్తూ ఇందులో వెళ్లేవారిని ఇరకాటంలో పడేస్తున్నాయి. ఎప్పుడు ఆగిపోతాయో, కింద పడిపోతాయో తెలియని పరిస్థితి పలు పట్టణాల్లో కనిపిస్తోంది. గరిష్ఠంగా ప్రతి మూడు నెలలకోసారి కచ్చితంగా వీటిని సర్వీసింగ్ చేయాల్సి ఉండగా. . పట్టించుకోవడంలేదు.

★ సెన్సార్‌లలో లోపాలు తలెత్తడం, గ్రిల్స్ ఉపకరణాలు పాడైనా కొత్తవి అమర్చకపోవడంతో అవస్థలు తప్పడంలేదు. ముఖ్యంగా ఎంఆర్ఎల్ (మెషిన్ రూమ్ లెస్), హైడ్రాలిక్ లిఫ్ట్‌లతో జాగ్రత్తగా ఉండాలని కరీంనగర్‌కు చెందిన నిపుణులు సూచిస్తున్నారు. విద్యుత్తు సరఫరా నిలిచిపోతే వెంటనే సేవలు పునరుద్ధరించేలా జనరేటర్ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలంటున్నారు.



### నిబంధనలు

★ భవనాలు 13 మీటర్లకన్నా ఎత్తులో ఉంటేనే వీటిని ఏర్పాటు చేసుకోవాలి

★ ఇళ్లలో వినియోగించుకునేవి 272 కిలోల సామర్థ్యానికి మించొద్దు!

★ లిఫ్ట్ వేగం సెకనుకు 0.2 మీటర్లు మించకుండా చూడాలి

★ ఇన్‌స్టాలేషన్, వాడకానికి నిర్వాహకులు రెండు లైసెన్స్‌లు తీసుకోవాలి

★ ఎలివేటర్ ఏర్పాటుకు కనీసం 20-25 అడుగుల స్థలం ఉండాలి.

### జాగ్రత్తలిలా..

★ పూర్తిగా లాక్ పడకుండానే కదిలే లిఫ్ట్‌లతో అప్రమత్తంగా ఉండాలి. పాడైతే వెంటనే బాగుచేయించాలి. పెద్దవారు లేకుండా పిల్లలను అందులో పంపించొద్దు.

★ సామర్థ్యానికి మించి ఎక్కొద్దు. పదే పదే బటన్స్ సైతం నొక్కొద్దు.

★ లిఫ్ట్ తలుపులు పడకముందే వెళ్లాల్సిన అంతస్తు సంఖ్యను నొక్కితే ఇబ్బంది ఎదురవుతుంది.

★ మూసుకుంటున్న తలుపుల మధ్య చేతులు పెట్టొద్దు. సెన్సార్ పనిచేయక ఇరుక్కునే ముప్పు ఉంటుంది.

★ లిఫ్ట్ ఆగితే అలారమ్ నొక్కాలి. మధ్యలో తలుపులు తీసే ప్రయత్నం చేయొద్దు!

★ గ్రిల్ లాంటి లిఫ్ట్‌లకు చిన్నపిల్లలను దూరంగా ఉంచాలి. ఒక్కోసారి ప్రమేయం లేకుండా తెరుచుకోవడంతో లిఫ్ట్ గోడలకు, గ్రిల్స్ తలుపులకు మధ్య వారు పడే అవకాశముంది.

---

# కొంచెం ఆలోచించండి.. ఆయుష్షు పెంచుకోండి

## నేడు జాతీయ ధూమపాన నిషేధ దినం

న్యూస్‌టుడే, గోదావరిఖని

పొగతాగటం ఆరోగ్యానికి హానికరం.. క్యాన్సర్‌కు కారకం అంటూ థియేటర్లలో సినిమా ప్రదర్శనకు ముందు ప్రకటనలు ఇస్తారు. కుటుంబసభ్యులు సిగరేట్(బీడీ) తాగవద్దని కోరుతుంటారు. పాఠశాలలు, కళాశాలల్లో అధికారులు ధూమపానం నివారణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఇన్ని చేసినా రోజురోజుకు ధూమపానం చేసేవారి సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కల్గిస్తోంది. ఉమ్మడి జిల్లాలో బీడీ పరిశ్రమలు ఉండగా.. సిగరేట్లు భారీ ఎత్తున సరఫరా అవుతున్నాయి. యువకుల నుంచి వృద్ధుల వరకు వీటి బారిన పడి ప్రాణాల మీదికి తెచ్చుకుంటారు. ధూమపానం వల్ల కలిగే అనర్థాలు.. ఆరోగ్య సమస్యలపై అవగాహన లేకపోవడంతో బానిసలుగా మారుతున్నారు. మంగళవారం జాతీయ ధూమపాన నిషేధ దినం సందర్భంగా న్యూస్‌టుడే ప్రత్యేక కథనం.

### రోజుకు 4 లక్షల సిగరెట్ల అమ్మకాలు

ఉమ్మడి జిల్లాలో ధూమపానం బారిన పడిన వారు లక్షల్లో ఉంటారు. రోజుకు 4 లక్షలకు పైగా సిగరెట్లను పీల్చేస్తున్నారు. బీడీ, చుట్టా లాంటివి మరో 5 లక్షల వరకు అమ్ముతుంటారు. పాన్‌షాపుల ద్వారానే వీటి అమ్మకాలు ఎక్కువగా జరుగుతున్నాయి. కొందరు రోజుకు ఒకటి నుంచి రెండు డబ్బాల సిగరెట్లు తాగుతుంటారు.

### దుష్ఫలితాలు

★ ఊపిరితిత్తులపై ప్రభావం చూపుతోంది.



★ అన్నవాహిక, మూత్రపిండాల సమస్యలు వచ్చే ప్రమాదం ఉంది.

★ క్యాన్సర్, క్షయలు సంక్రమించొచ్చు.

★ గుండె, రక్తనాళాలను దెబ్బతీస్తాయి.

★ గుండెపోటు వచ్చే ప్రమాదం.

★ అధిక రక్తపోటు, మధుమేహం టైపు-2 వచ్చే అవకాశం.

★ రోగనిరోధకశక్తిని బలహీనపరుస్తోంది.

**ఉమ్మడి జిల్లాలో బాధితులు**

| జిల్లా | క్షయ | క్యాన్సర్ |
|---|---|---|
| కరీంనగర్ | 823 | 188 |
| పెద్దపల్లి | 700 | 111 |
| జగిత్యాల | 359 | 368 |
| సిరిసిల్ల | 250 | 150 |

### బహిరంగ ప్రదేశాల్లో నేరం

★ బహిరంగ ప్రదేశాల్లో పొగ తాగడాన్ని నిషేధిస్తూ 2003లో చట్టం తెచ్చారు.

★ ఈ చట్టప్రకారం బహిరంగ స్థలాల్లో పొగ తాగితే 200 వరకు జరిమానా విధిస్తారు.

★ జైలు శిక్ష కూడా పడే అవకాశం ఉంటుంది

★ 18 ఏళ్లలోపు పిల్లలు పొగతాగడం చట్టవిరుద్ధం

### ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు అవకాశం



పొగతాగడం ఊపిరితిత్తుల క్యాన్సర్‌కు దారి తీయవచ్చు. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్ సోకి అనారోగ్యం బారిన పడి ప్రాణాలకే ముప్పు ఏర్పడుతోంది. దీంతో పాటు జీర్ణాశయ క్యాన్సర్, క్షయలాంటి వ్యాధులు వచ్చే ఆస్కారం ఉంటుంది. శరీరంలోని జీవక్రియను దెబ్బతీస్తుంది.

- రాజశేఖర్‌రెడ్డి, జనరల్ ఫిజిషియన్

### ప్రజలకు అవగాహన కల్పిస్తున్నాం



బహిరంగ ప్రదేశాల్లో పొగతాగడం నేరం. పొగ తాగేందుకు స్మోకింగ్ జోన్‌లను ఎంచుకోవాలి. ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా చేస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం. ఈ విషయాలపై ప్రజలకు అవగాహన కలిగిస్తున్నాం.

- రమేశ్, గోదావరిఖని ఏసీపీ

---

## డా.బీఎన్ శాస్త్రి పురస్కారానికి చెగ్యాం వాసి ఎంపిక



ద్యావనపల్లి సత్యనారాయణ

**వెల్గటూరు, న్యూస్‌టుడే:** హైదరాబాద్‌లోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో 2025 సంవత్సరానికి ధర్మనిధి సాహిత్య డా.బీఎన్ శాస్త్రి పురస్కారానికి రాష్ట్రంలో ఏడుగురు సాహితీవేత్తలు ఎంపికయ్యారు. వీరిలో వెల్గటూరు మండలం చెగ్యాం గ్రామానికి చెందిన డాక్టర్ ద్యావనపల్లి సత్యనారాయణ కూడా ఉన్నారు. ఈయన ప్రస్తుతం తెలంగాణ గిరిజన మ్యూజియంల సంరక్షణాధికారిగా పనిచేస్తున్నారు. తెలంగాణ చరిత్ర, సంస్కృతి, సాహిత్యం, కళలు, పర్యాటకం, గిరిజన సంస్కృతి అంశాలపై 20కి పైగా పుస్తకాలు రాశారు. తెలంగాణ చరిత్ర పూర్వ యుగానికి సంబంధించి రాతి చిత్రలేఖన స్థలాలు, చారిత్రక యుగాలకు చెందిన శాసనాలను వెలుగులోకి తెచ్చారు. రెండు తెలుగు రాష్ట్రాల నుంచి ఉత్తమ పర్యాటక గ్రంథ రచయిత అవార్డులు అందుకున్నారు. 2014లో తెలుగు విశ్వవిద్యాలయం కీర్తి పురస్కారం, 2016లో ఉత్తమ సాహిత్య పురస్కారం ప్రదానం చేశాయి. సత్యనారాయణ డా.బీఎన్ శాస్త్రి పురస్కారాన్ని ఈ నెల 18న సారస్వత పరిషత్తు ప్రాంగణంలో అందుకోనున్నారు.

## అధికారిని బెదిరించి డబ్బు వసూలు.. ముగ్గురి అరెస్టు

**మెట్‌పల్లి, న్యూస్‌టుడే:** ప్రభుత్వ అధికారిని బెదిరించి డబ్బులు వసూలు చేసిన ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు సీఐ నిరంజన్‌రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎస్సై అనిల్‌లు తెలిపారు. మెట్‌పల్లి మండలం రాజేశ్వర్‌రావుపేటకు చెందిన రెంజర్ల అజయ్, ఎన్నం రమేశ్, పట్టణానికి చెందిన బత్తుల భరత్, జెట్టి లక్ష్మణ్‌లు ఇసుక, మొరం రవాణా, సెటిల్‌మెంట్లు చేస్తూ అమాయకులను బెదిరించి డబ్బులు వసూలు చేసేవారు. ఫిబ్రవరి 12న అజయ్ మొరం అక్రమంగా రవాణా చేస్తుండగా.. డీఈ అరుణోదయ్‌కుమార్, వర్క్ ఇన్‌స్పెక్టర్ లస్మయ్యలు అడ్డుకున్నారు. రమేశ్ డీఈని దూషించాడు. ఆ తర్వాత భరత్ డీఈకి ఫోన్ చేసి కులం పేరుతో దూషించావని.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెడతామని బెదిరించారు. కేసు పెట్టకుండా ఉండేందుకు రూ.3 లక్షలు డిమాండ్ చేశారు. 15న లక్ష్మణ్ డీఈకి ఫోన్ చేసి సమస్య పరిష్కరించుకోవాలని బెదిరించారు. డీఈ భయపడి భరత్‌కు రూ.1.10 లక్షలు ఫోన్ ద్వారా ట్రాన్స్‌ఫర్ చేసి రూ.40 వేల నగదు ఇచ్చారు. ఆ తర్వాత రూ.1.50 లక్షలు ఇవ్వాలని, లేకపోతే చంపుతామని బెదిరించగా. . డీఈ ఈ నెల 6న ఫిర్యాదు చేశారు. అజయ్, భరత్, లక్ష్మణ్‌లను అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చినట్లు పోలీసులు తెలిపారు. పరారీలో ఉన్న రమేశ్‌ను పట్టుకుంటామని చెప్పారు.

## గంజాయి చాక్లెట్ల పట్టివేత



**కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే:** ఉపాధి నిమిత్తం వలస వచ్చిన ఇద్దరు యువకులు కరీంనగర్‌లో గంజాయి చాక్లెట్లు విక్రయిస్తూ పోలీసులకు పట్టుబడ్డారు. కరీంనగర్ మూడో ఠాణా సీఐ జాన్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... ఉత్తర్‌ప్రదేశ్‌లోని బస్తీ జిల్లాకు చెందిన మహేష్‌కుమార్ గౌతమ్ కుటుంబంతో 8 ఏళ్ల కిందట తల్లిదండ్రులతో కలిసి ఉపాధి నిమిత్తం కరీంనగర్‌కు వచ్చాడు. ప్రస్తుతం కాపువాడలో నివాసముంటూ పాన్ దుకాణం నడుపుతున్నాడు. ఉత్తర్‌ప్రదేశ్ మహారాజ్ గంజ్ జిల్లాకు చెందిన బబ్లు సైతం తల్లిదండ్రులతో కలిసి కరీంనగర్‌కు వలస వచ్చాడు. ప్రస్తుతం అశోక్‌నగర్‌లో అద్దెకు ఉంటూ పెయింటర్‌గా పని చేస్తున్నాడు. ఇద్దరు యువకులు పది రోజుల కిందట ఉత్తర్‌ప్రదేశ్‌కు వెళ్లి గంజాయి చాక్లెట్లను తీసుకొని కరీంనగర్‌కు వచ్చారు. సోమవారం హౌసింగ్‌బోర్డుకాలనీ ఓపెన్ జిమ్ సమీపంలో మహేష్‌కుమార్, బబ్లు అనుమానాస్పదంగా పోలీసులకు కనిపించడంతో వారిని అదుపులోకి తీసుకొని విచారించారు. వారి వద్ద 1460 గ్రాముల గంజాయి చాక్లెట్లను గుర్తించారు. వాటి విలువ సుమారు రూ.3 వేలు ఉంటుందని సీఐ తెలిపారు. వారిద్దరిని అరెస్టు చేసి జైలుకు పంపించారు.

---

# గ్రూప్-2లో విరిసిన కుసుమాలు

ఉన్నత కొలువు సాధించేందుకు వీరంతా ఒడుదొడుకులు ఎదుర్కొన్నారు. కొందరు ఇతర ఉద్యోగాలు చేస్తూ లక్ష్య సాధనలో ఎదురైన కష్టాలను దాటారు. ఎట్టకేలకు వారు రాసిన గ్రూప్-2 ఫలితాల నిరీక్షణకు మంగళవారంతో తెరపడింది. ఉమ్మడి జిల్లా విద్యా కుసుమాలు ఉత్తమ ర్యాంకులు సాధించి ఔరా అనిపించారు.

- న్యూస్‌టుడే యంత్రాంగం:

### జూనియర్ అసిస్టెంట్ సత్తా



**సుభాష్‌నగర్(కరీంనగర్):** గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో 22వ ర్యాంకు, జిల్లాస్థాయిలో మొదటి ర్యాంకు సాధించారు కరీంనగర్ జిల్లా చెర్లబూత్కుర్‌కు చెందిన **గుజ్జెటి సంతోష్‌కుమార్.** ఇదివరకు గ్రూప్-4, ఆర్ఆర్‌బీ, ఎన్టీపీసీలో ఉద్యోగాలు తెచ్చుకున్నారు. ప్రస్తుతం సంతోష్ కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

### మహిళా విభాగంలో..



**ధర్మారం:** వీఆర్వో, జూనియర్ అసిస్టెంటు ఉద్యోగాలు సాధించిన ధర్మారానికి చెందిన **మూటపెల్లి దివ్యశ్రీ..** తాజాగా గ్రూప్-2 ఫలితాల్లోనూ 386.245 మార్కులతో సత్తాచాటారు. రాష్ట్ర వ్యాప్తంగా 169వ ర్యాంకు, కాళేశ్వరం జోన్‌లో మహిళల విభాగంలో రెండో ర్యాంకు సాధించారు. ప్రస్తుతం ధర్మారం తహసీల్దారు కార్యాలయంలో జూనియర్ అసిస్టెంటుగా ఉన్నారు.

### అభినందనల వెల్లువ



**చందుర్తి:** రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం మర్రిగడ్డకు చెందిన ఎగుమామిడి **అఖిల్‌రెడ్డి** గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 34వ ర్యాంక్ సాధించారు. ఆయనను పలువురు అభినందించారు.

### 24వ ర్యాంకు..



**ఇల్లంతకుంట:** సిరిసిల్లా జిల్లాలోని ఇల్లంతకుంట మండలం అనంతగిరికి చెందిన **గొట్టిపర్తి రాకేశ్** గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 24వ ర్యాంకు సాధించారు. ప్రస్తుతం సిరిసిల్లలో ఎక్సైజ్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

### ఐఏఎస్ లక్ష్యంగా..



**కరీంనగర్ విద్యావిభాగం:** సైదాపూర్ మండలం ఎక్లాస్‌పూర్‌కు చెందిన **శాంతపురి నిఖిల్‌రెడ్డి** గ్రూప్-2 ఫలితాల్లో 70వ ర్యాంకు సాధించారు. గతేడాది గ్రూప్-4లో రాష్ట్ర స్థాయిలో 7వ ర్యాంకు సాధించి జిల్లా ట్రెజరీ కార్యాలయంలో జూనియర్ అకౌంటెంట్‌గా ఉద్యోగం చేస్తున్నారు. 2018 గ్రూప్-4 ఫలితాల్లోనూ 6వ ర్యాంకు సాధించి కరీంనగర్ పోలీస్ శాఖలో జూనియర్ అసిస్టెంట్‌గా విధుల్లో చేరి రాజీనామా చేశారు. ఐఏఎస్ అధికారి కావాలనేది తన లక్ష్యమని చెబుతున్నారు.

### గ్రూప్-1లో ప్రతిభ



**సిరిసిల్ల అర్బన్:** సోమవారం విడుదలైన గ్రూప్-1 ఫలితాలలో 499.5 మార్కులు సాధించారు రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం అనంతపల్లి గ్రామానికి **కన్నం హారిణి.** ఎన్ఐటీ వరంగల్‌లో ఈఈఈ చదివి.. సాఫ్ట్‌వేర్ డెవలపర్‌గా పనిచేస్తున్నారు. గ్రూప్స్‌పై ఉన్న మక్కువతో ఉద్యోగం వదిలేసి సన్నద్ధమయ్యారు.

### తల్లి ప్రోత్సాహంతో..



**మానకొండూర్:** తండ్రి కోల్పోయిన బాధను దిగమింగుతూ తల్లి ప్రోత్సాహంతో గ్రూపు-1 ఫలితాల్లో మానకొండూర్‌కు చెందిన యువతి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. తెలంగాణ స్టడీ సర్కిల్‌లో గ్రూప్-1కు సన్నద్ధమై.. 456 మార్కులు సాధించారు. ఆరేళ్ల కృషికి ఫలితం దక్కనుందని **మహేశ్వరి** హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### గ్రూప్-1, 2, 4 లోనూ..



**సిరిసిల్ల(విద్యానగర్):** సిరిసిల్లకు చెందిన **బుర్ర భువన..** ఇప్పటికే గ్రూప్-4 సాధించి కలెక్టరేట్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తుండగా.. తాజాగా వెలువడిన గ్రూప్-1లో 456 మార్కులు, గ్రూప్-2లో 363వ ర్యాంకు సాధించారు. గతంలో గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్‌లో మూడేళ్లపాటు అసిస్టెంట్ ఇంజనీర్‌గా ఉద్యోగం చేశారు.

### పట్టుబట్టి... విజయం సాధించి



**గంభీరావుపేట:** మండలంలోని మల్లారెడ్డిపేటకు చెందిన **సంతోష్..** గ్రూప్-2 ఫలితాల్లో 235వ ర్యాంకు సాధించారు. 2022లో సింగరేణిలో జూనియర్ అసిస్టెంట్, అనంతరం ఎక్సైజ్ కానిస్టేబుల్, గతేడాది గ్రూప్-4లో ఉద్యోగం సాధించారు. ప్రస్తుతం సిరిసిల్ల జిల్లా కలెక్టరేట్‌లో ఎస్టీవోగా విధులు నిర్వహిస్తున్నారు.

### రెండు కొలువులు కైవసం



**జమ్మికుంట:** గ్రూప్-2 పరీక్ష ఫలితాల్లో ఇల్లందకుంట మండల కేంద్రానికి చెందిన కాంతాల **సాయి ప్రశాంత్‌రెడ్డి** రాష్ట్ర స్థాయిలో 95వ ర్యాంకు సాధించారు. మల్లారెడ్డి-రజితల కుమారుడైన సాయి ప్రశాంత్‌రెడ్డి 2023లో గ్రూప్-4 పరీక్ష రాసి 703వ ర్యాంకు సాధించగా.. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ శివరాంపల్లిలోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు.

### గతంలో మూడు ఉద్యోగాలు..



**వేములవాడ గ్రామీణం:** గ్రూప్ 2 పరీక్షలో 402.5 మార్కులతో రాష్ట్ర స్థాయి 56వ ర్యాంకు సాధించారు కరీంనగర్ జిల్లా కేశవపట్నం మండలం పాపయ్యపల్లికి చెందిన **మీస రంజిత్.** ప్రస్తుతం వేములవాడ మండలం అగ్రహారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్నారు. 2018లో జూనియర్ పంచాయతీ కార్యదర్శి. 2019లో వీఆర్వో ఉద్యోగాలకు ఎంపికయ్యారు.

---



గాయపడిన యువతికి ప్రథమ చికిత్స

## ఉపాధి కూలీలకు కనిపించిన పులి

పరుగు తీసే క్రమంలో యువతికి గాయాలు

**కొడిమ్యాల, న్యూస్‌టుడే:** కొడిమ్యాల మండలం గంగారాంతండా గ్రామ శివారులోని అటవీ ప్రాంతంలో ఉపాధి పనులకు వెళ్లిన కూలీలకు పెద్దపులి కనిపించినట్లు స్థానికులు తెలిపారు. గ్రామానికి చెందిన మహిళ భుక్య గోరీ, యువతి భుక్య దీప్తిలు నర్సరీలో మొక్కలకు నీళ్లు పోయడానికి వెళ్లారు. కొంతదూరంలో పెద్దపులి కనిపించడంతో భయంతో ఒక్కసారిగా ఇద్దరూ పరుగు తీశారు. ఈ క్రమంలో యువతి అదుపుతప్పి కిందపడటంతో గాయాలయ్యాయి. గ్రామస్థులకు, అటవీశాఖ అధికారులకు సమాచారం అందించగా క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తెల్లవారుజుమున పులి గాండ్రిపులు వినిపించినట్లుగా కొందరు రైతులు పేర్కొన్నారు. కొడిమ్యాల అటవీశాఖ రేంజి అధికారి గులాం మొయినొద్దీన్‌ను 'న్యూస్‌టుడే' వివరణ కోరగా పెద్దపులి ఫాజుల్‌నగర్ అటవీ ప్రాంతంలో ఆవాసాన్ని ఏర్పాటు చేసుకొని ఉంటుందని.. నిత్యం సుమారు 35 కిలోమీటర్ల మేర సంచరిస్తుంటుందని తెలిపారు. ఈ క్రమంలో గంగారాంతండా అటవీ ప్రాంతంలో మహిళ, యువతికి పెద్దపులి కనిపించి ఉంటుందని రేంజి అధికారి పేర్కొన్నారు.

## నిలకగా పత్తి గరిష్ఠ ధర

**జమ్మికుంట, న్యూస్‌టుడే:** స్థానిక వ్యవసాయ మార్కెట్‌లో పత్తి ధర నిలకడగా ఉంది. మంగళవారం యార్డుకు 19 ట్రాలీల విడిపత్తి విక్రయానికి రాగా.. బిడ్డింగ్‌లో క్వింటాలుకు కనిష్ఠ ధర రూ. 6,700 గరిష్ఠంగా రూ.7,150 పలికింది. 15 క్వింటాళ్ల బస్తాల పత్తి విక్రయానికి రాగా రూ.5 వేల నుంచి రూ.5,700 దాకా వ్యాపారులు ఖరీదు చేశారు. సోమవారం పలికిన పత్తి గరిష్ఠ ధరే తాజాగా పలికింది.

**చికెన్ ధరలు**

| | |
|---|---|
| ఫాంరేటు | 73-00 |
| రిటైల్ | 95-00 |
| డ్రెస్డ్ | 138-00 |
| స్కిన్‌లెస్ | 157-00 |

---

## పాతాళంలో జలం.. ఎండిన కమతం



వరి పొలంలో గేదెలను మేపుతున్న రైతు వెంకటేశం

వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు అడుగంటి కరీంనగర్ జిల్లా మెట్ట ప్రాంతమైన చిగురుమామిడి మండలంలో వరి, మొక్కజొన్న పంటలు ఎండిపోతున్నాయి. మండలంలో సాగునీటి వసతి సగం గ్రామాలకే ఉండటంతో.. సుమారు 150 ఎకరాల వరకు వరి ఎండిపోతుంది. ఉల్లంపల్లి, నవాబుపేట, గాగిరెడ్డిపల్లి, లంబాడిపల్లి, చిగురుమామిడి గ్రామాలకు సాగునీరు వసతి లేదు. నవాబుపేటకు చెందిన రైతు గూళ్ల వెంకటేశం తనకున్న నాలుగెకరాల్లో వరి సాగు చేయగా.. నీరందక ఎకరం పొలం ఎండిపోయింది. ఎరువులు, కూలీ ఖర్చు కలిపి సుమారు రూ.60 వేలు అయినట్లు వాపోయాడు. మరో వైపు అదే గ్రామానికి చెందిన రైతు కాశవేన వెంకటేశం తన రెండెకరాల్లో వరి వేశాడు. పొట్ట దశకు వచ్చాక బావిలో నీరులేదు. దీంతో ఎకరం పంట ఎండిపోయింది. మిగిలిన ఎకరం పంటకు పక్కనే ఉన్న బోరు నుంచి నీటిని బావిలోకి తరలించుకుంటున్నాడు. సుమారు రూ. 25 వేల వరకు ఖర్చు చేశానని కంట తడి పెట్టాడు.

- న్యూస్‌టుడే, చిగురుమామిడి



బోరు ద్వారా బావిలోకి నీటిని నింపుతూ..

---

# ఎరువుల కర్మాగారంపై బకాయిల భారం

న్యూస్‌టుడే, ఫెర్టిలైజర్ సిటీ

యూరియా ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న రామగుండం ఎరువుల కర్మాగారం(ఆర్ఎఫ్‌సీఎల్)కు నిర్వహణ పరంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రామగుండంలో ఎరువుల కర్మాగారం ఏర్పాటు చేస్తున్న సమయంలో అప్పటి రాష్ట్ర ప్రభుత్వం కొన్ని రాయితీలు ప్రకటించింది. కొన్ని అమలులోకి వచ్చినా.. ఆర్థిక అంశాలు ఆచరణకు నోచకోక సంస్థ ఆర్థిక ఇబ్బందుల్లో పడింది. నిర్వహణకు నిధుల కొరత ఏర్పడటంతో బ్యాంకు రుణాలు తీసుకోవాల్సి వస్తోంది. దీంతో రుణ, వడ్డీల భారం తప్పడం లేదు.

### అయిదేళ్లుగా అందటం లేదు

రామగుండంలో మూతపడ్డ ఎఫ్‌సీఐ ఎరువుల కర్మాగారం స్థానంలో ఆర్ఎఫ్‌సీఎల్ ఏర్పాటుకు ప్రోత్సాహకంగా రాష్ట్ర ప్రభుత్వం రాయితీలతో పాటు 11 శాతం వాటాను సైతం తీసుకుంది. రహదారి సదుపాయం, ఎల్లంపల్లి నుంచి నీరు, విద్యుత్తులో రాయితీ ఇవ్వనున్నట్లుగా ప్రభుత్వం ప్రకటించగా.. కొంత మేర రోడ్డు నిర్మించారు. మిగతా రోడ్డు, విద్యుత్తు దీపాల ఏర్పాటునకు నగరపాలిక నిధులు వెచ్చిస్తున్నారు. ఎల్లంపల్లి నుంచి నీరు, ఎన్పీడీసీఎల్ నుంచి విద్యుత్తు సరఫరా బిల్లుల్లో రాయితీ అందడం లేదు. స్టాంపు డ్యూటీ, రాయితీ, వ్యాట్, జీఎస్టీ కలిపి రాష్ట్ర ప్రభుత్వం రూ.273.5 కోట్లు కర్మాగారానికి బాకీ పడింది. ఉత్పత్తి ప్రారంభం నుంచి అయిదేళ్లలో యూనిట్‌కు రూ.1 చొప్పున రాష్ట్ర ప్రభుత్వం సుమారు రూ.16 కోట్ల విద్యుత్తు బిల్లులు చెల్లించాల్సి ఉంది.



రామగుండం ఎరువుల కర్మాగారం

**ఆర్ఎఫ్‌సీఎల్‌కు రాష్ట్ర ప్రభుత్వ బకాయిలు (రూ.కోట్లలో)**

| విభాగం | బకాయిలు |
|---|---|
| స్టాంప్ డ్యూటీ | 34.5 |
| విద్యుత్తు బిల్లులు | 16.0 |
| వ్యాట్, జీఎస్టీ | 223.0 |

### నెలకు సుమారు రూ.400 కోట్లు

కర్మాగారం నిర్వహణలో కీలకమైన గ్యాస్ వినియోగం బిల్లు ప్రతి నెల సుమారుగా రూ.350 నుంచి రూ.370 కోట్ల వరకు వస్తోంది. విద్యుత్తు బిల్లులు రూ.1.5-2 కోట్ల వరకు అవుతాయి. నీటి బిల్లులు రూ.15 లక్షలు తప్పనిసరిగా ఆయా సంస్థలకు చెల్లించాల్సిందే. అధికారులు, ఉద్యోగులు, ఒప్పంద కార్మికుల వేతనాలు, నిర్వహణ ఖర్చులు సుమారు రూ.10 కోట్ల వరకు ఉంటాయి. సుమారు ఆరు నెలల క్రితం యూరియా నిల్వలు గోదాముల్లో నిలిచిపోవడంతో సబ్సిడీ అందలేదు. దీంతో జూన్‌లో బ్యాంకు రుణం తీసుకుంటే తప్ప నెలవారి నిర్వహణ బిల్లులు చెల్లించలేని పరిస్థితులు నెలకొన్నాయి.

---

## జోన్-2 ఆయకట్టుకు నీటి విడుదల

**జగిత్యాల వ్యవసాయం, న్యూస్‌టుడే:** శ్రీరామసాగర్ జలాశయం నుంచి జగిత్యాల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాల్లోని ఎల్ఎండీ ఎగువనగల జోన్-2 ఆయకట్టుకు మంగళవారం నుంచి నీటిని విడుదల చేస్తున్నారు. జోన్-2 ఆయకట్టుకు ప్రస్తుత నీటితడిని ఈ నెల 18వ తేదీ వరకు విడుదల చేయనున్నారు. ఈ నెల 25వ తేదీ నుంచి ఏప్రిల్ 2వ తేదీ వరకు మరో నీటితడిని వదలటంతో జోన్-2 పరిధిలో యాసంగి నీటి తడుల ప్రణాళిక పూర్తవుతుంది. జగిత్యాల జిల్లాలోని జోన్-1 ఆయకట్టుకు ఈ నెల 18 నుంచి 25 వరకు ఒకతడి, ఏప్రిల్ 2 నుంచి 9 వరకు చివరి నీటితడిని వదులుతారు. ఎస్సారెస్పీ నుంచి ప్రస్తుతం అన్ని కాలువలు, ఎత్తిపోతలు, మిషన్ భగీరథకు 7,937 క్యూసెక్కుల చొప్పున నీటిని వదులుతున్నారు.

## స్థిరంగా ఉష్ణోగ్రతలు

**జగిత్యాల ధరూర్‌క్యాంపు, న్యూస్‌టుడే:** పెద్దపల్లి జిల్లాలో మంగళవారం 18.8 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ, 37.6 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నెలకొన్నాయి. కరీంనగర్ జిల్లాలో 19.1, 36.9, జగిత్యాల జిల్లాలో 19.1, 35.9, రాజన్న సిరిసిల్ల జిల్లాలో 18.2 డిగ్రీల సెల్సియస్ కనిష్ఠ, 36.2 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. రాగల ఐదు రోజుల్లోనూ కనిష్ఠ ఉష్ణోగ్రతల్లో పెరుగుదల ఉంటుందని.. పొడి వాతావరణం నెలకొంటుందని జగిత్యాల పరిశోధన స్థానం ఏడీఆర్ డి.శ్రీలత పేర్కొన్నారు.

---

EENADU Classifieds

MARRIAGE SERVICES

శ్రీ సిరి మ్యారేజ్ బ్యూరో. మా వద్ద అన్ని కులాలకు మొదటి, రెండవ మరియు లేట్ వివాహ సంబంధాలు చూడబడును. శ్రీనివాస్. Cell: 99124 20509, Karimnagar.

REAL ESTATE

LAND FOR SALE

6 or 16 Guntas Land Karimnagar to Hyd Highway Road RK Colony with House and Borewell. Cont: 9848043704/ 7780646886.

TO LET

COMMERCIAL

అద్దెకు ఇవ్వబడును. 16 1/2 Feets వెడల్పు, 62 Feets పొడవు గల రెండు షెట్టర్ల షాపులకి అద్దెకు ఇవ్వబడును. అడ్రస్: 2వ బైపాస్ రోడ్, వేములవాడ. Cell: 96039 33294, 95026 57313.

JOBS

Wanted Wardens: Any Degree Clerk - Typist: Type writing English (Lower or Higher must) Oxford High School, Ramnagar, Karimnagar. Cell: 83411 24442.

కరీంనగర్‌లోని ప్రముఖ మెగా ఫార్మసీలో డాక్టర్ ప్రిస్క్రిప్షన్ చూసి కస్టమర్లకు మందులు ఇవ్వడానికి అనుభవం ఉన్న సీనియర్లు కావలెను. మరియు సీనియర్ సిస్టమ్ ఆపరేటర్ కావలెను. నెలకు జీతం 15-25 వేలు. సంప్ర: Cell: 90595 49808.

కన్సల్టెన్సీ కాదు VIP ఇంట్లో పెద్దవాళ్లని చూసుకోవడానికి స్త్రీ/పు॥ ఆయా, నర్సులు, వంటవారు, RMP & డాక్టర్స్ కావలెను. జీ॥ 15-40 వేలు. ఫ్రీ రూమ్ + భో॥. Hyd. 6309020999.

గార్మెంట్స్‌లో వర్క్ చేయుటకు కటింగ్ మాస్టర్ కావలెను. & మా వర్క్‌షాప్‌లో పీస్‌వర్క్‌పై షర్ట్స్, పాంట్స్, పైజామాలు, లంగాలు స్టిచ్చింగ్ చేయుటకు లేడీ వర్కర్లు కావలెను. సెల్: 82472 44283. KNR.

TOURS AND TRAVELS

బస్సులు బాడుగలకు, వివాహములు, యాత్రలు, స్కూల్స్, మీటింగులు, ఫంక్షన్లకు, కంపెనీలకు మొదలగు వాటికి మా బస్సులు బాడుగకు ఇవ్వబడును. క్వాలిటీ మోటార్స్. ✆ 93812 21811.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్పు, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book Your 5 Lines Classified Advertisement for B & W Rs.490/- Only Colour Rs. 575/- Only GST 5% Applicable in Classifieds on any day For further details Contact: Karimnagar: 99590 97631 80087 09949

ఈనాడు దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు Cell: 99590 97631 ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి Cell: 80085 14779



(c) eenadu

**మేమున్నాం.. మీకు తోడుగా...**
(10 AM TO 1 PM)
కరీంనగర్ - 8008573500
గంగాధర - 8008573508
మానకొండూర్- 8008573527
హుజూరాబాద్-8008573513
కరీంనగర్ గ్రామీణ- 8008573536

**కార్పొరేషన్:** నాకాచౌరస్తా బస్ స్టాపు దగ్గర వాల్వు కోసం తవ్వి వది లేయడంతో ప్రయాణికులకు ఇబ్బందికరంగా మారింది? **- నిజాముద్దీన్**
**సమాధానం:** మరమ్మతులు పూర్తి చేస్తాం.
**- నీటి విభాగం అధికారి, నగరపాలిక**

**సుభాష్‌నగర్:** జ్యోతినగర్ కుర్మవాడలో జె/6/12 విద్యుత్తు స్తంభానికి నెల రోజులుగా వీధిదీపం వెలగడం లేదు? **- పి.రాజహర్ష వర్ధన్**
**సమాధానం:** పరిశీలించి చర్యలు తీసుకుంటాం.
**- వీధిదీపాల విభాగం అధికారి, నగరపాలిక**

**చొప్పదండి:** పురపాలక సంఘం పరిధిలో మర్లవాడ ప్రాంతంలో చెత్తాచెదారం పేరుకుపోయింది? **- స్థానికులు**
**సమాధానం :** సిబ్బందిని పంపి, సేకరించేలా చర్యలు తీసుకుంటాం.
**- అంజయ్య, శానిటరీ ఇన్‌స్పెక్టర్**

# ఆరు మండలాల ప్రజల ఇబ్బందులు

**ఆర్‌అండ్‌బీలో అధికారుల కొరత**

న్యూస్‌టుడే, హుజూరాబాద్ పట్టణం

రహదారులు, భవనాల శాఖలో అధికారులే కరవయ్యారు. జిల్లా కేంద్రంలో సర్కిల్ అధికారి కార్యాలయం ఉండగా.. హుజూరాబాద్ పట్టణంలో ఉప కార్యనిర్వాహక ఇంజినీర్(డీఈఈ) కార్యాలయముంది. అయితే ఏడెనిమిది నెలలుగా డీఈఈ స్థాయి అధికారి విధులకు హాజరు కాకపోవడం గమనార్హం. ఇక్కడ జూనియర్ సహాయకులు-1, కంప్యూటర్ ఆపరేటర్-1 లేదా 2, ఆఫీస్ సబార్డినేట్లు-2, ఆరుగురు గ్యాంగ్‌మేన్లు ఉండాల్సిన ప్పటికీ.. డిప్యుటేషన్‌పై ఒక జూనియర్ సహాయకులు, ముగ్గురు గ్యాంగ్‌మేన్లున్నారు. డీఈఈ ఉద్యోగ విరమణ గత నవంబర్‌లో ఉండగా.. పదవీ విరమణ పొందేనాటికి ఏడెనిమిది నెలలుగా ఎన్నడూ కార్యాలయానికి వచ్చిన దాఖలాలే లేవు. గతంలో కొన్ని రహదారుల అభివృద్ధి పనులు చేసిన గుత్తేదారులు సైతం కార్యాలయం చుట్టూ తిరిగినా అధికారులు లేకపోవడంతో బిల్లుల కోసం ఇబ్బందులు పడుతున్నారు.


నెలలుగా తాళం వేసి ఉన్న డీఈఈ కార్యాలయ గది

***రోడ్లు అధ్వానం.. పనుల్లో జాప్యం***

కొన్ని నెలలుగా అధికారుల విధుల నిర్లక్ష్యంతో గ్రామాలకు వెళ్లే రహదారులు ధ్వంసమయ్యాయి. హుజూరాబాద్ నుంచి శంకరపట్నం మండలంలోని మెట్‌పల్లి వరకు వెళ్లే రహదారిలో చెక్‌డ్యాం కూలిపోగా.. వీణవంక మండలంలో అంతర్గత రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయి. జమ్మికుంట, వీణవంక మీదుగా కరీంనగర్ వరకు రెండు వరసల రహదారి పనులు నత్తనడకన సాగుతున్నాయి. శంకరపట్నం మండలం సైదాపూర్ నుంచి సోమారం వెళ్లే రహదారి ధ్వంసమైంది. చెల్పూరు, కనుకులగిద్ద నుంచి అంతర్గత దారులు అధ్వానంగా ఉన్నాయి. ఈఈగా బాధ్యతలు స్వీకరిస్తేగాని ఈ సమస్యలు పరిష్కారమయ్యేలా లేవు.

## ఎండిన చెట్టుకు నిప్పు



మండలంలోని తుమ్మనపల్లి శివారులో కరీంనగర్-వరంగల్ జాతీయ రహదారి పక్కన ఉన్న ఎండిపోయిన చెట్టుకు ప్రమాదవశాత్తు నిప్పు అంటుకుంది. దీంతో మంటలు, పొగలు వ్యాపించడంతో గ్రామస్థులు ఆందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది గ్రామానికి చేరుకొని మంటలను ఆర్పివేశారు.

**- న్యూస్‌టుడే, హుజూరాబాద్ గ్రామీణం**

## ప్రమాదకరంగా వంతెన

మండలంలోని మెట్‌పల్లి శివారులోగల వంతెన ప్రమాదకరంగా ఉంది. వంతెన ఇరువైపులా రక్షణ గోడలు కూలిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రాత్రివేళ మరింత అప్రమత్తంగా వాహనాలు నడపాల్సిన పరిస్థితి నెలకొంది. అధికారులు పరిశీలించి వంతెన ఇరు పక్కల మరమ్మతు పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

**- న్యూస్‌టుడే, శంకరపట్నం**



## దుమ్ము తగ్గాలంటే.. నీళ్లు కొట్టాల్సిందే

నగరంలోని హుస్సేనీపుర ప్రాంతంలోని పలు మట్టి రహదారులు దుమ్మమయంగా మారుతున్నాయి. వాహనాల రాకపోకలతో ఆ ప్రాంతవాసులు అవస్థలు పడుతుండటంతో స్థానికుల ఫిర్యాదు మేరకు పలు రోడ్లపై నగరపాలక ఆధ్వర్యంలో ట్యాంకర్లతో ఒక పూట నీళ్లను పడుతున్నారు. కాస్త దుమ్ము తగ్గుతుందని, వెంటనే అసంపూర్తి పనులు పూర్తి చేయాలని ఆయా ప్రాంతవాసులు డిమాండ్ చేస్తున్నారు.

**- న్యూస్‌టుడే, సుభాష్‌నగర్**




## మురుగుకాలువల్లేక అవస్థలు

కరీంనగర్ శివారు దుర్శేడులో ఉన్న వీధిలో రహదారిపైన మురుగు పారుతోంది. చుట్టుపక్కల ఇళ్ల వారికి దుర్గంధం వెదజల్లుతోంది. కొత్తగా సీసీ రహదారి నిర్మించారు. కానీ తర్వాత డ్రైనేజీని నిర్మించలేదు. ఈ సమస్యను పరిష్కరించాలని గాంధీ పేపర్ మిల్ సమీప ప్రాంతవాసులు కోరుతున్నారు.



**- న్యూస్‌టుడే, కరీంనగర్ గ్రామీణం**

## తాగునీటికి తండ్లాట



చొప్పదండి మండలంలోని కాట్నపల్లి అనుబంధ గ్రామమైన మల్లన్నపల్లిలో తాగునీటికి సమస్య తలెత్తుతోంది. కుళాయి నీరు సరిపోవడం లేదు. గ్రామంలో రెండు బోరుబావులు ఉన్నా అవి మరమ్మతుకు గురికావడంతో మరింత ఇబ్బందిగా మారింది. ఈ విషయంపై 'న్యూస్‌టుడే' గ్రామ కార్యదర్శి స్వరూపను వివరణ కోరగా బోరుబావులకు మోటార్లు పనిచేయడంలేదన్నారు. వాటి స్థానంలో చేతిపంపులు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. **- న్యూస్‌టుడే, చొప్పదండి**

## జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య

**నేర వార్తలు**

**మానకొండూర్, న్యూస్‌టుడే:** మండల పరిధిలోని పోచంపల్లికి చెందిన ఒకరు మంగళవారం ఆత్మహత్యకు పాల్పడ్డారు. సీఐ లక్ష్మీనారాయణ కథనం మేరకు.. గ్రామానికి చెందిన అంజయ్య(53) కొద్దిరోజులుగా మానసికంగా బాధపడుతుండటంతో పలు ఆసుపత్రుల్లో చూపించిన నయం కాలేదు. జీవితంపై విరక్తి చెందిన ఆయన.. ఇంటి సమీపంలో చెట్టుకు ఉరేసుకొని మృతిచెందారు. కుమారుడు రఘు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

***2 నెలల తరువాత విగతజీవిగా..***


నరసింహాచారి

**సైదాపూర్, న్యూస్‌టుడే:** వైద్యం చేయించుకునే స్తోమత లేక అనారోగ్యంతో మనస్థాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడిన ఘటన రెండు నెలల తరువాత వెలుగులోకి వచ్చింది. సైదాపూర్ ఎస్సై తిరుపతి వివరాల మేరకు.. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ మండలం మహమ్మదాపూర్‌కు చెందిన నరసింహాచారి(53) జనవరి 8న ఇంటి నుంచి వెళ్లిపోయారు. కుటుంబసభ్యులు పోలీసులకు సమాచారమివ్వగా కేసు నమోదు చేశారు. ఆకునూర్ గుట్టల్లో కట్టెలకు వెళ్లినవారికి చెట్టుకు ఉరివేసుకుని అస్తిపంజరంగా కనిపించడంతో పోలీసులకు సమాచారమిచ్చారు. ఘటనా స్థలానికి చేరుకున్న సిబ్బంది పోస్టుమార్టం నిమిత్తం హుజూరాబాద్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. నరసింహాచారిగా బంధువులు గుర్తించడంతో పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

***చికిత్స పొందుతూ మృతి***


కరుణాకర్

**సైదాపూర్, న్యూస్‌టుడే:** మండలంలోని వెంకటేశ్వర్లపల్లికి చెందిన బొడిగె కరుణాకర్ (38) పురుగు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడగా చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. ఎస్సై తిరుపతి, బంధువుల వివరాల మేరకు.. కరుణాకర్ ఈనెల 9న ఆకునూర్ గ్రామం వెళ్లి తిరిగి వస్తుండగా అక్కడ ముగ్గురితో ఘర్షణ పడ్డారు. వారు దూషించడంతో మనస్తాపానికి గురై అదే రోజు పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వరంగల్ ఎంజీఎంకు తరలించగా.. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందారు. సదరు ముగ్గురిపై చర్యలు తీసుకోవాలని మృతుని తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

***జ్వరంతో విద్యార్థిని..***


రమ్య

**హుజూరాబాద్ గ్రామీణం, న్యూస్‌టుడే:** మండలంలోని చెల్పూరుకు చెందిన బండారి రమ్య(15) అనే విద్యార్థిని మంగళవారం జ్వరంతో బాధపడుతూ మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకారం.. రమేష్-సంపూర్ణ దంపతుల చిన్న కుమార్తె రమ్యకు 20 రోజుల క్రితం జ్వరం రావడంతో హనుమకొండలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించారు. మళ్లీ జ్వరం రావడంతో చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎంకు తరలించగా.. మార్గమధ్యలో మృతి చెందారు. రమ్య స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదువుతున్నారు.

## తల్లిదండ్రుల మందలింపు.. పారిపోయిన బాలికలు

గుంటూరులో పట్టుకొని కుటుంబ సభ్యులకు అప్పగింత

**కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే:** ఇన్‌స్టాగ్రాం ద్వారా పరిచయమైన నలుగురు బాలికలు.. తల్లిదండ్రులు మందలించడంతో పారిపోయిన ఘటన మూడు రోజుల కిందట కరీంనగర్‌లో చోటు చేసుకుంది. పోలీసులు వారిని తీసుకొచ్చి తల్లిదండ్రులకు అప్పగించడంతో ఘటన వెలుగులోకి వచ్చింది. కరీంనగర్ వన్‌టౌన్ పోలీసులు తెలిపిన ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన పాఠశాల స్థాయి నలుగురు బాలికలు ఇన్‌స్టాగ్రాం ద్వారా పరిచయమయ్యారు. సమయం దొరికినప్పుడు తల్లిదండ్రుల ఫోన్లతో చాటింగ్ చేసుకునేవారు. ఎప్పుడూ ఫోన్లతో ఉండటంతో తల్లిదండ్రులు అనుమానించారు. వారి ఛాటింగ్ సంభాషణ చూసి కంగుతిన్నారు. వారిని మందలించి.. ఫోన్లు ఇవ్వకుండా కట్టడి చేశారు. తీవ్ర మనస్తాపానికి గురైన బాలికలు తమను కలవకుండా చేస్తున్నారని మనోవేదనకు గురయ్యారు. మూడు రోజుల కిందట నలుగురు కలిసి ఇంటి నుంచి పారిపోయారు. వారి తల్లిదండ్రులు ఒకటో ఠాణా పోలీసులకు ఫిర్యాదు చేయడంతో వారి దర్యాప్తు మొదలుపెట్టారు. ఓ బాలిక వద్ద ఫోన్ ఉండటంతో సాంకేతిక సహాయంతో చూడగా గుంటూరులో ఉన్నట్లు గుర్తించారు. సోమవారం రాత్రి అక్కడికి వెళ్లి.. గుంటూరు పోలీసుల సహాయంతో బాలికలను అదుపులోకి తీసుకున్నారు. మంగళవారం తల్లిదండ్రులకు అప్పగించారు.

## 10 క్వింటాళ్ల బియ్యం పట్టివేత

**వీణవంక, న్యూస్‌టుడే:** ఆటోలో తరలిస్తున్న పది క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నట్లు ఎస్సై తిరుపతి తెలిపారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్‌కు చెందిన మారుపాటి జయశంకర్ గ్రామాల్లో ఇంటింటికి తిరిగి తక్కువ ధరకు రేషన్ బియ్యం కొనుగోలు చేసి అక్రమంగా ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు తెలిపారు. ఆటోను స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేశామన్నారు.

***రెండు ఇసుక ట్రాక్టర్ల..***

**జమ్మికుంట:** పురపాలక పరిధి కొత్తపల్లి, కోరపల్లి సమీపంలో మంగళవారం అక్రమంగా తరలిస్తున్న రెండు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు సీఐ రవి తెలిపారు. విలాసాగర్‌కు చెందిన వాహనాల డ్రైవర్లు, యజమానులపై కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు.

# ఉద్యోగినులకు ఆరోగ్యంపై శ్రద్ధ అవసరం

**కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** ఇంటి పనులతోపాటు ఉద్యోగ బాధ్యతల్లోనూ కీలక పాత్ర పోషిస్తున్న మహిళా ఉద్యోగులు తమ ఆరోగ్యంపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని జిల్లా పాలనాధికారి పమేలా సత్పతి అన్నారు. మంగళవారం స్థానిక టీఎన్జీవోల సంఘం భవనంలో 'ఆరోగ్య మహిళా' కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రారంభించిన కలెక్టర్ మాట్లాడుతూ.. కుటుంబ పనులతోపాటు ఉద్యోగ జీవితంలో తీరిక లేకుండా ఉంటారన్నారు. వారు కచ్చితంగా ఆరు నెలలకోసారి వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ రక్తపోటు, మధుమేహం పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో టీజీవో అధ్యక్ష, కార్యదర్శులు మడిపల్లి కాళీచరణ్, రవీందర్‌రెడ్డి, టీఎన్జీవోల సంఘం జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాసరెడ్డి, సంగెం లక్ష్మణ్‌రావు, డీడబ్ల్యూవో సబిత, ఆరోగ్య శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేయించుకుంటున్న కలెక్టర్ పమేలా సత్పతి

## మందులు లేకుండా నొప్పులు తగ్గించుకోవచ్చు


మాట్లాడుతున్న జిల్లా జడ్జి ప్రతిమ

**చైతన్యపురి, న్యూస్‌టుడే:** ఆక్యుపంక్చర్ వైద్యంతో మందులు లేకుండా నొప్పులు తగ్గించుకోవచ్చని జిల్లా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ అన్నారు. మంగళవారం జిల్లా న్యాయసేవాసదన్ భవన్‌లో కరీంనగర్ బార్ అసోసియేషన్, జిలా న్యాయసేవా అధికార సంస్థ, సంకల్ప్ ఆయుర్వేదిక్ సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రెండు రోజుల ఉచిత వైద్య శిబిరాన్ని ఆమె ప్రారంభించారు. వైద్యులు అనిల్‌కుమార్, రవీందర్, దుర్గప్రసాద్‌లు, తదితరులు పాల్గొన్నారు.

## సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకం

**గంగాధర, న్యూస్‌టుడే:** సమాజ నిర్మాణంలో విద్యార్థుల పాత్ర కీలకమని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధరలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో మంగళవారం రాత్రి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. నియోజకవర్గానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ ఏర్పాటుకు ప్రభుత్వం రూ.200 కోట్లు మంజూరు చేసిందని చెప్పారు. రీజనల్ స్థాయి కోఆర్డినేటర్ సురేష్, పాఠశాల ప్రత్యేకాధికారి వారుణి, తిరుమల్‌రావు, మనోహర్, అంజనీప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

## సీఎం వైఖరిని నిరసిస్తూ ఆందోళన

**తెలంగాణచౌక్ (కరీంనగర్), న్యూస్‌టుడే:** హైదరాబాద్‌లో ఇటీవల జరిగిన అఖిల భారత పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మహాసభలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాళ్లకు షూ వేసుకొని చేనేత మగ్గంపై కూర్చోవడాన్ని నిరసిస్తూ మంగళవారం కరీంనగర్‌లో తెలంగాణచౌక్‌లో పద్మశాలి సంఘం రాష్ట్ర నాయకుడు ఆడిచర్ల రాజు ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. చేనేత మగ్గాన్ని పసుపు నీళ్లతో శుద్ధి చేశారు. కార్యక్రమంలో పట్టణ పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి వంగర ఆంజనేయులు, కోశాధికారి గజవెల్లి కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.


నిరసన తెలుపుతున్న పద్మశాలీ సామాజిక వర్గీయులు

## ఫ్లెక్సీ దుకాణాలు బంద్

**భగత్‌నగర్, న్యూస్‌టుడే:** ఫ్లెక్సీ దుకాణాలను 12వ తేదీ నుంచి 14 వరకు మూసివేస్తున్నామని కరీంనగర్ ఫ్లెక్సీ ప్రింటర్స్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు చిత్రకార్ మణి, దీకొండ రాజు ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రం ప్రభుత్వం ప్రకటించిన జీఎస్టీ, ముడి సరకు, రవాణా ఛార్జీలు అధికం పెరగడంతో, పాత ధరలతో పని చేయలేకపోతున్నామన్నారు. కొత్త ధరలు నిర్ణయించడానికి 42 దుకాణాల యాజమాణులు దుకాణాలను మూసివేస్తున్నామన్నారు.

## లక్ష్మీ నారసింహుడి కల్యాణం

**గంగాధర, న్యూస్‌టుడే:** మండలంలోని ఉప్పరమల్యాలలో మంగళవారం లక్ష్మీ నరసింహస్వామి కల్యాణం వైభవంగా నిర్వహించారు. నాలుగు రోజులపాటు బ్రహ్మోత్సవాలు జరిపేందుకు ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లు చేశారు. అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.


స్వామివారి కల్యాణం తిలకిస్తున్న భక్తులు

**జమ్మికుంట:** ఇల్లందకుంట మండలం చిన్నకోమటిపల్లిలో వెలసిన శ్రీలక్ష్మీ నృసింహస్వామి కల్యాణోత్సవాన్ని మంగళవారం వైభవోపేతంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఛైర్మన్ చంద్రమౌళి, అరుణారాణి, రజిత వేణుగోపాల్ స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

## పెండింగ్ కేసులు పరిష్కరించండి

**కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే:** కరీంనగర్ పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన గౌస్ ఆలం మంగళవారం రాత్రి కరీంనగర్ ఏసీపీ కార్యాలయాన్ని పరిశీలించారు. పట్టణానికి చెందిన పోలీసు ఠాణాలో నమోదవుతున్న కేసులు, వస్తున్న ఫిర్యాదుల రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరించాలన్నారు. అర్బన్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రౌడీషీటర్లు, హిస్టరీ షీటర్లపై నిఘా కొనసాగించాలన్నారు. టౌన్ ఏసీపీ వెంకటస్వామి, సీఐలు కోటేష్, జాన్‌రెడ్డి, శ్రీలత ఉన్నారు.


సమీక్షిస్తున్న సీపీ గౌష్ ఆలం

## కార్యదర్శి అక్రమాలపై విచారణ

**వీణవంక, న్యూస్‌టుడే:** మండలంలోని హిమ్మత్‌నగర్ పంచాయతీ కార్యదర్శిగా గతంలో పనిచేసిన హరీశ్.. గ్రామంలో ఇంటి అనుమతితో పాటు, పింఛన్లు ఇస్తానని డబ్బులు వసూలు చేసినట్లు ఇటీవల గ్రామస్థులు అధికారులకు ఫిర్యాదు చేయడంతో మంగళవారం హుజూరాబాద్ డీఎల్‌పీవో శ్రీనివాస్ విచారణ జరిపారు. ఫిర్యాదుదారులను విచారించి వాంగ్మూలం తీసుకున్నారు. నివేదికను ఉన్నతాధికారులకు పంపిస్తామన్నారు. ఎంపీవో సురేందర్ ఉన్నారు.

## రాష్ట్ర హాకీ ఆటలకు ముస్తాబు!

**హుజూరాబాద్ పట్టణం, న్యూస్‌టుడే :** హుజూరాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈనెల 16 నుంచి 18 వరకు జరిగే హాకీ రాష్ట్రస్థాయి క్రీడలకు నీటిని చల్లుతూ మైదానాన్ని ముస్తాబు చేస్తున్నారు. రాష్ట్ర స్థాయి క్రీడలు కావడంతో క్రీడాకారులకు మైదానం చదునుగా ఉంచేందుకు ముందస్తుగానే పనులు చేపడుతున్నారు.

## పట్టుకున్న వాహనాలకు జరిమానా

**కరీంనగర్ నేరవార్తలు, న్యూస్‌టుడే:** శబ్ద కాలుష్యం వాహనాలతోపాటు మైనర్లు వినియోగించిన ద్విచక్రవాహనాలను కరీంనగర్ ట్రాఫిక్ పోలీసులు పట్టుకున్నారు. సోమవారం కరీంనగర్‌లో వాహనాల తనిఖీ చేపట్టారు. శబ్ద కాలుష్యం చేస్తున్న 8, మైనర్లు వినియోగిస్తున్న నాలుగు ద్విచక్రవాహనాలను పట్టుకున్నట్లు ట్రాఫిక్ సీఐలు కరీముల్లాఖాన్, పి.రమేష్ తెలిపారు.

## దుకాణానికి నిప్పంటించిన దుండగులు

**శంకరపట్నం:** మండలంలోని మొలంగూర్ అడ్డరోడ్డు వద్ద ఓ సెలూన్ దుకాణానికి దుండగులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. ప్రమాదంలో రూ. లక్ష విలువైన సామగ్రి కాలిపోయినట్లు బాధితులు వాపోయారు. మొలంగూర్ గ్రామానికి చెందిన నలుగురిపై అనుమానం ఉన్నట్లు బాధితురాలు కొమురమ్మ ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## 15 శాతం నిధులు కేటాయించండి

**తెలంగాణచౌక్(కరీంనగర్), న్యూస్‌టుడే:** రాష్ట్ర బడ్జెట్‌లో విద్యారంగానికి 15 శాతం నిధులు కేటాయించాలని, మౌలిక వసతులు కల్పించాలని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసిన ప్రసన్న హరికృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం కరీంనగర్‌లో తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

## రసాయనశాస్త్రంలో కార్యశాల

**కరీంనగర్ కలెక్టరేట్, న్యూస్‌టుడే:** శాతవాహన విశ్వవిద్యాలయం సైన్స్ కళాశాలలోని రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ జయంతి అధ్యక్షతన ఒక రోజు కార్యశాల జరిగింది. సబ్జెక్ట్ నిపుణులు రీఇన్ఫోర్స్ నాలెడ్జ్ ఆఫ్ ప్రాక్టికల్ ప్రొసిజర్స్ ఇన్ కెమిస్ట్రీ అను అంశంపై కార్యశాలలో వివరించారు. పి.వీరసోమయ్య(ఉస్మానియా), కోటేశ్, కన్వీనర్ సరసిజ, నమ్రత, వీసీ ఉమేశ్‌కుమార్, రిజిస్ట్రార్ రవికుమార్‌జాస్తీ పాల్గొన్నారు.

## బీసీ స్టడీ సర్కిల్ అభ్యర్థులకు భోజనం

**రాంపూర్(కరీంనగర్), న్యూస్‌టుడే:** స్థానిక ఐటీ టవర్ సమీపంలోని బీసీ స్టడీ సర్కిల్‌లో శిక్షణకు హాజరవుతున్న అభ్యర్థులకు లయన్స్‌క్లబ్ వారు భోజన సదుపాయాన్ని మంగళవారం నుంచి సమకూరుస్తున్నారు. మాజీ కార్పొరేటర్ ఐలేందర్ యాదవ్ కోరిక మేరకు క్లబ్ వారు రెండు నెలలపాటు భోజనం పెట్టేందుకు ముందుకొచ్చారు. క్లబ్ కరీంనగర్ అధ్యక్షుడు ఎం.శరత్, కార్యదర్శి శ్రీకాంత్, సి.హెచ్.సురేశ్, తదితరులకు ఐలేందర్ కృతజ్ఞతలు తెలిపారు.


భోజనం వడ్డిస్తున్న క్లబ్ బాధ్యులు

## ప్రభుత్వ సదుపాయాలు అందుతున్నాయా?

**తిమ్మాపూర్, న్యూస్‌టుడే:** గురుకులాల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని రాష్ట్ర మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ నేరేళ్ల శారద అధికారులకు సూచించారు. మంగళవారం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని మహాత్మాజ్యోతి బాపులే బాలికల గురుకుల పాఠశాల, వసతి గృహాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రతి తరగతి గదికి వెళ్లి విద్యార్థులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుంచి వచ్చే సదుపాయాలు పిల్లలకు అందజేయడంలో ఏమైనా లోపాలున్నాయా అనే కోణంలో తనిఖీ చేసినట్లు చెప్పారు. ప్రిన్సిపల్ సరిత, సిబ్బంది తదితరులు ఉన్నారు.


విద్యార్థినిలతో మాట్లాడుతున్న శారద

## నియామకాలు

**కార్పొరేషన్, న్యూస్‌టుడే:** కరీంనగర్ నగర పాలక సంస్థ స్టాండింగ్ కౌన్సిల్ సభ్యురాలిగా సీనియర్ న్యాయవాది రూపిరెడ్డి గీతారెడ్డి నియమిస్తూ మంగళవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. గతంలో జీపీగా, పీపీగా పని చేశారు. ఇక నుంచి బల్దియాకు న్యాయసలహాదారుగా సేవలందించనున్నారు.

**చైతన్యపురి, న్యూస్‌టుడే:** కరీంనగర్ బార్ అసోసియేషన్ సీనియర్ న్యాయవాది చామనపల్లి రమేష్‌ను కరీంనగర్ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టుకు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ)గా నియమిస్తూ ప్రభుత్వం జోవో జారీ చేసింది. రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన రమేష్ 20 ఏళ్లుగా కరీంనగర్ కోర్టులో న్యాయవాద వృత్తిలో కొనసాగుతున్నారు.

## గురుకుల పాఠశాల సందర్శన

**కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే:** కరీంనగర్‌లోని మహాత్మ జ్యోతిబా పులే బీసీ గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలను మంగళవారం సుడా ఛైర్మన్ కోమటిరెడ్డి నరేందర్‌రెడ్డి సందర్శించారు. వంటశాలలోని సరకులను పరిశీలించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మెస్‌ఛార్జీలు పెంచడంతో విద్యార్థులకు పౌష్టికాహారం అందుతుందన్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.

## ఇంటర్ పరీక్షల్లో విద్యార్థి డీబార్

**కరీంనగర్ విద్యావిభాగం, న్యూస్‌టుడే:** జిల్లాలో మంగళవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షలో కాపీయింగ్‌కు పాల్పడుతున్న విద్యార్థిని డీబార్ చేశారు. గంగాధరలోని మహాత్మ జ్యోతిబా పులే బాలికల జూనియర్ కళాశాలలో గణితం పరీక్షలో కాపీయింగ్‌కు పాల్పడుతుండగా గుర్తించామని ఇంటర్ ఇంటర్ విద్యాధికారి జి.జగన్‌మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పరీక్షకు మొత్తం 20,203 మందికిగాను, 19581 మంది హాజరయ్యారని చెప్పారు.

# గర్భస్థ లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే మూడేళ్ల జైలు

**కరీంనగర్ పట్టణం, న్యూస్‌టుడే:** లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, దానిని ప్రోత్సహించిన వారికి గర్భస్థ లింగ నిర్ధారణ చట్టం ప్రకారం రూ.10 వేల జరిమానాతో పాటు మూడేళ్ల జైలు శిక్ష విధిస్తామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ అన్నారు. మంగళవారం కరీంనగర్‌లో లింగ నిర్ధారణకు సంబంధించిన స్కానింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గర్భంతో ఉన్న వారికి స్త్రీ, పురుష లింగ నిర్ధారణ చేయడం చట్టవిరుద్ధమని, చేసిన వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం స్కానింగ్ కేంద్రాల నిర్వహణ తీరు ఎలా ఉందో పరిశీలించారు. ప్రతి కేంద్రంలో లింగ నిర్ధారణ చేయబడదని తెలిపే బోర్డులు ప్రదర్శించాలని, రిజిస్ట్రేషన్ ధరల పట్టిక, సరైన రికార్డుల నిర్వహణ ఉండాలని ఆదేశించారు. ప్రతి నెల స్కానింగ్ కేంద్రంలో నిర్వహించిన వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారికి పంపించాలని, లేకుంటే చర్యలు తీసుకుంటామన్నారు.


ఓ స్కానింగ్ కేంద్రంలో తనిఖీ చేస్తున్న వైద్యాధికారులు

***వేసవి జాగ్రత్తలపై సమీక్ష***

**కరీంనగర్ పట్టణం, న్యూస్‌టుడే:** జిల్లాలో ఎండల తీవ్రత పెరుగుతున్నందున ప్రజలు వడదెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలని ఆశా కార్యకర్తలకు జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి వెంకటరమణ సూచించారు. మంగళవారం కరీంనగర్ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో సమీక్షా సమావేశంలో పలు అంశాలపై కార్యకర్తలకు సూచనలు చేశారు. కుష్ఠు విభాగం అధికారి డాక్టర్ సుధా రాజేందర్, వైద్యాధికారి అతుల్ నిగం పలు కార్యక్రమాలు గురించి వివరించారు. ఈనెల 17 నుంచి 30 వరకు కుష్ఠు వ్యాధిగ్రస్థులను గుర్తించాలని ఆదేశించారు. అధికారులు ఉమ, శ్రీరెడ్డి, సనా జవేరియా, సాజిదా, రాజగోపాల్, తదితరులు పాల్గొన్నారు.






(c) eenadu

# క్యాన్సర్ కణం పని ఖాళీ!



కణాల్లో ఇంటెగ్రిన్స్ అనే ఉపరితల గ్రాహకాలు ఉంటాయి. కణాల చుట్టూ ఉండే ఎక్స్‌ట్రాసెల్యులర్ మ్యాట్రిక్స్ (ఈసీఎం)లోని డొమైన్లకు అవి అతుక్కొని ఉంటాయి. తద్వారా అవి ఎదగడం, వ్యాపించడం చేస్తాయి. ఈ డొమైన్ల మధ్య ఉండే ఖాళీ ప్రదేశంలో మార్పులు చేయడం ద్వారా క్యాన్సర్ కణాలను చంపడానికి ప్రయోగించే అల్ట్రాసౌండ్ చికిత్స సమర్థతను పెంచొచ్చని శాస్త్రవేత్తలు గుర్తించారు.

## ఏమిటీ తరంగ చికిత్స?



తక్కువ పౌనఃపున్యం కలిగిన అల్ట్రాసౌండ్ తరంగాలు (39 కిలో హెర్జ్) క్యాన్సర్ కణాల పొరను దెబ్బతీసి, వాటిని మరణం వైపు నడిపించగలవు. ఇది తక్కువ ఖర్చుతో కూడిన, శరీరానికి కోత పెట్టాల్సిన అవసరం లేని చికిత్స. ఈ తరంగాల వల్ల కలిగే ఒత్తిడిని తట్టుకునేలా సాధారణ కణాల్లో మరమ్మతు యంత్రాంగాలు ఉంటాయి. క్యాన్సర్ కణాల్లో ఇలాంటి ఏర్పాటు ఉండదు. అందువల్ల అవి చనిపోతాయి.

## ఖాళీ పెరిగితే..

సాధారణ కణజాలంలో ఈసీఎంపై దాదాపు 50-70 నానోమీటర్ల మేర ఖాళీ ప్రదేశం ఉంటుంది. కణితుల పరిస్థితి మాత్రం భిన్నం. అక్కడ ఈసీఎం ఎక్కువగా స్రవించడం వల్ల ఈ ఖాళీ ప్రదేశం 50 నానోమీటర్ల కన్నా తక్కువగా ఉంటుంది. దీన్ని 50 నుంచి 70 నానోమీటర్లకు పెంచగలిగితే అల్ట్రాసౌండ్ చికిత్సలో ఎక్కువ సంఖ్యలో క్యాన్సర్ కణాలు హతమవుతాయని బెంగళూరులోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ (ఐఐఎస్‌సీ) శాస్త్రవేత్తలు తేల్చారు.

## నిర్ధారణ ఇలా..



● ఇంటెగ్రిన్-ఈసీఎం బంధాన్ని అనుకరించడానికి పరిశోధకుల బృందం.. బంగారు నానోడాట్లతో కూడిన ఒక ఫలకాన్ని నిర్మించింది. ఈ నానోడాట్ల మధ్య దూరం 35, 50, 70 నానోమీటర్ల మేర ఉంది.

● క్యాన్సర్ కణాలు ఈ నానోడాట్లకు అతుక్కునేలా చూశారు. ఆ తర్వాత వాటిపైకి అల్ట్రాసౌండ్ తరంగాలను ప్రయోగించారు.

● 50 నానోమీటర్లు, 70 నానోమీటర్ల వేదికలపైన ఉన్న క్యాన్సర్ కణాలపైకి అల్ట్రాసౌండ్ తరంగాలను ప్రయోగించినప్పుడు మయోసిన్ అనే ప్రొటీన్ కారణంగా వెలువడ్డ బలాల వల్ల కణ పొరలు వ్యాకోచించాయి.

● దీనివల్ల కణంలో ఉండే సైటోప్లాజమ్ అనే ద్రవంలోకి వెలుపలి నుంచి క్యాల్షియం ప్రవేశించింది. ఇది కణంలోని మైటోకాండ్రియాను దెబ్బతీసి, కణ మరణాన్ని ప్రేరేపించింది.

● 35 నానోమీటర్ల వేదికలపై మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపించింది. ఖాళీ ప్రదేశం తక్కువగా ఉండటం వల్ల క్యాన్సర్ కణాలు అంత సమర్థంగా నానోడాట్లకు అతుక్కోలేకపోయాయి. అందువల్ల కణ మరణానికి దోహదపడేంత స్థాయిలో మయోసిన్ బలాలు ఉత్పత్తి కాలేదు.

● ఈ నేపథ్యంలో ఖాళీ ప్రదేశాన్ని సృష్టించే లేదా అలాంటి ప్రభావాన్ని అనుకరించేలా చేస్తే క్యాన్సర్ కణాలు ఇతర చికిత్సలకూ మెరుగ్గా స్పందించే అవకాశం ఉందన్న నిర్ధారణకు శాస్త్రవేత్తలు వచ్చారు.

## క్యాన్సర్ కణాన్ని ఏమార్చి..



ఇంటెగ్రిన్-ఈసీఎం మధ్య ఖాళీ ప్రదేశాన్ని పెంచినప్పుడు ఉత్పన్నమయ్యే ప్రభావాన్ని అనుకరించడంపై శాస్త్రవేత్తలు దృష్టిసారించారు. ఈ క్రమంలో సిలెంగిటైడ్ అనే ఒక ప్రయోగాత్మక ఔషధాన్ని పరిశీలించారు. ఇది ఇంటెగ్రిన్-ఈసీఎం బంధాన్ని అడ్డుకుంటుంది. ఈ మందు.. మూడో దశ క్లినికల్ ప్రయోగాల దశకూ వెళ్లింది. అయితే అక్కడ అది విఫలమైంది.

● ప్రయోగంలో భాగంగా అదే నానోడాట్ల వ్యవస్థపైకి చాలా తక్కువ డోసులో సిలెంగిటైడ్‌ను, అల్ట్రాసౌండ్ తరంగాలను ప్రయోగించారు.

● డోసు తక్కువగా ఉన్నప్పుడు ఇంటెగ్రిన్ గ్రాహకాలన్నింటికీ అతుక్కోవడానికి సరిపడా ఔషధ రేణువులు లేవు. దీంతో 35 నానోమీటర్లుగా ఉన్న ఖాళీ ప్రదేశం పెరిగినట్లుగా క్యాన్సర్ కణం భావించడం మొదలుపెట్టిందని శాస్త్రవేత్తలు తెలిపారు. ఆ విధంగా తాము ఆ కణాన్ని బురిడీ కొట్టించగలిగామని చెప్పారు.

● ఫలితంగా ఆ కణం.. మయోసిన్ బలాలను వెలువరించడం మొదలుపెట్టింది. దీంతో మరింత క్యాల్షియం లోపలికి ప్రవేశించింది. ఇది క్యాన్సర్ కణ మరణాన్ని ప్రేరేపించింది.

● ఈ విధానాన్ని గొంతు క్యాన్సర్‌పై శాస్త్రవేత్తలు పరీక్షిస్తున్నారు.

- ఈనాడు ప్రత్యేక విభాగం

# టాప్-100లో 96 మంది పురుషులే

(మొదటి పేజీ తరువాయి)

వడ్లకొండ సచిన్ 444.754 మార్కులతో రెండో ర్యాంకు సాధించారు. మల్టీ జోన్-2లో బి.మనోహర్‌రావు 439.344 మార్కులతో తొలి ర్యాంకు పొందగా, శ్రీరాం మధు 438.972 మార్కులతో రెండో స్థానంలో నిలిచారు. టాప్-10లో అందరూ పురుష అభ్యర్థులే కావడం విశేషం. టాప్-100లో మొత్తం 96 మంది పురుషులు ఉన్నారు. టాప్-200లో 15 మంది మహిళలు మాత్రమే చోటుదక్కించుకున్నారు. మహిళల్లో మల్టీ జోన్-1లో బైకిడి సుష్మిత 406.499 మార్కులతో, మల్టీ జోన్-2లో లక్కిరెడ్డి వినీషారెడ్డి 408.713 మార్కులతో అగ్రస్థానాల్లో నిలిచారు. మంగళవారం టీజీపీఎస్సీ కార్యాలయంలో ఛైర్మన్ బుర్రా వెంకటేశం, సభ్యులు అమీర్ ఉల్లాఖాన్, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, వై.రామమోహనరావు, పాల్వాయి రజనీకుమారి, టీజీపీఎస్సీ ఇన్‌ఛార్జి కార్యదర్శి సుమతి గ్రూప్-2 జనరల్ ర్యాంకు జాబితాను విడుదల చేశారు. "జనరల్ ర్యాంకు జాబితాతో పాటు ప్రశ్నపత్రాలు, తుది కీని వెబ్‌సైట్లో పొందుపరిచాం.



గ్రూప్-2 జనరల్ ర్యాంకు జాబితాను విడుదల చేస్తున్న టీజీపీఎస్సీ ఛైర్మన్ బుర్రా వెంకటేశం. చిత్రంలో అమీర్ ఉల్లాఖాన్, ప్రొఫెసర్ నర్రి యాదయ్య, పాల్వాయి రజనీకుమారి, వై.రామమోహనరావు, సుమతి

అభ్యర్థుల ఓఎంఆర్ ఇమేజ్ కాపీలు అభ్యర్థుల లాగిన్‌లో అందుబాటులో ఉన్నాయి" అని బుర్రా వెంకటేశం తెలిపారు.

### మూడు నెలల్లోనే ఫలితాలు...

గ్రూప్-2 ఫలితాల్ని టీజీపీఎస్సీ రికార్డు సమయంలో విడుదల చేసింది. పరీక్షలు జరిగిన మూడు నెలల్లోపే జనరల్ ర్యాంకు జాబితాను వెల్లడించింది. 783 గ్రూప్-2 పోస్టుల భర్తీకి గతేడాది డిసెంబరు 15, 16 తేదీల్లో రాతపరీక్షల్ని కమిషన్ నిర్వహించింది. 5,51,855 మంది దరఖాస్తు చేయగా.. 2,49,964 మంది పరీక్షలకు హాజరయ్యారు. ఓఎంఆర్ పత్రాల్లో పొరపాట్లు చేయడం, బబ్లింగ్ సరిగా చేయకపోవడం తదితర కారణాలతో 13,315 మంది అభ్యర్థులను కమిషన్ అనర్హులుగా ప్రకటించింది. మిగతా 2,36,649 మందికి వచ్చిన మార్కులతో జనరల్ ర్యాంకు జాబితాను వెల్లడించింది.

### టాపర్లు వీరే

| ర్యాంకు | పేరు | మార్కులు |
|---|---|---|
| 1 | నారు వెంకట హరవర్ధన్‌రెడ్డి | 447.088 |
| 2 | వడ్లకొండ సచిన్ | 444.754 |
| 3 | బి.మనోహర్‌రావు | 439.344 |
| 4 | శ్రీరాం మధు | 438.972 |
| 5 | చింతలపల్లి ప్రీతంరెడ్డి | 431.102 |
| 6 | అఖిల్ ఎర్రా | 430.807 |
| 7 | గొడ్డేటి అశోక్ | 425.842 |
| 8 | చిమ్ముల రాజశేఖర్ | 423.933 |
| 9 | మేకల ఉపేందర్ | 423.119 |
| 10 | కారింగు నరేశ్ | 422.989 |

### మహిళా కేటగిరీలో టాపర్లు

| ర్యాంకు | పేరు | మార్కులు |
|---|---|---|
| 32 | లక్కిరెడ్డి వినీషారెడ్డి | 408.713 |
| 41 | బైకాడి సుష్మిత | 406.499 |
| 69 | కొప్పు శ్రీవేణి | 399.380 |
| 93 | వీరంరెడ్డి శ్రీలత | 393.521 |
| 113 | గొట్టిముక్కల స్నేహ | 390.556 |
| 126 | బి.శ్రీవాణి | 389.460 |
| 144 | వై.నికిత | 387.499 |
| 152 | స్రవంతి లింగం | 386.564 |
| 162 | మిల్కూరి సాయిచందన | 386.113 |
| 163 | దరావత్ అనూష | 385.556 |

## ఇంట్లోనే సన్నద్ధమై.. ప్రథమ ర్యాంకు సాధించి



హరవర్ధన్‌రెడ్డికి స్వీటు తినిపిస్తున్న తల్లిదండ్రులు రమణారెడ్డి, వసుంధర

ఎర్రుపాలెం, కోదాడ, న్యూస్‌టుడే: ఇంట్లోనే ఉంటూ సన్నద్ధమై గ్రూప్-2 ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ప్రథమ ర్యాంకు సాధించి సత్తా చాటారు నారు వెంకట హరవర్ధన్‌రెడ్డి. ఖమ్మానికి చెందిన ఈయన 447.088 మార్కులు సాధించారు. ఆయన స్వస్థలం ఆంధ్రప్రదేశ్‌లోని ప్రకాశం జిల్లా. తండ్రి రమణారెడ్డి సూర్యాపేట జిల్లా కోదాడలోని కేఆర్ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపల్‌గా పనిచేస్తున్నారు. వీరి కుటుంబం ప్రస్తుతం విజయవాడలో ఉంటోంది. హరవర్ధన్‌రెడ్డి తాడేపల్లిగూడెం నిట్‌లో 2021లో బీటెక్ పూర్తి చేశారు. కరోనా లాక్‌డౌన్ నేపథ్యంలో 2021 మే నెల నుంచి ఏడాదిపాటు ఆన్‌లైన్‌లో దిల్లీలోని సంస్థల నుంచి శిక్షణ తీసుకున్నారు. 2022 డిసెంబరులో గ్రూప్-2 నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి సన్నద్ధత ప్రారంభించారు. గతేడాది విడుదలైన గ్రూప్-4 ఫలితాల్లో 338వ ర్యాంకు వచ్చినా.. ఉద్యోగంలో చేరలేదు.

### సివిల్సే లక్ష్యం: వెంకట హరవర్ధన్‌రెడ్డి

నాన్న ప్రభుత్వ ఉద్యోగి కావడంతో నేనూ ప్రభుత్వ ఉద్యోగం సాధించాలనే ఉద్దేశంతో ఇటువైపు అడుగులు వేశాను. పరీక్షకు సన్నద్ధతలో నాన్న రమణారెడ్డి సలహాలు, సూచనలు.. ఇంట్లో చదివే సమయంలో అమ్మ వసుంధర ప్రోత్సాహం మరువలేనివి. సివిల్స్‌లో విజయమే నా లక్ష్యం.

### అన్నదమ్ముల ప్రతిభ



శ్రీరాం మధు, నవీన్

పెన్‌పహాడ్, న్యూస్‌టుడే: గ్రూప్-2 ఫలితాల్లో సూర్యాపేట జిల్లా పెన్‌పహాడ్ మండలం మహ్మదాపురం గ్రామానికి చెందిన శ్రీరాం రామయ్య-శాంతమ్మ దంపతుల కుమారులు మధు, నవీన్‌లు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. మధు రాష్ట్రస్థాయిలో నాలుగో ర్యాంకు సాధించి సత్తా చాటారు. నవీన్ 326వ స్థానంలో నిలిచారు. మధు ప్రస్తుతం అనంతగిరిలో మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా, నవీన్ నేరేడుచర్ల మండలం బక్కయ్యగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్నారు. ఉద్యోగాలు చేస్తూనే ఇంటి వద్ద ఖాళీ సమయంలో చదువుకున్నామని సోదరులిద్దరూ తెలిపారు. ఉన్నత ఉద్యోగం సాధించాలన్న లక్ష్యంతో కష్టపడి ఉత్తమ ఫలితాలు సాధించడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు.

### ఆర్టీవోలో కానిస్టేబుల్.. గ్రూప్-2లోనూ జిగేల్



తలమడుగు, న్యూస్‌టుడే: ఆదిలాబాద్ జిల్లా తలమడుగు మండలం కజ్జర్ల గ్రామానికి చెందిన చింతలపల్లి ప్రీతంరెడ్డి గ్రూప్-2 431.102 మార్కులతో రాష్ట్రస్థాయిలో ఐదో ర్యాంకు సాధించారు. తల్లిదండ్రులు వెంకట్‌రెడ్డి, అనిత వ్యాపారులు. ప్రీతంరెడ్డి జేఎన్‌టీయూలో బీటెక్ పూర్తి చేశారు. 2017లో ఆర్టీవోలో కానిస్టేబుల్‌గా ఉద్యోగం సాధించారు. గ్రూప్-2 సాధించాలన్న సంకల్పంతో పట్టుదలతో ఇంటి వద్దనే ఉంటూ పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. మంచి ర్యాంకును సొంతం చేసుకున్నారు. తల్లిదండ్రులు, భార్య రషీక సహకారంతోనే ఇది సాధ్యమైందని ఆయన పేర్కొన్నారు.

## స్టార్టప్ కొలువు వదిలేసి..



సిద్దిపేట, న్యూస్‌టుడే: సిద్దిపేటకు చెందిన వడ్లకొండ సచిన్ గ్రూప్-2 ఫలితాల్లో 444.754 మార్కులతో రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. తండ్రి శ్రీనివాస్‌రెడ్డి సివిల్ కాంట్రాక్టరు. తల్లి సుజాత గృహిణి. ఇటీవల వెలువడిన గ్రూప్-1 ఫలితాల్లోనూ 461.5 మార్కులు సాధించడం విశేషం. రెండేళ్లపాటు హైదరాబాద్‌లోని ఓ స్టార్టప్ సంస్థలో ఉద్యోగం చేసిన సచిన్.. సివిల్స్‌లో విజయమే సంకల్పంగా పెట్టుకున్నారు. ఈ క్రమంలో 2021లో ఉద్యోగానికి రాజీనామా చేసి సన్నద్ధత ప్రారంభించారు. 2021, 2022లలో రెండుసార్లు సివిల్స్ రాశారు. మరోవైపు, రాష్ట్ర ప్రభుత్వం నోటిఫికేషన్లు వెలువరించడంతో గ్రూప్-1, 2 పరీక్షలకు సిద్ధమయ్యారు. ఆన్‌లైన్‌లో కొన్నాళ్లు శిక్షణ తీసుకున్నా.. ఇంటి వద్దే ఉంటూ ప్రత్యేకంగా సన్నద్ధం కావడం మెరుగైన ఫలితం సాధించేందుకు ఉపకరించిందని సచిన్ చెప్పారు. ఉద్యోగం చేస్తూ సివిల్స్‌కు సన్నద్ధమవుతానని పేర్కొన్నారు.

## రెండుసార్లూ మూడో ర్యాంకు



నర్సాపూర్, కొల్చారం, నారాయణఖేడ్ రూరల్, న్యూస్‌టుడే: గ్రూప్-2 పరీక్షను రెండుమార్లు రాసి.. రెండు సార్లూ రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు సంగారెడ్డి జిల్లాకు చెందిన మనోహర్‌రావు. మెదక్ జిల్లా కొల్చారం మండలం అంసాన్‌పల్లి ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మనోహర్‌రావు స్వగ్రామం సంగారెడ్డి జిల్లా సిర్గాపూర్ మండలం ఉజ్జంపాడు. తల్లిదండ్రులు పండరీనాథ్‌రావు, కమలమ్మ వ్యవసాయదారులు. మనోహర్‌రావుకు భార్య మనీష, కుమారుడు, కుమార్తె ఉన్నారు. మనోహర్‌రావు 2017లో టీజీటీలో రాష్ట్రస్థాయిలో మొదటి స్థానం, పీజీటీలో మూడో ర్యాంకు సాధించారు. 2019లో స్కూల్ అసిస్టెంట్(సాంఘిక శాస్త్రం)గా ఎంపికై.. సంగారెడ్డి జిల్లాలో విధుల్లో చేరారు. ఉద్యోగం చేస్తూనే 2020లో గ్రూప్-2 పరీక్ష రాశారు. రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించి 2020లో రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో డిప్యూటీ తహసీల్దార్‌గా చేరారు. అనారోగ్యం కారణంగా ఆరు నెలల్లోపే రీపాట్రియేషన్ ద్వారా తిరిగి ఉపాధ్యాయ వృత్తిలోకి వచ్చారు. ప్రస్తుతం కొల్చారం మండలం అంసాన్‌పల్లి పాఠశాలలో పనిచేస్తున్నారు. తాజా గ్రూప్-2 ఫలితాల్లో మారోమారు రాష్ట్రస్థాయిలో మూడో ర్యాంకు సాధించారు. ఇటీవల జూనియర్ లెక్చరర్ ఉద్యోగానికి సైతం అర్హత సాధించారు.

### ఆరు నెలలపాటు పట్టుదలతో కష్టపడటంతోనే: మనోహర్‌రావు

భార్య మనీష సహకారంతోనే మంచి ర్యాంకు సాధ్యమైంది. ఉపాధ్యాయ వృత్తికి ఆరు నెలలపాటు సెలవు పెట్టి పట్టుదలగా కష్టపడ్డాను. హైదరాబాద్ అశోక్‌నగర్‌లో కోచింగ్ తీసుకున్నాను. రోజుకు 4 గంటలే నిద్రకు కేటాయించి.. చదివాను. డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగం సాధించాలన్నది లక్ష్యం. అందుకోసం మరోసారి ప్రయత్నిస్తా.

# వికసిత్ భారత్ బాటలో కొండపర్తి!

● దత్తత గ్రామంలో ప్రగతి పనుల ప్రారంభోత్సవంలో గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

● అమూల్ స్థాయిలో ఇక్కడి ఉత్పత్తులకు ఖ్యాతి దక్కాలని ఆకాంక్ష

ఈనాడు, మహబూబాబాద్, న్యూస్‌టుడే, తాడ్వాయి: ములుగు జిల్లా ఎస్ఎస్ తాడ్వాయి మండలంలోని ఆదివాసీ గ్రామం కొండపర్తి వికసిత్ భారత్ బాటలో పయనించి, దేశానికి రోల్ మోడల్‌గా ఎదగాలని గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆకాంక్షించారు. తాను దత్తత తీసుకున్న ఈ గ్రామంలో మంత్రి సీతక్కతో కలిసి మంగళవారం తొలిసారి పర్యటించారు. మొదట ఆదివాసీ అమరవీరులు కుమురంభీం, బిర్సాముండా విగ్రహాలను ఆవిష్కరించారు. అనంతరం పునరుద్ధరించిన ప్రాథమిక పాఠశాలలో డిజిటల్ తరగతులను, అంగన్‌వాడీ కేంద్రాన్ని, పసుపు, కారం, మసాల పొడుల యూనిట్లను, కుట్టుశిక్షణ కేంద్రాన్ని, ఏడు బోరుబావులను ప్రారంభించారు. అనంతరం గవర్నర్ మాట్లాడుతూ... "రాష్ట్రంలోని ఏడు ఆదివాసీ గ్రామాలను దత్తత తీసుకున్నా. రాష్ట్ర ప్రభుత్వం అండతో అన్నింటినీ అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తున్నా. కొండపర్తిలో రూ.1.50 కోట్లతో వివిధ ప్రగతి పనులు చేశాం. గుజరాత్‌లో అమూల్ మాదిరిగానే... కొండపర్తిలో తయారయ్యే కారం, పసుపు, మసాలాలకు పేరు రావాలి. ప్రధాని మోదీ వికసిత్ భారత్ సంకల్పానికి ఈ గ్రామం ప్రతిరూపంగా నిలవాలి" అని అన్నారు. అనంతరం మంత్రి సీతక్క మాట్లాడుతూ కొండపర్తి ఉత్పత్తులు దేశవ్యాప్తమయ్యేలా యూనిట్లను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో గవర్నర్ కార్యదర్శి దానకిశోర్, కలెక్టర్ టీఎస్.దివాకర, ఎస్పీ శబరీశ్, ఐటీడీఏ పీవో చిత్రమిశ్ర తదితరులు పాల్గొన్నారు. అనంతరం గవర్నర్ మేడారం సమ్మక్కసారలమ్మలను దర్శించుకున్నారు. అమ్మవార్లకు నిలువెత్తు బంగారం సమర్పించి, మొక్కులు చెల్లించుకున్నారు.



కొండపర్తిలో పునరుద్ధరించిన పాఠశాలలో విద్యార్థులతో కలిసి కూర్చున్న మంత్రి సీతక్క, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ. చిత్రంలో గవర్నర్ కార్యదర్శి దానకిశోర్ తదితరులు

# కమాండెంట్‌ను బలితీసుకున్న లిఫ్ట్

ఈనాడు, సిరిసిల్ల: రాజన్నసిరిసిల్ల జిల్లా 17వ బెటాలియన్ కమాండెంట్ గంగారాం (59) లిఫ్ట్ ప్రమాదంలో మృతి చెందారు. సోమవారం రాత్రి స్నేహితుడైన సిరిసిల్ల డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డిని కలిసేందుకు గంగారాం ఆయన నివాసానికి వచ్చారు. తిరిగి వెళుతూ మూడో అంతస్తులోని లిఫ్ట్ స్విచ్ నొక్కారు. లిఫ్ట్ వచ్చిందనే భావనతో గ్రిల్స్ తలుపును జరిపారు. అది తెరుచుకోవడంతో.. కమాండెంట్ ఒక కాలు లోపల పెట్టారు. అప్పటికి కింది నుంచి లిఫ్ట్ క్యాబిన్ పైకిరాకపోవడంతో.. గంగారాం పట్టుతప్పి మూడో అంతస్తు నుంచి మొదటి అంతస్తులో ఉన్న లిఫ్ట్ క్యాబిన్‌పై పడిపోయారు. అప్పుడు లిఫ్ట్ పైకి రావడం ప్రారంభమైంది. లిఫ్ట్ పైభాగానికి చేరుకోగా పైన ఉన్న చువ్వలు గంగారాం పొట్టలోకి గుచ్చుకెళ్లి.. తీవ్ర రక్తస్రావం జరిగింది. అక్కడే ఉన్న కమాండెంట్ భద్రతా సిబ్బంది గంగారాంను బయటకు తీసే ప్రయత్నం చేసినా ఫలితంలేకుండా పోయింది. అగ్నిమాపక సిబ్బంది సాయంతో అర్ధరాత్రి తరువాత బయటకు తీసి సిరిసిల్ల జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించగా.. అప్పటికే గంగారాం మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు. సిరిసిల్ల పట్టణ పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. లిఫ్ట్ సెన్సర్లు సరిగా పనిచేయకపోవడంతో.. బటన్ నొక్కగానే.. లిఫ్ట్ క్యాబిన్ పైకి రాకుండానే తలుపులు తెరుచుకున్నట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పంచనామా తర్వాత మృతదేహాన్ని బెటాలియన్‌కు తరలించారు. కలెక్టర్ సందీప్‌కుమార్‌ఝా, ఏఎస్పీ చంద్రయ్య, డీఎస్పీ చంద్రశేఖర్‌రెడ్డి, 1, 3వ బెటాలియన్ కమాండెంట్లు మురళీకృష్ణ, జమీల్‌పాషాలు నివాళులర్పించారు. అనంతరం మృతదేహాన్ని ఆయన స్వగ్రామమైన నిజామాబాద్ జిల్లా కోటగిరి మండలం సుద్దులానికి తరలించారు.



ప్రమాదం జరిగిన లిఫ్ట్

### మూడు నెలల క్రితమే బాధ్యతలు

రాష్ట్ర సచివాలయం చీఫ్ సెక్యూరిటీ అధికారిగా పనిచేసిన గంగారాం.. మూడు నెలల క్రితమే 17వ బెటాలియన్‌లో కమాండెంట్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఆయనకు భార్య, ఒక కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. ఈ దుర్ఘటనపై గంగారాం భార్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఇంజినీరింగ్‌లో అత్యధిక ఫీజు రూ.2.23 లక్షలు!

● మరో 2 కళాశాలలకూ రూ.2 లక్షలపైనే

ఈనాడు, హైదరాబాద్: రాష్ట్రంలో వచ్చే విద్యా సంవత్సరం(2025-26) ఇంజినీరింగ్ ఫీజులు భారీగా పెరగనున్నాయి. ఈసారి సీబీఐటీ వార్షిక ఫీజును రూ.2.23 లక్షలుగా ఖరారు చేసినట్లు సమాచారం. రాష్ట్రంలో ఇదే అత్యధిక ఫీజు. ఆ కళాశాలతోపాటు వీఎన్ఆర్, ఎంజీఐటీ తదితర కళాశాలలకు కూడా ట్యూషన్ ఫీజు రూ.2 లక్షలకు చేరుకున్నట్లు తెలిసింది. వచ్చే మూడేళ్ల బ్లాక్ పిరియడ్‌కు కొత్త రుసుములను ఖరారు చేసేందుకు తెలంగాణ ప్రవేశాలు, రుసుముల నియంత్రణ కమిటీ(టీఏఎఫ్ఆర్‌సీ) గత నెల 25వ తేదీ నుంచి ఈ నెల 10వ తేదీ వరకు కళాశాలల యాజమాన్యాలు, ప్రతినిధులతో విచారణ నిర్వహించింది. కళాశాలలు సమర్పించిన గత మూడేళ్ల ఆడిట్ నివేదికలను పరిశీలించి...కొత్త ఫీజులను యాజమాన్య ప్రతినిధులకు విచారణ సందర్భంగా కమిటీ తెలిపింది. దాదాపు అన్ని కళాశాలల యాజమాన్యాలు కమిటీ చెప్పిన ఫీజుకు అంగీకరించాయి. కొన్ని కళాశాలలకు భారీగా పెరగగా...మరికొన్నిటికి నామమాత్రంగా పెరిగాయి. పోయినసారి సాంకేతిక కారణాల వల్ల కొన్ని ప్రముఖ కళాశాలలకు తక్కువ పెంచారని, దాని వల్ల ఈసారి ఆ కళాశాలలకు ఎక్కువగా పెరిగాయని చెబుతున్నారు. ఖరారు చేసిన ఫీజును కమిటీ ప్రభుత్వానికి సిఫారసు చేస్తుంది. ప్రభుత్వం వాటిని పరిశీలించి జీవో జారీ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ రుసుములు ఎక్కువగా ఉన్నాయని భావిస్తే పునఃసమీక్ష చేయాలని సూచించే అవకాశాలున్నాయని అధికారవర్గాలు చెబుతున్నాయి.

### కొన్ని కళాశాలలకు ఖరారు చేసిన ఫీజులు ఇలా..!

| కళాశాల పేరు | పాత ఫీజు | కొత్త ఫీజు |
|---|---|---|
| సీబీఐటీ | రూ.1.65 లక్షలు | రూ.2.23 లక్షలు |
| వీఎన్ఆర్ | రూ.1.35 లక్షలు | రూ.2.20 లక్షలు |
| వాసవి | రూ.1.40 లక్షలు | రూ.2.15 లక్షలు |
| ఎంజీఐటీ | రూ.1.60 లక్షలు | రూ.2 లక్షలు |
| సీవీఆర్ | రూ.1.50 లక్షలు | రూ.1.98 లక్షలు |
| ఎంవీఎస్ఆర్ | రూ.1.30 లక్షలు | రూ.1.60 లక్షలు |
| మాతృశ్రీ | రూ.లక్ష | రూ.1.02 లక్షలు |
| జేబీఐటీ | రూ.1.10 లక్షలు | రూ.1.15 లక్షలు |
| జేబీఆర్ఈసీ | రూ.87 వేలు | రూ. 1.06 లక్షలు |
| స్టాన్లీ మహిళ | రూ.85 వేలు | రూ.95 వేలు |
| మెథడిస్ట్ | రూ.78 వేలు | రూ.86 వేలు |

## కేటీఆర్ అవినీతి బయటపడుతుందనే టీడీఆర్‌పై ఆరోపణలు: మంత్రి శ్రీధర్‌బాబు



ఉప్పల్, న్యూస్‌టుడే: ట్రాన్స్‌ఫరబుల్ డెవలప్‌మెంట్ రైట్స్ (టీడీఆర్)కు సంబంధించి కొత్తగా విధివిధానాలు కూడా సిద్ధం చేయకముందే.. అందులో అవినీతి, అక్రమాలు జరిగాయని కేటీఆర్ అనడం హాస్యాస్పదంగా ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్‌బాబు పేర్కొన్నారు. అయినా, టీడీఆర్ అనేది గత ప్రభుత్వ హయాంలో తెచ్చిందని.. అప్పటి అవినీతి ఎక్కడ బయటపడుతుందోనని కేటీఆర్ ఆరోపణలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఉప్పల్, రామంతాపూర్ డివిజన్లలో రూ.42 కోట్లతో పలు అభివృద్ధి పనులకు మంగళవారం శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. అనంతరం ఉప్పల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. దిల్లీ పరిస్థితి మనకు రాకుండా ఉండేందుకు హైదరాబాద్‌లో కాలుష్య రహిత బస్సులను తీసుకొస్తున్నట్లు శ్రీధర్‌బాబు చెప్పారు. త్వరలో ఎస్ఎన్‌డీపీ కింద రూ.101 కోట్ల పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. నగర మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తు ప్రణాళికతో వరిసాగులో నీటి ఎద్దడి నివారణ: తుమ్మల



ఈనాడు, హైదరాబాద్: రైతులు ముందస్తు ప్రణాళికతో వరిసాగు చేపడితే నీటి ఎద్దడిని అధిగమించడంతోపాటు వడగళ్ల వంటి విపత్తుల నుంచి పంటను రక్షించుకోవచ్చని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. స్వల్పకాలిక రకాల సాగును నవంబరులో ప్రారంభిస్తే మార్చి మొదటి వారం వరకు కోతకు వస్తుందన్నారు. మంగళవారం సచివాలయం నుంచి రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన మాట్లాడారు. "వరిసాగుపై అధికారులు, శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు రైతులను అప్రమత్తం చేయాలి. విత్తనాభివృద్ధి సంస్థ ద్వారా నాణ్యమైన సన్నరకాల విత్తనాలు అందించాలి" అని మంత్రి సూచించారు. పసుపు రైతుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తుమ్మల తెలిపారు. రైతులు నష్టపోకుండా గరిష్ఠ ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని మార్కెటింగ్ కమిషనర్ సురేంద్రమోహన్, నిజామాబాద్ కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతును ఆదేశించారు. పసుపు బోర్డు ఎండీ భవానీశ్రీతో తుమ్మల ఫోన్‌లో మాట్లాడి గిట్టుబాటు ధర కల్పించాలని కోరారు.

## ఐదుగురు ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమే!

● ఆరుగురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్ల తిరస్కరణ

ఈనాడు, హైదరాబాద్: ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్లు వేసిన కాంగ్రెస్, భారాస, సీపీఐ అభ్యర్థులు ఐదుగురూ ఏకగ్రీవంగా ఎన్నికవనున్నారు. వీరు కాకుండా మిగతా ఆరుగురు స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు నిబంధనల మేరకు లేకపోవడంతో తిరస్కరించినట్లు రిటర్నింగ్ అధికారి మంగళవారం తెలిపారు. నామినేషన్ల ఉపసంహరణ గడువు ముగిసిన వెంటనే గురువారం (ఈ నెల 13) సాయంత్రం ఐదుగురిని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించనున్నారు.

## ఇంటర్ ప్రశ్నపత్రాల్లో తప్పులు.. సరిచేసిన బోర్డు

ఈనాడు, హైదరాబాద్-జడ్చర్ల పట్టణం, న్యూస్‌టుడే: రాష్ట్రంలో మంగళవారం జరిగిన ఇంటర్ ప్రథమ సంవత్సరం గణితం 1ఏ, రాజనీతిశాస్త్రం, వృక్షశాస్త్రం, తెలుగు, ఆంగ్ల మాధ్యమాల్లో పలు తప్పులు దొర్లాయి. వృక్షశాస్త్రంలో 13వ ప్రశ్నలో శాఖీయ బదులు శాధీయ అని, బోటనీ(ఆంగ్ల మాధ్యమం)లో 5వ ప్రశ్నలో ఓ తప్పు దొర్లింది. గణితం (తెలుగు మాధ్యమం)లో 4వ ప్రశ్నలో కోటికి బదులు శ్రేణి అని, 9వ ప్రశ్నలో ప్రమేయాన్ని బదులు ప్రమేయానికి అని వచ్చింది. రాజనీతిశాస్త్రంలో 20వ ప్రశ్నలో జాతికి బదులు జాతీయత అని ముద్రించారు. అదే సబ్జెక్టు ఆంగ్ల మాధ్యమం 32వ ప్రశ్నలోనూ తప్పు ముద్రితమైంది. ఇంటర్‌బోర్డు అధికారులు తప్పులను గుర్తించి వాటిని సరిచేసుకొని సమాధానాలు రాయాలని పరీక్షా కేంద్రాల చీఫ్ సూపరింటెండెంట్లకు సమాచారం ఇచ్చారు. దాంతో ప్రశ్నపత్రంలో దొర్లిన దోషాల స్థానంలో సరైన పదాలను ఇన్విజిలేటర్లు చేర్చి జవాబులు రాయాలని సూచించారు.

## నా భర్త మృతిపై తప్పుదోవ పట్టించారు

### డీజీపీకి రాజలింగమూర్తి భార్య సరళ ఫిర్యాదు

ఈనాడు, హైదరాబాద్: భూపాలపల్లి జిల్లాలో దారుణహత్యకు గురైన నాగవెల్లి రాజలింగమూర్తి కేసు మలుపులు తిరుగుతోంది. ఆయన హత్య విషయంలో అనుమానాలు వ్యక్తం చేస్తున్న భార్య, భూపాలపల్లి మాజీ వార్డు కౌన్సిలర్ సరళ మంగళవారం డీజీపీకి ఫిర్యాదు చేశారు. హత్యపై ఫిర్యాదు చేసే విషయంలో భూపాలపల్లి డీఎస్పీ సంపత్‌రావు, ఎస్సై నరేశ్ తప్పుదోవ పట్టించారని పేర్కొన్నారు. 'ఫిబ్రవరి 19న నా భర్తను ఎవరో చంపారని తెలిసి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లాను. అప్పటికే ఆయన మరణించడంతో భూపాలపల్లి అంబేడ్కర్ చౌరస్తాలో ధర్నా చేశాం. పోలీసులు నన్ను సముదాయించి ఫిర్యాదు కోసం ఠాణాకు పిలిచారు. హత్యలో ఎవరున్నారని డీఎస్పీ సంపత్‌రావు, ఎస్సై నరేశ్ అడిగారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ ఛైర్మన్ కొత్త హరిబాబు హస్తం ఉందని చెప్పాను. పెద్దవాళ్లుంటే కేసు నిరూపించలేరని డీఎస్పీ దబాయించారు. ఎవరితోనో కంప్లైంట్ రాయించుకొని నాతో సంతకం చేయించారు. నన్ను తప్పుదోవ పట్టించిన డీఎస్పీపై చర్య తీసుకోవాలి. హత్య కేసును సీబీఐ లేదా సీఐడీతో విచారణ జరిపించాలి' అని ఫిర్యాదులో పేర్కొన్నారు.

## భూసేకరణ, పునరావాసం అథారిటీ న్యాయాధికారిగా టి.నర్సిరెడ్డి



నర్సిరెడ్డికి దస్త్రాలు అందజేస్తున్న రిజిస్ట్రార్ సత్యప్రభాకర్‌రావు

ఈనాడు, హైదరాబాద్: భూ సేకరణ, పునరావాసం, పునర్నివాస పరిహారం పంపిణీకి సంబంధించిన వివాదాలను పరిష్కరించే అథారిటీ న్యాయాధికారిగా విశ్రాంత జడ్జి టి.నర్సిరెడ్డి బాధ్యతలు చేపట్టారు. హైదరాబాద్‌లోని నాంపల్లిలో సీసీఎల్ఏ కార్యాలయం ఆవరణలో ఉండే ఈ కోర్టు న్యాయాధికారిగా పనిచేసిన అజిత సింహారావు పదవీకాలం గత ఏడాది డిసెంబరులో ముగిసింది. దీంతో ఆ స్థానంలో ప్రభుత్వం నర్సిరెడ్డిని నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. మంగళవారం కోర్టు రిజిస్ట్రార్ సత్యప్రభాకర్‌రావు ఆయనకు పలు దస్త్రాలు అందజేశారు. 2003లో జూనియర్ సివిల్ జడ్జిగా సేవలను ప్రారంభించిన నర్సిరెడ్డి నిజామాబాద్ జిల్లా జడ్జిగా, రాష్ట్ర కమర్షియల్ కోర్టు జడ్జిగా సేవలు అందించారు. 2024 నవంబరులో పదవీవిరమణ పొందారు.


(c) eenadu

# సరైన వసతులూ ఉండట్లేదు!

నేనో కార్పొరేట్ సంస్థలో ఉద్యోగం చేస్తున్నా. రెండువేలమందిలో 500మంది ఉద్యోగులు మహిళలే. ఏటా మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కొన్ని కార్యక్రమాలు జరుపుతుంటారు. కానీ, మాకు మాత్రం సరైన బాత్‌రూమ్ సదుపాయాలు కూడా కల్పించరు. నిజమైన అవసరాలను గుర్తించకుండా ఇలాంటి వేడుకలు జరపడంలో ప్రయోజనం ఉందా? – ఓ సోదరి

సంస్థలోని అందరి తరఫున మీరు చొరవ తీసుకుని అడగడం మీ నాయకత్వ లక్షణాన్ని సూచిస్తుంది. అయితే, ఈసారి వేడుకలు జరపబోయే ముందే పైవాళ్లతో మీ ఇబ్బందుల గురించి మాట్లాడి చూడండి. కొన్ని సంస్థల్లో అయితే, ఇలాంటి ప్రత్యేక సందర్భాల్లో తల్లిదండ్రులకు సెలవులు, సమాన వేతనాలు... వంటి నిర్ణయాలు తీసుకుంటారు. ఇలాంటి వాటివల్ల దీర్ఘకాలిక ఉపయోగం ఉంటుంది. ఈ ఒక్కరోజే కాదు, నిజానికి ప్రతి సంస్థలోనూ ఏడాది పొడవునా ఉద్యోగినుల సంక్షేమం కోసం పనిచేసేందుకు మహిళా కమిటీ ఏర్పాటుచేయాలి. మహిళా దినోత్సవం రోజున... చరిత్ర సృష్టించిన గొప్ప మహిళల గురించి చెప్పుకోవడమే కాదు, సంస్థలోనే ఎందరో స్ఫూర్తిదాయక మహిళలు ఉంటారు. అలాంటి వారిని గుర్తించి, ప్రోత్సహించాలి. భవిష్యత్తుకు భరోసానిచ్చే కార్యక్రమాలు చేపట్టినప్పుడే సాధికారత సాధ్యమవుతుంది. ఇలాంటివన్నీ సంస్థాగత మార్పులతోనే సాధ్యమవుతాయి. అందుకే, వాటికోసం మీరేం చేయగలరో కూడా ఆలోచించండి. విధానాలు రూపొందించడంలో మీవంతు పాత్ర పోషించండి. నా ఒక్కదాంతో ఏమవుతుందని అనుకోవద్దు. ఇలాంటి చిన్న చిన్న మార్పులే పెద్ద ఫలితాలు తీసుకువస్తాయి.

డియర్ వసుంధర



కవితా గూడపాటి
ఆర్గనైజేషనల్ సైకాలజిస్ట్

## మార్పు కోసం...

యుక్తవయసుకు చేరుకునే ఆడపిల్లల మీద వేధింపులు ఎక్కువవుతున్నాయి. స్కూల్, కళాశాలలకు వెళ్తున్న ప్రతి అమ్మాయి ఏదో ఒక దశలో దీనికి బాధితురాలవుతోంది. అందుకే స్కూళ్లు, కాలేజీల్లో గుడ్ టచ్, బ్యాడ్ టచ్ పాఠాలు చెప్పేవాళ్లు పెరగాలి. అత్యవసర సమయాల్లో తమని తాము రక్షించుకునే విధంగా పిల్లలకు శిక్షణ ఇవ్వాలి. ఇరు తెలుగురాష్ట్రాల్లో ఈ అంశాల్ని చెప్పే వాళ్లు తక్కువగా ఉన్నారు. వారి సంఖ్య పెరగాలి. - ఓ సోదరి

వృత్తి, వ్యక్తిగత పనుల్లో మహిళలకు నిత్యం పరుగులే. ఇంటా, బయటా అన్నింటినీ సమన్వయం చేసుకుంటూ... మల్టీటాస్కింగ్ చేసేవారే ఎక్కువ. అన్ని ఒత్తిళ్లనీ అధిగమించి ఏదో సాధిద్దామనే ఆశతో పరిస్థితులతో పోరాడుతూనే ఉంటారు. ఈ క్రమంలో ఏ చిన్న తప్పు జరిగినా... నీకెందుకు ఉద్యోగం... ఇంట్లో కూర్చోక అంటూ హేళనలు మొదలవుతాయి. పోనీ ఇంత కష్టపడుతున్నందుకు ఆమెకు ఆర్థిక స్వాతంత్ర్యం ఉంటుందా? అంటే... అదీ లేదు. రూపాయితో సహా భర్తకి లెక్కచెప్పే మహిళలు ఉన్నారు. తెలియకుండానే సంపాదించిన మొత్తాన్ని ఇంటికి ఖర్చు పెట్టే వాళ్లూ లేకపోలేదు. ఇలాంటి వాళ్లకి మద్దతు ఇవ్వకపోయినా పర్వాలేదు. కానీ మాటలతో హింసించకండి.
- సునీత, హైదరాబాద్

## బంగారం వెండి



11న ముగింపు-క్రితం

| | హైదరాబాద్ | | విజయవాడ | |
|---|---|---|---|---|
| బంగారం(24క్యా) | 88,870 | 88,600 | 86,100 | 86,240 |
| ఆర్నమెంట్ | 80,800 | 81,100 | 80,000 | 80,500 |
| వెండి (కిలో) | 100,360 | 99,016 | 99,800 | 99,800 |
| | ప్రొద్దుటూరు | | రాజమహేంద్రవరం | |
| బంగారం(24క్యా) | 87,600 | 87,800 | 88,100 | 88,600 |
| ఆర్నమెంట్ | 81,120 | 81,300 | 80,170 | 80,630 |
| వెండి (కిలో) | 97,800 | 98,200 | 97,000 | 98,000 |
| | విశాఖపట్నం | | తమిళనాడు | |
| బంగారం(24క్యా) | 87,180 | 87,500 | ------ | ------ |
| ఆర్నమెంట్ | 80,200 | 80,500 | 8,020 | 8,050 గ్రా |
| వెండి (కిలో) | 102,000 | 102,000 | 107.00 | 108.00గ్రా |

విద్య- పరిశోధన- పరిశ్రమ... వీటి మధ్య సరైన సమన్వయం లేకపోవడం వల్ల శాస్త్ర, సాంకేతిక రంగాల్లో భారత్ పురోగతి ఆశించినంత ఉండటంలేదు. ఆ పరిస్థితిలో మార్పు తెచ్చే ప్రయత్నం చేస్తున్నారు తిరుపతి శ్రీపద్మావతి మహిళా వర్సిటీ ఫార్మసీ విభాగం ఆచార్యులు ఎం.విద్యావతి. పరిమిత వనరులతోనే పరిశోధనలు చేస్తూ అనేక పేటెంట్లు సాధించారీమె. ఆ విశేషాలను 'వసుంధర'తో పంచుకున్నారిలా...



# బోధిస్తూ... పరిశోధనలు చేస్తూ...

బోధనారంగంలో 30 ఏళ్ల అనుభవం నాది. ఫార్మా విభాగంలో ఉండటంతో ఔషధాలపైన దృష్టిపెట్టి పాతికేళ్లుగా పరిశోధనలు సాగిస్తున్నా. మొదట చిన్న చిన్న పరిశోధనలు చేసేదాన్ని. ఆ సమయంలో రెండింటి సమన్వయం సమస్యగా అనిపించలేదు. పరిశోధనల సంఖ్య, స్థాయి పెరిగాక మాత్రం కష్టమనిపించేది. అప్పుడు తిరుపతిలోని వెటర్నరీ వర్సిటీ, స్విమ్స్, ఖరగ్‌పూర్‌లోని 'సీఈసీఆర్ఐ- సీఎస్ఐఆర్' లాంటి సంస్థల్లోని నాలాంటి పరిశోధకులతో కలిసి కొన్ని అంశాలపైన పరిశోధనలు చేసేదాన్ని. వివిధ ఆరోగ్య సమస్యలకు మనం సాధారణంగా తీసుకునే మందులవల్ల కొన్ని దుష్ప్రభావాలు ఉంటాయి. సైడ్‌ఎఫెక్ట్స్ లేని, తక్కువగా ఉండే ఔషధాల్ని అభివృద్ధి చేయడంపైన ప్రధానంగా పరిశోధనలు చేస్తున్నా.



విద్యావతి

### పుండ్లను నయంచేసే స్కాఫ్‌ఫోల్డ్స్

శరీరంపై దెబ్బ తగలడంవల్ల వచ్చే పుండ్లు, కాలిన గాయాలు నయం కావడానికి కొంతమందికి చాలా సమయం పడుతుంది. ఆ గాయాలు చాలా పెద్దవైనప్పుడు వేరేచోట నుంచి చర్మాన్ని తీసి అక్కడ అమరుస్తారు. ఇదెంతో ఖర్చుతో కూడుకున్నది.. కొన్నిసార్లు దుష్ప్రభావాలు కలుగుతాయి. బదులుగా సహజసిద్ధమైన పాలిమర్స్‌తో స్కాఫ్‌ఫోల్డ్స్ అనే ఒక టిష్యూను తయారుచేశా. దెబ్బ తగిలిన చోట ఈ టిష్యూను పెడితే గాయాలను త్వరగా నయం చేస్తుంది. శరీరంపై నల్లని మచ్చలూ ఏర్పడవు. త్రీడీ ప్రింటింగ్ టెక్నాలజీ ద్వారా స్కాఫ్‌ఫోల్డ్స్‌ను వినూత్నంగా తయారుచేశా. దీనివల్ల దుష్ప్రభావాలూ ఉండవు. ఈ పరిశోధనకు పేటెంట్ లభించింది.

### కృత్రిమ మేధతో

రుమటాయిడ్ ఆర్థరైటిస్ సమస్య తీవ్రమైనప్పుడు వాంకోమైసిన్ యాంటీబయాటిక్ ఇంజక్షన్ వేసుకుంటారు. ఆ మందు కీళ్ల దగ్గరకే కాకుండా శరీరంలో మిగతా ప్రదేశాలకు చేరి చెడు ప్రభావం చూపుతుంది. దీన్ని నివారించేందుకు బోన్ టిష్యూ ఇంప్లాంట్ పద్ధతిని కనుగొన్నా. ఈ విధానంలో శరీరంలో మరెక్కడికీ మందు చేరకుండా జాయింట్ల వద్ద సమస్య ఉన్నచోటే పనిచేస్తుంది. యూవీ కిరణాల్లో ఏ, బీ రకాలు చర్మంపై పడితే వివిధ రకాల చర్మ సంబంధ సమస్యలు రావచ్చు. దీన్నుంచి రక్షణ కల్పించేలా చమోలీ, కర్‌క్యుమన్ ఉపయోగించి హెర్బల్ సన్‌స్క్రీన్ తయారు చేశా. దీనికి జర్మనీ పేటెంట్ వచ్చింది. ఆహారంలో కలిసే ప్లాస్టిక్‌తో పీసీవోడీ సమస్యలు ఎలా వస్తున్నాయనేదానిపై స్థానిక వైద్య సంస్థలతో కలిసి పరిశోధనలు చేస్తున్నా. పీఎం ఉష పథకం ద్వారా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగించి ఈ సమస్యకు సరైన చికిత్స అందించేలా ఒక డేటాను రూపొందిస్తున్నా.

మా వర్సిటీలోని టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేషన్ సెంటర్(టీబీఐ) పరిశోధనలను, ఆవిష్కరణల్ని ప్రోత్సహిస్తుంది. దీంతోపాటు విశాఖలోని నేషనల్ రిసెర్చ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎన్ఆర్‌డీసీ) ద్వారా నా పరిశోధన ఫలాలను సమాజానికి అందించేందుకు ప్రయత్నిస్తున్నా. నా పరిశోధన పత్రాలు అనేక జర్నల్స్‌లో ప్రచురితమయ్యాయి. ఉత్తమ పేపర్‌గానూ ఎంపికయ్యాయి. ఉత్తమ ఉపాధ్యాయిని, ఉత్తమ రిసెర్చర్ అవార్డులనీ అందుకున్నా. నా విద్యార్థుల్లో చాలామంది పరిశోధకులుగా మారుతుండటం వీటన్నింటికంటే నాకు ఎక్కువ సంతృప్తినిస్తోంది.

– గుడికోన కృష్ణకుమారి, తిరుపతి

# వసుంధర

vasundhara@eenadu.in

సైన్యంలో చేరాలంటే ఆశయం ఒక్కటే ఉంటే సరిపోదు. అంకితభావం, అనుకున్న లక్ష్యాన్ని సాధించే పట్టుదల ఉండాలి. దీనికి ఉదాహరణే సోనీ బిష్త్, మాన్యాకుమార్, ప్రగతి ఠాకూర్‌లు. ఊహించని సంఘటనలు ఎన్ని ఎదురైనా వాటన్నింటినీ అధిగమించి చెన్నై ఆఫీసర్స్ ట్రైనింగ్ అకాడమీ (ఓటీఏ)లో తాజాగా శిక్షణ పూర్తిచేసుకున్నారు. భారతసైన్యంలోకి అడుగు పెట్టారీ వీరనారీమణులు.

# వీర నారీమణులు!

### స్వోర్డ్ ఆఫ్ ఆనర్‌గా.. మాన్యాకుమార్

ప్రతిభకు, సాహసానికి మాన్యాకుమార్ పెట్టింది పేరు. ఈమెది కేరళలోని కొచ్చి. తండ్రి వెహికిల్ ఇన్‌స్పెక్టర్. ఆడపిల్లలను సాహసోపేత కెరియర్‌లను ఎంచుకోమని బాల్యం నుంచి ఉత్సాహపరిచేవారీయన. తండ్రి అందించిన ప్రోత్సాహం ఈమెను దిల్లీలో డిగ్రీ చేస్తున్నప్పుడు ఎన్‌సీసీలో చేరేలా చేసింది. తన ప్రతిభతో రాష్ట్రపతిభవన్‌లో జరిగిన గణతంత్ర వేడుకల్లో బాలికల విభాగంలో ఉత్తమ క్యాడెట్‌గా నిలిచింది. సైన్యంలో చేరేందుకు పరీక్ష రాస్తే మొదటిసారి ఫెయిల్ అయ్యింది. పట్టుదలగా రెండోసారి సాధించి చెన్నై ఓటీఏలో శిక్షణకు ఎంపికైంది. 'ఈ శిక్షణలో ప్రతి ఒక్కరూ ఆశయంతో శ్రమిస్తారు. తమ శక్తికి మించి పోరాడతారు. ఇక్కడ శిక్షణ పోటాపోటీగా ఉంటుంది. మహిళలకు ఒక సవాలే. వాటన్నింటినీ అధిగమించి పాసింగ్ ఔట్ పరేడ్‌లో 'స్వోర్డ్ ఆఫ్ ఆనర్' దక్కించుకోవడం గర్వంగా ఉంది. రజత పతకాన్నీ అందుకోగలిగా. మహిళలు అనుకుంటే ఎంత కష్టాన్నైనా అధిగమిస్తారు. విజేతలుగా నిలుస్తార'ని చెప్పే లెఫ్టినెంట్ మాన్యాకుమార్ ఆసక్తి ఉన్న ప్రతి మహిళనూ ధైర్యంగా సైన్యంలోకి అడుగుపెట్టమని చెబుతుంది.



మాన్య



ప్రగతి

### గోల్డ్‌మెడలిస్ట్... ప్రగతి

ఈ శిక్షణలో ప్రతిభావంతురాలిగా, పురుషులతో సైతం పోటీపడిన మహిళగా ప్రగతి ఠాకూర్ నిలిచింది. పాసింగ్ అవుట్ పరేడ్‌లో బంగారు పతకాన్ని అందుకుంది. 'అత్యంత కఠినంగా ఉండే ఈ శిక్షణలో ఎటువంటి పరిస్థితులనైనా తట్టుకోగలిగేలా తీర్చిదిద్దుతార'ని చెప్పే ప్రగతికి విజయాలేమీ కొత్తకాదు. చదువుకునే రోజుల్లో ఎన్‌సీసీ క్యాడెట్‌గా ప్రతిభ ప్రదర్శించిందీమె. ఈ జనవరిలో చెన్నైలో జరిగిన జాతీయ స్థాయి 10కి.మీ. మారథాన్‌లో పాల్గొని రెండో స్థానంలో నిలిచింది. లెఫ్టినెంట్‌గా ఆర్మీలో అడుగుపెట్టిన ప్రగతి తనలాంటి మరెందరికో స్ఫూర్తినిస్తోంది.

### భర్త ఆశయంతో.. సోనీ బిష్త్!

ఉత్తరాఖండ్‌లోని హల్ద్వానీలో పుట్టిందీమె. 2022 డిసెంబర్‌లో నీరజ్‌తో పెళ్లైంది. భవిష్యత్తుపై కలలెన్నో కన్నారీ కొత్త దంపతులు. కుమవూన్ 18వ రెజిమెంట్‌లో విధులు నిర్వహిస్తారు నీరజ్. దేశసేవలో భర్త ఆశయానికి తోడుంటానని సోనీ మాటిచ్చింది. సంతోషంగా సాగుతోన్న ఆ దాంపత్యానికి నెలరోజులైనా నిండలేదు. అంతలోనే రోడ్డు ప్రమాదంలో నీరజ్ చనిపోయాడనే కబురు ఆమెను అంధకారంలోకి నెట్టేసింది. కానీ భర్తకిచ్చిన మాట గుర్తొచ్చింది. వితంతువులా ఒంటరిగా బతకడంకన్నా, భర్త ఆశయాన్ని నెరవేర్చాలనుకుంది. దేశసేవకు అంకితమవ్వాలనుకున్న సోనీ లక్ష్యాన్ని తండ్రి సుబేదార్ కుందన్‌సింగ్, సోదరుడు ప్రోత్సహించారు. అంతలోనే సోదరుడికి పక్షవాతం రావడం సోనీని వేదనకు గురిచేసింది. 'అనుకోని సంఘటనలన్నీ నన్ను తీవ్ర కుంగుబాటులోకి నెట్టేశాయి. ఆ సమయంలో నాన్న ఇచ్చిన ధైర్యం నన్ను ముందుకు నడిపించింది. ఉత్తరాఖండ్‌లో ఆర్మీకి చెందిన కుమవూన్ రెజిమెంట్‌లో భర్తల్ని కోల్పోయిన మహిళలు శిక్షణతో ఆర్మీ అధికారులుగా దేశసేవలోకి అడుగులేయడం గురించి విన్నాను. వీరందరి కథలు నాలో స్ఫూర్తినింపాయి. కల్నల్ రాజీవ్ బర్మన్ నాకు మెంటార్‌గా ఉంటూ నా లక్ష్యాన్ని చేరుకోవడంలో ఎదురయ్యే సవాళ్లను అధిగమించడమెలాగో నేర్పారు. ప్రయాగ్‌రాజ్‌లో ఎస్ఎస్‌బీ పరీక్ష రాసి, మెరిట్ లిస్ట్‌లో ఎంపికయ్యా. ఆ సమయంలో కన్నీళ్లు ఆగలేదు. ఈ అవకాశాన్ని అందుకోగలుగుతానో లేదోనని పరితపించా. నా భర్త ఆశయం ఇప్పుడు నాతో సజీవంగా ఉందనిపిస్తోంది' అంటోన్న సోనీ చెన్నై 'ఓటీఏ'లో శిక్షణ పూర్తిచేసుకుని, లెఫ్టినెంట్ హోదాలో భారతీయసైన్యంలో చేరింది.



సోనీ

- బి.హిదాయతుల్లాహ్, చెన్నై

క్రీడల్లో రాణించడానికి కుటుంబ మద్దతు చాలా ముఖ్యం. 'ఆడపిల్లని ఎండల్లో ఆడుకోవడానికి పంపిస్తున్నావు ఎందుకు? నల్లగా తయారవుద్ది. సంబంధాలు రావ'ంటూ అమ్మని బెదరగొట్టేవారు కొందరు. అమ్మ మాత్రం 'ఏదో ఒకరోజు నా కూతురు సాధించిన విజయాలకు మీరు మెచ్చుకుంటారు. చూస్తుండండి' అని బదులిచ్చేది.
- అంజు బాబీ జార్జ్, వ్యవస్థాపకురాలు అంజు బాబీ స్పోర్ట్స్ ఫౌండేషన్



# సనాతన సమ్మేళనం... శ్యామా వివాహం!

పెళ్లంటే... రెండు మనసులు, కుటుంబాలే కాదు. సంస్కృతీ సంప్రదాయాల సమ్మేళనం. మరి ఇలాంటి వేడుక మా ఆచారం ప్రకారమే జరగాలని మగపెళ్లివారూ పట్టుబట్టలేదు. మా పద్ధతిలోనే చేస్తామని ఆడపెళ్లివారూ అనలేదు. వధువు శ్యామా ఇష్టమన్నారు. కృష్ణ భక్తురాలైన ఆమె, బృందావనంలో కృష్ణుని వివాహంలానే, తన పెళ్లి జరగాలనుకుంది. అలాగే జరిపించారు ఇరు కుటుంబాల పెద్దలూనూ. ఎరుపు రంగు చీరలో... ఒంటినిండా నగలు ధరించి... భారతీయ కట్టూబొట్టుతో ఉన్న శ్యామాను చూసి... అచ్చం లక్ష్మీదేవీలా ఉందంటూ నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. దుస్తులూ నగల విషయంలోనే కాదు, గోపూజతో మొదలుపెట్టి, భజన, హల్దీ, హోమాలతో పెళ్లితంతును జరిపించుకొంది. అగ్నిసాక్షిగా... ఏడడుగులు వేస్తూ... మూడుముళ్లతో దాంపత్యబంధానికి స్వాగతం పలికిన శ్యామా, కేశవ్ ప్రభుల వీడియో నెట్టింట వైరలైంది. ఇంతకీ ఈ సంప్రదాయంలోనే జరగాలని పట్టుబట్టిన శ్యామాది దక్షిణాఫ్రికా కావడం ఇక్కడ విశేషం.





హాయ్ అండీ!

# హోలీ... ఇలా!




వయసుతో సంబంధం లేకుండా ప్రతిఒక్కరూ చిన్నపిల్లలుగా మారిపోయే వేడుక అంటే హోలీనే గుర్తొస్తుంది కదూ! ఎంతసేపు ఆడినా తనివి తీరదు... సమయమూ తెలియదు. ఒళ్లంతా రంగులతో నిండిపోతే మనసుకీ తెలియని ఉత్సాహం. మరి ఆ తరవాత? రంగుల్ని వదలగొట్టడానికి నానా తిప్పలు పడాలి. అంతేనా? రంగుల్లోని రసాయనాల కారణంగా చర్మం, కురులు దెబ్బతింటాయి. కళ్లు, శ్వాస సంబంధిత సమస్యలూ ఎదురవుతాయి. కాబట్టి, సహజ రంగుల్నే వాడండి. ఇంట్లో తయారీ ఇబ్బంది అనుకుంటే ఆన్‌లైన్ సాయం తీసుకోండి. బోలెడు సంస్థలు వీటిని అందిస్తున్నాయి. పసుపు, గులాబీ రేకలు, వేప, బీట్‌రూట్, నేరేడు... వీటన్నింటినీ ఉపయోగించి రంగుల్ని సిద్ధం చేస్తున్నాయి. కావాల్సిన రంగులన్నీ దొరుకుతాయి. పైగా సహజసిద్ధం. నచ్చినట్టుగా రంగుల కేళీ ఆడేసుకోవచ్చు. ఇది కదా ఆనందం. మరి ప్రయత్నిస్తారా సహజ రంగులు? ఆడేద్దామా ఆరోగ్యంగా హోలీ?



# మేకప్ పోయి... చర్మానికి హాయి!

మేకప్ వేసుకోడం ఎంత ఉత్సాహంగా ఉంటుందో... దాన్ని తొలగించడం అంత చిరాకును కలిగిస్తుంది. ముఖ్యంగా వేడుకలప్పుడు బయటి నుంచి ఆలస్యంగా రావడం, అలసిపోవడంవల్ల మేకప్‌ను తొలగించడాన్ని నిర్లక్ష్యం చేస్తారు కొందరు. రసాయనాలతో తయారుచేసిన క్లెన్సర్‌ని వాడతారు ఇంకొందరు. కానీ ఇంట్లోనే సహజమైన సాధనాలతో సులభంగా మేకప్‌ను తొలగించుకోవచ్చిలా...



- కొబ్బరినూనె ఎలాంటి వాటర్‌ప్రూఫ్ మేకప్ ఉత్పత్తుల్ని అయినా తొలగించగలదు. దీన్లోని ఫ్యాటీ యాసిడ్స్ చర్మాన్ని మాయిశ్చరైజ్ చేస్తాయి. యాంటీ బ్యాక్టీరియా లక్షణాలు చర్మ ఆరోగ్యాన్నీ కాపాడతాయి.
- అలొవెరా జెల్‌కు కొన్ని చుక్కల జొజొబా నూనె కలిపితే సహజమైన మేకప్ క్లెన్సర్ సిద్ధమవుతుంది. మేకప్‌వల్ల చర్మంపైన కలిగే దుష్ప్రభావాన్ని తగ్గిస్తుంది. చర్మానికి చల్లదనాన్ని అందించి ఆరోగ్యంగా, నాజూగ్గా ఉండేట్టు చేస్తుంది.
- ఒక కాటన్ బాల్‌ని పాలల్లో ముంచి తుడుచుకోవడంద్వారా అత్యంత సులభంగా మేకప్‌ను తుడిచేయొచ్చు. పాలలోని ప్రొటీన్లు, కొవ్వులు చర్మంపైన తేమ పోనివ్వకుండా చూస్తాయి.
- ఎలాంటి మేకప్‌ను తొలగించడంలోనైనా బాదం నూనె మెరుగ్గా పనిచేస్తుంది. ఈ నూనెలో కాటన్ బాల్స్‌ని కాసేపు నానబెట్టి తీసిన తర్వాత వాడాలి. దీన్లోని ఎ, ఇ విటమిన్లు చర్మానికి పోషకాలను అందిస్తాయి.
- కీరా రసం కూడా మేకప్ రిమూవ్ చేయడానికి సులభమైన సాధనం. మేకప్‌వల్ల చర్మానికి కలిగే నష్టాన్ని తగ్గిస్తుంది. తేమను అందించి చర్మం పునరుజ్జీవం పొందేలా సాయపడుతుంది.

# రంగులెందుకో తెలుసా!

బిర్యానీ, చైనీస్ వంటకాలు ఇంట్లో చేసుకుంటుంటాం... బయటా తింటుంటాం. కానీ ఇంట్లో వాటికన్నా... రెస్టరంట్లలో తిన్నవే మనకు నచ్చుతుంటాయి. రుచి బాగుండటమే ఇందుకు కారణం అనుకుంటాం... కానీ, రుచికీ దీనికీ సంబంధమే లేదంటున్నాయి పలు అధ్యయనాలు. ఆహారపదార్థాల తయారీలో వాడే రంగులే ఇందుకు కారణమట. కలర్ సైకాలజీ ప్రకారం... మన కళ్లని పసుపు, ఎరుపు రంగులు ఎక్కువగా ఆకర్షిస్తుంటాయి. అందుకే వీటిని వాడి తయారు చేసిన ఆహారమూ... తినాలనే ఆసక్తిని పెంచుతుందట.



# వేపుళ్లు, సూప్... ఒకేదాన్లో!

అప్పటికప్పుడు వేడివేడి చాక్లెట్ పాలు తాగాలని ఉందా... బాటిల్ లాంటి ఐస్‌క్యూబ్ ట్రే చూశారా? గ్రిల్లింగ్, సూప్‌లు... వంటివన్నీ ఒకేదాన్లో చేయొచ్చు తెలుసా! ఎలానో మీరే చదివేయండి!



### క్షణాల్లో చాక్లెట్ పాలు...

ఒక్కోసారి చాక్లెట్ పాలు, నెయ్యి టీ... ఇలా వేడిగా తాగాలనిపిస్తుంటుంది. కానీ, అప్పటికప్పుడు ఎలా? అనే సందేహం వస్తుందా... అందుకోసం ప్రత్యేకంగా వచ్చిందే ఈ 'చాక్లెట్ ఫాండ్యూ కప్'. ఈ సెరామిక్ బౌల్‌లో చాక్లెట్, నెయ్యి, వెన్న, క్యారమిల్... వంటి వాటిని కరిగించుకోవచ్చు. బౌల్ అడుగుభాగంలో ఉన్న ఖాళీలో చిన్న కొవ్వొత్తిని వెలిగించి ఉంచితే సరి. పైన ఉండే చాక్లెట్ కరుగుతుంది. దానికున్న ఫోర్క్ సాయంతో కలియబెడుతూ, దాన్లో పాలు, డికాక్షన్, వంటివి వేసి మరిగించొచ్చు. పిక్నిక్‌లు, చిన్న చిన్న సమావేశాలప్పుడు అప్పటికప్పుడు తయారుచేసుకోవడానికి వీలుగా ఉంటాయివి. ఇంట్లో, ఆఫీసుల్లోనూ కావాల్సినప్పుడు ఉపయోగించుకోవచ్చు. పుట్టినరోజులకు బహుమతిగానూ అందించొచ్చు.



### ఐస్‌క్యూబ్‌లకు...

ఇంట్లో చేసుకున్న డ్రింక్‌లు అయినా కూడా ఓ రెండు ఐస్‌క్యూబ్‌లు వేస్తేనే, వాటిని ఆస్వాదించినట్లు అనిపిస్తుంది కదా! అందుకోసం మనం ఉపయోగించే ఐస్ ట్రేలు సౌకర్యవంతంగా ఉండవు. పైగా క్యూబ్‌లను బయటకి తీయడం పెద్ద పని. ఈసారి 'వర్టికల్ ఐస్ ట్రే'ను ప్రయత్నించండి. ఇది చూడ్డానికి వాటర్ బాటిల్‌లా ఉంటుంది. దీన్లో నీళ్లను నింపి మూత పెట్టేసి, ఫ్రీజర్లో ఉంచితే సరి. క్యూబ్‌లు తయారయ్యాక బయటకు వత్తేందుకు ప్రెజర్ పాయింట్‌ల వంటివీ ఉంటాయి. అలా వచ్చినవి భద్రపరచుకునేందుకు ఓ పారదర్శక బాక్సు కూడా ఉంటుంది. కావాల్సినప్పుడు మూత ఓపెన్ చేసి డ్రింక్‌లు, పండ్లరసాల్లో వేసుకోవచ్చు.






### రెండింటికీ...

గ్రిల్లింగ్, సూప్, వేపుళ్లు, రోస్ట్‌లు... వంటివన్నీ వేరువేరు ప్యాన్‌లలో కాకుండా ఒకేదాన్లో చేసే వీలుంటే... బావుంటుంది కదా! అందుకోసం ఉపయోగపడేదే 'మల్టీఫంక్షనల్ ఎలక్ట్రిక్ హాట్‌పాట్ విత్ గ్రిల్'. దీన్లో గ్రిల్ ప్యాన్‌తోపాటు సూప్ బౌల్ కూడా కలిసే ఉంటాయి. రెండు మూడు రకాలూ ఒకేసారి చేసుకోవచ్చు.





(c) eenadu

# చాంపియన్

ఛాంపియన్స్ ట్రోఫీ విజయంతో ఊరట లభించినా.. తన సమర్థతపై అనుమానాలకు తాత్కాలికంగా తెరపడినా.. కోచ్‌గా గంభీర్ ఇంకా చాలా దూరమే ప్రయాణించాల్సివుంది. ఇంగ్లాండ్ పర్యటనతో మొదలయ్యే రెండేళ్ల ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ చక్రం అతడికి గట్టి సవాలు విసరనుంది.

# సవాళ్లు ఇంకెన్నో..


గంభీర్

ఈనాడు క్రీడావిభాగం

విసుగనిపించేంత నిలకడగా ఉంటాడని గంభీర్ గురించి తెలిసిన వాళ్లు అంటుంటారు. గత 20 ఏళ్లుగా అతడు తన ఆహార అలవాట్లను కొంచెం కూడా మార్చుకోలేదు. ప్రయోగాల ప్రసక్తే లేదు. బయటెక్కడైనా జీన్స్‌లోనే కనిపిస్తాడు. ఏళ్లుగా ఏ మార్పూ లేదు. కానీ క్రికెట్ విషయానికొస్తే మాత్రం అతడు పూర్తి వేరు. అనేక వ్యూహాత్మక సమస్యలకు పరిష్కారం కోసం అతడి బుర్రలో నిరంతరం మథనం జరుగుతూనే ఉంటుంది. ప్రయోగాలకు ఏమాత్రం వెనుకాడడు. అది చూస్తూనే ఉన్నాం.

**కష్టంగా మొదలై..:** ప్రధాన కోచ్‌గా గంభీర్ బాధ్యతలు స్వీకరించి ఎనిమిది నెలలైంది. ఈ కొద్ది కాలంలోనే అతడెన్నో ఎత్తుపల్లాలను చూశాడు. పదవీ కాలం ఎంత కష్టంగా మొదలైంది. శ్రీలంకలో వైఫల్యం, ఆస్ట్రేలియా పర్యటనలో పరాభవం.. ఆఖరికి సొంతగడ్డపై న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌లో క్లీన్‌స్వీప్‌కు గురికావడంతో గంభీర్ తీవ్ర విమర్శలపాలయ్యాడు. అతడి కోచింగ్ తీరుపై, సమర్థతపై అనేక ప్రశ్నలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో టీమ్‌ఇండియా ఛాంపియన్స్ ట్రోఫీ నెగ్గడం అతడికి పెద్ద ఊరటే. అయితే వచ్చే రెండేళ్లలో భారత క్రికెట్లో చాలా మార్పులు జరుగుతాయని భావిస్తున్న నేపథ్యంలో ఇప్పుడు దృష్టంతా గంభీర్‌పైనే. గంభీరే ప్రొబేషన్ పూర్తయిందని అనడం తప్పేమీ కాదు. ఇక అతడు కొత్త దశలో అడుగుపెడుతున్నాడు. అక్కడ అతడికి మూడు భిన్నమైన సవాళ్లు ఎదురుకానున్నాయి. ఇంగ్లాండ్ పర్యటన (డబ్ల్యూటీసీ చక్రం ఈ సిరీస్‌తో ఆరంభం)తో అతడికి తొలి సవాలు మొదలవుతుంది. ధనాధన్ ఐపీఎల్ తర్వాత మొదలయ్యే ఆ పర్యటనకు సన్నద్ధం కావడానికి పెద్దగా సమయం ఉండదు. అతడి రెండో పెద్ద సవాలు 2026 టీ20 ప్రపంచకప్. ఇక ఆఖరి సవాలు.. దక్షిణాఫ్రికాలో జరిగే 2027 వన్డే ప్రపంచ కప్.

## టీ20ల్లో సూపర్ కానీ..

మూడు ఫార్మాట్లలో గంభీర్ కోచింగ్‌ను విడదీసి చూద్దాం. అతడు ఇప్పటికే సూర్య కెప్టెన్‌గా ఓ బలమైన టీ20 బృందాన్ని తయారు చేశాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి, జడేజా పొట్టి ఫార్మాట్ నుంచి రిటైరైనా జట్టుకు ఎలాంటి సమస్యా ఉండదు. ఆ వెలితి కనపడదు. టీ20ల్లో భారత్ శైలి అందరి మెప్పును పొందుతోంది కూడా. అభిషేక్ శర్మ రూపంలో ఓ వజ్రాన్ని గంభీర్ వెలుగులోకి తెచ్చాడు. వరుణ్ చక్రవర్తి విజయం వెనుక అతడి ప్రోత్సాహం చాలానే ఉంది. బుమ్రా, వరుణ్‌లు టీ20 ప్రపంచకప్‌లో వేసే ఎనిమిది ఓవర్లతో బ్యాటర్లకు పీడకలలే. సంజు శాంసన్ గాడిన పడ్డాడు. పంత్, జైస్వాల్ కూడా ఉన్నారు. పవర్ ప్లేలో అర్ష్‌దీప్ అద్భుతంగా బౌలింగ్ చేస్తున్నాడు. ముగ్గురు ఆల్‌రౌండర్లు హార్దిక్, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబెలతో జట్టు సమతూకంగా కనిపిస్తోంది. అన్ని వనరులూ ఉన్న భారత టీ20 జట్టు దుర్భేద్యంగా కనిపిస్తోంది. కానీ ఇతర రెండు ఫార్మాట్లే గంభీర్‌లోని వ్యూహకర్తను పరీక్షించనున్నాయి. వన్డేల నుంచి తాము ఇప్పట్లో రిటైర్‌కామని రోహిత్, కోహ్లి ఇప్పటికే స్పష్టం చేశారు. ఆ ఇద్దరూ ఛాంపియన్స్ ట్రోఫీలో మెరుగ్గా రాణించారు. కానీ 2027 వన్డే ప్రపంచకప్ సందర్భంగా నలుగురు స్పెషలిస్ట్ స్పిన్నర్లు ఉపయోగించుకుని, 240-250 స్కోర్లతో మ్యాజిక్ చేసే అవకాశం గంభీర్‌కు లేదు. దక్షిణాఫ్రికాలో స్కోర్లు ఎక్కువవుతాయి. అయితే రోహిత్ ఇలాగే దూకుడుగా చిన్న ఇన్నింగ్స్‌లు ఆడడం, కోహ్లి ఎక్కువగా యాంకర్ పాత్రను పోషించడం జట్టుకు అవసరాలకు సరిపోతాయా అన్నది ప్రశ్న. రిటైర్ కానని చెప్పిన రోహిత్.. 2027 ప్రపంచకప్‌లో ఆడడం గురించి చెప్పలేనన్నాడు. సూపర్‌స్టార్ సంస్కృతికి తాను వ్యతిరేకమని, జట్టు ప్రయోజనాలే ముఖ్యమని అనే గంభీర్ ఈ ఇద్దరి విషయంలో ఎలా వ్యవహరిస్తాడో చూడాలి. వీళ్ల భవిష్యత్తు గురించి బోర్డు, సెలక్టర్ల నుంచి గంభీర్ స్పష్టత కోరితే ఆశ్చర్యం లేదు. వన్డే ప్రపంచకప్‌కు ముందు 27 వన్డేలు మాత్రమే ఉన్న నేపథ్యంలో.. వన్డే ప్రణాళికల్లో రోహిత్ పాత్ర గురించి గంభీర్ సెలక్టర్ల అభిప్రాయం తెలుసుకునే అవకాశముంది. తర్వాతి కెప్టెన్ ఎవరన్నది కూడా కీలకాంశమే. గిల్, హార్దిక్ రేసులో ఉన్నారు. తేల్చుకోవడం గంభీర్‌కు అంత తేలిక కాదు. అతడికి అన్నింటికన్నా పెద్ద సవాలు ఎదురయ్యేది మాత్రం టెస్టుల్లోనే. ఇటీవల టెస్టు పరాభవాల నేపథ్యంలో అతడు టెస్టు జట్టును ఎలా నిర్మిస్తాడని అంతా ఆసక్తిగా చూస్తున్నారు. రోహిత్ కొనసాగితే.. జైస్వాల్, రాహుల్ టాప్-3లో ఉంటే టెస్టుల్లో గిల్ పరిస్థితేంటన్నది ప్రశ్న. స్వింగ్, సీమ్‌కు సహకారం లభించే పరిస్థితుల్లో ఇంగ్లాండ్‌లో టెస్టు సిరీస్ ఆడనుంది టీమ్‌ఇండియా. మరి ఈ సిరీస్‌కు బుమ్రా, షమి, సిరాజ్‌లను గంభీర్ అత్యుత్తమంగా సిద్ధం చేయలుగుతాడా అన్నది చూడాలి. టెస్టుల్లో మిడిల్ ఆర్డర్‌లో కుదురు లేకపోవడం భారత్‌కు ఇంకో సమస్య. అక్కడ కరుణ్ నాయర్ సరిపోతాడా లేదా తిరిగి శ్రేయస్ అయ్యర్‌ను టెస్టుల్లోకి తీసుకోవాలా అన్నది గంభీర్‌కు పరీక్షే. ముందు ముందు అతడు చాలా కఠిన నిర్ణయాలే తీసుకోవాల్సివుంది. కానీ అందుకు అతడేమీ భయపడడు. గంభీర్ మార్గనిర్దేశనంలో టీమ్‌ఇండియా ప్రయాణం ఎలా సాగుతుందో చూడాలి.

## కెప్టెన్సీపై రాహుల్ విముఖత!


రాహుల్

**దిల్లీ:** దిల్లీ క్యాపిటల్స్ కొత్త కెప్టెన్ రేసులో అక్షర్ పటేల్‌తో పాటు కేఎల్ రాహుల్ పోటీలో ఉన్నాడని వార్తలు వచ్చినా.. కేఎల్ ఈ బాధ్యతలు చేపట్టడానికి విముఖత చూపించాడని సమాచారం. అక్షర్ పటేలే పగ్గాలు చేపట్టే అవకాశాలు కనిపిస్తున్నాయి. "2025 ఐపీఎల్ సీజన్లో దిల్లీ కెప్టెన్‌గా అక్షర్ పటేల్ పేరునే ప్రకటించొచ్చు. సారథిగా ఉండాలని రాహుల్‌ను కోరినా.. ఆటగాడిగా కొనసాగడానికే అతడు ఆసక్తి ప్రదర్శించాడు" అని దిల్లీ ఫ్రాంఛైజీ వర్గాలు వెల్లడించాయి. 2019 నుంచి అక్షర్ దిల్లీ తరఫునే ఆడుతున్నాడు. ఐపీఎల్ మెగా వేలంలో ఏకంగా రూ.18 కోట్లు పెట్టి అక్షర్‌ను దిల్లీ దక్కించుకుంది. రాహుల్‌ను రూ.14 కోట్లకు సొంతం చేసుకుంది.

## ఐపీఎల్ ఆటగాళ్లకు విశ్రాంతి

పాక్‌తో సిరీస్‌కు న్యూజిలాండ్ కెప్టెన్‌గా బ్రాస్‌వెల్

**వెల్లింగ్టన్:** ఐపీఎల్ నేపథ్యంలో ప్రధాన ఆటగాళ్లకు విశ్రాంతినిచ్చిన న్యూజిలాండ్.. పాకిస్థాన్‌తో టీ20 సిరీస్‌కు ద్వితీయశ్రేణి జట్టును ఎంపిక చేసింది. డెవాన్ కాన్వే, లాకీ ఫెర్గూసన్, గ్లెన్ ఫిలిప్స్, రచిన్ రవీంద్ర, మిచెల్ శాంట్నర్‌లు జట్టుకు అందుబాటులో లేరు. ఛాంపియన్స్ ట్రోఫీలో రాణించిన మైకెల్ బ్రాస్‌వెల్‌కు న్యూజిలాండ్ టీ20 జట్టు పగ్గాలు లభించాయి. పనిభారం నిర్వహణలో భాగంగా కొందరు ఆటగాళ్లను మొదటి మూడింటికి.. మరికొందరిని చివరి రెండు మ్యాచ్‌లకు సెలెక్టర్లు ఎంపిక చేశారు. కైల్ జేమీసన్, విల్ ఒరూర్క్ తొలి మూడు మ్యాచ్‌లకు అందుబాటులో ఉంటారు. జాక్ ఫౌల్క్స్, మ్యాట్ హెన్రీ చివరి రెండు మ్యాచ్‌ల్లో బరిలో దిగుతారు. పాకిస్థాన్‌తో అయిదు మ్యాచ్‌ల టీ20 సిరీస్ ఈనెల 16న ఆరంభంకానుంది. ఐపీఎల్ ఈనెల 22న ప్రారంభంకానున్న సంగతి తెలిసిందే.

**కివీస్ టీ20 జట్టు:** బ్రేస్‌వెల్ (కెప్టెన్), ఫిన్ అలెన్, మార్క్ చాప్‌మన్, జాకబ్ డఫీ, ఫౌల్క్స్, మిచ్ హే, హెన్రీ, జేమీసన్, డరైల్ మిచెల్, జిమ్మీ నీషమ్, ఒరూర్క్, టిమ్ రాబిన్సన్, బెన్ సియర్స్, టిమ్ సీఫెర్ట్, ఇష్ సోధి

## ఛాంపియన్లు వచ్చేశారు


గిల్

**దిల్లీ:** న్యూజిలాండ్‌ను ఓడించి ఛాంపియన్స్ ట్రోఫీలో విజేతగా నిలిచిన భారత క్రికెట్ జట్టు సొంత గడ్డపై అడుగుపెట్టింది. కెప్టెన్ రోహిత్‌శర్మతో పాటు దాదాపు జట్టు సభ్యులు సోమవారం రాత్రే ముంబయి చేరుకున్నారు. కోచ్ గౌతమ్ గంభీర్, పేసర్ హర్షిత్ రాణా దిల్లీలో దిగారు. ఒకరిద్దరు భారత క్రికెటర్లు రెండురోజుల తర్వాత దుబాయ్ నుంచి రాబోతున్నట్లు బీసీసీఐ వర్గాలు తెలిపాయి. మార్చి 22న ఐపీఎల్ ఆరంభం కానుండడంతో వారం రోజుల విరామం తర్వాత ప్లేయర్లందరూ తమ జట్లలో చేరనున్నారు. ఐపీఎల్ ముందు ఆటగాళ్లు విశ్రాంతి కావాలని కోరుకోవడంతో ఛాంపియన్స్ ట్రోఫీ గెలిచిన టీమ్‌ఇండియాకు బీసీసీఐ ఎలాంటి సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయలేదు. గతేడాది టీ20 ప్రపంచకప్ గెలిచినప్పుడు భారత్ జట్టు.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసింది. ప్లేయర్లకు బీసీసీఐ ఘనంగా సన్మానం కూడా చేసింది.

## పాఠాలు నేర్చుకున్నా

**దుబాయ్:** తనపై తనకు చాలా నమ్మకముందని, ఎలాంటి పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు పంపించినా సత్తా చాటుతానని టీమ్‌ఇండియా బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అన్నాడు. 30 ఏళ్ల శ్రేయస్.. ఛాంపియన్స్ ట్రోఫీలో భారత్ విజయంలో కీలక పాత్ర పోషించిన సంగతి తెలిసిందే. క్లిష్ట పరిస్థితుల్లో రాణించిన అతడు.. 243 పరుగులతో టోర్నీలో భారత్ తరఫున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. గత ఏడాదిలో సెంట్రల్ కాంట్రాక్ట్‌ను, టెస్టు జట్టులో స్థానాన్ని కోల్పోయిన శ్రేయస్.. నిరాశ నుంచి బయటపడుతూ అద్భుత ప్రదర్శన చేశాడు. కెప్టెన్‌గా కోల్‌కతాకు ఐపీఎల్ టైటిల్ అందించిన అతడు.. దేశవాళీ టోర్నీల్లో ముంబయి తరఫున నిలకడగా రాణించాడు. ఈ నేపథ్యంలో శ్రేయస్ మాట్లాడాడు. "ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడం ఎంతో సంతృప్తినిచ్చింది. 2023 వన్డే ప్రపంచకప్ అనంతరం సెంట్రల్ కాంట్రాక్ట్ కోల్పోయిన నేను ఎన్నో పాఠాలు నేర్చుకున్నా. ఎక్కడ తప్పు చేశానో విశ్లేషించుకున్నా. నా ఫిట్‌నెస్, నైపుణ్యాలపై దృష్టిపెట్టా. దేశవాళీ క్రికెట్లో వరుసగా మ్యాచ్‌లు ఆడాక ఫిట్‌నెస్ ఎంత ముఖ్యమో అర్థమైంది. మొత్తంగా ఇప్పుడు నేను సంతోషంగా ఉన్నా" అని శ్రేయస్ అన్నాడు. క్లిష్టమైన నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు ఎలా సన్నద్ధమయ్యారని ప్రశ్నించినపుడు.. "నాపై నాకు చాలా నమ్మకముంది. ఏ పరిస్థితుల్లో బ్యాటింగ్‌కు పంపినా పని పూర్తి చేసి వస్తా. ఎన్నో తిరస్కారాలు, వైఫల్యాల అనంతరం నాకు ఈ ఆత్మవిశ్వాసం వచ్చింది" అని చెప్పాడు.


శ్రేయస్ అయ్యర్

డబ్ల్యూపీఎల్-3లో దిల్లీ క్యాపిటల్స్ ఫైనల్ బెర్తు చేజిక్కించుకుంది. ఆఖరి లీగ్ మ్యాచ్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు చేతిలో ముంబయి ఇండియన్స్ ఓడిపోవడంతో దిల్లీ ఫైనల్లో అడుగుపెట్టింది. 10 పాయింట్లతో సమానంగా ఉన్నప్పటికీ మెరుగైన రన్‌రేట్‌తో దిల్లీ (0.396).. ముంబయి (0.192)ను వెనక్కి నెట్టి నేరుగా తుదిపోరుకు అర్హత సాధించింది. ఆ జట్టుకు ఇది వరుసగా మూడో ఫైనల్. గురువారం గుజరాత్ జెయింట్స్‌తో ముంబయి ఎలిమినేటర్ ఆడనుంది. మరోవైపు వరుసగా అయిదు ఓటములతో ప్లేఆఫ్స్ రేసుకు ఇప్పటికే దూరమైన డిఫెండింగ్ ఛాంపియన్ బెంగళూరు.. విజయంతో టోర్నీని ముగించింది.


స్నేహ్ రాణా

# దిల్లీదే ఫైనల్ బెర్తు

- ఆర్సీబీ చేతిలో ముంబయి ఓటమి
- మెరిసిన స్మృతి, స్నేహ్

ముంబయి

డబ్ల్యూపీఎల్‌లో బెంగళూరుకు ఊరట విజయం. ఆల్‌రౌండ్ ప్రదర్శన చేసిన ఆ జట్టు ముంబయి ఇండియన్స్‌ను 11 పరుగుల తేడాతో ఓడించింది. మంగళవారం మొదట ఆర్సీబీ 3 వికెట్లకు 199 పరుగులు చేసింది. కెప్టెన్ స్మృతి మంధాన (53; 37 బంతుల్లో 6×4, 3×6), ఎలీస్ పెర్రీ (49 నాటౌట్; 38 బంతుల్లో 5×4, 1×6) సత్తా చాటారు. ఛేదనలో నాట్ సీవర్ (69; 35 బంతుల్లో 9×4, 2×6) మెరిసినా.. ముంబయి 9 వికెట్లకు 188 పరుగులే సాధించగలిగింది. స్నేహ్‌రాణా (3/26), ఎలీస్ పెర్రీ (2/53), కిమ్ గార్త్ (2/33) ప్రత్యర్థిని కట్టడి చేశారు.

**సీవర్ బాదినా..:** భారీ ఛేదనలో ముంబయి ఆరంభంలో మెరుగ్గానే ఆడింది. రెండో ఓవర్లో మూడు ఫోర్లు బాదిన హేలీ మాథ్యూస్ (19) ఇన్నింగ్స్‌కు ఊపు తెచ్చింది. కానీ స్నేహ్‌రాణా ఓవర్ తేడాతో ఓపెనర్లు హేలీ, అమేలియా కెర్ (9)లను ఔట్ చేసి ముంబయిని దెబ్బ కొట్టింది. ఈ స్థితిలో కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ (20), నాట్ సీవర్ నిలిచారు. వీరు కొన్ని షాట్లు ఆడి ముంబయి మరీ వెనుకబడకుండా చూసుకున్నారు. కానీ సాధించాల్సిన రన్‌రేట్‌ను మాత్రం నియంత్రణలోకి తీసుకు రాలేకపోయారు. 60 బంతుల్లో 122 పరుగులు చేయాల్సిన స్థితిలో హర్మన్‌ప్రీత్ ఔట్ కావడంతో ముంబయికి ఎదురు దెబ్బ తగిలింది. నాట్ సీవర్ మాత్రం తగ్గలేదు. సిక్స్‌లతో చెలరేగి స్కోరు పెంచింది. అర్ధసెంచరీ చేసి ప్రమాదకరంగా మారుతున్న ఆమెను పెర్రీ పెవిలియన్ చేర్చింది. 30 బంతుల్లో 71 పరుగులు చేయాల్సి రాగా.. యాస్తిక (4), అమన్‌జ్యోత్ కౌర్ (17), కమలిని (6) తక్కువ స్కోర్లకే వెనుదిరగడంతో ముంబయి ఓటమి అంచున నిలిచింది. ఆఖరి ఓవర్లో 28 పరుగులు అవసరం కాగా.. సజన (23) రెండు సిక్స్‌లు బాది జట్టులో ఆశలు రేపింది. కానీ ఆమెను ఔట్ చేసిన పెర్రీ.. ముంబయి కథ ముగించింది.

**మెరిసిన స్మృతి, పెర్రీ:** అంతకుముందు బెంగళూరు ఇన్నింగ్స్‌లో స్మృతి మంధాన, ఎలీస్ పెర్రీ ఆటే హైలైట్. ఇన్నింగ్స్‌కు వెన్నెముకలా నిలిచిన ఈ ఇద్దరూ.. ఆర్సీబీకి భారీ స్కోరు అందించారు. ముఖ్యంగా ఈ సీజన్లో వరుసగా విఫలమైన స్మృతి.. ఆఖరి మ్యాచ్‌లో సత్తా చాటింది. సబ్బినేని మేఘన (26)తో కలిసి తొలి వికెట్‌కు 41 పరుగులు జత చేసి శుభారంభం అందించింది. మేఘన ఔటైనా.. ఎలీస్ పెర్రీ తోడుగా స్మృతి స్కోరు పెంచింది. అమేలియా వేసిన ఎనిమిదో ఓవర్లో స్మృతి రెండు సిక్స్‌లు బాదడంతో స్కోరుబోర్డు పరుగులెత్తింది. అర్ధసెంచరీ తర్వాత మంధాన వెనుదిరిగినా.. రిచా ఘోష్ (36; 22 బంతుల్లో 5×4, 1×6) తోడుగా పెర్రీ జోరు కొనసాగించింది. 18 ఓవర్లకు ఆర్సీబీ 160/3తో నిలిచింది. ఆ జట్టు 180 అయినా చేస్తుందా అనిపించింది. అయితే ఆఖర్లో పెర్రీ, జార్జియా వేర్‌హామ్ (31 నాటౌట్; 10 బంతుల్లో 5×4, 1×6) చెలరేగడంతో ఆర్సీబీ ఊహించని స్కోరు చేసింది. చివరి రెండు ఓవర్లలో బెంగళూరు 39 పరుగులు రాబట్టింది. ముంబయి బౌలర్లలో హేలీ మాథ్యూస్ (2/37) రాణించింది.


స్మృతి మంధాన

**పాయింట్ల పట్టిక**

| జట్టు | మ్యా | గె | ఓ | ఫ.తే | పా | నె.రన్‌రేట్ |
|---|---|---|---|---|---|---|
| దిల్లీ | 8 | 5 | 3 | 0 | 10 | 0.396 |
| ముంబయి | 8 | 5 | 3 | 0 | 10 | 0.192 |
| గుజరాత్ | 8 | 4 | 4 | 0 | 8 | 0.228 |
| బెంగళూరు | 8 | 3 | 5 | 0 | 6 | -0.196 |
| యూపీ | 8 | 3 | 5 | 0 | 6 | -0.624 |

మ్యా: మ్యాచ్‌లు, గె: గెలిచినవి, పా: పాయింట్లు, ఫ.తే: ఫలితం తేలనివి

**బెంగళూరు ఇన్నింగ్స్:** సబ్బినేని మేఘన (సి) పరుణిక (బి) హేలీ 26; స్మృతి మంధాన (సి) షబ్నిమ్ (బి) అమేలియా 53; ఎలీస్ పెర్రీ నాటౌట్ 49; రిచా (సి) నాట్ సీవర్ (బి) హేలీ 36; వేర్‌హామ్ నాటౌట్ 31; ఎక్స్‌ట్రాలు 4 **మొత్తం:** (20 ఓవర్లలో 3 వికెట్లకు) **199**; **వికెట్ల పతనం:** 1-41, 2-100, 3-153; **బౌలింగ్:** షబ్నిమ్ ఇస్మాయిల్ 4-0-41-0; నాట్ సీవర్ 2-0-16-0; హేలీ 4-0-37-2; అమన్‌జ్యోత్ 4-0-27-0; అమేలియా 3-0-47-1; సంస్కృతి 1-0-6-0; పరుణిక 2-0-24-0

**ముంబయి ఇన్నింగ్స్:** హేలీ (సి) హెథర్ (బి) స్నేహ్ రాణా 19; అమేలియా కెర్ (సి) స్మృతి (బి) స్నేహ్ రాణా 9; నాట్‌సీవర్ (సి) అండ్ (బి) పెర్రీ 69; హర్మన్‌ప్రీత్ (సి) రిచా (బి) కిమ్ గార్త్ 20; అమన్‌జ్యోత్ (బి) హెథర్ 17; యాస్తిక (సి) అండ్ (బి) స్నేహ్ రాణా 4; సజన (సి) మేఘన (బి) పెర్రీ 23; కమలిని (సి) పెర్రీ (బి) వేర్‌హామ్ 6; సంస్కృతి (సి) జోషిత (బి) కిమ్ గార్త్ 10; షబ్నిమ్ నాటౌట్ 4; పరుణిక నాటౌట్ 0; ఎక్స్‌ట్రాలు 7 **మొత్తం:** (20 ఓవర్లలో 9 వికెట్లకు) **188**; **వికెట్ల పతనం:** 1-27, 2-38, 3-78, 4-129, 5-134, 6-140, 7-152, 8-167, 9-188; **బౌలింగ్:** కిమ్ గార్త్ 4-0-33-2; ఎలీస్ పెర్రీ 4-0-53-2; స్నేహ్ రాణా 4-0-26-3; హెథర్ గ్రాహమ్ 4-0-47-1; జార్జియా వేర్‌హామ్ 4-0-29-1

## టెస్టు క్రికెట్ 150 ఏళ్ల వేడుక మెల్‌బోర్న్‌లో..

**మెల్‌బోర్న్:** టెస్టు క్రికెట్ 150వ వార్షికోత్సవ వేళ మెల్‌బోర్న్ క్రికెట్ మైదానం (ఎంసీజీ)లో డేనైట్ మ్యాచ్ నిర్వహించనున్నారు. 2027, మార్చి 11న ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ మధ్య ఈ టెస్టు ఆరంభం కానుంది. ఎంసీజీలో జరగబోయే తొలి గులాబి బంతి మ్యాచ్ ఇదే. 1877లో ఈ మైదానంలో జరిగిన మొదటి టెస్టులో ఆస్ట్రేలియా-ఇంగ్లాండ్ తలపడ్డాయి. 1977లో నిర్వహించిన వందో టెస్టులోనూ ఇంగ్లిష్ జట్టుతోనే ఆసీస్ ఆడింది. ఈ రెండు మ్యాచ్‌ల్లోనూ కంగారూ జట్టు 45 పరుగుల తేడాతోనే గెలవడం విశేషం. "టెస్టు క్రికెట్ 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని డేనైట్ మ్యాచ్ నిర్వహిస్తున్నాం. ఆసీస్-ఇంగ్లాండ్ మధ్య ఎంసీజీలో జరిగిన వందో టెస్టులో టోని గ్రెగ్ బౌలింగ్‌లో డేవిడ్ హుక్స్ వరుసగా అయిదు బౌండరీలు కొట్టడం.. దవడ విరిగినా కూడా రిక్ మాక్‌కోస్కర్ బ్యాటింగ్ కొనసాగించడం.. డెరిక్ రాండాల్ సెంచరీ లాంటి స్మృతులు ఉన్నాయి" అని క్రికెట్ ఆస్ట్రేలియా సీఈవో టాడ్ గ్రీన్‌బర్గ్ చెప్పాడు.

## అయిదో స్థానంలో దీప్తి

**దుబాయ్:** భారత ఆల్‌రౌండర్ దీప్తి శర్మ ప్రపంచ ర్యాంకింగ్స్‌లో పురోగతి సాధించింది. మంగళవారం ప్రకటించిన ఐసీసీ మహిళల వన్డే ఆల్‌రౌండర్ల జాబితాలో ఒక స్థానం మెరుగైన దీప్తి అయిదో ర్యాంకు కైవసం చేసుకుంది. ఆష్లీ గార్డ్‌నర్ (ఆస్ట్రేలియా) అగ్రస్థానంలో కొనసాగుతోంది. టీ20 ఆల్‌రౌండర్లలో దీప్తి మూడో ర్యాంకులో నిలిచింది. భారత జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధాన.. వన్డేల్లో రెండు, టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో మూడో స్థానంలో ఉంది. వన్డే బౌలింగ్‌లో దీప్తి నాలుగో ర్యాంకు సాధించింది. టీ20 బౌలింగ్‌లో దీప్తి మూడు, రేణుక సింగ్ నాలుగో స్థానాల్లో ఉన్నారు.

## ఐపీఎల్ కాదు భారత్ లక్ష్యం కావాలి


పంత్

**దిల్లీ:** వర్ధమాన క్రికెటర్లు భారత జట్టుకు ఆడటాన్ని లక్ష్యంగా నిర్దేశించుకోవాలని వికెట్ కీపర్ రిషబ్ పంత్ సూచించాడు. భారత్‌కు ప్రాతినిధ్యం వహిస్తే ఐపీఎల్‌తో సహా అన్నీ అనుసరిస్తాయని తెలిపాడు. "చిన్నప్పటి నుంచి భారత్‌కు ఆడాలన్నదే నా కల. ఐపీఎల్ గురించి అస్సలు ఆలోచించలేదు. ఇప్పుడు చాలామంది ఐపీఎల్‌పైనే ఎక్కువగా దృష్టిసారించారని అనుకుంటున్నా. ఐపీఎల్ గొప్ప వేదికే. అయితే భారత్‌కు ఆడాలని లక్ష్యంగా పెట్టుకుంటే ఐపీఎల్‌తో సహా మిగతావన్నీ నెరవేరతాయి. పెద్ద లక్ష్యాల్ని నిర్దేశించుకుంటే విజయాలు అనుసరిస్తాయి. ఏదో ఒకరోజు భారత్‌కు ఆడతానని ఎప్పుడూ నమ్మాను. దేవుడి దయతో అది సాధ్యమైంది. 18 ఏళ్ల వయసులో అరంగేట్రం చేసే అవకాశం లభించింది" అని 27 ఏళ్ల పంత్ తెలిపాడు.

## గాయత్రి జోడీ @ 9


గాయత్రి

**దిల్లీ:** బీడబ్ల్యూఎఫ్ ప్రపంచ బ్యాడ్మింటన్ ర్యాంకింగ్స్‌లో భారత అగ్రశ్రేణి జోడీ గాయత్రి గోపీచంద్- ట్రీసా జాలీ తొమ్మిదో ర్యాంకు సాధించింది. మంగళవారం ప్రకటించిన ర్యాంకింగ్స్‌లో పురుషులు, మహిళల సింగిల్స్‌లో భారత క్రీడాకారులెవరికీ టాప్-10లో చోటు దక్కలేదు. పురుషుల సింగిల్స్‌లో అయిదు ర్యాంకులు కోల్పోయిన లక్ష్యసేన్.. 15వ స్థానంలో నిలిచాడు. మహిళల సింగిల్స్‌లో పి.వి.సింధు 16వ ర్యాంకుకు చేరింది. పురుషుల డబుల్స్‌లో అయిదు ర్యాంకులు దిగజారిన సాత్విక్ సాయిరాజ్- చిరాగ్‌శెట్టి జోడీ 12వ స్థానంలో నిలిచింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల- తనీషా క్రాస్టో జోడీ 20వ ర్యాంకు సాధించింది.


లక్ష్యసేన్

## లక్ష్య శుభారంభం

- ప్రణయ్ ఔట్
- ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్

**బర్మింగ్‌హామ్:** ఆల్ ఇంగ్లాండ్ బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో లక్ష్యసేన్ శుభారంభం చేశాడు. మంగళవారం తొలి రౌండ్లో వెనుకబడ్డా, గొప్పగా పుంజుకున్న అతడు 13-21, 21-17, 21-15తో లి యాంగ్‌పై విజయం సాధించాడు. తొలి గేమ్‌ను కోల్పోయాక ప్రత్యర్థితో లక్ష్య హోరాహోరీగా తలపడ్డాడు. రెండో గేమ్‌లో ఆటగాళ్లు ఓ దశలో 17-17తో సమంగా నిలిచారు. ఆ దశలో యాంగ్ తప్పులను సొమ్ము చేసుకున్న లక్ష్య.. వరుసగా నాలుగు పాయింట్లు సాధించి గేమ్‌ను గెలుచుకున్నాడు. నిర్ణయాత్మక మూడో గేమ్‌లో విరామానికి లక్ష్య 11-9తో ఆధిక్యంలో నిలిచాడు. ఆ తర్వాత 15-15తో యాంగ్ స్కోరు సమం చేశాడు. కానీ జోరు పెంచిన లక్ష్య, వరుసగా ఆరు పాయింట్లు నెగ్గి విజయాన్నందుకున్నాడు. 23 ఏళ్ల లక్ష్య.. రెండో రౌండ్లో మూడో సీడ్ జోనాథన్ క్రిస్టీతో తలపడతాడు. మరోవైపు టోర్నీలో హెచ్‌ఎస్ ప్రణయ్ కథ ముగిసింది. మొదటి రౌండ్లో అతడు 19-21, 16-21తో ఫ్రాన్స్‌కు చెందిన తోమా జూనియర్ పొపోవ్ చేతిలో ఓడిపోయాడు. మహిళల సింగిల్స్‌లో మాళవిక బాన్సోద్ ముందంజ వేసింది. తొలి రౌండ్లో ఆమె 21-13, 10-21, 21-17తో 12వ ర్యాంకు క్రీడాకారిణి యో జియా మిన్ (సింగపూర్)కు షాకిచ్చింది. మహిళల డబుల్స్ తొలి రౌండ్లో అశ్విని పొన్నప్ప, తనీషా క్రాస్టో జంట 20-22, 18-21తో పీ షాన్ సీ-ఎన్ జు హంగ్ (చైనీస్ తైపీ) జోడీ చేతిలో పరాజయంపాలైంది. మిక్స్‌డ్ డబుల్స్ నుంచి సతీష్ కుమార్, ఆద్య జంట నిష్క్రమించింది. మొదటి రౌండ్లో ఈ భారత జోడీ 6-21, 15-21తో గువో జిన్ వా- ఫాంగ్ హుయి (చైనా) ద్వయం చేతిలో కంగుతింది. పీవీ సింధు బుధవారం తన టైటిల్ వేటను ఆరంభిస్తుంది.

## డబ్ల్యూఎఫ్ఐపై సస్పెన్షన్ ఎత్తివేత

**దిల్లీ:** భారత రెజ్లింగ్ సమాఖ్య (డబ్ల్యూఎఫ్ఐ)పై విధించిన సస్పెన్షన్‌ను కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ తొలగించింది. పాలన, విధానపరమైన నిర్వహణ లోపాల కారణంగా 2023 డిసెంబరు 24న విధించిన సస్పెన్షన్‌ను సోమవారం ఎత్తేసిన కేంద్రం.. జాతీయ క్రీడా సమాఖ్య హోదాను పునరుద్ధరించింది. దీంతో ఆసియా ఛాంపియన్‌షిప్ కోసం నిర్వహించనున్న సెలెక్షన్ ట్రయల్స్‌కు మార్గం సుగమమైంది. 2023 డిసెంబరు 21న బ్రిజ్‌భూషణ్ శరణ్‌సింగ్ అనుచరుడు సంజయ్‌సింగ్ అధ్యక్షుడిగా డబ్ల్యూఎఫ్ఐ కొత్త కార్యవర్గం ఏర్పాటైంది. వివాదాస్పద బ్రిజ్‌భూషణ్ ఇంటి నుంచే కొత్త కార్యవర్గం పాలన చేపడుతోందన్న ఆరోపణల నేపథ్యంలో.. రెజ్లింగ్ సమాఖ్యపై సస్పెన్షన్ విధిస్తూ, పాలన వ్యవహారాల కోసం అడ్‌హక్ కమిటీని ఏర్పాటు చేయాలంటూ భారత ఒలింపిక్ సంఘం (ఐఓఏ)ను క్రీడా మంత్రిత్వ శాఖ ఆదేశించింది. రెజ్లింగ్ సమాఖ్య దిద్దుబాటు చర్యలతో సంతృప్తి చెందిన క్రీడా శాఖ.. 2026 ఆసియా క్రీడలు, 2028 ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ల పతక అవకాశాల్ని దృష్టిలో పెట్టుకుని సస్పెన్షన్‌ను రద్దుచేసింది.

## అతడిని ఎందుకు పిలవాలి!

**దుబాయ్:** ఛాంపియన్స్ ట్రోఫీ బహుమతి ప్రదానోత్సవంలో తమ ముఖ్య కార్య నిర్వహణ అధికారిని వేదికపైకి పిలవకపోవడంపై ఆతిథ్య పాకిస్థాన్ క్రికెట్ బోర్డు తీవ్ర అసంతృప్తితో ఉన్నా.. ఆ దేశ బోర్డుకు ఐసీసీ ఎలాంటి వివరణ ఇచ్చే అవకాశాలు కనిపించట్లేదు. పీసీబీలో కనీసం ఆఫీస్ బేరర్ కాని వ్యక్తిని ఎలా వేదికపై పిలుస్తారని ఐసీసీ వర్గాలు అంటున్నాయి. "ఐసీసీ సీఈవో జెఫ్ అలార్డిస్ కూడా బహుమతి ప్రదానోత్సవంలో వేదికపై లేరు. ప్రొటోకాల్ ప్రకారమే ఈ కార్యక్రమం జరిగింది. సుమైర్ అహ్మద్ పీసీబీలో ఒక ఉద్యోగి. అతడు ఆఫీస్ బేరర్ కూడా కాదు. అంతేకాదు ఐసీసీ ఈవెంట్లలో ఏ టోర్నీ డైరెక్టర్‌ని వేదికపై పిలవలేదు. దుబాయ్‌లోనే జరిగిన ఆసియాకప్‌లో టోర్నీ డైరెక్టర్ గౌరవ్ సక్సేనాను వేదికపై ఆహ్వానించలేదు. ఈ విషయాలు పీసీబీ గమనించాలి" అని ఐసీసీ వర్గాలు తెలిపాయి. మరోవైపు తమకు జరిగిన అవమానం గురించి వివరిస్తూ ఐసీసీకి ఫిర్యాదు చేసినట్లు పీసీబీ తెలిపింది.

(c) eenadu

# బ్రిటిష్ రెసిడెన్సీ ఆకృతిలో వర్సిటీ భవనాలు

- రూ.540 కోట్లతో వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయం సమగ్రాభివృద్ధి

**ఈనాడు, హైదరాబాద్:** వీరనారి చాకలి ఐలమ్మ మహిళా విశ్వవిద్యాలయంలోని ప్రధాన భవనాలను బ్రిటిష్ రెసిడెన్సీ భవనం తరహాలో నిర్మించనున్నారు. కొత్త భవనాల ఎలివేషన్‌ను.. వర్సిటీ ప్రాంగణంలోనే ఉన్న బ్రిటిష్ రెసిడెన్సీ మాదిరిగా తీర్చిదిద్దాలని అధికారులు నిర్ణయించారు. భవనాల నిర్మాణాలకు ఇటీవలే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేయగా... వర్సిటీ సమగ్రాభివృద్ధికి రూ.540 కోట్లు అవసరమని తెలంగాణ విద్య, సంక్షేమ, మౌలికాభివృద్ధి సంస్థ(టీజీ ఈడబ్ల్యూఐడీసీ) అంచనా వేసింది. నిర్మాణ బాధ్యతలను ఆ సంస్థే చేపట్టనుంది.


విశ్వవిద్యాలయంలోని బ్రిటిష్ రెసిడెన్సీ భవనం

### మల్టీ డిసిప్లినరీ వర్సిటీగా..

కోఠి మహిళా కళాశాలను విశ్వవిద్యాలయంగా ఉన్నతీకరించిన నేపథ్యంలో దాన్ని అన్ని రకాల కోర్సులు ఉండే 'మల్టీ డిసిప్లినరీ వర్సిటీ'గా మార్చాలని ప్రభుత్వం నిర్ణయించింది. సంప్రదాయ డిగ్రీ, పీజీ కోర్సులతో పాటు ఇంజినీరింగ్, బీఈడీ, లా, ఫిజికల్ ఎడ్యుకేషన్ తదితర కోర్సులను ప్రవేశపెట్టనున్నారు. వర్సిటీ కేవలం 40 ఎకరాల విస్తీర్ణంలో ఉన్నందున బహుళ అంతస్తుల భవనాలను నిర్మించనున్నారు. 110 తరగతి గదులుండే అకడమిక్ బ్లాక్‌ను జీ ప్లస్ 12 అంతస్తులు, వసతి గృహ(హాస్టల్) సముదాయాన్ని జీ ప్లస్ 10 అంతస్తులుగా నిర్మిస్తారు. హాస్టల్‌లో 2,160 మంది విద్యార్థులకు వసతి కల్పిస్తారు. మొత్తం 8.74 లక్షల చదరపు అడుగుల విస్తీర్ణంలో వివిధ భవనాలను నిర్మించనున్నారు. వచ్చే మూడేళ్లలో నిర్మాణాలను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

### బ్రిటిష్ రెసిడెన్సీ భవనం ప్రత్యేకత ఇదీ...

బ్రిటిష్ రెసిడెంట్ (నివాస గృహం) కోసం నిజాం రాజులు 1798లో భవనాన్ని నిర్మించారు. ఇది జార్జియన్ పలేడీయన్ విల్లా శైలిలో అమెరికాలోని వైట్ హౌస్‌ను పోలి ఉంటుంది. రెసిడెన్సీ పోర్టికో ముందు భాగంలో సుమారు 50 అడుగుల ఎత్తు పిల్లర్లు ఎనిమిది ఉన్నాయి. 60 అడుగుల ఎత్తైన పైకప్పునకు తైలవర్ణ చిత్రాలున్నాయి.

### వర్సిటీకి తరగతి గదుల అవసరం ఇదీ...

అవసరమైన మొత్తం గదులు: 240
ప్రస్తుత పాత భవనాల్లో ఉన్నవి: 94
కావాల్సిన కొత్త గదులు: 146
స్థల లభ్యత, వారసత్వ సంపద నిబంధనల కారణంగా నిర్మాణానికి ప్రతిపాదించినవి: 110

**ప్రధాన పనులకు అంచనా వ్యయం (రూ.కోట్లలో)**

| | |
|---|---|
| హాస్టల్, వంటగది నిర్మాణం (4.95 లక్షల చదరపు అడుగులు): | 249.66 |
| అకడమిక్ బ్లాక్ నిర్మాణం (3 లక్షల చ.అ.): | 150.38 |
| 1200 మంది సామర్థ్యంతో ఆడిటోరియం (31,441 చ.అ.): | 19.54 |
| రోడ్లు, సుందరీకరణ, ఫర్నిచర్ తదితరాలు: 60.42 | 60.42 |
| క్రీడా సముదాయం (21,195 చ.అ.): | 12.65 |
| అతిథిగృహం (8,896 చ.అ.): | 4.97 |
| వీసీ లాంజ్ (4,220 చ.అ): | 2.38 |

వారసత్వ భవనాలకు మరమ్మతులు చేసి అందుబాటులోకి తీసుకురావాల్సినవి: 36


మెట్‌పల్లిలో జాతీయ రహదారిపై ఆందోళన చేస్తున్న పసుపు రైతులు

## పసుపు మద్దతు ధర కోసం రైతుల మహాధర్నా

**ఈనాడు, హైదరాబాద్- మెట్‌పల్లి పట్టణం, న్యూస్‌టుడే:** పసుపు బోర్డు వచ్చిందని సంతోషపడాలో.. కనీస మద్దతు ధర లేదని బాధపడాలో అర్థం కాని పరిస్థితిలో కొట్టుమిట్టాడుతున్నామని పసుపు రైతులు ఆవేదన వ్యక్తంచేశారు. జగిత్యాల జిల్లా మెట్‌పల్లిలో పసుపు రైతులు మహాధర్నా నిర్వహించారు. జిల్లా రైతు ఐక్య వేదిక ఆధ్వర్యంలో వ్యవసాయ మార్కెట్ నుంచి పాదయాత్రగా వచ్చిన రైతులు.. బస్టాండ్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై బైఠాయించి ఆందోళన తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్వింటా పసుపునకు రూ.15 వేల మద్దతు ధరను అందించాలని డిమాండ్ చేశారు. మద్దతు ధర కల్పించకుంటే ఆందోళన ఉద్ధృతం చేస్తామన్నారు. సుమారు రెండు గంటలపాటు రైతులు ఆందోళన చేయడంతో వాహనాలు నిలిచిపోయాయి. దీంతో ఆర్డీవో శ్రీనివాస్ అక్కడకు చేరుకుని.. సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇవ్వడంతో రైతులు శాంతించారు. ధర్నాలో రైతు నాయకులు తిరుపతిరెడ్డి, రమేశ్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, మల్లన్న, పాపన్న, శ్రీనివాస్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, మామిడి నారాయణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### మద్దతు ధరతో పసుపును కొనుగోలు చేయాలి: ఎమ్మెల్సీ కవిత

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పసుపు రైతులను చిత్తు చేస్తున్నాయని భారాస ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. గిట్టుబాటు ధర లేక నిజామాబాద్‌లో పసుపు రైతులు ఆందోళన చేస్తున్న నేపథ్యంలో వారికి మద్దతుగా కవిత మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. మాటలు చెప్పిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులను ఆదుకోవడానికి మాత్రం ముందుకు రావడం లేదని ధ్వజమెత్తారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం రూ.15వేల మద్దతు ధర చెల్లిస్తూ పంటను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

## రూ.6 వేల కోట్లతో రాజీవ్ యువ వికాసం

(మొదటి పేజీ తరువాయి)
ఒక్కో లబ్ధిదారుడికి గరిష్ఠంగా రూ.3 లక్షల వరకూ ఆర్థిక సాయం అందించాలని మా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ నెల 15న నోటిఫికేషన్ విడుదల చేస్తాం. నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో వచ్చే నెల 5 వరకు దరఖాస్తు చేసుకోవాలి. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు దరఖాస్తుల పరిశీలన, లబ్ధిదారుల ఎంపిక జరుగుతుంది. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న ఎంపికైన లబ్ధిదారులకు మంజూరు పత్రాలను అందజేస్తాం. లబ్ధిదారుల ఎంపికకు మార్గదర్శకాలను అధికారులు రూపొందిస్తున్నారు.


చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయంలోని వారసత్వ కట్టడాన్ని పరిశీలిస్తున్న భట్టివిక్రమార్క. చిత్రంలో ఎంపీ బలరాం నాయక్, వీసీ సూర్యా ధనంజయ్

### చాకలి ఐలమ్మ వర్సిటీలోని వారసత్వ భవనాలను పునరుద్ధరిస్తాం

చాకలి ఐలమ్మ విశ్వవిద్యాలయం నిర్మాణానికి రూ.540 కోట్లు మంజూరు చేశాం. దేశంలోనే ఉత్తమ వర్సిటీగా తీర్చిదిద్దడంలో భాగంగా ప్రభుత్వం మాస్టర్ ప్లాన్ రూపొందించింది. వర్సిటీలోని వారసత్వ(హెరిటేజ్) భవనాలకు మరమ్మతు చేసి పునరుద్ధరిస్తాం. ప్రధాన ద్వారం మూసీ నదికి దగ్గరగా ఉంది. పునరుజ్జీవ పథకం పూర్తయిన తర్వాత దాన్ని తిరిగి తెరుస్తాం. ప్రాంగణంలో ఉన్న వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రూ.15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు తక్షణమే రూ.100 కోట్లు విడుదల చేస్తున్నాం" అని భట్టి వెల్లడించారు. హెరిటేజ్ భవనాలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు.

## 9 మందితో ఈఎన్సీ ప్యానెల్ ఖరారు

- ముఖ్యమంత్రి ఆమోదానికి దస్త్రం
- పదేళ్ల తర్వాత పూర్తిస్థాయి పదోన్నతులు ఇస్తున్నాం: ఉత్తమ్

**ఈనాడు, హైదరాబాద్:** నీటిపారుదల శాఖలో ఇంజినీర్ ఇన్ చీఫ్(ఈఎన్సీ)లుగా పదోన్నతి కల్పించేందుకు ముఖ్య ఇంజినీర్లతో కూడిన ప్యానెల్ జాబితా ఖరారైంది. తొమ్మిది మందితో కూడిన జాబితాను డిపార్ట్‌మెంటల్ ప్రమోషన్ కమిటీ (డీపీసీ) మంగళవారం ఆమోదించింది. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి నేతృత్వంలోని ఈ కమిటీలో సభ్యులుగా ఆర్థిక శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, నీటిపారుదల శాఖ ముఖ్యకార్యదర్శి రాహుల్ బొజ్జా, సాధారణ పరిపాలన శాఖ కార్యదర్శి బెనహర్ మహేశ్ ఎక్కా, ఎస్సీ సంక్షేమ శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్ ఉన్నారు. కమిటీ పచ్చజెండా ఊపిన జాబితాను ముఖ్యమంత్రి ఆమోదానికి పంపినట్లు తెలిసింది. ఈఎన్సీల ప్యానెల్ జాబితాలో సీఈలు టి.శ్రీనివాస్, అంజద్ హుస్సేన్, వీవీ ప్రసాద్, కె.ఎస్.చంద్రశేఖర్, సుధాకర్‌రెడ్డి, శంకర్‌నాయక్, హరీరాం, శంకర్, విజయభాస్కర్‌రెడ్డి పేర్లు ఉన్నట్లు తెలిసింది. అయితే, ప్రస్తుతం ఈఎన్సీలుగా కొనసాగుతున్న వారిని అదే స్థానాల్లో ఉంచాలని నిర్ణయించినట్లు సమాచారం.



### త్వరలో ఎస్ఈల పదోన్నతులు పూర్తిచేస్తాం

పదేళ్ల తర్వాత తొలిసారిగా తాత్కాలిక పద్ధతి(అడహక్)లో కాకుండా పూర్తి స్థాయిలో పదోన్నతులు కల్పిస్తున్నట్లు నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. పదోన్నతులకు సంబంధించిన వివాదాలన్నింటినీ కొలిక్కి తీసుకొచ్చామన్నారు. సీఈ నుంచి ఈఎన్సీల జాబితా పూర్తయిందని, త్వరలోనే ఎస్ఈలకు సీఈలుగా పదోన్నతులు పూర్తిచేస్తామని చెప్పారు. అన్ని స్థాయుల్లోనూ పదోన్నతులు పూర్తిచేసే చర్యలు చేపట్టినట్లు వివరించారు.

## రఘునందన్‌రావుపై కేసు కొట్టివేత

**ఈనాడు, హైదరాబాద్:** మెదక్ ఎంపీ రఘునందన్‌రావుపై ఎన్నికల నియమావళి ఉల్లంఘనకు సంబంధించి నమోదైన కేసును మంగళవారం హైకోర్టు కొట్టివేసింది. 2021లో నాగార్జునసాగర్ అసెంబ్లీ నియోజకవర్గానికి జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా పుట్లపల్లి, పులిచెర్ల గ్రామాల్లో అనుమతి లేకుండా ప్రచారం నిర్వహించారని రఘునందన్‌రావుపై నల్గొండ జిల్లా పెద్దవూర మండలం ఎంపీడీఓ శ్యాం ఫిర్యాదు చేశారు. పోలీసులు దర్యాప్తు చేసి అభియోగ పత్రం దాఖలు చేయగా ప్రస్తుతం నాంపల్లి ప్రజాప్రతినిధుల కోర్టులో పెండింగ్‌లో ఉంది. ఈ కేసును కొట్టివేయాలని కోరుతూ రఘునందన్‌రావు దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ కె.లక్ష్మణ్ మంగళవారం విచారణ చేపట్టి ఉత్తర్వులు వెలువరించారు. సరైన ఆధారాలు లేకుండా నమోదు చేసిన కేసును కొట్టివేశారు.

### ఈటల పిటిషన్‌పై నోటీసులు

ఎన్నికల ప్రవర్తనా నియమావళి, కొవిడ్ నిబంధనల ఉల్లంఘనపై హనుమకొండ జిల్లా కమలాపూర్ పోలీసుస్టేషన్‌లో నమోదైన కేసును కొట్టివేయాలంటూ మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో ప్రభుత్వానికి, ఫిర్యాదుదారు ఎల్కతుర్తి తహసీల్దార్ ఎన్.విజయ్‌కు హైకోర్టు మంగళవారం నోటీసులు జారీ చేసింది. 2021 అక్టోబరు 21న భాజపా కార్యకర్త తోట సురేష్‌ను సాయంత్రం ఈటల రాజేందర్ కలిశారు. మూడు కార్లతోపాటు కొన్ని మోటారు సైకిళ్లలో సురేష్ ఇంటికి వచ్చి కలిశారు. దీన్ని గమనించిన అప్పటి ఎల్కతుర్తి తహసీల్దార్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళితోపాటు కొవిడ్ నిబంధనలను ఉల్లంఘించారని పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రస్తుతం ప్రజాప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసును కొట్టివేయాలంటూ ఈటల రాజేందర్ పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై జస్టిస్ కె.లక్ష్మణ్ విచారణ చేపట్టారు. పిటిషనర్ తరఫు న్యాయవాది వాదనలు వినిపిస్తూ రాజకీయ కక్షతో కేసు నమోదు చేశారని తెలిపారు. న్యాయమూర్తి.. ప్రభుత్వానికి, ఫిర్యాదుదారుకు నోటీసులు జారీచేస్తూ కౌంటర్లు దాఖలు చేయాలంటూ విచారణను ఏప్రిల్ 1కి వాయిదా వేశారు.

## పేరు మార్పు అంశంపై నివేదిక ఇవ్వండి

### తెలంగాణ వర్సిటీకి ఉన్నత విద్యామండలి లేఖ

**ఈనాడు, నిజామాబాద్:** తెలంగాణ విశ్వవిద్యాలయం పేరు మార్పు అంశాన్ని పరిశీలించి నివేదిక ఇవ్వాలంటూ వర్సిటీ అధికారులకు ఉన్నత విద్యామండలి నుంచి లేఖ అందింది. దివంగత ఈశ్వరీబాయి పేరు పెట్టాలని వచ్చిన విజ్ఞప్తుల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం ఈ మేరకు తమకు లేఖ రాసినట్లు ఉన్నత విద్యామండలి అందులో పేర్కొంది. ఫిబ్రవరి 1, 15వ తేదీల్లో ఇందుకు సంబంధించి ప్రభుత్వ ప్రత్యేక కార్యదర్శి నుంచి అందిన సమాచారంతో ఈ వివరాలు కోరుతున్నట్లు తెలిపింది. తెలంగాణ వర్సిటీ రిజిస్ట్రార్‌కు సోమవారం లేఖ అందిన విషయం బయటకు తెలియటంతో విద్యార్థి సంఘాలు.. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ వినతిపత్రాలు సమర్పించాయి. ఈ విషయమై వర్సిటీ ఉపకులపతి ఆచార్య యాదగిరిరావు స్పందిస్తూ.. లేఖ అందిన మాట వాస్తవమేనన్నారు. ఉద్యమ కాలంలో ఇక్కడి ప్రజల ఆకాంక్షల మేరకు విశ్వవిద్యాలయానికి తెలంగాణ పేరు పెట్టారని చెప్పారు. సమైక్య రాష్ట్రంలో ఆంధ్రా ప్రాంతంలో ఆంధ్రా వర్సిటీ ఉండటాన్ని ప్రస్తావిస్తూ.. తెలంగాణ పేరుతో వర్సిటీ ఉండాలనే డిమాండ్ తెరపైకి వచ్చిందన్నారు. స్థానిక పరిస్థితులు తెలియజేస్తూ నివేదిక ఇవ్వబోతున్నట్లు 'ఈనాడు'తో చెప్పారు.


పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన సీపీఐ, కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థులు నెల్లికంటి సత్యం, విజయశాంతి, శంకర్‌నాయక్, అద్దంకి దయాకర్

## ప్రతిపక్షాల అబద్ధపు ప్రచారాన్ని తిప్పికొట్టాలి: మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, న్యూస్‌టుడే:** ప్రభుత్వంపైన, కాంగ్రెస్ పార్టీ పైన ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధపు ప్రచారాలను సమర్థంగా తిప్పికొట్టాలని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ కాంగ్రెస్, సీపీఐ ఎమ్మెల్సీ అభ్యర్థులకు సూచించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి నామినేషన్ వేసిన విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్ నాయక్, సీపీఐ అభ్యర్థి నెల్లికంటి సత్యంలు మంగళవారం హైదర్‌గూడలోని ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో మహేశ్‌కుమార్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం వారికి ఆయన శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రభుత్వం పనితీరు, సంక్షేమ పథకాలు, అభివృద్ధి, ప్రతిపక్షాల విమర్శలు, రాష్ట్రంలో తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. ప్రభుత్వం చేపడుతున్న ప్రజాసంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ముందుండాలని పీసీసీ అధ్యక్షుడు వారికి దిశానిర్దేశం చేశారు.

## చదువులు, ఉద్యోగాలకు రిజర్వేషన్లు వర్తించేలా చట్టం

**రవీంద్రభారతి, న్యూస్‌టుడే:** 'రాష్ట్రంలో బీసీ, మైనారిటీలు 56 శాతం ఉన్నామని గట్టిగా చెప్పుకొనేలా చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే. కుల సర్వే చేయడమే కాదు, 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించేంత వరకు స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశాం. భవిష్యత్తులో పిల్లల చదువులు, ఉద్యోగాలకు రిజర్వేషన్లు వర్తించేలా చట్టం చేయబోతున్నాం' అని పీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్ గౌడ్ తెలిపారు. మంగళవారం రాత్రి హైదరాబాద్ రవీంద్రభారతిలో తెలంగాణ రాష్ట్ర ఆరెకటిక మహాసభ నిర్వహించారు. పీసీసీ ప్రధాన కార్యదర్శి చెకోలేకర్ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సభలో మహేశ్‌కుమార్‌గౌడ్ మాట్లాడుతూ.. హైదరాబాద్ రింగ్ రోడ్డు పక్కన ఆసియాలోనే అతి పెద్దగా నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ మార్కెట్‌లో ఆరెకటికలకు తక్కువ ధరలోనే స్థలాన్ని కేటాయించబోతున్నామన్నారు.



### నాయకత్వ స్థానానికి వారు అనర్హులు

విమర్శలను తట్టుకోలేనివారు నాయకత్వ స్థానానికి అనర్హులు. బలహీన నాయకులు తమ అహాన్ని కాపాడుకోవడం కోసం విమర్శకుల నోరు నొక్కేస్తుంటారు. విమర్శలు/భిన్నాభిప్రాయాలు తమ అధికారానికి ముప్పుగా పరిణమిస్తాయని వారు భయపడుతుంటారు. బలమైన నాయకులు మాత్రం- విమర్శకుల నుంచి కూడా నేర్చుకోవడానికి నిరంతరం సిద్ధంగా ఉంటారు. అందుకోసం అహాన్ని పక్కనపెడతారు. తమ ఎదుగుదలకు దోహదపడే సాధనాలుగానే భిన్నాభిప్రాయాలను వారు పరిగణిస్తారు.
– ఆడమ్ గ్రాంట్, రచయిత

### కాళేశ్వరం రుణాల చెల్లింపు షెడ్యూల్ మారితే

## కేఐపీసీఎల్ స్థాయిని తగ్గిస్తాం

- కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌధరి

**పార్లమెంటులో తెలంగాణ**

**ఈనాడు, దిల్లీ:** కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ లిమిటెడ్(కేఐపీసీఎల్) పేరుతో ఏర్పాటుచేసిన స్పెషల్ పర్పస్ వెహికిల్(ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న రుణాలను రాష్ట్ర సంఘటిత నిధి నుంచి చెల్లిస్తున్నందున వాటిని పునర్ వ్యవస్థీకరించాలని తెలంగాణ ప్రభుత్వం విజ్ఞప్తి చేసినట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్‌చౌధరి తెలిపారు. ఆయన మంగళవారం రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యుడు అనిల్‌కుమార్‌యాదవ్ అడిగిన ప్రశ్నకు సమాధానమిచ్చారు. కాళేశ్వరం నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన కేఐపీసీఎల్‌కు పవర్ ఫైనాన్స్ కార్పొరేషన్ లిమిటెడ్(పీఎఫ్‌సీ) రూ.37,737.11 కోట్లు, రూరల్ ఎలక్ట్రిఫికేషన్ కార్పొరేషన్(ఆర్ఈసీ) రూ.30,536.08 కోట్ల రుణం ఇచ్చినట్లు వెల్లడించారు. ఈ రెండూ నాన్ బ్యాంకింగ్ ఫైనాన్షియల్ కంపెనీలు కాగా.. విదేశీ మార్కెట్ల నుంచి వనరులను సమీకరించి రుణాలు అందించినట్లు చెప్పారు. తీసుకున్న అప్పుల వ్యయాన్ని బట్టి, రుణగ్రహీత స్థాయిని బట్టి వడ్డీరేట్లను నిర్ణయిస్తాయన్నారు. కేఐపీసీఎల్ నుంచి వచ్చిన విజ్ఞప్తి ఆధారంగా ఆర్ఈసీ ఈ ప్రాజెక్టును పూర్తిచేయడానికి 2024 డిసెంబరు వరకు గడువును పొడిగించినట్లు గుర్తుచేశారు. ఒకసారి పూర్తి చేస్తే రాష్ట్ర ప్రభుత్వం కోరిన వడ్డీ రాయితీ విజ్ఞప్తిని పరిగణనలోకి తీసుకుంటామని కూడా వెల్లడించింది. ఒకవేళ రుణ చెల్లింపుల షెడ్యూల్‌లో ఏమైనా మార్పులు చేస్తే కేఐపీసీఎల్ రుణ చెల్లింపు సామర్థ్యాన్ని పీఎఫ్‌సీ/ఆర్ఈసీ పుస్తకాల్లో ప్రస్తుతం ఉన్న స్టాండర్డ్ స్థాయి నుంచి సబ్‌స్టాండర్డ్ స్థాయికి తగ్గిస్తామని చెప్పారు. రిజర్వుబ్యాంకు మార్గదర్శకాల ప్రకారం ఈ పని చేస్తామని వెల్లడించారు.

### కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లలో 6వ స్థానం

తెలంగాణ నుంచి కార్పొరేట్ ట్యాక్స్ వసూళ్లు ఏటా పెరుగుతున్నట్లు పంకజ్‌చౌధరి రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ఈ విషయంలో తెలంగాణ దేశంలో 6వ స్థానంలో ఉందన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రం నుంచి రూ.36,526.87 కోట్ల మేర వసూలు కాగా, 2023-24లో రూ.43,573.59 కోట్లకు పెరిగినట్లు వెల్లడించారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ఫిబ్రవరి 28 నాటికి రూ.43,503.38 కోట్లు వసూలైనట్లు చెప్పారు. మహారాష్ట్ర, దిల్లీ, కర్ణాటక, తమిళనాడు, గుజరాత్‌ల తర్వాత అత్యధిక మొత్తంలో కార్పొరేట్ ట్యాక్స్ తెలంగాణలోనే వసూలవుతున్నట్లు వెల్లడించారు.

### విద్యా రుణాల్లో 3, 4 స్థానాల్లో తెలుగు రాష్ట్రాలు

విద్య కోసం రుణాలు తీసుకొనే రాష్ట్రాల జాబితాలో ఏపీ 3, తెలంగాణ 4వ స్థానంలో నిలిచాయి. 2019 ఏప్రిల్ 1 నుంచి 2024 మార్చి 31 వరకు ఏపీలో 40,114 మందికి రూ.5,168.34 కోట్లు, తెలంగాణలో 39,081 మందికి రూ.5,103.77 కోట్ల రుణాలు ఇచ్చినట్లు పంకజ్‌చౌధరి వెల్లడించారు. ఈ విషయంలో కేరళ(రూ.7,619 కోట్లు), మహారాష్ట్ర(రూ.6,158 కోట్లు) తెలుగు రాష్ట్రాల కంటే ముందున్నట్లు వెల్లడించారు.

### వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చండి

డీకే అరుణ



**ఈనాడు, దిల్లీ:** తెలంగాణ, ఏపీల్లో ఉన్న వాల్మీకి బోయలను ఎస్టీల్లో చేర్చాలని మహబూబ్‌నగర్ భాజపా ఎంపీ డీకే అరుణ కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం లోక్‌సభ జీరో అవర్‌లో ఈ అంశంపై ఆమె తెలుగులో మాట్లాడారు. 'వాల్మీకి బోయలు విద్య, ఉపాధి, ఆర్థిక రంగాల్లో చాలా వెనుకబడి ఉన్నారు. పూర్వం వేట వృత్తి కొనసాగించిన వీరికి ప్రస్తుతం ఎలాంటి కులవృత్తి లేదు. కర్ణాటక సహా చాలా రాష్ట్రాల్లో ఎస్టీలుగా, ఎస్సీలుగా గుర్తింపు పొందుతున్నారు. తెలుగు రాష్ట్రాల్లో బీసీ జాబితాలోనే ఉన్నారు. తెలంగాణలో 5 లక్షల మంది బోయలు ఉంటే అందులో అత్యధిక శాతం ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోనే ఉన్నారు. ఎస్టీ జాబితాలో చేర్చాలన్న వారి ఆకాంక్షను దృష్టిలో ఉంచుకొని గత తెలంగాణ ప్రభుత్వం ఆ అంశంపై అధ్యయనం కోసం చెల్లప్ప కమిటీని ఏర్పాటుచేసింది. ఆ కమిటీ చేసిన సిఫార్సులకు ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి ప్రతిపాదనలు పంపింది. రామాయణం రచించిన వాల్మీకులు నవభారతంలో సాధికారత, సమానత్వం సాధించాలంటే ఎస్టీ జాబితాలో చేర్చాలి" అని అరుణ పేర్కొన్నారు.

### ఇప్పటివరకు 84.57% అప్పు

ఈ ఆర్థిక సంవత్సరానికి ఖరారు చేసిన రుణ పరిమితిలో తెలంగాణ ప్రభుత్వం ఇప్పటివరకు 84.57% మేర అప్పు తీసుకున్నట్లు కేంద్ర ఆర్థికశాఖ సహాయమంత్రి పంకజ్‌చౌధరి రాజ్యసభలో ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి రూ.58,777 కోట్ల రుణం తీసుకోవడానికి అనుమతివ్వగా ఫిబ్రవరి 28 వరకు రూ.49,709 కోట్లు తీసుకున్నట్లు చెప్పారు.

## అప్పుల పేరు చెప్పి తప్పించుకోవడం రేవంత్, రాహుల్‌ల అసమర్థతకు నిదర్శనం

- కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ధ్వజం

**ఈనాడు, దిల్లీ:** భారాస ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రభుత్వ అప్పులు రూ.3 లక్షల కోట్లే ఉన్నాయనుకున్నామని, తీరా తాము అధికారంలోకి వచ్చిన తర్వాత చూస్తే రూ.7.5 లక్షల కోట్లు ఉన్నాయని, అందువల్ల హామీలు అమలు చేయలేమని చెప్పడం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీల అసమర్థతకు నిదర్శనమని కేంద్ర మంత్రి, భాజపా తెలంగాణ అధ్యక్షుడు జి.కిషన్‌రెడ్డి ధ్వజమెత్తారు. ఆయన మంగళవారం రాత్రి దిల్లీలోని తన నివాసంలో మీడియాతో మాట్లాడారు. 'తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలు, 420 సబ్ గ్యారంటీలను ఇచ్చింది. తీరా అధికారం చేపట్టిన ఇన్నాళ్ల తర్వాత రూ.1.5 లక్షల కోట్లు కావాలంటూ కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం చిన్నపిల్లల ఆటను తలపిస్తోంది. ఏ ముఖ్యమంత్రి అయినా వనరులకు తగ్గట్టు కార్యాచరణ రూపొందించుకోవాలి తప్ప ఎదుటివారిపై నిందలు మోపడం సరికాదు. వైఫల్యాలను ప్రశ్నిస్తున్న ప్రజల దృష్టిని మళ్లించడం కోసం కేంద్రాన్ని డబ్బులు అడగడం దివాలాకోరుతనం. సోనియా గాంధీ ఇంటింటికి రాసిన బహిరంగ లేఖపై కాంగ్రెస్‌వారే చర్చించుకొని.. హామీల అమలుకు సంబంధించిన బడ్జెట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెడితే బాగుంటుంది. భాజపా ఇచ్చిన హామీలన్నింటినీ ప్రధాని నాయకత్వంలో నెరవేరుస్తాం. ఇతరులపై నిందలు వేసి తప్పించుకునేందుకు ఎట్టిపరిస్థితుల్లో ప్రయత్నించబోం. హైదరాబాద్ రీజినల్ రింగ్ రోడ్డును భాజపా హామీ ఇచ్చినట్లుగానే పూర్తి చేయబోతున్నాం. రైల్వే ప్రాజెక్టులకు ఇచ్చిన హామీ కంటే ఎక్కువ నిధులు కేటాయించాం. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ పనులు 65 శాతం పూర్తయ్యాయి. 2026 ఏప్రిల్‌లో కోచ్‌ల ఉత్పత్తి ప్రారంభమవుతుంది. కాజీపేట కోచ్ ఫ్యాక్టరీకి ప్రధాని మోదీ శంకుస్థాపన చేసిన విషయం కూడా తెలియకుండా కాంగ్రెస్ ఎంపీలు రైల్వే మంత్రికి వినతిపత్రం ఇవ్వడం విడ్డూరం" అని కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు.



## కేసీఆర్‌ను కలిసిన బోర్ల రాంరెడ్డి

**ఈనాడు, హైదరాబాద్:** రాష్ట్రంలో పంటలు ఎండిపోతున్న నేపథ్యంలో బోర్ల రాంరెడ్డి మంగళవారం కేసీఆర్‌ను కలిశారు. తెలంగాణ భవన్‌కు వచ్చిన రాంరెడ్డితో కేసీఆర్ కొద్దిసేపు సంభాషించారు. కరెంటు కోతల కారణంగా సాగునీరు అందకపోవడంతో రైతులు దుర్భర పరిస్థితుల్ని ఎదుర్కొంటున్నారని రాంరెడ్డి.. కేసీఆర్ దృష్టికి తీసుకొచ్చారు. ఆయన వెంట మాజీమంత్రి జగదీశ్‌రెడ్డి ఉన్నారు.



## తెలుగు వర్సిటీ పీహెచ్‌డీ ప్రవేశ ఫలితాల విడుదల

**నారాయణగూడ, న్యూస్‌టుడే:** పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం (2023-24 సంవత్సరానికి) పీహెచ్‌డీ ప్రవేశ పరీక్షల ఫలితాలను వర్సిటీ రిజిస్ట్రార్ కోట్ల హనుమంతరావు మంగళవారం విడుదల చేశారు. ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈ నెల 17 నుంచి 20 వరకు ప్రవేశాలకు ముఖాముఖిలు ఉంటాయని సెంట్రల్ అడ్మిషన్ కమిటీ డైరెక్టర్ బి.రాధ పేర్కొన్నారు. ఫలితాలను www.teluguuniversity.ac.inలో చూడొచ్చన్నారు.

## ఖమ్మం శ్రీచైతన్యలో ఐటీ తనిఖీలు

**ఖమ్మం విద్యావిభాగం, న్యూస్‌టుడే:** ఖమ్మం నగరం ఇల్లెందు రోడ్డులోని శ్రీచైతన్య కార్యాలయంలో మంగళవారం ఆదాయ పన్నుశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఉదయమే చేరుకున్న మూడు బృందాలు అన్ని రికార్డులను క్షుణ్నంగా పరిశీలించాయి. సోదాల్లో స్థానిక అధికారులు ఎవరూ పాల్గొనలేదు. హైదరాబాద్ నుంచి వచ్చిన అధికారులు తనిఖీలకు సంబంధించి ఎలాంటి వివరాలు వెల్లడించలేదు.

## 12 మంది ఆర్ఎంపీలపై కేసులు

**ఈనాడు, హైదరాబాద్:** రాష్ట్రంలో అర్హతకు మించి వైద్యం చేస్తున్న 12 మంది ఆర్ఎంపీలపై తమ ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేసినట్లు తెలంగాణ వైద్యమండలి ఛైర్మన్ డాక్టర్ మహేశ్‌కుమార్, వైస్ ఛైర్మన్ డాక్టర్ శ్రీనివాస్ మంగళవారం తెలిపారు. హైదరాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, దుండిగల్‌ల పరిధిలో ఇవి నమోదయ్యాయని తెలిపారు. వైద్యమండలి నిరంతర తనిఖీల వల్ల ఇప్పటి వరకు 412 మందికిపైగా నకిలీ వైద్యులను గుర్తించినట్లు వివరించారు. నకిలీ వైద్యులు ఇష్టారీతిన యాంటీబయాటిక్, స్టెరాయిడ్, నొప్పి నివారణ ఇంజెక్షన్లు ఇవ్వడం వలన ప్రజారోగ్యానికి పెను ముప్పు పొంచి ఉందని హెచ్చరించారు.

## భద్రాచలం శ్రీరామనవమి కల్యాణోత్సవ టికెట్లు ఆన్‌లైన్‌లో



**భద్రాచలం, న్యూస్‌టుడే:** భద్రాచలంలో శ్రీరామనవమి కల్యాణోత్సవాన్ని తిలకించేందుకు సెక్టార్ టికెట్లను బుధవారం నుంచి ఆన్‌లైన్‌లో విక్రయించనున్నట్లు ఈవో రమాదేవి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. దేవస్థానంలో ఈనెల 30 నుంచి ఏప్రిల్ 12 వరకు శ్రీరామనవమి కల్యాణ బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. ఏప్రిల్ 6న శ్రీరామనవమి వార్షిక కల్యాణాన్ని మిథిలా మండపం ప్రాంగణంలో కూర్చుని నేరుగా తిలకించేందుకు సెక్టార్ టికెట్లను కొనాల్సి ఉంటుంది. ఆలయ వెబ్‌సైట్ https://bhadradritemple.telangana.gov.in నుంచి వీటిని పొందవచ్చని ఈఓ పేర్కొన్నారు. రూ.7,500 విలువైన టికెట్‌పై ఇద్దరికి ప్రవేశం ఉంటుంది. వారికి స్వామివార్ల శేష వస్త్రాలైన చీర, పంచె, 400 గ్రాముల కల్యాణ లడ్డూ, కల్యాణ తలంబ్రాల ప్యాకెట్, సచిత్ర రామాయణ పుస్తకం అందిస్తారు. అదే రోజున ప్రధాన ఆలయంలో ధ్రువమూర్తులను దర్శించుకోవచ్చు. రూ.2,500, 2,000, 1,000, 300, 150 విలువైన టికెట్లలో ఏది కొనుగోలు చేసినా ఆ ధరకు సంబంధించిన విభాగంలో ఒకరికి ప్రవేశం ఉంటుంది. ★ఏప్రిల్ 7న సీతారాముల వారికి మహా పట్టాభిషేకం ఉంటుంది. ఇందుకు సంబంధించి రూ.1,500 టికెట్‌పై ఇద్దరికి ప్రవేశం కల్పిస్తారు. రూ.500, రూ.100 టికెట్లలో ఏది కొన్నా ఆ విభాగంలో ఒక్కరికి ప్రవేశం కల్పిస్తారు. ఆన్‌లైన్‌లో సెక్టార్ టికెట్ పొందిన భక్తులు ఈ నెల 20న ఉదయం 11 నుంచి ఏప్రిల్ 6న ఉదయం 6 గంటల వరకు భద్రాచలం రామాలయ కార్యాలయం(తానీషా కల్యాణ మండపం)లోని విచారణ కేంద్రంలో ఆన్‌లైన్ బుకింగ్‌కు సంబంధించిన వివరాలను, గుర్తింపు కార్డును చూపించి ఒరిజినల్ టికెట్‌ను తీసుకోవాల్సి ఉంటుంది.

**పరోక్ష పూజలకూ అవకాశం..:** భద్రాచలం రాలేని భక్తులు ఆన్‌లైన్‌లో రూ.5 వేలు చెల్లించి పరోక్ష పూజ నమోదు చేసుకోవచ్చు. వారికి పూజ చేసి కండువా, జాకెట్ ముక్క, ముత్యాల తలంబ్రాల ప్యాకెట్, పటిక బెల్లం ప్రసాదాన్ని వారి చిరునామాకు పంపిస్తారు. రూ.1,116 చెల్లించిన వారికి ముత్యాల తలంబ్రాల ప్యాకెట్, పటిక బెల్లం ప్రసాదం అందుతుంది.

(c) eenadu

## ఓటరు జాబితాల సందేహాలపై పార్టీలకు 'ఈసీ' పిలుపు

- ఏప్రిల్ 30లోగా సూచనలు పంపించాలంటూ లేఖ

దిల్లీ: ఓటరు జాబితాల తయారీలో అవకతవకలు జరుగుతున్నాయని, ఎన్నికల ప్రక్రియను న్యాయబద్ధంగా నిర్వహించటం లేదంటూ విమర్శలు వస్తోన్న నేపథ్యంలో అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం కావాలని ఎన్నికల సంఘం(ఈసీ) నిర్ణయించింది. ఎన్నికల ప్రక్రియను మెరుగుపరిచేందుకు సూచనలను ఆహ్వానించింది. జిల్లా ఎన్నికల అధికారులు, ప్రధాన ఎన్నికల అధికారుల స్థాయుల్లో ఏమైనా అపరిష్కృత సమస్యలు ఉంటే ఏప్రిల్ 30లోపు తెలియజేయాలని కోరుతూ జాతీయ, ప్రాంతీయ పార్టీలకు మంగళవారం విడివిడిగా లేఖలను పంపింది. ఆయా పార్టీల అధ్యక్షులు, సీనియర్ నేతలతో చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. ఓటరు జాబితాలో పొరపాట్లను సరిచేసేందుకు సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపింది. వివిధ స్థాయిల్లోని పెండింగ్ సమస్యలనూ తమ దృష్టికి తీసుకురావాలని కోరింది.

## కెనడా ఉక్కు, అల్యూమినియంపై 50% సుంకాలు

- అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటన

వాషింగ్టన్: అమెరికా, కెనడాల మధ్య సుంకాల యుద్ధం మరింత ముదురుతోంది. ఇప్పటికే 25 శాతం సుంకాలతో కెనడాపై విరుచుకుపడిన ట్రంప్.. తాజాగా ఉక్కు, అల్యూమినియంపై 50శాతానికి పెంచుతానని ప్రకటించారు. బుధవారం నుంచే ఈ సుంకాలు అమల్లోకి వస్తాయని వెల్లడించారు. విద్యుత్‌పై సుంకాలను విధిస్తామని ఆంటారియో ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో ట్రంప్ ఈ నిర్ణయం తీసుకున్నారు. '25 శాతమున్న సుంకాలను 50 శాతానికి పెంచాలని మా వాణిజ్య మంత్రిని ఆదేశించా. కెనడా నుంచి వచ్చే అన్ని ఉక్కు, అల్యూమినియం దిగుమతులపై ఈ సుంకాలు బుధవారం నుంచి అమలవుతాయి. ప్రపంచంలోనే అత్యధిక సుంకాలున్న దేశం కెనడా' అని తన సోషల్ మీడియా ప్లాట్‌ఫాం ట్రూత్‌లో ట్రంప్ పేర్కొన్నారు. ట్రంప్ ప్రకటనలతో అమెరికా స్టాక్ మార్కెట్లు మళ్లీ నేల చూపులు చూస్తున్నాయి.

## ఖర్గే అభ్యంతరకర హావభావం

- రాజ్యసభలో దుమారం
- చర్యలకు పట్టు
- క్షమాపణ చెప్పిన ప్రతిపక్ష నేత

దిల్లీ: రాజ్యసభలో మంగళవారం విద్యాశాఖపై చర్చ సందర్భంగా విపక్ష నేత మల్లికార్జున ఖర్గే అభ్యంతరకర హావభావం తీవ్ర దుమారం రేపింది. సభ డిప్యూటీ ఛైర్మన్‌ను ఉద్దేశించే ఆయన ఇలా చేశారని, అది అన్‌పార్లమెంటరీ అని, చర్యలు తీసుకోవాలని అధికార పక్షం పట్టుబట్టింది. అయితే తాను ప్రభుత్వాన్ని ఉద్దేశించి అలా చేశానని, సభాధ్యక్ష స్థానాన్ని ఉద్దేశించి కాదని, అయినా క్షమాపణ చెబుతున్నానని ఖర్గే వివరణ ఇచ్చారు. ప్రశ్నోత్తరాల సమయం ముగియగానే పలువురు ప్రతిపక్ష సభ్యులు సీట్లలో నుంచి లేచి తమిళనాడు ప్రభుత్వానికి కేంద్ర విద్యా మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ క్షమాపణలు చెప్పాలని డిమాండు చేశారు. డీలిమిటేషన్, జాతీయ విద్యా విధానాన్ని వ్యతిరేకిస్తూ డీఎంకే ఎంపీలు నల్ల దుస్తులు ధరించి సభకు వచ్చారు. విద్యాశాఖపై చర్చను ప్రారంభించాల్సిందిగా కాంగ్రెస్ ఎంపీ దిగ్విజయ్‌సింగ్‌కు డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ సూచించారు. ప్రతిపక్ష సభ్యుల నినాదాల మధ్య ఖర్గే జోక్యం చేసుకున్నారు. అయితే ఉదయమే అవకాశం ఇచ్చానని, మళ్లీ కుదరదని హరివంశ్ పేర్కొనగా.. ఉదయం తాను మాట్లాడినప్పుడు విద్యా మంత్రి సభలో లేరని, ఇది నియంతృత్వమని ఖర్గే వ్యాఖ్యానించారు. ప్రభుత్వాన్ని ముట్టడించడానికి ప్రతిపక్షం సిద్ధమైందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా హిందీకి సంబంధించిన అభ్యంతరకర హావభావాన్ని ప్రదర్శించారు. దీంతో అధికార పక్ష సభ్యులు ఒక్కసారిగా లేచి నిల్చుని నిరసన తెలిపారు. ప్రతిపక్ష నేత హావభావం ఖండించదగినదని సభా నాయకుడు జేపీ నడ్డా స్పష్టం చేశారు. అయితే ఖర్గే వెంటనే క్షమాపణ చెప్పారు.

## కశ్మీర్‌లో రెండు సంస్థలపై నిషేధం




దిల్లీ: జమ్మూ కశ్మీర్‌లో మీర్వాయిజ్ ఉమర్ ఫారూఖ్ నాయకత్వంలోని ఆవామీ యాక్షన్ కమిటీ(ఏసీసీ), షియా నేత మస్రూర్ అబ్బాస్ అన్సారీ నేతృత్వంలోని జమ్మూ కశ్మీర్ ఇత్తెహాదుల్ ముస్లిమీన్ (జేకేఐఎం) సంస్థలను కేంద్రప్రభుత్వం మంగళవారం ఐదేళ్లపాటు నిషేధించింది. ఈ సంస్థలు జాతి వ్యతిరేక చర్యలకు పాల్పడటంతోపాటు తీవ్రవాదానికి మద్దతు తెలపడం, వేర్పాటు వాదాన్ని ప్రోత్సహించడం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నాయని కేంద్ర హోంశాఖ పేర్కొంది. శ్రీనగర్ జామా మసీదుకు ప్రధాన మతాచార్యుడైన మీర్వాయిజ్ ఉమర్ ఫారూఖ్ హురియత్ కాన్ఫరెన్స్‌కు నేతృత్వం వహిస్తున్నాడు.

# మన బంధం మరింత సుదృఢం

- మారిషస్ అధ్యక్షుడు, మోదీ నిర్ణయం
- మన ప్రధానికి మారిషస్ అత్యున్నత పురస్కారం ప్రకటన


మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్‌కు గంగా జలాన్ని బహూకరిస్తున్న ప్రధాని మోదీ

పోర్ట్ లూయీ: ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత బలోపేతం చేసుకోవాలని భారత్-మారిషస్ నిర్ణయించాయి. వివిధ రంగాల్లో గల ప్రత్యేక, సన్నిహిత సంబంధాల పటిష్ఠానికి చర్యలు తీసుకోవాలని నిశ్చయించాయి. ఈ మేరకు మారిషస్ రాజధాని పోర్ట్ లూయీలో మంగళవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, మారిషస్ అధ్యక్షుడు ధరమ్ గోకుల్ చర్చలు జరిపారు. అంతకుముందు ప్రయాగ్‌రాజ్‌లోని పవిత్ర త్రివేణీ సంగమం ప్రాంతం మహాకుంభ్ నుంచి తీసుకెళ్లిన గంగాజలాన్ని ఇత్తడి, రాగితో తయారుచేసిన మరచెంబులో గోకుల్‌కు మోదీ బహూకరించారు. ఆయన భార్య బృందా గోకుల్‌కు సడేలీ పెట్టె (గుజరాత్‌లో చెక్కతో కళాత్మకంగా రూపొందించే పెట్టె)లో బెనారస్ జరీ చీరను అందించారు. దీంతో పాటు పౌష్టికాహారం(సూపర్‌ఫుడ్)గా పేరుగాంచిన మఖానా సహా మరికొన్ని బహుమతులను వారికి అందించారు. అలాగే గోకుల్ దంపతులిద్దరికి ప్రవాస భారతీయుడు హోదా (ఓసీఐ) కార్డులను అందించారు.

### రామ్‌గులాం దంపతులకు ఓసీఐ హోదా

భారత ప్రధాని నరేంద్ర మోదీకి తమ దేశ అత్యున్నత పురస్కారం 'ద గ్రాండ్ కమాండర్ ఆఫ్ ద ఆర్డర్ ఆఫ్ ద స్టార్ అండ్ కీ ఆఫ్ ద ఇండియన్ ఓషన్'ను ప్రదానం చేయనున్నట్లు మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం ప్రకటించారు. మారిషస్ ప్రధాని రామ్‌గులాం, ఆయన భార్య వీణా రామ్‌గులాంకు ప్రవాస భారతీయుల హోదా (ఓసీఐ) కార్డులు అందజేశారు.

### ఘనస్వాగతం పలికిన రామ్‌గులాం

తన రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం తెల్లవారుజామున మోదీ పోర్ట్ లూయీకి చేరుకున్నారు. విమానాశ్రయంలో ఆయనకు మారిషస్ ప్రధాని నవీన్ రామ్‌గులాం తదితరులు ఘనంగా స్వాగతం పలికారు. అక్కడ నుంచి హోటల్‌కు చేరుకున్న మోదీకి భారత సంతతి ప్రజల నుంచి గీత్ గవాయ్‌గా పేరుగాంచిన సంప్రదాయ బిహారీ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భోజ్‌పురి వారసత్వం గల మహిళలు పాల్గొన్నారు. బుధవారం జరిగే మారిషస్ జాతీయ దినోత్సవంలో ముఖ్య అతిథిగా మోదీ పాల్గొననున్నారు.

## ప్రపంచ అత్యంత కాలుష్య నగరాల్లో 12 మనవే

- తొలిస్థానంలో బైర్నీహాట్, ఆ తర్వాత దిల్లీ
- స్విస్ నివేదికలో వెల్లడి

దిల్లీ: పెరుగుతున్న పట్టణీకరణ, పారిశ్రామికీకరణ దేశంలోని చిన్న నగరాలను సైతం కాలుష్య కోరల్లోకి నెట్టేస్తోంది. ఇప్పటికే దేశ రాజధాని దిల్లీలో కర్బన ఉద్గారాల విడుదల ఆందోళనకర స్థాయికి చేరింది. నానాటికీ పెరుగుతున్న వాయు కాలుష్యంపై తాజాగా స్విస్ ఎయిర్ క్వాలిటీ టెక్నాలజీ కంపెనీ ఐక్యూ 'ద వరల్డ్ ఎయిర్ క్వాలిటీ రిపోర్ట్ 2024' నివేదికను విడుదల చేసింది. ఇందులో ప్రపంచంలో అత్యధికంగా కాలుష్యం వెలువడే 20 నగరాల్లో 12 భారత్‌లోనే ఉన్నాయని వెల్లడించింది. మేఘాలయలోని బైర్నీహాట్ నగరం తొలిస్థానంలో నిలవగా.. తరువాతి స్థానంలో దిల్లీ ఉంది. అదేవిధంగా ఈ జాబితాలో ముల్లన్‌పూర్(పంజాబ్), ఫరీదాబాద్, గురుగ్రామ్ (హరియాణా), లోనీ, గ్రేటర్ నొయిడా, నొయిడా, ముజఫర్‌నగర్(ఉత్తర్‌ప్రదేశ్), గంగానగర్, భివాడి, హనుమాన్‌గఢ్(రాజస్థాన్) ఉన్నాయి. ఇదిలా ఉంటే. ప్రపంచంలోనే అత్యంత కాలుష్యపూరిత రాజధానిగా దిల్లీ తొలి స్థానంలో కొనసాగుతున్నట్లు నివేదిక తెలిపింది. పొరుగున్న ఉన్న పాకిస్థాన్‌లో నాలుగు నగరాలను, చైనాలో ఒక నగరాన్ని ఈ జాబితాలో చేర్చింది. ప్రపంచంలోనే అత్యంత కలుషిత దేశంగా చాద్ తొలిస్థానంలో నిలువగా ఆ తర్వాతి స్థానాల్లో బంగ్లాదేశ్, పాకిస్థాన్, డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగో, భారత్ ఉన్నట్లు నివేదిక పేర్కొంది.




## రష్యాపై ఉక్రెయిన్ భీకర దాడి

- వందల డ్రోన్లతో విరుచుకుపడిన కీవ్

మాస్కో: మూడేళ్లుగా కొనసాగుతున్న యుద్ధంలో తొలిసారిగా రష్యాపై ఉక్రెయిన్.. అతి పెద్ద దాడి చేసింది. గతంలో ఎన్నడూ లేని విధంగా సోమవారం రాత్రి వందల డ్రోన్లతో విరుచుకుపడింది. 10 ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని ఉక్రెయిన్ చేసిన ఈ దాడులను రష్యా విజయవంతంగా అడ్డుకుంది. క్షిపణి రక్షణ వ్యవస్థలతో 337 డ్రోన్లను కూల్చేసింది. ఈ దాడుల కారణంగా ఒకరు మృతి చెందగా 9 మంది గాయపడ్డారు. పలు భవనాలు, కార్లు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఉక్రెయిన్ సరిహద్దుల్లోని కర్స్క్ రీజియన్‌లో 126, మాస్కో రీజియన్‌లో 91 డ్రోన్లను కూల్చేశామని రష్యా రక్షణ మంత్రిత్వశాఖ వెల్లడించింది. సరిహద్దుల్లోని బెల్గోరాడ్, బ్రియాన్స్క్, వోరోనెజ్ ప్రాంతాలపైనా డ్రోన్ దాడులు జరిగాయని వివరించింది.

■ రాజధాని మాస్కో లక్ష్యంగానే 70 డ్రోన్లతో ఉక్రెయిన్ దాడులు చేసిందని, వాటిని కూల్చేశామని మేయర్ సెర్గీ సోబియానిన్ తెలిపారు. మాస్కో రీజియన్‌లో జరిగిన దాడుల్లో ఒకరు మరణించారని, 9 మంది గాయపడ్డారని గవర్నర్ ఆండ్రీ వోరోబ్యోవ్ వెల్లడించారు. పలు నివాస భవనాలు, కార్లు ధ్వంసమయ్యాయని వివరించారు.

■ దాడుల కారణంగా డొమోడెడోవో, నుకోవో, షెరెమెట్యేవో, జుకోవ్‌స్కై, యారోస్లేవల్, నిజ్నీ ప్రాంతాల్లో విమానాశ్రయాల్లో కొద్ది సేపు విమానాలను నియంత్రించాల్సి వచ్చింది.

■ మాస్కో రీజియన్‌లోని డొమోడెడోవో రైల్వే స్టేషన్‌లో రైళ్లను కొద్దిసేపు నిలిపేశారు.

■ మాస్కోకు సమీపంలోని తులా, వ్లాదిమీర్ ప్రాంతాల్లోనూ దాడులు జరిగాయి. అయితే రక్షణ శాఖ ప్రకటనలో ఈ ప్రాంతాల పేర్లను చేర్చలేదు.

## నిర్మాణాత్మకంగా చర్చలు

అమెరికాతో సమావేశంపై ఉక్రెయిన్ వ్యాఖ్య

జెడ్డా: రష్యాతో యుద్ధం ముగింపు కోసం సౌదీ అరేబియాలోని జెడ్డాలో అమెరికాతో జరిగిన చర్చలు నిర్మాణాత్మక ప్రారంభానికి నాంది పలికాయని ఉక్రెయిన్ ప్రకటించింది. శ్వేతసౌధంలో ట్రంప్‌తో జెలెన్‌స్కీ వాగ్వాదం, వాకౌట్ తర్వాత ఈ చర్చలు అతి పెద్ద ఉపశమనాన్ని కలిగించాయని సమావేశంలో పాల్గొన్న చీఫ్ ఆఫ్ స్టాఫ్ ఆండ్రీయ్ యెర్మాక్ పేర్కొన్నారు. సమావేశం నిర్మాణాత్మకంగా ప్రారంభమైందని తెలిపారు. శాంతి నెలకొల్పడానికి కృషి చేస్తున్నామని వెల్లడించారు. చర్చల్లో అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో, జాతీయ భద్రతా సలహాదారు మైక్ వాల్జ్ పాల్గొన్నారు. శాంతి ఒప్పందం కోసం 2014 తర్వాత రష్యా ఆక్రమించుకున్న భూమిపై ఉక్రెయిన్ ఆశలు వదులుకోవాల్సిందేనని అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రుబియో తేల్చి చెప్పారు.

## ప్రమాదకర డైటింగ్‌తో కేరళ యువతి మృతి

- మూడు నెలలుగా ఆహారం మానేసిన బాధితురాలు

కన్నూర్: అధిక బరువును తగ్గించుకునేందుకు అనారోగ్యకరమైన ఆహార నియమాలను పాటించి కేరళలో 18 ఏళ్ల యువతి మృత్యువాతపడింది. తన శరీరాకృతిపై సూటిపోటిమాటలు రావడాన్ని భరించలేని కన్నూర్‌లోని కూథుపరంబకు చెందిన శ్రీనంద యూట్యూబ్‌లో సలహాలను అనుసరిస్తూ కఠినమైన తీవ్ర ఆహార నియమాలను పాటించింది. దీంతో విపరీతమైన ఆరోగ్య సమస్యలు తలెత్తి థలస్సెరీ కో-ఆపరేటివ్ ఆసుపత్రిలో చేరారు. చివరకు చికిత్స పొందుతూ శనివారం ఆమె మృతి చెందింది. ఆహారాన్ని తీసుకోవడంలో శ్రీనంద ఇబ్బందులు ఎదుర్కోవడంతో ఆమెను థలస్సెరీ ఆసుపత్రికి తరలించారు. ఆ సమయానికి ఆమె బీపీ 70, ఆక్సిజన్ స్థాయి 70-72గా; సోడియం, పొటాషియం స్థాయిలు అత్యంత తక్కువగా ఉన్నాయని డాక్టర్ ప్రభు వెల్లడించారు. ఆహార నియమాలు పాటించక ముందు శ్రీనంద 50 కేజీల బరువుండగా తమ ఆసుపత్రికి వచ్చేటప్పటికి 25 కేజీల లోపులోనే ఉందన్నారు. మూడు నెలల్లో ఈ స్థితికి చేరుకుందని వివరించారు. "మా కుమార్తె ఆరు నెలల క్రితం నుంచి బరువు తగ్గేందుకు ప్రయత్నం మొదలు పెట్టింది. క్రమేపీ ఆహారం తీసుకోవడం తగ్గించేసింది. మూడు నెలల నుంచి మొత్తం మానేసింది. చివరకు నీళ్లు తాగడం కూడా మానేసింది" అని బాధితురాలి తల్లిదండ్రులు చెప్పారని వైద్యుడు వివరించారు.

## 800 మెగావాట్ల విద్యుత్కేంద్రానికి భెల్‌తో సింగరేణి ఒప్పందం

ఈనాడు, హైదరాబాద్-జైపూర్, న్యూస్‌టుడే: మంచిర్యాల జిల్లా పెగడపల్లి వద్ద మరో 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్కేంద్రం నిర్మాణానికి భెల్(బీహెచ్ఈఎల్)తో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. సింగరేణి భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో సింగరేణి సీఎండీ బలరాం, భెల్ జనరల్ మేనేజర్లు పార్థసారథి దాస్, జోగేష్ గులాటి, ఇతర అధికారులు పాల్గొన్నారు. బలరాం మాట్లాడుతూ..నాలుగేళ్లలో కొత్త ప్లాంటు నిర్మాణం పూర్తి చేయాలని ఒప్పందం ఉన్నప్పటికీ, 40 నెలల్లోనే పూర్తి చేయాలని స్పష్టంచేశారు. దానికి అనుగుణంగా వచ్చేనెల నుంచే పనులు ప్రారంభించాలన్నారు. ఇప్పటికే అక్కడున్న 1,200 మెగావాట్ల సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్ర ప్రాంగణంలో అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ 2016లో నిర్మాణం పూర్తిచేసిన




1200 మెగావాట్ల థర్మల్ విద్యుత్ కేంద్రం విజయవంతంగా నడుస్తున్నందున కంపెనీ ఏటా సుమారు రూ.450 కోట్ల వరకు లాభాలను ఆర్జిస్తోందన్నారు. ఇప్పటివరకు ఈ ప్లాంటు సుమారు 70 వేల మిలియన్ యూనిట్ల విద్యుత్‌ను రాష్ట్ర అవసరాలకు సరఫరా చేసిందన్నారు. ఇప్పుడు కొత్తగా నిర్మిస్తున్న 800 మెగావాట్ల ప్లాంట్ పూర్తయితే సింగరేణి సంస్థకు ఏడాదికి మరో రూ.300 కోట్ల వరకు లాభాలు చేకూరే అవకాశం ఉందని బలరాం తెలిపారు.

### కీలక ఖనిజాల తవ్వకాల్లో ఎన్ఎండీసీ సహకారం

దేశ అవసరాల దృష్ట్యా కీలక ఖనిజాల గనుల తవ్వకాల రంగంలోకి సింగరేణి అడుగుపెట్టాలని నిర్ణయించినట్లు బలరాం తెలిపారు. గత 60 ఏళ్లుగా ఖనిజాల ఉత్పత్తిలో అంతర్జాతీయ అనుభవం ఉన్న జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్ఎండీసీ)తో కలిసి కీలక ఖనిజాల తవ్వకాల్లో పనిచేస్తామని సీఎండీ బలరాం ప్రకటించారు. ఎన్ఎండీసీ సీఎండీ అమితాబ్ ముఖర్జీ, ఆ సంస్థ డైరెక్టర్లతో ప్రత్యేకంగా బలరాం, సింగరేణి అధికారులు సమావేశమై చర్చించారు. మైనింగ్‌లో మేథోపరమైన పరిజ్ఞానాన్ని పంచుకునేందుకు ఐఐటీ-హైదరాబాద్‌తో ఒప్పందం చేసుకున్నట్లు బలరాం చెప్పారు. రానున్న రోజుల్లో తాము చేపట్టబోయే ప్రాజెక్టుల్లో సింగరేణిని సహ భాగస్వామిగా చేసుకునే అవకాశాలను పరిశీలిస్తామని అమితాబ్ ముఖర్జీ చెప్పారు.

# కష్టాలకు కంకర పరిచారు

(మొదటి పేజీ తరువాయి)

సగటున ఒక్కో రోడ్డు నిర్మాణానికి రూ.20 లక్షల నుంచి రూ.3 కోట్లకు పైగా నిధులు కేటాయించింది. వీటిలో కంకర పరిచి తారు వేయాల్సినవే అధికంగా ఉన్నాయి. వాహనాల దుమ్ము, ధూళితో ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారు. ద్విచక్రవాహనాలు అదుపు తప్పి. . ప్రమాదాలు జరుగుతున్నాయి.



ఆర్అండ్‌బీ ఆధ్వర్యంలో ఉట్నూర్-ఆసిఫాబాద్ రోడ్డు అంబరావుగూడ వద్ద తవ్వి వదిలేశారు. ఇలా 22 చోట్ల ఉంది. ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాలను అనుసంధానించే 70 కిలోమీటర్ల రహదారి గుంతలతో అధ్వానంగా మారింది. 2018లో రూ.31 కోట్ల ఖర్చుతో కొత్త రోడ్డు వేసినా, నాసిరకం పనుల కారణంగా రెండేళ్లకే గుంతలమయమైంది. 2023లో రూ.17 కోట్లతో గుత్తేదారు మరమ్మతులు ప్రారంభించి.. 6 కిలోమీటర్ల మేర మాత్రమే తారు వేశారు. జైనూర్ నుంచి ఆసిఫాబాద్ వరకు 50 కిలోమీటర్ల మేర 22 చోట్ల రహదారి తొలగించి.. కంకర వేసి వదిలేశారు.



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం గంగదేవితండాకు తారురోడ్డు నిర్మించేందుకు 2022-23లో రూ.1.04 కోట్లు కేటాయించారు. కిలోమీటరున్నర పొడవున కంకర పరిచి వదిలేశారు. వ్యవసాయ పనులకు, మండల కేంద్రంలోని పాఠశాలకు వెళ్లేందుకు విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని తండావాసి శ్రీహరి అన్నారు.



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలం తుమ్మలచెలక స్టేజి నుంచి తుమ్మలచెలక గ్రామం వరకు కిలోమీటరు మేర తారురోడ్డు వేసేందుకు 2022-23లో రూ.కోటి కేటాయించారు. ఐటీడీఏ ఆధ్వర్యంలో పనులు చేపట్టిన గుత్తేదారు కంకర పరిచి వదిలేశారు.



మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బాల్యతండా క్రాస్ రోడ్డు నుంచి బాలాజీపేట వరకు తారురోడ్డు నిర్మించేందుకు 2022-23లో రూ.1.12 కోట్లు కేటాయించారు. ఏడాదిన్నర కిందట పనులు ప్రారంభించిన గుత్తేదారు కంకరపోసి వదిలేశారు. 2024 జూన్ 28 వరకు పూర్తి చేయాల్సి ఉన్నా పనులు కాలేదు.

## సంచార జాతులకు డీఎన్టీ ధ్రువపత్రాలివ్వాలి

ఎమ్మెల్సీ కవిత

బంజారాహిల్స్, న్యూస్‌టుడే: సంచార జాతులకు డీఎన్టీ(డీనోటిఫైడ్ జాతులు) ధ్రువపత్రాలు జారీ చేయాలని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సంచార జాతులు ఎదుర్కొంటున్న సమస్యలు; ధ్రువపత్రాలు లేక పడుతున్న ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరుతూ యునైటెడ్ ఫులే ఫ్రంట్ కో-కన్వీనర్ బొల్ల శివశంకర్, తెలంగాణ సంచార జాతుల సంఘం ప్రతినిధి కోల శ్రీనివాస్ మంగళవారం బంజారాహిల్స్‌లోని ఎమ్మెల్సీ కవిత నివాసంలో ఆమెను కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత ప్రభుత్వం డీఎన్టీ సర్టిఫికెట్లు జారీ చేయకపోవడంతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు, ప్రయోజనాలు అందడం లేదన్నారు.

## టెలిమెట్రీల ఏర్పాటుకు ఇస్తామన్న నిధులు ఇవ్వండి

తెలంగాణకు కృష్ణా బోర్డు లేఖ

ఈనాడు, హైదరాబాద్: కృష్ణా పరీవాహక ప్రాంతంలో ప్రవాహాలను గణించే పరికరాల (టెలిమెట్రీ) ఏర్పాటుకు నిధులు ఇస్తామని తెలంగాణ చెప్పిన నేపథ్యంలో 2025-26 ఆర్థిక సంవత్సరంలో రూ.7 కోట్లు కేటాయించాలని కృష్ణా బోర్డు రాష్ట్రాన్ని కోరింది. ఈ మేరకు మంగళవారం బోర్డు సభ్యుడు ఆర్ఎన్ శంఖ్వా నీటిపారుదల శాఖ ముఖ్య కార్యదర్శికి లేఖ రాశారు. టెలిమెట్రీలకు అయ్యే ఖర్చులో ఏపీ తన వాటా ఇవ్వకపోతే.. తెలంగాణ వెచ్చిస్తుందంటూ నీటిపారుదల శాఖ బోర్డుకు లేఖ రాసింది. ఈ ఏడాది జనవరి 21న జరిగిన బోర్డు సమావేశంలో టెలిమెట్రీల ఏర్పాటు, బడ్జెట్ కేటాయింపుపై తీర్మానం చేశారు. కృష్ణా జలాలను పక్కాగా లెక్కించేందుకు, వినియోగంలో పారదర్శకత తీసుకొచ్చేందుకుగాను రెండో దశలో ఏర్పాటు చేసే టెలిమెట్రీలకు నిధులు ఇవ్వాలంటూ బోర్డు తెలంగాణకు విజ్ఞప్తి చేసింది.

### పోలవరం వెనుక జలాల ముంపుపై 27న సమావేశం

ఏపీలో నిర్మిస్తున్న పోలవరం ప్రాజెక్టు వెనుక జలాల ముంపు ప్రభావంపై ఏపీ, తెలంగాణ అధికారులతో ఈ నెల 27న పోలవరం ప్రాజెక్టు అథారిటీ (పీపీఏ) సమావేశం ఏర్పాటు చేసింది. ఈ మేరకు రాష్ట్రాలకు పీపీఏ లేఖలు రాసింది. 2022 సెప్టెంబరు 6న సుప్రీంకోర్టు జారీ చేసిన ఆదేశాల మేరకు ముంపు తదితర సమస్యలపై కేంద్ర జలసంఘం బాధిత రాష్ట్రాలతో సంప్రదింపులు జరుపుతోంది. హైదరాబాద్‌లోని సీడబ్ల్యూసీ కార్యాలయంలో నిర్వహించనున్న సమావేశంలో అంతర్రాష్ట్ర సమస్యలపై రెండు రాష్ట్రాల ఇంజినీర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వాలంటూ పీపీఏ సభ్య కార్యదర్శి ఎం.రఘురాం లేఖలో పేర్కొన్నారు.


అష్టోత్తర శత ఘటాభిషేకంలో పూర్ణాహుతి

## యాదగిరిగుట్టలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

యాదగిరిగుట్ట, న్యూస్‌టుడే: యాదగిరిగుట్టలో మంగళవారం గర్భాలయంలోని మూలవరులకు అష్టోత్తర శత ఘటాభిషేకం, రాత్రి ప్రాకార మండపంలో శృంగార డోలోత్సవం నిర్వహణతో పంచనారసింహుల ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు పరిసమాప్తమయ్యాయి. ప్రధానాలయ మహాముఖ మండపంలో అష్టోత్తర కలశ ఆరాధన నిర్వహించి, పూజించిన పంచామృత జలంతో మూలమూర్తులకు విశేష అభిషేకం నిర్వహించారు. స్వర్ణ కలశంతో ప్రధానార్చకులు, ఆలయ ధర్మకర్త నరసింహమూర్తి గర్భగుడి చుట్టూ ప్రదక్షిణ చేశారు. రాత్రి జగద్గురు శంకరాచార్య స్తుతించిన కీర్తనలతో శృంగార డోలోత్సవం నిర్వహించారు. బుధవారం నుంచి నిత్యోత్సవాలు కొనసాగనున్నాయి.

## బిల్లు మంజూరుకు రూ.50 వేలు.. జిరాక్సు కాగితానికి రూ.1,500

- లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన డీఈ, సీనియర్ అసిస్టెంట్
- ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఘటనలు


డీఈ శంకర్ సీనియర్ అసిస్టెంట్ సోమ్లా

ఈటీవీ, ఆదిలాబాద్-ఖమ్మం క్రీడలు, న్యూస్‌టుడే: పాఠశాల భవన నిర్మాణ గుత్తేదారుకు బిల్లు మంజూరు కోసం రూ.50వేలు, పదేళ్ల నాటి బార్ లైసెన్సుకు సంబంధించి జిరాక్సు కాగితం ఇవ్వడానికి రూ.1,500 లంచం తీసుకుంటూ డిప్యూటీ ఇంజినీర్, సీనియర్ అసిస్టెంట్ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ) అధికారులకు చిక్కారు. మంగళవారం ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాల్లో ఈ ఘటనలు జరిగాయి. ఆదిలాబాద్‌లో మైనార్టీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణం కోసం ప్రభుత్వం రూ.2 కోట్లు మంజూరు చేసింది. సకాలంలో బిల్లు చెల్లింపుల కోసం తనకు రూ.2 లక్షలు ఇవ్వాలని ఈడబ్ల్యూఐడీసీ విభాగంలో పని చేసే డీఈ జిన్నంవార్ శంకర్ డిమాండ్ చేశాడు. గుత్తేదారు అంగీకరించకపోవటంతో బిల్లు చెల్లింపునకు ఇబ్బంది పెట్టారు. చివరికి రూ.లక్ష తీసుకునేందుకు అంగీకరించి అడ్వాన్సుగా రూ.50 వేలు చెల్లించాలని స్పష్టం చేయడంతో గుత్తేదారు ఏసీబీని ఆశ్రయించారు. పట్టణంలోని సంజయ్ గాంధీ పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో పాఠశాల నిర్మిస్తున్న స్థలంలో గుత్తేదారు నుంచి శంకర్ లంచం డబ్బులు తీసుకుంటుండగా ఏసీబీ డీఎస్పీ విజయ్‌కుమార్, సీఐ జాన్‌రెడ్డి పట్టుకున్నారు.

కాగితం ఇచ్చేందుకు: పదేళ్ల నుంచి ఓ బార్ మూతపడి ఉండగా పునరుద్ధరణ యత్నాల్లో ఉన్న దాని యజమాని ఖమ్మంలోని ఆబ్కారీజిల్లా కార్యాలయానికి వచ్చి తన లైసెన్స్ తాలూకు జిరాక్స్ కాపీ కావాలని అడిగారు. ఉచితంగానే ఇవ్వాల్సి ఉన్నా అక్కడి సీనియర్ అసిస్టెంట్ భూక్య సోమ్లా నాయక్ రూ.2వేలు లంచం డిమాండ్ చేశారు. 'అంత ఇవ్వలేను.. రూ.1500 ఇస్తాన'ని ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ విషయాన్ని బార్ యజమాని అనిశా అధికారులకు చెప్పారు. కార్యాలయం ఆవరణలో నగదు తీసుకుంటుండగా డీఎస్పీ రమేశ్ ఆధ్వర్యంలోని ఏసీబీ బృందం సోమ్లా నాయక్‌ను పట్టుకొంది.

## చర్లపల్లి నుంచి మరో నాలుగు రైళ్లు: ద.మ.రైల్వే

ఈనాడు, హైదరాబాద్: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి రాకపోకలు సాగించే నాలుగు రైళ్లను చర్లపల్లి టెర్మినల్‌కు మారుస్తున్నట్లు ద.మ.రైల్వే మంగళవారం ఓ ప్రకటనలో తెలిపింది. సికింద్రాబాద్‌లో రీడెవలప్‌మెంట్ పనులు జరుగుతున్న నేపథ్యంలో అక్కడ ఇబ్బంది లేకుండా ఈ మేరకు మార్పులు చేసేందుకు రైల్వేబోర్డు ఆమోదం తెలిపిందని పేర్కొంది. రూ.720 కోట్ల వ్యయంతో సికింద్రాబాద్ స్టేషన్ పునరాభివృద్ధిని దశల వారీగా చేపడుతున్నామని వివరించింది.

✦ తిరుపతి-ఆదిలాబాద్ కృష్ణా ఎక్స్‌ప్రెస్ (17405) చర్లపల్లి టెర్మినల్ నుంచి రాత్రి 8.10కి బయల్దేరుతుంది. బొల్లారం స్టేషన్‌లో రాత్రి 9.14కి ఆగుతుంది. ఆదిలాబాద్ నుంచి తిరుగు ప్రయాణంలో ఈ రైలు (17406) బొల్లారం స్టేషన్‌కు ఉదయం 4.29కి, చర్లపల్లికి 5.45కి వస్తుంది. మార్చి 26 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి రానుంది.

✦ కాకినాడ-లింగంపల్లి ప్రత్యేక రైలు (07446) ఉదయం చర్లపల్లి నుంచి 7.20కి బయల్దేరుతుంది. గమ్యస్థానం లింగంపల్లికి 9.15కి చేరుతుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (07445)లో లింగంపల్లి నుంచి సాయంత్రం 6.30కి బయల్దేరి చర్లపల్లికి 7.30కి చేరుతుంది. ఈ నిర్ణయం ఏప్రిల్ 2 నుంచి జులై 1 వరకు అమల్లో ఉంటుంది.

✦ కాజీపేట-హడాప్సర్ ఎక్స్‌ప్రెస్ (17014) చర్లపల్లికి రాత్రి 8.20కి వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (17013) చర్లపల్లికి తెల్లవారుజామున 3 గంటలకు వస్తుంది. ఈ నిర్ణయం ఏప్రిల్ 22 నుంచి అమల్లోకి వస్తుంది.

✦ లింగంపల్లి-విశాఖపట్నం (12806) జన్మభూమి ఎక్స్‌ప్రెస్ ఉదయం 7.15కి చర్లపల్లికి వస్తుంది. తిరుగు ప్రయాణంలో ఈ రైలు (12805) సాయంత్రం 6.05 గంటలకు చర్లపల్లి చేరుతుంది. ఈ నిర్ణయం ఏప్రిల్ 25 నుంచి అమల్లోకి రానుంది.

EENADU Vol: 51, Issue: 211 Printed and Published by D N Prasad on behalf of Ushodaya Publications, a division of Ushodaya Enterprises Pvt. Ltd. Printed and Published at Ushodaya Publications, Eenadu Press, Door No. 5-13/2, Alugunoor Village, Thimmapur Mandal, Karimnagar District - 505 527, Telangana State. Editor: D N Prasad. Founder Ramoji Rao
Mobiles: 9959021802, 9959021803, RNI No. 52793/1992. Regd. No. L/RN/KAR/48/2024-2026 Eenadu, Karimnagar. Air Surcharge Extra. Mumbai, Kolkata, Goa. Re. 1.00, Portblair Rs. 10.00.

(c) eenadu

THE NEWS

Those who want to join Telegram Channel,
You , will get all those newspapers in at early morning ,which our user have been getting till now
**The Hindu, The Indian Express All City Editions**

# Click here to join our Telegram channel - https://t.me/+tCO9wU79mq44OTc1

**The Hindu All City Editions**
**Editions:**
Delhi, Bangalore, Chennai, Coimbatore, Eerode, Hyderabad, International, Kochi, Kolkata, Kozhikode, Madurai, Mangalore, Mumbai, Thiruvananthapuram, Tiruchirapalli, Vijayawada, Visakhapatnam
**The Indian Express All City Editions**
**Editions:**
Pune, Mumbai, Lucknow, Kolkata, Jaipur, Chandigarh, Ahmedabad, Delhi

Click here to join our Telegram channel - **https://t.me/+tCO9wU79mq44OTc1**

**Access to 40+ newspapers with city-specific editions**

**Early morning uploads**—always stay ahead!

**Direct PDF delivery on the channel**

**Access to past editions anytime**

**Daily The Hindu & Indian Express Special UPSC IAS Edition**

**Daily The Hindu Ad-Free Edition, The Hindu Editorial, TH + IE Combo Edit For UPSC IAS**

**The Hindu All City Editions**
**Editions:**
Delhi, Bangalore, Chennai, Coimbatore, Eerode, Hyderabad, International, Kochi, Kolkata, Kozhikode, Madurai, Mangalore, Mumbai, Thiruvananthapuram, Tiruchirapalli, Vijayawada, Visakhapatnam
**The Indian Express All City Editions**
**Editions:**
Pune, Mumbai, Lucknow, Kolkata, Jaipur, Chandigarh, Ahmedabad, Delhi

Click here to join our Telegram channel - **https://t.me/+tCO9wU79mq44OTc1**

## Daily All English & Hindi Editorial Newspapers

## Daily The Hindu Analysis PDF, The Hindu Vocabulary

## Others English Newspapers you will get on Telegram Channel

**Business Line** All City Edition, **The Times of India** All City Edition, **The Economic Times** All City Edition, **The Economic Times Wealth**, **Mirror**, **Maharashtra Times**, **Hindustan Times**, **Mint**, **The New Indian Express** All City Edition, **Financial Express** All City Edition, **Business Standard** (Hindi+ English) All City Edition, **Mid-Day (English +Gujarati)**, **Deccan Chronicle** All City Edition, **The Tribune** All City Edition, **The Asian Age** All City Edition, **The Telegraph**, **The New York Times**, **Financial Times**, **The Washington Post**, **New York Post**, **Los Angeles Times**, **USA Today**, **The Wall Street Journal**, **The Guardian**, **The Times**, **The New Yorker**, **Youth Ink**, **Frontline**, **The Economist**, **India Today**, **National Geographic**, **Forbes**, **Employment News**, **English Editorial**

**Access to 40+ newspapers with city-specific editions**
**Early morning uploads**—always stay ahead!
**Direct PDF delivery on the channel**
**Access to past editions anytime**
**Daily The Hindu & Indian Express Special UPSC IAS Edition**
**Daily The Hindu Ad-Free Edition, The Hindu Editorial, TH + IE Combo Edit For UPSC IAS**

## Hindi & Others Language Newspapers

दैनिक जागरण सभी शहर संस्करण, दैनिक भास्कर सभी शहर संस्करण, ददव्य भास्कर, द दस्ति, नवभारत टाइम्स, अमर उजाला, पिंजाब केशरी, लोकमत, जिसत्ता, लोकसत्ता, दैनिक दिब्यि, प्रभात खबर, सकाल, राष्ट्रीय समाचार,मबई चौफेर, Anandbazar Patrika, Eisamay, Tamil,Telugu & Malayalam Newspaper, रोजगार समाचार, द न्दी एडिटोररयल, The Hindu Hindi Edition,

Click here to join our Telegram channel - https://t.me/+tCO9wU79mq44OTc1

THE NEWS

## అమెరికా ఆయుధాలను కొనొద్దు

### ఈయూ చీఫ్ సూచన

బ్రసెల్స్: కొత్త రుణ పథకంతో సమకూరే నిధులతో ఐరోపా తయారీ ఆయుధాలనే కొనాలని, అమెరికావి కొనొద్దని ఐరోపా సమాఖ్య (ఈయూ) చీఫ్ ఉర్సులా వాండర్ లెయెన్ సూచించారు. ఈ నిధులను గగనతల రక్షణ వ్యవస్థ, డ్రోన్లు, వ్యూహాత్మక సామగ్రిని సమకూర్చుకోవడానికి వాడాలని పేర్కొన్నారు. సైబర్ భద్రతకూ వినియోగించవచ్చని తెలిపారు. గత వారం జరిగిన సమావేశంలో 163 బిలియన్ డాలర్ల రుణ ప్రణాళికకు మొగ్గు చూపారు. నాటో సభ్య దేశాలు.. ఇటీవలి కాలంలో మూడింట రెండొంతుల ఆయుధాలను అమెరికా నుంచే కొనుగోలు చేస్తున్నాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఉక్రెయిన్‌కు సాయం నిలిపేస్తూ నిర్ణయం తీసుకున్న నేపథ్యంలో ఈయూ ఈ ప్రతిపాదన చేసింది.

## ట్రంప్ చర్యలను చూసి పొంగిపోవాల్సిందేమీ లేదు: క్రెమ్లిన్

ఉక్రెయిన్‌పై ట్రంప్ కార్యవర్గం తీసుకునే చర్యలను మరీ అంత సానుకూలంగా చూడాల్సిన అవసరం లేదని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రీ పెస్కోవ్ అభిప్రాయపడ్డారు. ఉక్రెయిన్ సైన్యానికి స్టార్ లింక్ కమ్యూనికేషన్లను నిలిపేస్తానని మస్క్ హెచ్చరించడం, సైనిక సాయం ఆపేయాలని ట్రంప్ ఆదేశించడం వంటి విషయాలను చూసి రష్యన్లు ఉప్పొంగాల్సిందేమీ లేదని స్పష్టం చేశారు.

## చైనా బయటే నా వారసుడు జన్మిస్తాడు

### బౌద్ధ గురువు దలైలామా వెల్లడి



ఇంటర్నెట్‌డెస్క్: చైనా బయటే తన వారసుడు జన్మిస్తాడని టిబెట్ బౌద్ధ గురువు దలైలామా పేర్కొన్నారు. ఆయన కొత్తగా రాసిన పుస్తకంలో ఈ విషయాన్ని వెల్లడించారు. దాదాపు ఆరు దశాబ్దాలుగా టిబెట్ నియంత్రణపై చైనాతో ఆయనకు వివాదం ఉన్న విషయం తెలిసిందే. తన తర్వాత దలైలామా వారసత్వం కొనసాగాలని ఆయన రాసిన 'వాయిస్ ఫర్ ది వాయిస్‌లెస్' పుస్తకంలో కోరారు. మంగళవారం ఈ పుస్తకం విడుదలైంది. గతంలో దలైలామా మాట్లాడుతూ.. తన తర్వాత ఈ పరంపర ముగిసిపోవచ్చని ఆందోళన వ్యక్తం చేశారు. కానీ, తాజా పుస్తకంలో మాత్రం తన వారసుడు చైనా బయట పుడతారని పేర్కొన్నారు. అది భారత్‌లో కూడా కావొచ్చన్నారు. 14వ దలైలామాగా అవతరించిన టెంజియన్ గ్యాట్సో 23 ఏళ్ల వయసులో టిబెట్ నుంచి భారత్‌కు వలసవచ్చారు. నాడు టిబెట్‌ను ఆక్రమించిన చైనాకు వ్యతిరేకంగా ఆయన గళం విప్పారు. ఆయనకు 1989లో నోబెల్ శాంతి బహుమతి లభించింది. దలైలామా ప్రస్తుతం భారత్‌లోని ధర్మశాలలో ఆశ్రయం పొందుతున్నారు. ఆయన అక్కడి నుంచే తన వారసుడిని ఎంపిక చేయనున్నారు. ఇది చైనాకు గిట్టక తన గడ్డపైనే వారసుడిని గుర్తించాలంటోంది.

## అక్రమంగా అమెరికాకు వెళ్తూ.. గుజరాత్ వాసి మృతి



దిలీప్ పటేల్

అహ్మదాబాద్: భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం హెచ్చరిస్తున్నా కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. తాజాగా గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబ సమేతంగా డంకీ దారిలో అమెరికాకు వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడిని సబర్‌కాంతా జిల్లా మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్‌గా గుర్తించారు. దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో ఇటీవల ఓ ఏజెంట్‌ను సంప్రదించారు. తన భార్య, చిన్నారితో సహా ముగ్గురిని అమెరికా పంపడానికి రూ.కోటి చెల్లించాలని ఏజెంట్ కోరడంతో తన భూమిని విక్రయించి.. ఆ మొత్తం చెల్లించినట్లు స్థానికులు పేర్కొన్నారు. రెండు నెలల క్రితం ఆయన కుటుంబంతో సహా పర్యాటక వీసాపై దుబాయ్ వెళ్లి, అక్కడి నుంచి నికరాగ్వాకు వెళ్లారు. మధుమేహ వ్యాధిగ్రస్తుడైన దిలీప్ అక్కడి నుంచి డంకీ మార్గంలో ప్రయాణిస్తూ.. అనారోగ్యానికి గురై మృతి చెందాడని అధికారులు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్యాబిడ్డలు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని స్థానిక పోలీసులు వెల్లడించారు.

## ఝార్ఖండ్‌లో గ్యాంగ్‌స్టర్ కాల్చివేత

### పోలీసు కస్టడీ నుంచి తప్పించుకునే యత్నంలో ఘటన

రాంచీ: పేరుమోసిన గ్యాంగ్‌స్టర్, సుమారు 150 కేసుల్లో నిందితుడు అమన్ సావో మంగళవారం ఉదయం పోలీసులు జరిపిన కాల్పుల్లో హతమయ్యాడు. ఇప్పటికే పలు నేరాల్లో అతనిని దోషిగా కోర్టులు నిర్ధారించాయి. ఛత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పుర్ జైల్లో ఉన్న అమన్ సావోను కేసు విచారణ కోసం ఝార్ఖండ్‌లోని రాంచీకి పోలీసులు వాహనంలో తీసుకువస్తుండగా అతని ముఠా సభ్యులు దాడి చేశారు. భద్రతా సిబ్బంది చేతుల్లోని రైఫిల్‌ను గుంజుకుని కాల్పులు జరుపుతూ తప్పించేందుకు అమన్ యత్నించాడు. ఈ సందర్భంగా జరిగిన పరస్పర కాల్పుల్లో గ్యాంగ్‌స్టర్ మృతి చెందగా పోలీస్ సిబ్బంది ఒకరికి గాయాలయ్యాయని మేదినీనగర్ సబ్‌డివిజనల్ పోలీస్ అధికారి మణిభూషణ్ ప్రసాద్ తెలిపారు.

## మన దేశాన్ని 'భారత్' అనే పిలుద్దాం

### ఆరెస్సెస్ నేత దత్తాత్రేయ హోసబాలే

దిల్లీ: మన దేశానికి హిందీలో(భారత్) ఒకపేరు, ఇంగ్లిష్‌లో (ఇండియా) మరో పేరు ఎందుకుండాలని ప్రతిఒక్కరూ ప్రశ్నించుకోవాలని ఆరెస్సెస్ ప్రధాన కార్యదర్శి దత్తాత్రేయ హోసబాలే సూచించారు. ప్రపంచంలో మరే దేశానికైనా ఇటువంటి పరిస్థితి ఉందా? అని ఆయన నిలదీశారు. ఇకపై మన దేశాన్ని 'భారత్' అని మాత్రమే పిలుద్దామన్నారు. నొయిడాలో నిర్వహించిన పుస్తకావిష్కరణ కార్యక్రమంలో హోసబాలే ప్రసంగిస్తూ ఈ విషయాన్ని ప్రస్తావించారు. మన దేశ రాజ్యాంగం 'భారత్ కా సంవిధాన్' అని హిందీలో పేర్కొందని, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాను 'భారతీయ రిజర్వు బ్యాంకు'గా సూచించదన్నారు. దేశానికి 'భారత్' అనే పేరు ఉన్నందున దానినే కొనసాగించాలని హోసబాలే స్పష్టం చేశారు.

# అతిపెద్ద ఆయుధ దిగుమతిదారు ఉక్రెయిన్

- రెండో స్థానంలో భారత్
- 2020-2024 డేటాను విడుదల చేసిన సిప్రీ



దిల్లీ: రష్యాతో దీర్ఘకాలంగా యుద్ధం సాగిస్తున్న ఉక్రెయిన్.. 2020-24కు సంబంధించి ప్రపంచంలోనే అతిపెద్ద ఆయుధ దిగుమతిదారుగా ఉంది. ఆ తర్వాతి స్థానంలో భారత్ ఉంది. 2015-19తో పోలిస్తే ఉక్రెయిన్ ఆయుధ దిగుమతులు వంద శాతం పెరిగాయి. ఈ మేరకు అంతర్జాతీయ మేధో మథన సంస్థ స్టాక్‌హోమ్ ఇంటర్‌నేషనల్ పీస్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (సిప్రీ) ఒక నివేదికను విడుదల చేసింది. దీని ప్రకారం..

✦ 2015-19 నుంచి 2024 కాలంలో భారత ఆయుధ దిగుమతులు 9.3 శాతం మేర తగ్గాయి.

✦ ఇదే కాలంలో ఐరోపా దేశాల ఆయుధ దిగుమతులు 155 శాతం పెరిగాయి. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం, అమెరికా విదేశాంగ విధానంలో అనిశ్చితి వంటివి ఇందుకు కారణమయ్యాయి.

✦ ప్రపంచ ఆయుధ ఎగుమతుల్లో అమెరికా వాటా పెరిగి, 43 శాతానికి చేరింది. రష్యా ఎగుమతులు ఏకంగా 64 శాతం మేర పడిపోయాయి.

✦ ప్రపంచ తొలి 10 ఆయుధ ఎగుమతి దేశాల్లో ఎలాంటి మార్పు లేదు. అయితే రష్యా.. రెండో స్థానం నుంచి మూడో స్థానానికి పడిపోయింది. అంతర్జాతీయ ఆయుధ ఎగుమతుల్లో ఈ దేశం వాటా 7.8 శాతంగా ఉంది. ఫ్రాన్స్ (9.6 శాతం) రెండో స్థానానికి ఎగబాకింది. ఇటలీ (4.8 శాతం).. పదో స్థానం నుంచి ఆరో స్థానానికి చేరింది.

✦ 2022లో రష్యాతో యుద్ధం ఆరంభమయ్యాక కనీసం 35 దేశాలు ఉక్రెయిన్‌కు ఆయుధాలు సరఫరా చేశాయి. ఇంకా అనేకరకాల రక్షణ సామగ్రి అందబోతోంది. 2020-24లో ప్రపంచ ఆయుధ దిగుమతుల్లో ఉక్రెయిన్ వాటా 8.8 శాతంగా ఉంది. ఈ దేశానికి అమెరికా (45 శాతం) నుంచే ఎక్కువ ఆయుధాలు అందాయి. జర్మనీ (12 శాతం), పోలండ్ (11శాతం) ఆ తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.

✦ 2020-24లో రష్యా ప్రధానంగా 33 దేశాలకు ఆయుధాలను విక్రయించింది. ఇందులో మూడింట రెండొంతులు భారత్ (38 శాతం), చైనా (17 శాతం), కజకస్థాన్ (11 శాతం)కే వెళ్లాయి.

✦ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద ఆయుధ ఎగుమతిదారుగా ఎదిగిన ఫ్రాన్స్.. 65 దేశాలకు రక్షణ సామగ్రిని అందించింది. ఇందులో అత్యధికంగా 28 శాతం.. భారత్‌కు అందాయి.

✦ అంతర్జాతీయంగా భారత్ చేసుకున్న ఆయుధ దిగుమతుల్లో అధిక భాగం (36 శాతం).. రష్యా నుంచే వచ్చాయి. అయితే 2015-19లో అది 55 శాతంగా, 2010-14లో 72 శాతంగా ఉండేది.

✦ పాకిస్థాన్ ఆయుధ దిగుమతుల్లో చైనా వాటా 81 శాతంగా ఉంది.

# అమ్మ పేరిట మారిషస్‌లో మొక్క నాటిన మోదీ

పోర్ట్ లూయీ: మారిషస్ జాతిపిత సీవోసాగర్ రామ్‌గులాం పేరు మీదుగా ఏర్పాటు చేసిన బొటానికల్ గార్డెన్‌ను ఆ దేశ ప్రధాని రామ్‌గులాంతో కలిసి మోదీ మంగళవారం సందర్శించారు. సీవోసాగర్, మారిషస్ మాజీ అధ్యక్షుడు అనిరుద్ధ్ జగన్నాథ్ సమాధుల వద్ద మోదీ శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ప్రధానులిద్దరూ అక్కడ మొక్కలు నాటారు. ఈ ఫొటోను భారత ప్రధాని మోదీ తన ఎక్స్ ఖాతాలో పంచుకున్నారు. 'ఏక్ పేడ్ మా కే నామ్ (అమ్మ పేరిట మొక్క) కార్యక్రమంలో నా మిత్రుడు నవీన్ కూడా పాలుపంచుకోవడం చాలా సంతోషంగా ఉంది. ప్రకృతి, మాతృత్వం, స్థిరత్వానికి గుర్తుగా ఈ మొక్క నిలుస్తుంది" అని రాసుకొచ్చారు.



పోర్ట్ లూయీలో ఓ చిన్నారితో మోదీ కరచాలనం

### 27 ఏళ్ల క్రితమే మారిషస్‌తో అనుబంధం

మినీ ఇండియాగా పిలుచుకునే మారిషస్‌తో ప్రధాని నరేంద్ర మోదీకి 27 ఏళ్ల క్రితమే అనుబంధం ఏర్పడింది. భారత సంతతి జనాభా అధిక సంఖ్యలో ఉండటం వల్ల మారిషస్ మినీ ఇండియాగా ప్రఖ్యాతిగాంచింది. 1998లో గుజరాత్‌లో భాజపా భారీ విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించిన మోదీ.. ఆ పార్టీ జాతీయ కార్యదర్శిగా మారిషస్‌లోని మోకా ప్రాంతంలో జరిగిన అంతర్జాతీయ రామాయణ సదస్సులో పాల్గొని ప్రసంగించారు. ఈ దేశానికి వచ్చినప్పుడల్లా మినీ ఇండియాకు వచ్చినట్లే ఉంటుందని తొలి పర్యటన ఫొటోలను షేర్ చేస్తూ తన అనుబంధాన్ని వెల్లడించారు. తర్వాత ప్రధాని హోదాలో 17 ఏళ్లకు 2015లో మళ్లీ ఆ దేశంలో పర్యటించారు. ఆ దేశ నేషనల్ డేలో పాల్గొన్నారు. ఇప్పుడు మరోసారి పదేళ్లకు ఆ దేశంలో పర్యటిస్తున్నారు.

### భారత కుటుంబంలో మారిషస్ ఓ భాగం: మోదీ

భారత్-దక్షిణార్ధ గోళ దేశాలకు మధ్య మారిషస్ వారధి వంటిదని ప్రధాని మోదీ మంగళవారం పేర్కొన్నారు. మారిషస్ కేవలం భాగస్వామ్య దేశం మాత్రమే కాదని భారతదేశ కుటుంబంలో ఓ భాగమని, మినీ ఇండియా అని అభివర్ణించారు. భారత సంతతి ప్రజలతో నిర్వహించిన ఓ కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. మారిషస్ తనకు ప్రకటించిన దేశ అత్యున్నత పురస్కారాన్ని వినమ్రంగా అంగీకరిస్తున్నట్లు, ఆ అవార్డు భారత్-మారిషస్‌ల మధ్య గల చారిత్రక బంధానికి గౌరవమని తెలిపారు.

# మా దేశంలో పెట్టుబడులు పెట్టండి

- భారత పారిశ్రామికవేత్తలకు మారిషస్ ప్రధాని పిలుపు

తమ దేశంలో అవకాశాలను గుర్తించి పెట్టుబడులు పెట్టాలని భారత పారిశ్రామికవేత్తలకు మారిషస్ ప్రధాని నవీన్‌చంద్ర రామ్‌గులాం మంగళవారం పిలుపునిచ్చారు. తమ దేశ ఆర్థికాభివృద్ధికి వారి పాత్ర ఎంతో కీలకమని స్థానికంగా జరిగిన ఓ సమావేశంలో పేర్కొన్నారు. నిర్మాణం, పర్యాటకం, వైద్యసంరక్షణ, ఆతిథ్యం, ఆర్థికసేవల వంటి రంగాల్లో భారత సంతతికి చెందిన వారి భాగస్వామ్యాన్ని ఆయన ప్రస్తుతించారు. "భారతీయులను మేం ప్రోత్సహించాలనుకుంటున్నాం. మారిషస్‌లో పెట్టుబడులకు ఎక్కువమంది తరలిరావాలి. ముఖ్యంగా విదేశీ పెట్టుబడిదారులు రావాలి. వారికి ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరిస్తాం. వ్యాపారం చేయడాన్ని సులభతరం చేస్తాం" అని పేర్కొన్నారు.

# అపహరణ కోణంలోనూ దర్యాప్తు చేయండి

- పోలీసులకు ఫిర్యాదు చేసిన సుదీక్ష తల్లిదండ్రులు

న్యూయార్క్: స్నేహితులతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌కు విహారయాత్రకు వెళ్లి అక్కడ అదృశ్యమైన భారత సంతతి విద్యార్థిని సుదీక్ష కోణంకి కేసులో అపహరణ అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. తన కుమార్తె సముద్రంలో ఈత కొడుతూ కొట్టుకుపోయి ఉంటే ఇప్పటివరకు మృతదేహం తీరానికి వచ్చి ఉండేదని, కానీ అలా జరగలేదని ఆమె తల్లిదండ్రులు వాపోతున్నారు. ఆమెను అపహరించారని ఈ కోణంలోనూ దర్యాప్తు చేయాలని ఓ ఫిర్యాదు కూడా నమోదు చేశారు. వర్జీనియాకు చెందిన 20 ఏళ్ల సుదీక్ష కోణంకి మరో ఐదుగురు అమ్మాయిలతో కలిసి డొమినికన్ రిపబ్లిక్‌కు విహార యాత్రకు వెళ్లి మార్చి 6వ తేదీన కనిపించకుండా పోయిన విషయం తెలిసిందే. ఆ రోజు తెల్లవారుజామున 4 గంటల వరకు సుదీక్ష ఆమె స్నేహితులతో కలిసి సముద్ర తీరం వద్దకు వెళ్లారు. ఆ తర్వాత 5.55గంటలకు ఆమె స్నేహితులు తిరిగి హోటల్‌కు చేరుకోగా.. సుదీక్షతో పాటు ఓ వ్యక్తి అక్కడే ఉండిపోయాడు. ఇద్దరం సముద్రంలో ఈతకు వెళ్లామని, ఆ సమయంలో పెద్ద అలలో చిక్కుకున్నామని ఆ వ్యక్తి పోలీసుల విచారణలో వెల్లడించినట్లు సమాచారం. తిరిగివచ్చి తాను తీరంలోనే నిద్రపోయానని, ఉదయం లేచి చూస్తే తనకు కోణంకి కనిపించలేదని అతడు తెలిపాడు. తన కుమార్తె ఎప్పుడూ మొబైల్ ఫోన్‌ను తీసుకువెళ్తుందని, తన వస్తువులు స్నేహితుల వద్ద ఉండటం అనుమానం కలిగిస్తోందని సుదీక్ష తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

# హమాస్ అనుకూల ప్రదర్శకులపై ట్రంప్ వేటు

న్యూయార్క్: ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా, హమాస్‌కు అనుకూలంగా అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో ప్రదర్శనలు జరిపిన విద్యార్థి ఉద్యమకారులపై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొరడా ఝుళిపిస్తున్నారు. ఇప్పటికే మహమూద్ ఖలీల్ అనే ఉద్యమకారుడిని అరెస్టు చేశామని, ఇంకా అలాంటివారు మరెందరినో పట్టుకుని స్వదేశాలకు పంపేస్తామని సోమవారం ఆయన హెచ్చరించారు. సిరియాలో పాలస్తీనా శరణార్థులకు జన్మించిన ఖలీల్ విద్యాభ్యాసం కోసం అమెరికా వచ్చారు. అక్కడ అమెరికన్ మహిళను పెళ్లాడారు. ఆమె ఇప్పుడు గర్భవతి. ఖలీల్ గత డిసెంబరు వరకూ కొలంబియా విశ్వవిద్యాలయంలో చదివారు. పాలస్తీనా వారి కోసం పోరాడే హమాస్‌కు అనుకూలంగా, ఇజ్రాయెల్‌కు వ్యతిరేకంగా జరిగిన నిరసన ప్రదర్శనలకు ఖలీల్ నాయకత్వం వహించారు. శనివారం న్యూయార్క్‌లో ఖలీల్‌ను అరెస్టు చేసి సిరియాకు తిప్పి పంపడానికి నిర్బంధంలో ఉంచారు. ఇది తొలి అరెస్టు మాత్రమేనని ట్రంప్ హెచ్చరించారు.

# హిందీ వ్యతిరేక భావన నుంచి బయటికి రండి

- డీఎంకే సభ్యులకు కేంద్ర విద్యామంత్రి హితవు

దిల్లీ: తమిళనాడులో హిందీని వ్యతిరేకిస్తున్న డీఎంకేపై కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తన దాడిని కొనసాగించారు. డీఎంకే తన పాత భావాల నుంచి బయటికి రావాలని, తమిళ ప్రజల్ని మూర్ఖుల్ని చేయొద్దని హితవు పలికారు. బహు భాషలను నేర్చుకునేందుకు వచ్చిన అవకాశాన్ని రాష్ట్ర యువతకు దూరం చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. "ఐదో తరగతి వరకూ తమిళ మీడియంలో చదువు కొనసాగించవచ్చని నూతన జాతీయ విద్యావిధానం (ఎన్‌ఈపీ) చెబుతోంది. ఎనిమిదో తరగతి తర్వాత ఐచ్ఛికంగా తమిళభాషను ఎంచుకోవచ్చని కూడా చెబుతోంది, అలాంటప్పుడు దానిపై వ్యతిరేకత ఎందుక"ని ప్రధాన్ ప్రశ్నించారు. తమిళ భాష వ్యాప్తికి కృషి చేయటానికి బదులు డీఎంకే ప్రభుత్వం త్రిభాషా సూత్రంపై భయాన్ని సృష్టిస్తోందన్నారు. రాజ్యసభలో విద్యాశాఖ పనితీరుపై జరిగిన చర్చకు విద్యా మంత్రి మంగళవారం సమాధానం చెబుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. తమిళనాడులో 67 శాతం మంది విద్యార్థులు ఇంగ్లిషు మీడియం పాఠశాలల్లో చదువుతున్నారని, తమిళ మీడియంలో చేరేవారి సంఖ్య 2018-19లో 54 శాతం నుంచి 2023-24 నాటికి 36 శాతానికి పడిపోయిందని తెలిపారు.

## హెచ్ఐవీ నివారణ ఇంజెక్షన్‌తో ఆశాజనక ఫలితాలు

దిల్లీ: హెచ్‌ఐవీ నుంచి రక్షణ కోసం ఏటా ఇచ్చే ఒక ఇంజెక్షన్.. క్లినికల్ ప్రయోగాల్లో ఆశాజనక ఫలితాలను ఇచ్చినట్లు ప్రముఖ వైద్య పత్రిక 'లాన్సెట్' పేర్కొంది. ఈ వ్యాధి నివారణకు ఇది అద్భుత సాధనంగా పనికొచ్చే వీలుందని, దీర్ఘకాల ప్రభావాన్ని చూపుతున్నట్లు తెలిపింది. 'లెనాకాపావిర్' అనే ఈ ఔషధాన్ని అమెరికాకు చెందిన గిలీడ్ సైన్సెస్ సంస్థ అభివృద్ధి చేసింది. ఈ ఇంజెక్షన్‌ను కండరాల్లోకి ఎక్కించాల్సి ఉంటుంది. ఇది హెచ్‌ఐవీ మానవ కణాల్లోకి చొరబడకుండా, ఆ వైరస్ తన సంఖ్యను పెంచుకోకుండా చూస్తుంది. ఈ ఔషధం కనీసం 56 వారాల పాటు మానవ శరీరంలోనే ఉన్నట్లు మొదటి దశ క్లినికల్ ప్రయోగాల్లో వెల్లడైంది. హెచ్‌ఐవీ.. మానవ రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసి, దాన్ని బలహీనపరుస్తుంది. ఈ క్రమంలో తెల్లరక్త కణాలను లక్ష్యంగా చేసుకుంటుంది. ఈ రుగ్మత ముదిరితే ఎయిడ్స్‌గా మారుతుంది.

## మణిపుర్ లోయలో పడిన ట్రక్కు

### ముగ్గురు బీఎస్ఎఫ్ జవాన్ల మృతి

ఇంఫాల్: మణిపుర్‌లో ట్రక్కు లోయలో పడి ముగ్గురు బీఎస్‌ఎఫ్ జవాన్లు మృత్యువాతపడ్డారు. మరో 13 మంది గాయపడ్డారు. సేనాపతి జిల్లా చాంగోబంగ్‌లో మంగళవారం ఈ ఘటన చోటుచేసుకుంది. జవాన్లతో వెళ్తున్న ట్రక్కు లోయలో పడిందని అధికారులు తెలిపారు. ఇద్దరు జవాన్లు ఘటనా స్థలంలోనే ప్రాణాలు కోల్పోగా.. మరొకరు ఆసుపత్రికి తరలిస్తుండగా మరణించారని పేర్కొన్నారు. గాయపడిన వారిలో కొందరి పరిస్థితి విషమంగా ఉందని వివరించారు.

## ప్రాణాపాయం తప్పిన పోప్

రోమ్: నెల రోజుల నుంచి డబుల్ నిమోనియాతో బాధపడుతున్న పోప్ ఫ్రాన్సిస్‌కు ప్రాణాపాయం తప్పిందని వైద్యులు నిర్ధారించారు. దీంతో ఆయన మంగళవారం రిమోట్ పద్ధతిలో వాటికన్ మతాచార్యులతో కలసి ఆధ్యాత్మిక, ప్రార్థన సమావేశాల్లో పాల్గొన్నారు. వారం రోజులపాటు జరిగే ఈ సమావేశాల్లో వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా పోప్ పాలుపంచుకుంటున్నారు. 12 ఏళ్ల నుంచి పోప్‌గా ఉన్న ఫ్రాన్సిస్ (88) అనారోగ్యం నుంచి పూర్తిగా కోలుకోవాల్సి ఉంది. ఆయనను మరికొన్ని రోజులు ఆసుపత్రిలోనే ఉంచుతారు.

# మోకాళ్ల నొప్పులు తగ్గిస్తానంటూ ఏజెంట్లతో ప్రచారం.. మోసం!

ఈటీవీ భారత్: మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని జబల్‌పుర్‌లో మోకాళ్ల నొప్పులు తగ్గిస్తానంటూ ప్రచారం చేసుకొన్న ఓ నకిలీ వైద్యుడు బండారం బయటపడటంతో పరారీలో ఉన్నాడు. టీచరుగా పనిచేసి పదవీ విరమణ పొందిన కేఎల్ సోనీ (78) గత కొంతకాలంగా మోకాళ్ల నొప్పులతో బాధపడుతున్నారు. ఫిబ్రవరి నెలలో ఆయన ఓ మెడికల్ షాపులో మందులు కొని ఇంటికి బయలుదేరారు. కుంటుతూ నడుస్తున్న సోనీని మార్గమధ్యంలో ఓ యువకుడు విషయం ఆరా తీశాడు. తన తల్లికి కూడా ఇలాగే ఉండేదని, నాగ్‌పుర్ నుంచి వచ్చిన ఆర్కే పటేల్ అనే వైద్యుడు నయం చేసినట్లు నమ్మబలికాడు. సోనీ చిరునామా తీసుకొన్నాడు. ఆ మరుసటి రోజే 'డాక్టర్ ఆర్కే పటేల్' అంటూ సోనీ ఇంటికి ఓ వ్యక్తి వచ్చాడు. కాళ్లు పరీక్షించి వెంటనే చికిత్స ప్రారంభించకపోతే ప్రమాదమన్నాడు. ఓ ఇత్తడి పైపుతో సోనీ మోకాళ్ల నుంచి రక్తాన్ని బయటకు తీసి, చికిత్స కోసం ప్రతి రక్తపుచుక్కకు రూ.3,000 వసూలు చేస్తానని చెప్పాడు. మొత్తం రూ.6.5 లక్షలు బిల్లు అయ్యిందని చెప్పేసరికి సోనీ షాకయ్యారు. ప్రస్తుతానికి తన దగ్గర రూ.లక్ష మాత్రమే ఉందని, ఇచ్చి పంపారు. అప్పటికీ జరిగిన మోసాన్ని ఆయన గ్రహించలేకపోయారు. ఒక రోజు మార్కెట్ నుంచి సోనీ మళ్లీ కుంటుకొంటూ నడిచివస్తుండగా మరో వ్యక్తి ఎదురై 'ఆర్కే పటేల్ వైద్యం' గురించి చెప్పాడు. దీంతో తాను మోసపోయానని గుర్తించిన సోనీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఇచ్చిన ఫోన్ నంబర్లు అన్నీ స్విచ్ ఆఫ్ వస్తున్నాయని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ అధికారి వీరేంద్ర పవార్ తెలిపారు.



బాధితుడు కె.ఎల్.సోనీ

# చైనాలో 'బ్యాంకు మట్టి' అమ్మకాలు



ఇంటర్నెట్ డెస్క్: దేశం ఏదైనా సాంకేతిక యుగంలోనూ మనుషులను మూఢ విశ్వాసాలు వదలడం లేదు. చైనాలో బ్యాంకుల ప్రాంగణాల్లో తవ్వితీసిన మట్టిని ఇంట్లో పెట్టుకుంటే అదృష్టం కలిసొస్తుందని, ధనవంతులు అవుతారన్న ప్రచారం జోరుగా సాగుతోంది. దీంతో 'బ్యాంక్ సాయిల్' (బ్యాంకు మట్టి) అమ్మకాలు ఊపందుకొన్నాయి. చైనాలోని పలు ప్రముఖ బ్యాంకుల ప్రాంగణాల నుంచి, లాబీల్లోని పూలకుండీల నుంచి సేకరించిన మట్టిని ప్యాకింగు చేసి విక్రయిస్తున్నారు. ప్యాకెటు ధర సైజును బట్టి 24 యువాన్స్ (రూ.288) నుంచి 888 యువాన్స్ (రూ.10 వేలు) వరకు ఉంటోంది. కొన్ని ఈ-కామర్స్ సంస్థలు తమ వద్ద కొన్న మట్టితో వంద శాతం ధనవంతులవుతారని ప్రచారం చేస్తుండటం గమనార్హం. మరికొన్ని సంస్థలు కస్టమర్లకు నమ్మకం కలిగించేందుకు బ్యాంకుల్లో మట్టిని తవ్వితీస్తున్న వీడియోలను అప్‌లోడ్ చేస్తున్నాయి. ఈ వ్యవహారం సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సర్కారు ఆస్తుల్ని ధ్వంసం చేస్తున్నారంటూ కొందరు మండిపడ్డారు. విషయం ప్రభుత్వం దృష్టికి వెళ్లడంతో ఈ-కామర్స్ సంస్థలు 'బ్యాంక్ సాయిల్'ను విక్రయించకుండా నిషేధం విధించింది. అయినా ఆఫ్‌లైను విక్రయాలు కొనసాగుతున్నాయి.

## కేజ్రీవాల్‌పై కేసు నమోదు చేయండి

### పోలీసులకు దిల్లీ కోర్టు ఆదేశాలు

దిల్లీ: ప్రజానిధుల దుర్వినియోగం ఆరోపణల కేసులో ఆప్ జాతీయ కన్వీనర్, దిల్లీ మాజీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్‌పై ఎఫ్‌ఐఆర్ నమోదు చేయాలంటూ దిల్లీలోని ఓ కోర్టు పోలీసులకు ఆదేశాలు జారీ చేసింది. పెద్ద పెద్ద అక్షరాలు, ఫొటోలతో అక్రమంగా హోర్డింగులు పెట్టారని కేజ్రీవాల్, ఇతర నేతలపై దాఖలైన అభ్యర్థనలో వీడియో సాక్ష్యాలు పరిశీలించిన అనంతరం కోర్టు ఈ తీర్పు ఇచ్చింది. కేజ్రీవాల్‌తో పాటు, ఎమ్మెల్యే గులాబ్ సింగ్, ద్వారక కౌన్సిలర్ నితికా శర్మలపై కేసు నమోదు చేయాలని స్పష్టం చేసింది. నైరుతి దిల్లీలోని ద్వారకలో భారీ హోర్డింగ్‌లు ఏర్పాటు చేయడానికి ప్రజానిధులు దుర్వినియోగం చేశారని 2019లో శివ కుమార్ సక్సేనా అనే వ్యక్తి ఆరోపణలు చేశారు. కేజ్రీవాల్ సహా ఇతరులపై ఎఫ్‌ఐఆర్ నమోదు చేసేలా ఆదేశాలు ఇవ్వాలంటూ ఆయన చేసిన అభ్యర్థనను 2022 సెప్టెంబరులో మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ తిరస్కరించారు. దిగువ కోర్టు నిర్ణయాన్ని కొట్టివేసిన సెషన్ కోర్టు.. ఫిర్యాదు పునః పరిశీలన కోసం వెనక్కి పంపింది. ఈ క్రమంలోనే కేసు నమోదుకు ఆదేశాలు వెలువడ్డాయి.

## దిల్లీలో తాత్కాలిక గుడారంలో మంటలు

### ముగ్గురి సజీవ దహనం

దిల్లీ: దేశరాజధాని దిల్లీలోని ఆనంద్ విహార్‌లో ఓ తాత్కాలిక గుడారంలో మంటలు చెలరేగడంతో ముగ్గురు వ్యక్తులు సజీవ దహనమయ్యారు. మృతులను ఉత్తర్‌ప్రదేశ్ వాసులుగా గుర్తించారు. ఆనంద్ విహార్‌లోని ఓ రోడ్డు పక్కన తాత్కాలిక గుడారంలో వీరు నివసిస్తూ.. సమీపంలోని ఇంద్రప్రస్థ గ్యాస్ లిమిటెడ్ కంపెనీలో పని చేస్తున్నారని పోలీసులు తెలిపారు. మంగళవారం తెల్లవారుజామున 2గంటల సమయంలో వీరు నిద్రలో ఉండగా.. గుడారంలోంచి ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. అనంతరం గ్యాస్ సిలిండర్ సైతం పేలడంతో తప్పించుకునే దారి లేక ముగ్గురు సజీవదహనమయ్యారు. ఈ దుర్ఘటనలో ఒక వ్యక్తి బయటపడ్డాడు.

## జమ్మూకశ్మీర్‌లో ఇద్దరు యువకుల అదృశ్యం

జమ్ము: జమ్మూకశ్మీర్‌లోని కథువా జిల్లాలో ఇటీవల ఐదుగురు పౌరులు అదృశ్యమై అనుమానాస్పద రీతిలో మరణించిన ఘటన మరువక ముందే మరో ఇద్దరు యువకులు కనిపించకుండా పోయారు. దీన్ అలియాస్ దీను (15), అతడి బంధువు రెహ్మత్ అలీ (12) పశువులను మేపడం కోసం ఫిబ్రవరి 27న భంబేర్వాన్‌కు వెళ్లినప్పటి నుంచి వారు కనిపించకుండా పోయారని మంగళవారం పోలీసులు వెల్లడించారు. వీరి కోసం పొరుగు జిల్లాల్లో గాలింపు చేపట్టినట్లు తెలిపారు

## ఐసీసీ ఆదేశాలతో ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడి అరెస్ట్

### మానవహక్కులు ఉల్లంఘించారని రోడ్రిగోపై ఆరోపణలు



రోడ్రిగో డ్యుటెర్టో

మనీలా: అంతర్జాతీయ నేర న్యాయస్థానం (ఐసీసీ) ఆదేశాలతో ఫిలిప్పీన్స్ మాజీ అధ్యక్షుడు రోడ్రిగో డ్యుటెర్టోను పోలీసులు అరెస్టు చేశారు. ఆయన హాంకాంగ్ నుంచి స్వదేశానికి చేరుకోగానే ఆ దేశ రాజధాని మనీలాలోని అంతర్జాతీయ విమానాశ్రయంలో మంగళవారం ఆయన్ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దావో నగర మేయర్‌గా ఉన్న సమయంలో డ్యుటెర్టో చేపట్టిన 'మాదకద్రవ్యాలపై యుద్ధం'లో మానవహక్కుల ఉల్లంఘనలు జరిగాయని, దాంతో వేల మంది మరణించారని ఆరోపణలు ఉన్నాయి. దీనిపైనే అంతర్జాతీయ నేర న్యాయస్థానం విచారణ జరుపుతోంది. అందులో భాగంగానే ఐసీసీ ఆదేశాలతో ఆయన్ను పోలీసులు తాజాగా అరెస్టు చేశారు. విచారణ నిమిత్తం రోడ్రిగోను నెదర్లాండ్స్‌లోని హేగ్‌లో అంతర్జాతీయ నేర న్యాయస్థానానికి తరలించారు.

## బెంగాల్ ఓటరు జాబితాలపై ఈసీకి భాజపా, టీఎంసీ ఫిర్యాదులు

దిల్లీ: పశ్చిమ బెంగాల్లో నకిలీ ఓటర్లు, ఒకే నంబరుతో పలువురికి ఓటరు కార్డులు జారీ కావడం, ఆధార్ క్లోనింగ్ వంటి ఆరోపణలతో భాజపా, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ(టీఎంసీ) నేతలు విడివిడిగా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. ఓటరు జాబితాల్లో లోపాలను సరిదిద్ది మళ్లీ జారీ చేయాలని కోరారు. భాజపా పశ్చిమబెంగాల్ అధ్యక్షుడు సుకాంత్ మజుందార్, ఆ రాష్ట్రంలో పార్టీ సహ పరిశీలకుడు అమిత్ మాలవీయ నేతృత్వంలోని బృందం ఎన్నికల కమిషనర్లను కలిసింది. రాష్ట్రంలో 13 లక్షల మంది నకిలీ ఓటర్లు ఉన్నారని, 8,415 మందికి ఒకే నంబరుతో ఓటరు కార్డులున్నాయని భాజపా బృందం తెలిపింది. ఓటరు జాబితాలను తనిఖీ చేసి ఈ పొరపాట్లను సరిచేయాలని కోరింది. రాజ్యసభలో టీఎంసీ ఉపనేత సాగరికా ఘోష్ తదితరులు మంగళవారం దిల్లీలో ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్, ఇద్దరు ఎన్నికల కమిషనర్లను కలిశారు. నకిలీ ఓటర్లు, ఆధార్ క్లోనింగ్ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. తొలగించిన ఓటర్లు, కొత్తగా చేర్చిన ఓటర్లు, సవరించిన తర్వాత ఓటర్ల వివరాలతో విడివిడిగా జాబితాలను రూపొందించి ఇవ్వాలని కోరారు.

## 16న దిల్లీలో ప్రపంచ భద్రతా సమ్మేళనం

### పాల్గొననున్న 20 దేశాల ఇంటెలిజెన్స్ చీఫ్‌లు

దిల్లీ: అమెరికా, కెనడా, బ్రిటన్ దేశాల గూఢచర్య విభాగాల అధినేతలు దిల్లీలో జరగనున్న భద్రతా సమ్మేళనంలో పాల్గొనబోతున్నారని అభిజ్ఞవర్గాల సమాచారం. అమెరికా నేషనల్ ఇంటెలిజెన్స్ విభాగం డైరెక్టర్(డీఎన్‌ఐ) తులసీగబార్డ్, కెనడా గూఢచర్య విభాగం అధినేత డేనియల్ రోజర్స్, బ్రిటన్ రహస్య గూఢచర్య సంస్థ ఎం16 చీఫ్ రిచర్డ్ మూర్‌లు ఈనెల 16న జరగనున్న ఈ భద్రతా సమ్మేళనంలో పాల్గొంటారు. జాతీయ భద్రతా సలహాదారు అజిత్ డోభల్ ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహిస్తారు. తీవ్రవాదం, అంతర్జాతీయ నేరాలకు సంబంధించి సమాచార వినిమయాన్ని పెంపొందించే మార్గాలపై ఈ సదస్సులో చర్చ జరగనుంది. ఆస్ట్రేలియా, జర్మనీ, న్యూజిలాండ్‌ల తోపాటు భారత్ మిత్రదేశాలుగా పరిగణించే 20 దేశాల గూఢచర్య విభాగాల అధిపతులు ఈ సమ్మేళనంలో పాల్గొనే అవకాశం ఉంది. తులసీ గబార్డ్ ఈనెల 15న భారత్ చేరుకుంటారు.

## రాహుల్‌పై సంబిత్ పాత్ర వ్యాఖ్యలకు నిరసన

### లోక్‌సభ వాయిదా



లోక్‌సభలో మాట్లాడుతున్న సంబిత్ పాత్ర

దిల్లీ: ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపై భాజపా సభ్యుడు సంబిత్ పాత్ర చేసిన వ్యాఖ్యలతో మంగళవారం లోక్‌సభలో దుమారం రేగింది. ప్రతిపక్ష సభ్యుల నినాదాలతో సభ దద్దరిల్లింది. దీంతో సభను స్పీకర్ ఓం బిర్లా వాయిదా వేయాల్సి వచ్చింది. గ్రాంట్ల కోసం సప్లిమెంటరీ డిమాండ్లు, మణిపుర్ బడ్జెట్‌పై చర్చలో పాల్గొంటూ.. ఫిట్‌నెస్ విషయంలో రాహుల్ గాంధీని క్రికెటర్ రోహిత్ శర్మతో సంబిత్ పాత్ర పోల్చారు. దీంతో కాంగ్రెస్ సభ్యులు ఆందోళనకు దిగారు. ఆ వ్యాఖ్యలను తొలగిస్తున్నానని సభాపతి స్థానంలో ఉన్న సంధ్యా రాయ్ స్పష్టం చేసినా సభ్యులు తన నిరసనను కొనసాగించారు. ఆ తరువాత సభాపతి స్థానంలోకి వచ్చిన స్పీకర్ ఓం బిర్లా సభ్యులను సముదాయించేందుకు ప్రయత్నించారు. అయినా వారు వినకపోవడంతో సభను 10 నిమిషాలపాటు వాయిదా వేశారు. సభ మళ్లీ సమావేశమయ్యాక కొందరు సభ్యులను స్పీకర్ మందలించారు. సభా స్థానం అథారిటీని గౌరవించాలని సూచించారు. తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుంటున్నట్లు సంబిత్ పాత్ర ప్రకటించారు. చివరకు సభ్యులు విధానాలపైనే మాట్లాడాలని, వ్యక్తుల గురించి మాట్లాడవద్దని స్పీకర్ హితవు పలికారు.

## వినియోగదారుల సంఘ నేతలకు జీతాలు చెల్లించాలి

### రాష్ట్రాలకు సుప్రీంకోర్టు ఆదేశం

దిల్లీ: రాష్ట్ర, జిల్లా స్థాయి వినియోగదారు రక్షణ సంఘాల అధ్యక్షులు, సభ్యులకు నిబంధనల ప్రకారం చెల్లించాల్సిన జీతభత్యాలను రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే చెల్లించాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఏవైనా రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా చెల్లింపులు జరపకపోతే దాని గురించి సుప్రీంకోర్టు న్యాయసహాయకుని (అమికస్ క్యూరీ)కి ఫిర్యాదు చేయాలని, తగు చర్య తీసుకుంటానని తెలిపింది. 2020నాటి వినియోగదారుల రక్షణకు సంబంధించిన మోడల్ నిబంధనలను సవరించే విషయం పరిశీలించాలని సుప్రీంకోర్టు ద్విసభ్య ధర్మాసనం కోరింది. కేంద్రం తన సూచనను పాటించకపోతే 142వ రాజ్యాంగ అధికరణ కింద తనకున్న అధికారాన్ని ఉపయోగిస్తానని తెలిపింది.

(c) eenadu

# సినిమా

## గద్దర్ పురస్కారాలకి దరఖాస్తుల ఆహ్వానం

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందజేయనున్న గద్దర్ చలన చిత్ర పురస్కారాలకు సంబంధించి విధి విధానాలతో కూడిన ఉత్తర్వులు మంగళవారం జారీ అయ్యాయి. ప్రభుత్వం జీవో నంబరు 25ని విడుదల చేస్తూ సినీ వర్గాల నుంచి దరఖాస్తుల్ని ఆహ్వానించింది. నటులు, సాంకేతిక నిపుణులకి వ్యక్తిగత పురస్కారాలతోపాటు... ఉత్తమ చిత్రం, జాతీయ సమైక్యతా చిత్రం, బాలల చిత్రం, పర్యావరణం/వారసత్వ సంపద/చరిత్రపై చిత్రం, ఉత్తమ తొలి చిత్రం, యానిమేటెడ్ చిత్రం, సామాజిక ప్రభావం ఉన్న చిత్రం, డాక్యుమెంటరీ చిత్రం, లఘు చిత్రం... ఇలా తొమ్మిది విభాగాల్లో పురస్కారాలకు చిత్రాల్ని ఎంపిక చేయనున్నట్టు విధి విధానాల్లో పేర్కొన్నారు. తెలుగు సినిమాపై పుస్తకాలు, విశ్లేషణాత్మక వ్యాసాల విభాగాల్లోనూ పురస్కారాల్ని ప్రదానం చేయనున్నారు. ఎప్పట్నుంచో అందజేస్తున్న ఎం.ప్రభాకర్ రెడ్డి ఉత్తమ ప్రజాదరణ పొందిన చిత్రం పురస్కారాన్ని కొనసాగిస్తూనే, తెలంగాణకి చెందిన సినీ దిగ్గజాలు పైడి జయరాజ్, కాంతారావు గౌరవార్థం ప్రత్యేక పురస్కారాల్ని ప్రవేశపెట్టారు. 2014 నుంచి పురస్కారాలు నిలిచిపోవడంతో, ఆ ఏడాది నుంచి 2023 వరకూ ఒకొక్క ఉత్తమ చిత్రాన్ని ఎంపిక చేసి పురస్కారాల్ని అందజేయాలని నిర్ణయించారు. 2024గానూ అన్ని విభాగాల్లో పురస్కారాల్ని అందజేస్తారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట మేరకు, గద్దర్ పురస్కారాలకు సంబంధించిన జీవో విడుదలైందని, ఈ నెల 13వ తేదీ నుంచి హైదరాబాద్ ఏసీ గార్డ్స్‌లోని తెలంగాణ చలన చిత్ర పరిశ్రమాభివృద్ధి సంస్థ కార్యాలయంలో దరఖాస్తులు అందుబాటులో ఉంటాయని సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ఓ ప్రకటనలో తెలిపారు. వచ్చే నెల్లో పురస్కారాలు ప్రదానం చేసే అవకాశం ఉంది.

## నా పుట్టినరోజు కానుక 'రాబిన్‌హుడ్' – నితిన్



వై.రవిశంకర్, రాజేంద్రప్రసాద్, నితిన్, శ్రీలీల, వెంకీ కుడుముల

ఆరోగ్యకరమైన హాస్యంతో అందరికీ కడుపుబ్బా నవ్వించే చిత్రమే 'రాబిన్‌హుడ్' అన్నారు నితిన్. ఆయన కథానాయకుడిగా... మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై తెరకెక్కిన చిత్రమిది. శ్రీలీల కథానాయిక. నవీన్ ఎర్నేని, వై. రవిశంకర్ నిర్మాతలు. రాజేంద్రప్రసాద్ ముఖ్యభూమిక పోషించారు. ఈ చిత్రం ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం మంగళవారం రాత్రి హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించింది. కథానాయకుడు నితిన్ మాట్లాడుతూ "నన్ను, శ్రీలీలనీ హిట్ జోడీగా నిలబెట్టే చిత్రమిది. నేను, దర్శకుడు వెంకీ కలిసి ఈమధ్యే సినిమాని చూసుకున్నాం. నా కెరీర్‌లోనూ, తన కెరీర్‌లోనూ అతి పెద్ద సినిమాగా నిలుస్తుందని నమ్మకంగా చెబుతున్నా. ఈ నెల 30న నా పుట్టినరోజు. 28నే ఈ చిత్రం వస్తోంది. ఈసారి నా పుట్టినరోజుకి వెంకీ ఇస్తున్న కానుకే ఈ చిత్రం. తన తొలి చిత్రం 'ఛలో' ఎంత వినోదం పంచిందో, దానికి రెట్టింపు వినోదం 'భీష్మ' పంచింది. దానికి రెట్టింపు స్థాయిలో 'రాబిన్‌హుడ్' ఉంటుంది' అన్నారు. నిర్మాత వై.రవిశంకర్ మాట్లాడుతూ "విడుదలైన మూడు పాటలు, టీజర్ చాలా ఆదరణ పొందాయి. ఈ సినిమాలో హాస్యం, యాక్షన్, పాటలు, విజువల్స్.. ఇలా ప్రతి విభాగం చాలా బాగుంటుంది" అన్నారు. వెంకీ కుడుముల మాట్లాడుతూ "నాలోనే విమర్శకుడు ఉన్నాడు. అందుకే ఏ విషయంలోనూ రాజీపడకుండా సినిమా తీస్తుంటా. ఈ సినిమాకి చాలా సమయం దొరికింది. అన్ని రకాలుగా జాగ్రత్తలు తీసుకుని చేశా. ఇప్పటివరకూ నేను తీసిన అత్యుత్తమమైన సినిమా ఇదే. నిర్మాతలు లేకపోతే ఈ సినిమా ఇంత బాగా వచ్చేది కాదు. చిన్న పాత్ర అయినా చేయడానికి ఒప్పుకున్న క్రికెటర్ డేవిడ్ వార్నర్‌కి కృతజ్ఞతలు" అన్నారు. శ్రీలీల మాట్లాడుతూ "మా నుంచి ఎలాంటి పాత్రలు, సంభాషణల్ని ఊహిస్తారో అవన్నీ ఉంటాయి ఈ సినిమాలో. అందరం నిజాయతీగా పనిచేశాం" అన్నారు. రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ "ఈమధ్య థియేటర్లలో కుటుంబంతో కలిసి హాయిగా చూసే సినిమాలు రావడం లేదనే ఫిర్యాదుని దాటి 'రాబిన్ హుడ్' వినోదం పంచుతుంది" అన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర చిత్రబృందం పాల్గొంది.



రాశీ ఖన్నా

## మళ్లీ రానున్న దొంగ నోట్ల ముఠా

కథ బాగుంటే ఐదారు గంటల నిడివిగల వెబ్‌సిరీస్‌లను సైతం అలవోకగా చూస్తుంటారు సినీప్రియులు. ఆ కోవకు చెందిందే 'ఫర్జీ' సిరీస్. రాజ్, డీకే దర్శకత్వంలో బాలీవుడ్ కథానాయకుడు షాహిద్ కపూర్, రాశీ ఖన్నా తదితరులు నటించిన ఈ సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో విడుదలై విశేష ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. ఏ పెయింటింగ్‌నైనా అచ్చుగుద్దినట్లు గీయగల ప్రతిభ ఉన్న ఓ యువకుడు దొంగ నోట్లను ఎందుకు ముద్రించాలనుకున్నాడనే కథాంశం ఆధారంగా దీన్ని రూపొందించారు. దీనికి సీక్వెల్ రాబోతున్నట్లు కొన్ని రోజులుగా వార్తలు వస్తోన్న సంగతి తెలిసిందే. తాజాగా ఈ విషయాన్ని అధికారికంగా ప్రకటిస్తూ.. దీని గురించి కొన్ని ఆసక్తికర సంగతుల్ని పంచుకుంది రాశీ ఖన్నా. "ప్రేక్షకులు 'ఫర్జీ 2' కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారని తెలుసు. ప్రస్తుతం దీనికి సంబంధించిన స్క్రిప్ట్ పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది ఆఖర్లో మేము చిత్రీకరణను ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నాము. తొలి భాగం కన్నా ఉత్కంఠభరితమైన సన్నివేశాలు, ట్విస్ట్‌లతో త్వరలో మీ ముందుకు రాబోతున్నాం" అని చెప్పుకొచ్చింది.

ఓటీటీ బొమ్మ

## సాయికుమార్‌కు కుమురం భీం జాతీయ పురస్కారం



సాయికుమార్

నటుడిగా స్వర్ణోత్సవం చేసుకుంటున్న సాయికుమార్ అరుదైన గౌరవం అందుకోనున్నారు. 2024 సంవత్సరానికి గానూ ఆయన్ని ప్రతిష్ఠాత్మక కుమురం భీం జాతీయ పురస్కారానికి ఎంపిక చేసినట్లు దాని సెలక్షన్ కమిటీ ఛైర్మన్ సి.పార్థసారధి ప్రకటించారు. భారత కల్చరల్ అకాడమి, ఓం సాయి తేజ ఆర్ట్స్, ఆదివాసి సాంస్కృతిక పరిషత్ సంయుక్త నిర్వహణలో గత 12ఏళ్లుగా ఈ పురస్కారాలు అందిస్తున్నారు. ఇప్పటికే రాజేంద్ర ప్రసాద్, సుద్దాల అశోక్ తేజ, అల్లాణి శ్రీధర్, గూడ అంజయ్య లాంటి దిగ్గజాల్ని ఈ పురస్కారంతో సన్మానించామని.. దీనిలో భాగంగా అవార్డుతో పాటు జ్ఞాపిక, రూ.51,000 నగదును అందిస్తామని కమిటీ సభ్యులు ప్రకటించారు. ఈ నెల 23న కుమురం భీం జిల్లాలోని ఆసిఫాబాద్‌లో అవార్డు ప్రదానోత్సవం జరగనుంది.

## ఏడిపిస్తేనే హిట్టయితే పది గంటలు ఏడుస్తా!

"యువ తరంతో పాటు కుటుంబ ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే సినిమా 'దిల్‌రూబా'. దీంట్లో ప్రేక్షకుల్ని ఇబ్బంది పెట్టే అసభ్యకరమైన సన్నివేశాలు, మాటలు ఒక్కటి కూడా ఉండవు. సినిమా ఆద్యంతం ఎక్కడా బోర్ కొట్టదు" అన్నారు హీరో కిరణ్ అబ్బవరం. 'క' విజయం తర్వాత ఆయన నుంచి వస్తున్న చిత్రమే 'దిల్‌రూబా'. విశ్వ కరుణ్ దర్శకత్వం వహించారు. ఈ సినిమా ఈ నెల 14న రానున్న నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో విలేకర్లతో చిత్ర విశేషాలు పంచుకున్నారు కిరణ్.



కిరణ్

"ఇదొక న్యూఏజ్ కమర్షియల్ సినిమా. 'క' తరహాలో దీంట్లో ఏదో ఉంటుందనైతే ప్రేక్షకులు అంచనాలు పెట్టుకోకూడదని మేము ముందే కథేంటో చెప్పేశాం. ఇది పూర్తిగా హీరో క్యారెక్టరైజేషన్‌పై నడిచే కథగా ఉంటుంది. ఈ రోజుల్లో మనం 'సారీ', 'థ్యాంక్స్' అనే పదాల్ని ఎలా పడితే అలా వాడేస్తున్నాం. కానీ, దీంట్లో హీరోకి అలా చెప్పడం నచ్చదు. ఆ రెండు మాటలకు ఓ గొప్ప విలువ ఉందనేది తన భావన. అలా అతను ఓసారి సారీ చెప్పకపోవడం వల్ల ఎలాంటి పర్యావసానాలు ఎదుర్కోవాల్సి వచ్చింది.. అసలు తను సారీ చెప్పకపోవడానికి వెనకున్న బలమైన కారణమేంటన్నది ఆసక్తికరంగా ఉంటుంది. మాజీ ప్రేయసి వచ్చి హీరో ప్రేమను గెలిపించడమనే పాయింట్ కూడా చాలా కొత్తగా ఉంటుంది. ఇది తప్పకుండా మహిళలు గర్వంగా ఫీలయ్యే చిత్రంలా ఉంటుంది".

### మాజీ ప్రేయసి శత్రువు కాదు!

"సంక్రాంతికి వస్తున్నాం', 'రిటర్న్ ఆఫ్ ది డ్రాగన్' చిత్రాల్లాగే ఇది కూడా మాజీ ప్రేయసితో ముడిపడి ఉన్న కథైనప్పటికీ వాటికీ దీనికి ఏమాత్రం పోలిక ఉండదు. ఇప్పటిదాకా వచ్చిన సినిమాల్లో మాజీ ప్రేయసి వల్ల గొడవలు జరగడం లేదంటే ఆ పాత్రను వినోదాత్మకంగా చూపించడం చూశాం. కానీ, ఈ చిత్రంలో మాజీ ప్రేయసితోనూ స్నేహాన్ని పంచుకోవచ్చు.. వాళ్లేమీ శత్రువులు కాదనే మంచి పాయింట్‌ను చూస్తారు. ఈ చిత్రం చేసే క్రమంలో నేను కూడా వ్యక్తిగతంగా కొంత మారాను. ప్రతి చిన్న దానికి సారీ, థ్యాంక్స్ చెప్పి ఆ మాటలకు ఉన్న విలువ తీయొద్దు అనుకున్నా. తన పాత్ర పూరి జగన్నాథ్ సినిమాల్లోని హీరోల్లా బలమైన క్యారెక్టరైజేషన్‌తో ఉంటుంది".

### అది బాధాకరం!

"సింపతీ వల్ల సినిమాలు ఆడతాయనడంలో అర్థం లేదు. 'క' సినిమా అమ్మ కడుపు మీద చేసిన సినిమా. ఆ నేపథ్యంలోనే నాకోసం మా అమ్మ పడిన కష్టాన్ని గుర్తు చేసుకుంటూ 'క' వేడుకలో భావోద్వేగభరితంగా మాట్లాడా. కానీ, బాధాకరంగా దాన్ని కొందరు సింపతీ అన్నారు. నిజానికి చాలా మంది హీరోలు వాళ్ల తల్లిదండ్రుల గురించి.. కుటుంబ నేపథ్యాల గురించి ఏదో సందర్భంలో చెప్తుంటారు. అది తప్పేం కాదు. కానీ, కొందరు దీన్ని సింపతీ కోణంలో చూడటం వల్ల.. భవిష్యత్తులో నా వాళ్ల గురించి ఏమైనా చెప్పాలన్నా మనస్ఫూర్తిగా ఏం మాట్లాడలేనేమోనని అనిపిస్తోంది. ఈరోజుల్లో ప్రేక్షకులు చాలా తెలివైన వాళ్లు. బలమైన కంటెంట్ ఉంటేనే సినిమాలు చూస్తారు. 'క'లో అలాంటి కంటెంట్ ఉంది కాబట్టే విజయం సాధించింది. అలా కాదు.. ఓ హీరో అరగంట మైకు పట్టుకుని ఏడిస్తేనే సినిమా హిట్టవుతుందంటే నేను పది గంటలు ఏడుస్తా. సింపతీతో సినిమాలైతే ఆడవు".

## ఓ పాట.. అతిథులుగా ముగ్గురు దర్శకులు!



విజయ్

తమిళ కథానాయకుడు విజయ్.. దర్శకుడు హెచ్.వినోద్ కలయికలో రూపొందుతున్న చిత్రం 'జన నాయగన్'. కేవీఎన్ ప్రొడక్షన్స్ సంస్థ నిర్మిస్తోంది. పూజా హెగ్డే కథానాయిక. మమితా బైజు, బాబీ దేవోల్, ప్రియమణి, ప్రకాశ్ రాజ్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. చిత్రీకరణ దశలో ఉన్న ఈ సినిమాలో విజయ్ కోసం ఓ ప్రత్యేక గీతాన్ని సిద్ధం చేసినట్లు తెలిసింది. అందులో యువ దర్శకులు లోకేశ్ కనగరాజ్, అట్లీ, నెల్సన్ దిలీప్ కుమార్‌తో పాటు ఓ హీరో అతిథి పాత్రల్లో కనువిందు చేయనున్నారని సమాచారం. ఇప్పటికే పాట చిత్రీకరణ పూర్తయినట్లు తెలిసింది. విజయ్ సినిమాలు వదిలి పూర్తిగా రాజకీయాల్లోకి వెళ్లనున్న నేపథ్యంలో ఆయనకు గ్రాండ్‌గా వీడ్కోలు పలికే ప్రణాళికలో భాగంగా దీన్ని సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈ సినిమా నందమూరి బాలకృష్ణ నటించిన విజయవంతమైన చిత్రం 'భగవంత్ కేసరి'కి రీమేక్‌గా ముస్తాబవుతోంది.

## కలల్లో కానరాకున్నా... నీ కోసం వేచున్నా



విక్రమ్, దుషార

విక్రమ్ కథానాయకుడిగా... ఎస్.యు.అరుణ్‌కుమార్ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రం 'వీర ధీర శూరన్ 2'. రియా శిబు నిర్మాత. ఎస్.జె. సూర్య, సూరజ్ వెంజరాముడు, దుషార విజయన్ తకీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రం ఈ నెల 27న రానుంది. ఈ సందర్భంగా ఈ చిత్రంలోని 'కలల్లో కాన రాకున్నా... నీ కోసం నేను వేచున్నా... నిన్నే నా ఏడు జన్మల తోడుగానే కోరుకుంటున్నా..' అంటూ సాగే పాటని మంగళవారం విడుదల చేశారు. జి.వి.ప్రకాశ్ కుమార్ స్వరపరిచిన ఈ గీతాన్ని రాజేశ్ గోపిశెట్టి రచించగా, శరత్ సంతోశ్, రేష్మ శ్యామ్ ఆలపించారు. అందమైన ఈ ప్రేమగీతంలో విక్రమ్, దుషార విజయన్ మధ్య కెమిస్ట్రీ ఆకట్టుకుంటుందని, విడుదల కాగానే ఈ పాట మంచి స్పందనని సొంతం చేసుకుందని సినీ వర్గాలు చెప్పాయి.

## సమస్యంతా బాలీవుడ్ బిజినెస్ విధానంలోనే: ఆమిర్ ఖాన్



బాలీవుడ్ కథానాయకుడు ఆమిర్ ఖాన్ 60వ పుట్టిన రోజు సందర్భంగా పీవీఆర్ ఐనాక్స్ 'ఆమిర్ ఖాన్ : సినిమా కా జాదూగర్' వేడుకను నిర్వహిస్తోన్న సంగతి తెలిసిందే. ఈ కార్యక్రమంలో ప్రముఖ గేయ రచయిత జావేద్ అక్తర్, ఆమిర్ ఖాన్‌ల మధ్య సంభాషణ జరిగింది. ముంబయి చిత్ర పరిశ్రమ ప్రస్తుత పరిస్థితి ఏమిటి? అసలు సినిమాల్లో ఎందుకు వెనకపడ్డారు? అని అడగ్గా, ఆమిర్ స్పందించారు.. "ప్రపంచంలో ఎవరైనా ఏదైనా అమ్మడానికి ప్రయత్నించినప్పుడు మనకు అది అవసరమైతేనే తీసుకుంటాం కదా.. ప్రస్తుతం సినీ పరిశ్రమలో కూడా అదే జరుగుతోంది. మా సినిమా వస్తోందని ప్రొమోషన్స్ చేస్తున్నాం.. టికెట్ కొనుక్కోని సినిమా చూడండి అంటున్నాం.. ఒకవేళ థియేటర్లకు రాలేదు అనుకోండి. అదే సినిమాను ఎనిమిది వారాల తర్వాత ఓటీటీల్లో ఉచితంగా చూసేలా చేస్తున్నాం. గతంలో నేను సినిమాను కచ్చితంగా థియేటర్‌కు వెళ్లి చూసేవాణ్ని ఎందుకంటే నాకు మరో ఆప్షన్ లేదు. ఇప్పుడలాంటి పరిస్థితి లేదు. అందుకే ప్రేక్షకులు థియేటర్లకు రావడం మానేశారు. ఇలాంటి పరిస్థితుల కారణంగా మన బిజినెస్‌ను మనమే నాశనం చేస్తున్నాం." అని ఆయన అన్నారు. దక్షిణాది నుంచి వచ్చిన హీరోల చిత్రాలు ఇక్కడ విజయం సాధిస్తున్నాయి. కొత్తగా ఎన్ని బాలీవుడ్ చిత్రాలు వచ్చినా ప్రేక్షకులు వాటికి కనెక్ట్ కావడం లేదు? అనే ప్రశ్నకు సమాధానమిస్తూ.. ఒకప్పటి లాగా హిందీ చిత్రాలు ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకోలేకపోతున్నాయి. కానీ దక్షిణాది నుంచి వచ్చిన డబ్బింగ్ చిత్రాలు కూడా ఇక్కడ ఎంతో ప్రేక్షకాదరణను సొంత చేసుకుని బాక్సాఫీసు వద్ద రూ.600, 700కోట్లు వసూలు చేస్తున్నాయి. నాకు తెలిసి దక్షిణాది, ఉత్తరాది సినిమాల మధ్య భేదమేమి లేదు. అసలు సమస్య బాలీవుడ్ బిజినెస్ విధానంలోనే ఉంది" అంటూ ఆయన చెప్పుకొచ్చారు.



నయనతార

## రంగస్థల యోధులకు అంకితం

ముగ్గురి జీవితాల్ని ఓ క్రికెట్ మ్యాచ్ ఎలాంటి మలుపులు తిప్పిందనే కథాంశం ఆధారంగా రూపొందిన చిత్రం 'టెస్ట్'. అగ్ర కథానాయిక నయనతార, ఆర్. మాధవన్, సిద్ధార్థ్ ప్రధాన పాత్రల్లో నటించారు. ఈ స్పోర్ట్స్ డ్రామాను ఎస్ శశికాంత్ తెరకెక్కించారు. తాజాగా ఈ సినిమాలోని 'అరేనా..' అంటూ సాగే పాటను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. మన రంగస్థలంలోని పోరాట యోధులకు ఈ చిత్రాన్ని అంకితం చేస్తున్నట్లు తెలుపుతూ మొదలైందీ గీతం. మన దేశాన్ని ప్రపంచ వేదికపై నిలబెట్టడానికి కష్టపడిన ఎంతో మంది క్రికెటర్లను ఉద్దేశించి సాగుతున్న ఈ పాట సినీప్రియుల దృష్టిని ఆకర్షిస్తోంది. వైనాట్ స్టూడియోస్ నిర్మించిన ఈ సినిమా వచ్చే నెల 4న ప్రముఖ ఓటీటీ వేదిక నెట్‌ఫ్లిక్స్‌లో విడుదల కానుంది.

## ముంబయిలో సూర్యోదయాన్ని చూశారా?

"ముంబయిలోని సూర్యోదయాన్ని మీరు ఎప్పుడైనా చూశారా?" అంటున్నాడు బాలీవుడ్ యువ నటుడు ఆదర్శ్ గౌరవ్. మరి ఆయన ఏ విషయం గురించి చెబుతున్నారో తెలియాలంటే 'తు యా మై' సినిమా చూడాల్సిందే. సర్వైవల్ థ్రిల్లర్ నేపథ్యంలో రూపొందుతున్న ఈ చిత్రాన్ని బిజోయ్ నంబియార్ తెరకెక్కిస్తున్నారు. యువ నటీనటులు షనయా కపూర్, ఆదర్శ్ గౌరవ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రమిది. ప్రముఖ నిర్మాత ఆనంద్ ఎల్ రాయ్ నిర్మిస్తున్నారు. తాజాగా ఈ సినిమాను అధికారికంగా ప్రకటిస్తూ సామాజిక మాధ్యమాల వేదికగా టీజర్‌ను పంచుకుంది చిత్రబృందం. ప్రేమ, భావోద్వేగాల మేళవింపుగా రూపొందుతున్న ఈ సినిమా వచ్చే ఏడాది ప్రేమికుల రోజుల విడుదల కానుంది.

## 'షణ్ముఖ' చాలా ప్రత్యేకం!



ఆది, అవికాగోర్

భక్తి... థ్రిల్లింగ్ అంశాల మేళవింపుగా రూపొందిన ఓ మంచి సినిమా మా 'షణ్ముఖ' అన్నారు ఆది సాయికుమార్. ఆయన కథానాయకుడిగా తెరకెక్కిన చిత్రమిది. అవికాగోర్ కథానాయిక. షణ్ముగం సాప్పని దర్శకుడు. తులసీరామ్ సాప్పని, షణ్ముగం సాప్పని, రమేశ్ యాదవ్ నిర్మాతలు. ఈ చిత్రం ఈ నెల 21న ప్రేక్షకుల ముందుకొస్తోంది. ఈ సందర్భంగా చిత్రబృందం ఇటీవల హైదరాబాద్‌లో విలేకర్ల సమావేశం నిర్వహించింది. ఆది సాయికుమార్ మాట్లాడుతూ "మంచి కథకి, ఓ మంచి బృందం తోడై ఈ సినిమాని పూర్తి చేసింది. నా కెరీర్‌లో ఈ సినిమా చాలా ప్రత్యేకం" అన్నారు. "ప్రతి నటి కోరుకునే ఓ బలమైన పాత్రని పోషించే అవకాశం దొరికింది" అన్నారు అవికాగోర్. దర్శకనిర్మాత షణ్ముగం సాప్పని మాట్లాడుతూ "కుటుంబంతో కలిసి చూడదగ్గ ఆధ్యాత్మిక థ్రిల్లర్ చిత్రమిది" అన్నారు.

## సికందర్ హోలీ వేడుకలు

మరికొద్దిరోజుల్లో ప్రేక్షకుల ముందుకు రాబోతున్న 'సికందర్' హోలీ పండుగ సంబరాల్ని మొదలెట్టేశాడు. బాలీవుడ్ అగ్రకథానాయకుడు సల్మాన్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రమిది. ఏఆర్ మురుగదాస్ తెరకెక్కిస్తున్నారు. రష్మిక కథానాయిక. ప్రస్తుతం శరవేగంగా చిత్రీకరణ చేసుకుంటోన్న ఈ సినిమా ప్రచార కార్యక్రమాల్ని పరుగులు పెట్టిస్తోంది చిత్రబృందం. ఈ నేపథ్యంలోనే ఈ సినిమాలోని మరో పాటను విడుదల చేసింది చిత్రబృందం. 'బం బం బోలే శంభు..' అంటూ హోలీ సందర్భంగా సాగుతున్న ఈ పాటలో రష్మిక, కాజల్ ప్రధాన ఆకర్షణగా నిలిచారు. షాన్, దేవ్ నేగి దీన్ని ఆలపించారు. భావోద్వేగాలే కథాంశంగా రూపొందుతున్న సాజిద్ నడియాడ్‌వాలా నిర్మిస్తున్న ఈ సినిమా ఈద్‌కు విడుదల కానుంది.



రష్మిక, సల్మాన్ ఖాన్

## కూతురి కోసం ఓ తల్లి యుద్ధం



'మా'

గతేడాది 'దో పత్తి'లో పోలీసు అధికారి పాత్రలో అదరగొట్టిన బాలీవుడ్ కథానాయిక కాజోల్.. ఇప్పుడు ఓ శక్తిమంతమైన తల్లిగా తన బిడ్డ కోసం యుద్ధం చేయడానికి సిద్ధమైంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తున్న చిత్రం 'మా'. విశాల్ ఫ్యూరియా తెరకెక్కిస్తున్నారు. తాజాగా ఈ సినిమా ఫస్ట్‌లుక్‌ను సామాజిక మాధ్యమాల వేదికగా విడుదల చేసింది చిత్రబృందం. "ఓ తల్లి తన కూతురికి కోసం యుద్ధం ప్రారంభించింది. జూన్ 27న సిద్ధంగా ఉండండి" అని వ్యాఖ్యల్ని జోడించింది. ఇందులో కాజోల్ తన పిల్లల్ని రక్షించుకోవడానికి ఎంత దూరమైన వెళ్లే తల్లిగా సరికొత్త అవతారంలో కనిపిస్తూ సినిమాపై అంచనాల్ని పెంచుతుంది.

## సోమనాథ్ ఆలయాన్ని రక్షించే యోధులు



'కేసరి వీర్: లెజెండ్స్ ఆఫ్ సోమనాథ్'

బాలీవుడ్ నటులు సునీల్ శెట్టి, వివేక్ ఒబెరాయ్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'కేసరి వీర్ : లెజెండ్స్ ఆఫ్ సోమనాథ్'. ప్రిన్స్ ధీమన్ దర్శకుడు. ఈ సినిమా ఈ నెల 14న రానున్న సంగతి తెలిసిందే. కానీ.. కొన్ని అనివార్య కారణాల వల్ల సినిమాను మే 16న విడుదల చేస్తున్నట్లు తెలిపింది చిత్రబృందం. పురాతనమైన సోమనాథ్ ఆలయాన్ని రక్షించే యోధుల కథ ఆధారంగా తెరకెక్కుతున్న చిత్రమిది. ఇందులో సునీల్ శక్తిమంతమైన పాత్రలో కనిపించనున్నారు.

## డ్రగ్స్ మాఫియాని అంతం చేసిన బాలల కథ



'అభినవ్'

సమాజ శ్రేయస్సు కోసం రూపొందిస్తున్న సినిమాలకు ప్రభుత్వం నుంచి తప్పకుండా సహకారం అందుతుందని చెప్పారు తెలంగాణ రాష్ట్ర మంత్రి కొండా సురేఖ. ఆమె మంగళవారం హైదరాబాద్‌లో 'అభినవ్.. చేజ్డ్ పద్మవ్యూహ' సినిమా ట్రైలర్‌ని విడుదల చేశారు. భీమగాని సుధాకర్ దర్శకనిర్మాణంలో రూపొందిన బాలల చిత్రమిది. త్వరలోనే సినిమాని విడుదల చేయనున్నారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ ట్రైలర్‌ని విడుదల చేశారు. దర్శకనిర్మాత మాట్లాడుతూ "గంజాయి, మత్తు పదార్థాల మాఫియా వలలో పడిన గిరిజన అనాథ బాల కార్మికులతోపాటు, హైదరాబాద్‌లోని ప్రముఖ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల చుట్టూ సాగే కథ ఇది. ఉత్కంఠ రేకెత్తించే కథ, కథనాలున్న ఈ సినిమాలో బాలలు మాఫియాని ఎలా అంతం చేశారన్నది కీలకం" అన్నారు.

(c) eenadu



# జెన్ ఏఐ మనకు అతిపెద్ద అవకాశం

- ఉత్పత్తి, వైద్య సేవల రంగాల్లో అనూహ్య మార్పులు
- కొత్త టెక్నాలజీతో ఎన్నో నూతన ఉద్యోగాలు
- నిరంతర అభ్యాసమే యువతకు గెలుపు బాట

'ఈనాడు' ముఖాముఖిలో టీసీఎస్ అధ్యక్షుడు వి.రాజన్న

జెనరేటివ్ ఏఐ (కృత్రిమ మేధ) సమీప భవిష్యత్తులో సమాజాన్ని విశేషంగా ప్రభావితం చేయబోతోందని, ఉత్పత్తి, వైద్య సేవల రంగాల్లో అనూహ్య మార్పులు తీసుకు వస్తుందని టీసీఎస్ అధ్యక్షుడు (టెక్నాలజీ, సాఫ్ట్‌వేర్ అండ్ సర్వీసెస్) వి.రాజన్న తెలిపారు. ఏఐ, ఎంఎల్ (మెషీన్ లెర్నింగ్), డేటా, క్లౌడ్ విభాగాల్లో పెద్దసంఖ్యలో కొత్త ఉద్యోగాలు లభిస్తాయని వివరించారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నిర్ణయాలు, వీసా ఆంక్షలను తట్టుకుని మన ఐటీ పరిశ్రమ నిలిచి, గెలుస్తుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఐటీ రంగ స్థితిగతులు, భవిష్యత్తుపై ఆయన 'ఈనాడు'కు ప్రత్యేక ఇంటర్వ్యూ ఇచ్చారు.

**? అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు చేపట్టాక ఐటీ రంగంలో కనిపిస్తున్న మార్పులు, సవాళ్లపై మీ విశ్లేషణ ఏమిటి?**

ప్రభుత్వాలు, నాయకులు మారుతూ ఉండటం సహజం. ఐటీ రంగంపై ప్రభావం చూపేది నూతన సాంకేతిక పరిజ్ఞానం, సామాజిక అవసరాలే. ఐటీ సంస్థలు ఎక్కడున్నా ప్రభుత్వ విధానాలు, చట్టాలకు అనుగుణంగా పనిచేస్తాయి. వివిధ దేశాల్లో భారత ఐటీ కంపెనీలు అలానే విస్తరిస్తున్నాయి. ఐటీ పరిశ్రమ అవసరాలు, ఎదురవుతున్న సవాళ్లను నాస్కామ్ వంటి సంఘాలు ప్రభుత్వాల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాలు అన్వేషిస్తున్నాయి. ముమ్ముందూ జరిగేది ఇదే.

**? అమెరికా వీసాల జారీలో ఆంక్షల వల్ల ఐటీ పరిశ్రమ నష్టపోతుందా? 'ఆన్ సైట్' ఉద్యోగాలు తగ్గుతాయా?**

రెండున్నర దశాబ్దాలుగా మన ఐటీ కంపెనీలు వివిధ దేశాల్లో ప్రాజెక్టులు అమలు చేస్తున్నాయి. మన సత్తా మరెవరికీ లేదు. ఆన్‌సైట్, ఆఫ్‌షోర్, నియర్ షోర్ పద్ధతుల్లో ఐటీ ప్రాజెక్టులను పూర్తి చేస్తున్నాం. ఐటీ కంపెనీలు మన దేశంలో, అమెరికా వంటి ఇతర దేశాల్లో క్యాంపస్, ఆఫ్-క్యాంపస్ నియామకాలు చేపడుతున్నాయి. పరిస్థితులకు తగ్గట్లు నియామకాల్లో మార్పులు చేస్తే సరిపోతుంది. మన ఐటీ కంపెనీలు అమెరికాతో పాటు హంగేరీ, పోలెండ్, మెక్సికో, బ్రెజిల్, ఉరుగ్వే, ఫిలిప్పీన్స్ తదితర దేశాల నుంచి ఐటీ సేవలు, ఉత్పత్తులను ప్రపంచవ్యాప్త కస్టమర్లకు అందిస్తున్నాయి. అందువల్ల పెద్దగా సమస్యలు రావు.

**? డాలర్‌తో పోలిస్తే రూపాయి విలువ క్షీణత ప్రభావం ఎలా ఉంటుంది?**

ప్రస్తుతానికి ఐటీ కంపెనీల ఆదాయాలు, లాభాలు పెరిగే అవకాశం ఉంది. కానీ, పలు దేశాల్లో మన ఐటీ కంపెనీలు కార్యకలాపాలు కొనసాగిస్తున్నందువల్ల ఆయా దేశాల కరెన్సీ విలువల్లో హెచ్చుతగ్గులనూ పరిగణనలోకి తీసుకోవాలి.

**? ఏఐ, ఎంఎల్ టెక్నాలజీల ద్వారా ఎటువంటి మార్పులు రాబోతున్నాయి, ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి?**

జెన్ ఏఐలో మనం క్రియాశీలక, అతిపెద్ద పాత్ర పోషించొచ్చు. ఏదైనా కొత్త సాంకేతికత అందుబాటులోకి వచ్చినప్పుడు ఉద్యోగాల కోణంలోనే చూడకూడదు. మొత్తం మీద పరిశ్రమకు, సమాజానికి కలిగే మేలు గమనించాలి. ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్‌లో సరికొత్త మార్పులు తేవచ్చు. ఏఐ ఏజెంట్లను రూపొందించొచ్చు. సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్‌లో ఉత్పాదకతను అనూహ్యంగా పెంచొచ్చు.

- ఆరోగ్య సేవల రంగాన్ని సమూలంగా మార్చొచ్చు. డయాగ్నొస్టిక్ సేవల్లో, వైద్య రికార్డుల నిర్వహణలో, వైద్యుల సేవలను బహుముఖంగా విస్తరించడంలో జెన్ ఏఐ తోడ్పడుతుంది.
- ఫ్యాక్టరీల్లో యంత్రాలు, విడిభాగాలు ఎప్పుడు పాడవుతాయనేది ముందుగానే కనిపెట్టి.. మార్పులు చేర్పులు సూచిస్తుంది. తద్వారా ఉత్పత్తి ఆగకుండా జాగ్రత్తపడొచ్చు.
- కాల్ సెంటర్లు, హెల్ప్ డెస్క్‌లలో మానవ ప్రమేయం తగ్గించొచ్చు.
- ఏదైనా సమస్య ఉత్పన్నమయ్యాక స్పందించే బదులు, ఆ సమస్య తలెత్తకుండా ముందుగా జాగ్రత్తపడే అవకాశాన్ని జెన్ ఏఐ టెక్నాలజీ కల్పిస్తుంది. 'రియాక్టివ్' అనే దానికి స్థానం ఉండదు. 'ప్రోయాక్టివ్', 'ప్రివెంటివ్' విధానాలు వచ్చేస్తాయి. దీనివల్ల సామర్థ్యం ఎంతో పెరుగుతుంది.
- కొత్త రకం ఉద్యోగాలు లభిస్తాయి. ఏఐ/ఎంఎల్ స్పెషలిస్ట్, డేటా సైంటిస్ట్, ఏఐ రీసెర్చర్, ఏఐ ట్రైనర్, ఏఐ ఇంటిగ్రేషన్ స్పెషలిస్ట్, ఏఐ కంటెంట్ రైటర్స్ వంటి ఉద్యోగాలు వస్తాయి.

**? కొత్త టెక్నాలజీలను ఆవిష్కరించడంలో, కొత్త సంస్థలను ఆకర్షించడంలో హైదరాబాద్ ముందు నడుస్తోందా?**

టెక్నాలజీ పరిశ్రమకు హైదరాబాద్‌ను మించిన ఆకర్షణ మరొకటి లేదు. మెరుగైన మౌలిక సదుపాయాలు, వ్యాపారానుకూలత, ప్రభుత్వ మద్దతు, పరిశ్రమ-విద్యాసంస్థల మధ్య భాగస్వామ్యం, ఎంతో నైపుణ్యం గల మానవ వనరుల వల్ల ఇక్కడ టెక్నాలజీ పరిశ్రమ విస్తరిస్తూనే ఉంటుంది. నేను ఇక్కడ 2007లో 4,500 మంది సిబ్బందితో టీసీఎస్ బాధ్యతలు చేపట్టాను. ఇప్పుడు ఉద్యోగుల సంఖ్య 85,000కు పెరిగింది. టీసీఎస్ గ్లోబల్ డెలివరీ సెంటర్లలో హైదరాబాద్ రెండో అతి పెద్దది. టీసీఎస్ ప్రయాణం ఇక్కడి ఐటీ రంగ వృద్ధిని ప్రతిఫలిస్తోంది. దేశ ఐటీ ఎగుమతుల్లో హైదరాబాద్‌ది రెండో స్థానం. నగరం సత్తా ఇప్పటికీ పూర్తిగా బయటకు రాలేదు. ఇంకా మెరుగైన భవిష్యత్తు ఉంది.

**? 5–10 ఏళ్లలో ఐటీ రంగంలో ఎటువంటి మార్పులు రావొచ్చు?**

టెక్నాలజీ అవసరం లేని వ్యాపారం లేదు. అధికోత్పత్తి, అధిక ఉత్పాదకతకూ టెక్నాలజీ కావాలి. ఎంటర్‌ప్రైజ్ సొల్యూషన్స్ (ఈఆర్‌పీ, సీఆర్‌ఎం, ఇ-కామర్స్ ప్లాట్‌ఫామ్‌లు, ఎంటర్‌ప్రైజ్ డేటా ప్లాట్‌ఫామ్‌లు), జెనరేటివ్ ఏఐ, ఆటోమేషన్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ కంప్యూటింగ్, వీఎల్ఎస్ఐ, డిజిటల్ ఇంజినీరింగ్, క్లౌడ్, డేటా టెక్నాలజీ, ఐఓటీ, ప్రాంప్ట్ ఇంజినీరింగ్‌లకు అధిక గిరాకీ లభిస్తుంది. ఇంత గొప్ప అవకాశం గతంలో లేదు. నిరంతర అభ్యాసంతో ఈ మార్పుల్లో యువత భాగస్వాములు కావాలి.

**? ఏఐ/ఎంఎల్, బ్లాక్ చైన్, ఐఓటీ, క్లౌడ్ వంటి నూతన సాంకేతిక విభాగాల్లో టీసీఎస్ ఏవిధంగా అడుగులు వేస్తోంది?**

ఇ–బిజినెస్, డిజిటల్, ఏఐ, జెనరేటివ్ ఏఐ వంటి కొత్త సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడంలో టీసీఎస్ ఎప్పుడూ ముందుంటోంది. కొత్త సాంకేతికతలో మేధోహక్కులు సాధించడానికి, మానవ వనరుల అభివృద్ధికి పెట్టుబడులు పెడుతోంది. భవిష్యత్తులో సంస్థ అభివృద్ధికి డేటా, క్లౌడ్, జెన్ ఏఐ, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ ఇంజినీరింగ్ దోహదపడతాయి. టీసీఎస్‌ను, సంస్థ ఉద్యోగులను 2025 చివరికి 'జెన్ ఏఐ రెడీ'గా చేస్తున్నాం.

- ఈనాడు హైదరాబాద్




## హోలీకి విమానయాన సంస్థల ఆఫర్లు



కోల్‌కతా: ఈ నెల 14న హోలీ పండగ సందర్భంగా దేశీయ విమానయాన సంస్థలు ప్రత్యేక రాయితీలు ప్రకటించాయి. దేశీయ మార్గాల్లో ఒక వైపు ఛార్జీ (అన్నీ కలిపి) రూ.1,499 నుంచి ప్రారంభమవుతున్నట్లు ఆకాశ ఎయిర్ తెలిపింది. ఈనెల 13 వరకు కొనుగోలు చేసుకునే టికెట్లపై దేశీయ, అంతర్జాతీయ మార్గాల్లో సేవర్, ఫ్లెక్సీ ధరలను సంస్థ అందిస్తోంది. అంతర్జాతీయ బుకింగ్‌లపై 15% రాయితీ, సీట్ల ఎంపికపై మరో 15% రాయితీని అందిస్తోంది. ఈనెల 17 నుంచి ప్రయాణానికి ఇవి వాడుకోవచ్చు.

✦ హోలీ గెట్‌అవే సేల్ పేరిట ఇండిగో రాయితీలను అందిస్తోంది. ఈనెల 17 నుంచి సెప్టెంబరు 21 మధ్య ప్రయాణం చేసేందుకు ఈనెల 12 వరకు ఈ టికెట్లు కొనుగోలు చేసుకోవచ్చు. దేశీయ మార్గాల్లో ఒకవైపు ఛార్జీ రూ.1,199 నుంచి, అంతర్జాతీయ మార్గాల్లో రూ.4,199 నుంచి ఛార్జీలు ప్రారంభమవుతాయి. ప్రీపెయిడ్ అదనపు బ్యాగేజీపై 20% వరకు రాయితీ పొందొచ్చు.

✦ హోలీ ఫ్లాష్‌సేల్ పేరిట రూ.1,499 నుంచి ఛార్జీలను ఎయిరిండియా ప్రకటించింది. ఎక్స్‌ప్రెస్ లైట్ ఛార్జీలు రూ.1,330 నుంచి ప్రారంభమవుతాయి. ఈనెల 17-25 మధ్య రాయితీ ప్రయాణానికి, ఈనెల 12 వరకు బుకింగ్స్ చేసుకోవచ్చు.

## శాటిలైట్ సేవల కోసం స్పేస్‘ఎక్స్’తో ఎయిర్‌టెల్ జట్టు

దిల్లీ: భారతీ ఎయిర్‌టెల్ తన వినియోగదార్లకు అత్యంత వేగవంతమైన ఇంటర్నెట్ సేవలు అందించేందుకు ఎలాన్‌మస్క్‌కు చెందిన ఏరో స్పేస్ కంపెనీ స్పేస్‌ఎక్స్‌తో భాగస్వామ్యం కుదుర్చుకుంది. స్పేస్‌ఎక్స్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా ఉన్న స్టార్‌లింక్ సర్వీసెస్, శాటిలైట్ ఆధారిత టెలికాం సేవలను అందిస్తోంది. భారత్‌లోనూ స్టార్‌లింక్ సేవలు అందించేందుకు స్పేస్‌ఎక్స్ అనుమతులు పొందాక, ఎయిర్‌టెల్ ఆ సేవలను అందుబాటులోకి తెస్తుంది.

శాటిలైట్ ఇంటర్నెట్ కంపెనీల లైసెన్సు ఫీజులు, స్పెక్ట్రమ్ ధరల విషయంలో స్టార్‌లింక్ వంటి అంతర్జాతీయ సంస్థలకూ దేశీయ పద్ధతిలో వేలం ద్వారా కేటాయించాలని గతంలో ఎయిర్‌టెల్ పేర్కొంది. స్టార్‌లింక్ పోటీదారు అయిన యూటెల్‌శాట్ వన్‌వెబ్‌లో ఎయిర్‌టెల్ అతిపెద్ద వాటాదారు (21.2%) కాగా, ఇప్పుడీ పరిణామం చోటుచేసుకోవడం విశేషం. ‘ఈ భాగస్వామ్యంతో ప్రపంచ స్థాయి హైస్పీడ్ బ్రాడ్‌బ్యాండ్‌ను భారత్‌లోని మారుమూల ప్రాంతాలకు అందించగలమ’ని భారతీ ఎయిర్‌టెల్ ఎండీ, వైస్ ఛైర్మన్ గోపాల్ విత్తల్ పేర్కొన్నారు. ఎయిర్‌టెల్ నెట్‌వర్క్ విస్తరణ, సామర్థ్యాల పెంపులో స్టార్‌లింక్ ఎలా ఉపయోగపడుతుందో ఎయిర్‌టెల్, స్పేస్‌ఎక్స్ కలిసి పరిశీలిస్తాయని ఇరు కంపెనీలు వివరించాయి.

## గోద్రేజ్ ఆగ్రోవెట్ చేతికి క్రీమ్‌లైన్ డెయిరీ

ముంబయి: గోద్రేజ్ గ్రూప్ సంస్థ గోద్రేజ్ ఆగ్రోవెట్‌కు పూర్తిస్థాయి అనుబంధ సంస్థగా క్రీమ్‌లైన్ డెయిరీ మారనుంది. ఇంతకుముందే క్రీమ్‌లైన్ డెయిరీలో 51.94% వాటా గోద్రేజ్‌కు ఉండగా, మిగిలిన 48.06% వాటాను రూ.930 కోట్లకు కొనుగోలు చేసేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. క్రీమ్‌లైన్ డెయిరీ హైదరాబాద్ కేంద్రంగా కార్యకలాపాలు సాగిస్తోంది. గోద్రేజ్ జెర్సీ బ్రాండ్‌పై పాలు, పాల ఉత్పత్తులు విక్రయిస్తోంది.

## ఆర్‌బీఐ నూతన గవర్నర్ సంతకంతో త్వరలో రూ.100, 200 నోట్లు

ముంబయి: రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బీఐ) నూతన గవర్నర్ సంజయ్ మల్హోత్రా సంతకంతో కొత్త రూ.100, రూ.200 నోట్లను త్వరలో విడుదల చేయనున్నట్లు ఆర్‌బీఐ మంగళవారం తెలిపింది. మహాత్మాగాంధీ న్యూ సిరీస్‌లో, ప్రస్తుత డిజైన్‌లోనే ఈ నోట్లు ఉంటాయని పేర్కొంది. ఇప్పటికే చెలామణిలో ఉన్న పాత నోట్లు చెల్లుబాటు అవుతాయి.

**కోడి గుడ్లు** 12న ఫారం వద్ద రైతు అమ్మకం ధరలు (నెక్) (100కు రూపాయలలో)

| | | | |
|---|---|---|---|
| హైదరాబాద్ | 410 | గోదావరి | 410 |
| వరంగల్ | 412 | విశాఖపట్నం | 415 |
| విజయవాడ | 420 | చిత్తూరు | 443 |

## యమహా ఎఫ్‌జడ్‌లో హైబ్రిడ్ వెర్షన్



చెన్నై: ఇండియా యమహా మోటార్ తన మోటార్‌సైకిల్ ఎఫ్‌జడ్‌లో హైబ్రిడ్ మోడల్‌ను విపణిలోకి విడుదల చేసింది. అధునాతన ఫీచర్లతో తీసుకొచ్చిన ఎఫ్‌జడ్-ఎస్-ఫై హైబ్రిడ్ మోడల్ ధర రూ.1.44 లక్షలు (ఎక్స్-షోరూమ్)గా నిర్ణయించారు. ఇంటిగ్రేటెడ్ ఫ్రంట్ టర్న్ సిగ్నల్స్, ఓబీడీ-2బీ ప్రమాణాలకు లోబడిన 149 సీసీ బ్లూ కోర్ ఇంజిన్, స్టాప్-అండ్-స్టార్ట్ వ్యవస్థ ఉన్న స్మార్ట్ మోటార్ జనరేటర్, బ్యాటరీ అసిస్టెడ్ యాక్సెలరేషన్ వంటి ఫీచర్లు ఇందులో ఉన్నాయి. ఓబీడీ-2బీ ప్రమాణాలతో పర్యావరణ హితమైన, మెరుగైన ఇంధన సామర్థ్యాలను ఈ ఇంజిన్ కలిగి ఉంటుంది. ఈ బైక్ రేసింగ్ బ్లూ, క్యాన్ మెటాలిక్ గ్రే రంగుల్లో లభిస్తుందని కంపెనీ ఛైర్మన్ ఇటారు ఒటానీ పేర్కొన్నారు.

## మన దేశంలో శిక్షణ విమానాల తయారీ

**ఆస్ట్రియా సంస్థతో శక్తి ఎయిర్‌క్రాఫ్ట్ ఇండస్ట్రీ ఒప్పందం**

ఈనాడు, హైదరాబాద్: పైలట్ల శిక్షణకు వినియోగించే డీఏ40 ఎన్‌జీ విమానాల ఉత్పత్తి మనదేశంలో మొదలు కానుంది. ఆస్ట్రియాకు చెందిన డైమండ్ ఎయిర్‌క్రాఫ్ట్ అనే సంస్థతో మనదేశంలోని కోయంబత్తూరు కంపెనీ, శక్తి ఎయిర్‌క్రాఫ్ట్ ఇండస్ట్రీ ఈ మేరకు ఒప్పందం కుదుర్చుకుంది. దీని ప్రకారం శక్తి ఇండస్ట్రీ, ఆస్ట్రియా నుంచి 200 విమానాలు కొనుగోలు చేస్తుంది. ఇందులో 150 విమానాలను మనదేశంలో అసెంబుల్ చేస్తారు. దీనికి ఏరో క్లబ్ ఆఫ్ ఇండియా సంధానకర్తగా వ్యవహరిస్తుంది. మనదేశంలోని వివిధ విమాన శిక్షణ సంస్థల నుంచి విమాన ఆర్డర్లను ఏరో క్లబ్ ఆఫ్ ఇండియా సేకరిస్తుంది. దాని ప్రకారం విమానాలను శక్తి ఇండస్ట్రీ సరఫరా చేస్తుంది.

## అమెరికా మార్కెట్లు కుదేల్!

అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ ఎన్నికైనప్పటి నుంచీ అంతర్జాతీయంగా మార్కెట్లు తడబడుతూనే ఉన్నాయి. అమెరికా మార్కెట్లదీ అదే దారి. గత నెల 19 నాటి గరిష్ఠస్థాయిల నుంచి ఎస్అండ్‌పీ 500 సూచీ 8% పతనం కావడంతో, మదుపర్ల సంపద 4 లక్షల కోట్ల డాలర్ల (సుమారు రూ.348 లక్షల కోట్లు) మేర ఆవిరైంది. ట్రంప్ చర్యలతో ఆర్థిక మందగమనం తప్పదన్న భయాలు మదుపర్లలో పెరగడంతో, అమెరికా స్టాక్‌మార్కెట్లు సోమవారం భారీగా పతనమయ్యాయి. కెనడా ఉక్కు, అల్యూమినియంపై సుంకాన్ని 25% నుంచి 50 శాతానికి పెంచడంతో, మంగళవారం కూడా అమెరికా మార్కెట్లు హెచ్చుతగ్గులకు లోనవుతున్నాయి. భారత కాలమాన ప్రకారం రాత్రి 11:50 గంటలకు ఎస్ అండ్ పీ 500 సూచీ 0.4%, డోజోన్స్ 0.9% నష్టంతో, నాస్‌డాక్ 0.1% లాభంతో కదలాడుతున్నాయి.

ట్రంప్ ఏమన్నారు: 2025లో మాంద్యాన్ని అంచనా వేస్తున్నారా అంటూ ట్రంప్‌ను ప్రశ్నించగా, ‘అంచనాలు వేయడం నాకు ఇష్టం ఉండదు. మనం చేస్తున్న పని పెద్దది కాబట్టి పరివర్తనకు సమయం పడుతుంది. అమెరికాకు సంపదను వెనక్కి తెస్తున్నాం’ అంటూ పరోక్షంగా మాంద్యంపై సంకేతాలిచ్చారు.

**అమెరికాలో స్టాక్ మార్కెట్ భారీ పతనాలు**

| అంశం | సమయం | నష్టం(%) |
|---|---|---|
| గ్రేట్ డిప్రెషన్ | అక్టోబరు 28–29, 1929 | 25 |
| బ్లాక్ మండే | అక్టోబరు 19, 1987 | 22.6 |
| డాట్ కామ్ బబుల్ బరస్ట్ | మార్చి 2000–అక్టోబరు 2002 | 78 |
| 9/11 దుర్ఘటన అనంతరం | సెప్టెంబరు 2001 వారం మార్కెట్ల మూత | |
| ఆర్థిక మందగమనం | అక్టోబరు 2008 | పలు రోజులు 10%పైగా |
| కరోనా పరిణామాలు | మార్చి 2020 | పలు రోజులు10% పైగా |

## ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో రూ.2,100 కోట్ల అకౌంటింగ్ లోపాలు



దిల్లీ: ప్రైవేట్ రంగ ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో రూ.2,100 కోట్ల అకౌంటింగ్ లోపాలు వెలుగుచూశాయి. ఈ లోపాలను సరిదిద్దేందుకు అవసరమైన నిల్వలు, మూలధనం తమ వద్ద ఉన్నాయని బ్యాంక్ యాజమాన్యం హామీ ఇచ్చింది. అయినా స్టాక్ ఎక్స్ఛేంజీల్లో బ్యాంకు షేరు ధర భారీగా పతనమైంది. డెరివేటివ్స్ పోర్ట్‌ఫోలియోలో కొన్ని అవకతవకలను గుర్తించినట్లు ఎక్స్ఛేంజీలకు ఇచ్చిన సమాచారంలో బ్యాంక్ పేర్కొంది. దీంతో 2024 డిసెంబరు నాటి బ్యాంక్ నికర విలువలో దాదాపు 2.35% ప్రతికూల ప్రభావం పడొచ్చని పేర్కొంది. వాస్తవ విలువలో రూ.2,100 కోట్ల తేడాలు ఉండొచ్చని నిపుణులు అంటున్నారు. ఈ లోపాలపై పూర్తి స్థాయిలో విచారణ జరిపేందుకు ప్రత్యేక ఏజెన్సీని బ్యాంక్ ఏర్పాటు చేసింది.

✦ 2024 ఏప్రిల్ 1కు ముందు 5-7 ఏళ్లలో డెరివేటివ్ పోర్ట్‌ఫోలియోలో తేడాలు వచ్చాయని సోమవారం రాత్రి జరిగిన అనలిస్ట్ కాల్‌లో ఇండస్‌ఇండ్ బ్యాంక్ సీఈఓ, ఎండీ సుమంత్ కత్‌పాలియా వెల్లడించారు. గత ఏడాది సెప్టెంబరు-అక్టోబరులో అకౌంటింగ్ లోపాలను గుర్తించామని, దీనిపై గతవారం రిజర్వ్ బ్యాంక్ (ఆర్‌బీఐ)కు ప్రాథమిక సమాచారం ఇచ్చామని పేర్కొన్నారు. బ్యాంక్ నియమించిన ప్రత్యేక ఏజెన్సీ నివేదిక తర్వాత, సరైన వివరాలు తెలుస్తాయని, ఈ నివేదిక వచ్చే నెలలో రావొచ్చని తెలిపారు. ఈ లోపాలు వెలుగుచూసినప్పటికీ.. బ్యాంక్ లాభదాయకత, మూలధన లభ్యత మెరుగ్గా కొనసాగుతాయన్నారు.

✦ **27% క్షీణించిన షేరు:** సోమవారం ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేర్లు కుప్పకూలాయి. బీఎస్ఈలో సోమవారం ముగింపు ధర రూ.900తో పోలిస్తే మంగళవారం ఇంట్రాడేలో షేరు 28% పతనమై రూ.649 వద్ద ఏడాది కనిష్ఠానికి పడింది. చివరకు 27.17% నష్టపోయి రూ.655.95 వద్ద ముగిసింది.

## అమెరికా, భారత్ మధ్య మెరుగైన వాణిజ్యమే లక్ష్యం

- ఆ దిశగా ఇరు దేశాల అడుగులు
- పార్లమెంటుకు మంత్రి జితిన్ ప్రసాద వెల్లడి

దిల్లీ: వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందుకు చర్చించాలని భారత్, అమెరికా దేశాలు భావిస్తున్నాయని వాణిజ్య, పరిశ్రమల సహాయ మంత్రి జితిన్ ప్రసాద్ పార్లమెంటుకు వెల్లడించారు. సరిహద్దు వాణిజ్య కార్యకలాపాలను పెంచుకోవడం, దిగుమతి సుంకాలు తగ్గించడం, టారిఫేతర అడ్డంకులను తొలగించడం, సరఫరా వ్యవస్థ ఏకీకరణను మరింత విస్తృత పరచుకోవడం వంటి అంశాలపై దృష్టి సారించనున్నట్లు తెలిపారు. భారత్‌పై అమెరికా ఇప్పటికైతే ప్రతీకార సుంకాలేమీ విధించలేదని ఆయన అన్నారు. ‘ఒక పరస్పర ప్రయోజన, బహుళ రంగ ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునేందు కోసం చర్చలు ప్రారంభించాలని ఇరు దేశాలు భావిస్తున్నాయ’ని సోమవారం లోకసభకు మంత్రి రాతపూర్వకంగా తెలిపారు. ఇటీవలి సంస్కరణల్లో భాగంగా టారిఫ్ నిర్మాణాన్ని హేతుబద్ధీకరించడంపై దృష్టి సారించామని ప్రసాద తెలిపారు. వాణిజ్య పరిస్థితులు మారుతున్న నేపథ్యంలో ప్రాధాన్య/స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాల దిశగా భారత్ అడుగులు వేస్తోందని తెలిపారు. టారిఫ్‌లపై ఇంకా ఇరు దేశాలు చర్చిస్తూనే ఉన్నాయని, ఎటువంటి ఒప్పందం కుదరలేదని వాణిజ్య కార్యదర్శి సునీల్ బర్త్‌వాల్ స్పష్టం చేశారు.

## 10 లక్షల ఇళ్లలో సౌరవిద్యుత్తు వెలుగులు



దిల్లీ: ఇళ్ల పైకప్పులపై సౌరశక్తి ఫలకాలు ఏర్పాటు చేసుకుని, ఉత్పత్తి చేసే విద్యుత్తు ద్వారా, ఇంటి అవసరాలు తీర్చుకునేందుకు కేంద్రప్రభుత్వం 2024 ఫిబ్రవరిలో ప్రవేశపెట్టిన పీఎం సూర్యఘర్ పథకం కింద ఇప్పటివరకు 10.09 లక్షల ఇళ్లకు ప్రయోజనం చేకూరినట్లు కొత్త, పునరుత్పత్తి ఇంధన మంత్రి ప్రహ్లాద్‌జోషి తెలిపారు. ఇవి 3 గిగా వాట్ల విద్యుదుత్పత్తికి సమానమని పేర్కొన్నారు. ఈ ఏడాది అక్టోబరు కల్లా 20 లక్షలు, 2027 మార్చికల్లా కోటి ఇళ్లకు సౌరవిద్యుత్తు అందించాలన్నది ఈ పథక లక్ష్యం. ఈ పథకం కింద లబ్ధి పొందేందుకు 47.3 లక్షల దరఖాస్తులు వచ్చాయని, 6.13 లక్షల మందికి సబ్సిడీ ప్రయోజనాలు రూ.4,770 కోట్ల మేర అందించినట్లు వివరించారు.

## మహిళా వ్యాపారవేత్తల ప్రోత్సాహానికి షీ ట్రేడ్స్ ఇండియా

దిల్లీ: మహిళా వ్యాపారవేత్తలను ప్రోత్సహించేందుకు, దేశ ఎగుమతులను బలోపేతం చేసే లక్ష్యంతో ‘షీట్రేడ్స్ ఇండియా హబ్’ను ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ ఎక్స్‌పోర్ట్ ఆర్గనైజేషన్స్ (ఫియో) మంగళవారం ప్రారంభించింది. ఇంటర్నేషనల్ ట్రేడ్ సెంటర్ భాగస్వామ్యంలో ఈ కార్యక్రమాన్ని చేపట్టనుంది. బ్రిటన్ ప్రభుత్వం నిర్వహిస్తున్న షీట్రేడ్స్ కామన్‌వెల్త్+ కార్యక్రమం దీనికి నిధులు సమకూరుస్తుంది. అంతర్జాతీయంగా 20వ షీట్రేడ్స్ హబ్ కోసం ఆతిథ్య సంస్థగా ఫియో వ్యవహరించనుంది. అనుకూల వాణిజ్య పరిస్థితులను ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ఫారిన్ ట్రేడ్ (డీజీఎఫ్‌టీ) సంతోష్ కుమార్ సారంగి పేర్కొన్నారు.

# అమెరికా మాంద్యం భయాలు వెంటాడాయ్

**సెన్సెక్స్ కిందకు.. నిఫ్టీ స్వల్పంగా పైకి..**

**ఎఫ్ఐఐ అమ్మకాలు: రూ.2,823.76 కోట్లు**
**డీఐఐ కొనుగోళ్లు: రూ.2,001.79 కోట్లు**

**సెన్సెక్స్ ▼ 13 — 74102**
**నిఫ్టీ ▲ 38 — 22498**

**సమీక్ష**

ఒడుదొడుకుల మధ్య సాగిన ట్రేడింగ్‌లో సూచీలు మిశ్రమంగా ముగిశాయి. సెన్సెక్స్ స్వల్పంగా నష్టపోగా, నిఫ్టీ లాభంతో ముగిసింది. అమెరికాలో మాంద్యం రావొచ్చనే భయాలతో అంతర్జాతీయ మార్కెట్లు తగ్గాయి. ఈ ప్రభావం మన మార్కెట్లపైనా పడింది. ప్రైవేటు రంగ ఇండస్‌ఇండ్ బ్యాంక్ షేరు 27 శాతానికి పైగా పడటంతో, ఆరంభంలో బీఎస్ఈ సెన్సెక్స్ బాగా నష్టపోయినా, తర్వాత కోలుకుని స్వల్ప నష్టాలకు పరిమితమైంది. డాలరుతో పోలిస్తే రూపాయి మారకపు విలువ 10 పైసలు లాభపడి 87.21 వద్ద స్థిరపడింది. ఆసియా మార్కెట్లలో టోక్యో, సియోల్ ప్రతికూలంగా ముగియగా, హాంకాంగ్ సూచీ ఫ్లాట్‌గా ముగిసింది. ఐరోపా సూచీలు నష్టాల్లో ముగిశాయి. బ్యారెల్ బ్రెంట్ ముడి చమురు 0.71 శాతం పెరిగి 69.77 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.

✦ బీఎస్ఈలో నమోదిత కంపెనీల మార్కెట్ విలువ రూ.40,000 కోట్లు పెరిగి రూ.394.25 లక్షల కోట్ల (4.51 లక్షల కోట్ల డాలర్ల)కు చేరింది.

✦ సెన్సెక్స్ ఉదయం 73,743.88 పాయింట్ల (క్రితం ముగింపు 74,115.17) వద్ద ప్రతికూలంగా ప్రారంభమైంది. ఇంట్రాడేలో 73,663.60 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని, 74,195.17 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకింది. చివరకు 12.85 పాయింట్ల నష్టంతో 74,102.32 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 50 సూచీ 37.60 పాయింట్ల లాభంతో 22,497.90 పాయింట్ల వద్ద స్థిరపడింది.

✦ సెన్సెక్స్ 30 షేర్లలో 16 నష్టపోయాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్ 27.17%, ఇన్ఫోసిస్ 2.48%, ఎం అండ్ ఎం 2.08%, బజాజ్ ఫిన్‌సర్వ్ 1.81%, జొమాటో 1.52%, పవర్‌గ్రిడ్ 1.49%, హెచ్‌యూఎల్ 1.35%, యాక్సిస్ బ్యాంక్ 0.98% చొప్పున పడ్డాయి. సన్‌ఫార్మా 2.76%, ఐసీఐసీఐ బ్యాంక్ 2.49%, భారతీ ఎయిర్‌టెల్ 1.93%, హెచ్‌సీఎల్ టెక్ 1.22% మేర లాభపడ్డాయి.

✦ ఫ్రాన్స్‌కు చెందిన యాంప్లిట్యూడ్ సర్జికల్‌లో మెజార్టీ వాటా (85.6%)ను 256.8 మిలియన్ యూరోల (సుమారు రూ.2,500 కోట్ల)కు కొనుగోలు చేసేందుకు చర్చలు జరుపుతున్నట్లు **జైడస్ లైఫ్ సైన్సెస్** వెల్లడించింది.

> ✦ సూచీ సేవల అనుబంధ సంస్థ ఎన్ఎస్ఈ ఇండిసెస్, కొత్తగా నిఫ్టీ కెమికల్స్ సూచీని ప్రారంభించినట్లు నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ) మంగళవారం వెల్లడించింది. రసాయన రంగానికి చెంది, నిఫ్టీ 500లో ఉన్న కంపెనీల షేర్ల పనితీరును ఇది చూపుతుంది.



✦ **ఐఐఎఫ్ఎల్ క్యాపిటల్** సర్వీసెస్‌కు చెందిన మర్చంట్ బ్యాంకింగ్ విభాగం నిర్వహించే రుణ సమస్యలపై తగిన శ్రద్ధ వహించడం లేదని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ హెచ్చరిక జారీ చేసింది.

✦ దేశంలో ఈ ఏడాది జనవరి 31 నాటికి 1,61,150 కంపెనీలను **పరిశ్రమ ప్రోత్సాహక, అంతర్గత వాణిజ్య విభాగం (డీపీఐఐటీ)** అంకురాలుగా గుర్తించినట్లు కేంద్ర వాణిజ్య మంత్రి పీయూష్ గోయల్ లోక్‌సభకు లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

✦ ఫిన్‌టెక్ దిగ్గజం **ఫోన్‌పే** తన ప్లాట్‌ఫామ్‌పై 60 కోట్ల మంది నమోదిత వినియోగదార్లు ఉన్నారని మంగళవారం తెలిపింది.

✦ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లీజింగ్ అండ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ (ఐఎల్ అండ్ ఎఫ్ఎస్) తన రుణ పునర్మిర్మాణంలో భాగంగా **రోడ్‌స్టార్ ఇన్‌ఫ్రా ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ యూనిట్ల**ను నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ (ఎన్ఎస్ఈ)లో మంగళవారం నమోదు చేసింది.

✦ ప్రభుత్వ రంగ బ్యాంకులైన **యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పంజాబ్ నేషనల్ బ్యాంక్‌**ల రేటింగ్‌ను ఫిచ్ రేటింగ్స్ స్థిరమైన దృక్పథంతో బీబీబీ- వద్ద ధ్రువీకరించింది.

✦ ధారావి మురికివాడ అభివృద్ధి ప్రాజెక్టు తర్వాత రూ.36,000 కోట్లతో ముంబయిలోని మోతీలాల్ నగర్ పునరాభివృద్ధికి గౌతమ్ అదానీ గ్రూప్‌నకు చెందిన **అదానీ ప్రాపర్టీస్ ప్రై.లి. (ఏపీపీఎల్)** అత్యధిక విలువైన బిడ్డర్‌గా నిలిచిందని విశ్వసనీయ వర్గాలు వెల్లడించాయి.

✦ పునరుత్పాదక ఇంధన సంస్థ **అయనా**ను రూ.19,500 కోట్ల (2.3 బిలియన్ డాలర్ల)తో కొనుగోలు చేయాలన్న **ఓఎన్‌జీసీ–ఎన్‌టీపీసీ గ్రీన్** ప్రతిపాదనకు కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) మంగళవారం ఆమోదం తెలిపింది.

✦ గ్రీన్‌కో ఎనర్జీ హోల్డింగ్స్‌లో ఓరిక్స్ కార్పొరేషన్ నుంచి వాటాను కొనుగోలు చేయాలనే **ఏఎంజీ గ్రీన్ పవర్** ప్రతిపాదనను కాంపిటీషన్ కమిషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) ఆమోదించింది.

✦ బెంగళూరులోని దర్శిత సదరన్ ఇండియా హ్యాపీ హోమ్స్‌లో 100 శాతం వాటాను రూ.2,250 కోట్లతో కొనుగోలు చేయబోతున్నట్లు **టీసీఎస్** ఎక్స్ఛేంజీలకు సమాచారమిచ్చింది. ఈ స్థలంలోని భవన సముదాయంలో డెలివరీ కేంద్రం ఏర్పాటు చేస్తామని తెలిపింది.

✦ ఈక్విటీ షేర్ల రైట్స్ ఇష్యూ ప్రక్రియను 23 రోజులకు తగ్గించాలని మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీ నిర్ణయించింది. ప్రస్తుతం సగటు గడువు 317 రోజులుగా ఉంది.

## దివ్యాంగ మహిళా విక్రేతలకు చేయూత

**అమెజాన్, యూత్4జాబ్స్ భాగస్వామ్యం**

దిల్లీ: దివ్యాంగ మహిళలకు చేయూతనిచ్చి, ఇ-కామర్స్ వ్యవస్థలో వారు విజయవంతంగా తమ ఉత్పత్తులను విక్రయించేందుకు అవసరమైన వనరులు సమకూర్చడంతో పాటు శిక్షణ ఇచ్చేందుకు అమెజాన్ ఇండియా, యూత్4జాబ్స్ ఫౌండేషన్ ఒక భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నాయి. అమెజాన్ సహేలీ కార్యక్రమం ద్వారా దివ్యాంగులైన మహిళా విక్రేతల కోసం ప్రత్యేక వర్క్‌షాప్‌లను నిర్వహిస్తుంది. ప్రతిభావంతులైన దివ్యాంగ మహిళలకు, విస్తృత మార్కెట్ అవకాశాలకూ మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించేందుకు, ఆన్‌లైన్‌లో తమ వ్యాపారాన్ని వృద్ధి చేసుకునేందుకు ఇది తోడ్పడుతుందని అమెజాన్ ఇండియా సేల్స్ డైరెక్టర్ గౌరవ్ భట్నాగర్ తెలిపారు.

## మహిళల ఆధ్వర్యంలోని ఎస్ఎమ్ఈలకు రూ.10 లక్షల హామీలేని రుణం

దిల్లీ: మహిళల ఆధ్వర్యంలో నడిచే చిన్న, మధ్య స్థాయి కంపెనీ (ఎస్ఎమ్ఈ)లకు మూడేళ్లలో ‘ప్రోగ్‌శక్తి డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్’ కింద రూ.10 లక్షల వరకు హామీ రహిత రుణం ఇవ్వనున్నట్లు ఫిన్‌టెక్ సంస్థ ప్రోగ్‌క్యాప్ పేర్కొంది. ఈ కంపెనీకి పీక్ ఎక్స్‌వీ (అంతక్రితం సెకోయా క్యాపిటల్ ఇండియా), గూగుల్, టైగర్ క్యాపిటల్ తదితరాల ఆర్థిక మద్దతు ఉంది. 2026-27 కల్లా పట్టణ శివార్లు, గ్రామీణ ప్రాంతాల్లో మహిళల ఆధ్వర్యంలో నడిచే 10,000 ఎమ్ఎస్ఎమ్ఈలకు సాధికారత తీసుకు రావాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు ప్రోగ్‌క్యాప్ తెలిపింది. పల్లవి శ్రీవాస్తవ, హిమాన్షు చంద్ర వ్యవస్థాపకులుగా ఉన్న ఈ కంపెనీ ఇప్పటికే లక్ష మందికి రూ.34,800 కోట్లకు పైగా రుణాలు ఇచ్చింది.

(c) eenadu

# దేవుడి రుజువు గణిత సూత్రంలో!



దేవుడున్నాడా? దీనికి సమాధానం కనుక్కోవటానికి శతాబ్దాలుగా ప్రయత్నాలు సాగుతూనే ఉన్నాయి. ఆస్తికులు, నాస్తికులు మధ్య చర్చోపచర్చలకూ కొదవలేదు. ఈ ప్రశ్నకు సమాధానం సైన్స్, గణితంలో దాగుందా? హార్వర్డ్ యూనివర్సిటీ ఖగోళ భౌతిక శాస్త్రవేత్త డాక్టర్ విల్లీ సూన్ ఇదే చెబుతున్నారు. ఆయన ఇటీవల టకర్ కార్ల్‌సన్ నెట్‌వర్క్‌లో మాట్లాడుతూ దేవుడి ఉనికిని గణిత సూత్రం నిరూపించగలదని పేర్కొనటం ఆసక్తి కలిగించింది.

సైన్స్ మతానికి విరుద్ధంగా కనిపిస్తుంటుంది. కానీ గణిత సూత్రం దేవుడి ఉనికిని నిరూపించగలదని హార్వర్డ్ శాస్త్రవేత్తలు పేర్కొనటం ఆశ్చర్యం కలిగిస్తోంది. జీవం పుట్టుకకు కచ్చితమైన, నిర్దిష్టమైన పరిస్థితులు అనుకూలించిన విధానాన్ని గమనిస్తే అవేమీ యాదృచ్ఛికమైనవిగా కనిపించటం లేదన్నది సూన్ వాదన. విశ్వం ఉద్దేశ పూర్వకంగానే పుట్టుకొచ్చిందని, వ్యతిరేక పదార్థం (యాంటీమ్యాటర్) ఇది నిజమేనని సూచిస్తోందని ఆయన వివరిస్తున్నారు. జీవం మనుగడ సాగించటానికి వీలుగానే విశ్వాన్ని రచించినట్టు యాంటీమ్యాటర్ ఉనికి, దీని నిష్పత్తి సూచిస్తోందని అంటున్నారు. మహా విస్ఫోటనం (బిగ్ బ్యాంగ్) జరిగినప్పుడు పదార్థం, వ్యతిరేక పదార్థం రెండూ పుట్టుకొచ్చాయి. పదార్థం కన్నా వ్యతిరేక పదార్థం తక్కువ మోతాదులో ఏర్పడటమే జీవం పుట్టుకకు దోహదం చేసింది. పదార్థం, వ్యతిరేక పదార్థం ఆవేశాలు పరస్పర విరుద్ధంగా ఉంటాయి. ఇవి రెండూ సమాన మోతాదుల్లో ఉండి ఉంటే ఒకదాన్ని మరోటి రద్దు చేసుకునేవి. అందువల్ల ఈ రెండింటి మధ్య అసమతౌల్యం కావాలనే జరిగినట్టు తోస్తోందని సూన్ చెబుతున్నారు.

## డిరాక్ సూత్రంలో రహస్యం

$$(i\partial\!\!\!/ - m)\,\psi = 0$$

డిరాక్ ఉపయోగించిన గణిత సూత్రమిదీ..



నిజానికి వ్యతిరేక పదార్థం ఉనికిని 1932లో నిర్ధరించినప్పటికీ కేంబ్రిడ్జి యూనివర్సిటీ ప్రొఫెసర్ పాల్ డిరాక్ అంతకన్నా ముందే దాన్ని యాదృచ్ఛికంగా గుర్తించారు. ఫాదర్ ఆఫ్ యాంటీ మ్యాటర్‌గా పేరొందిన ఆయన కొన్ని రేణువులు కాంతి కన్నా ఎక్కువ వేగంతో ఎందుకు కదులుతాయో తెలుసుకోవటానికి ప్రయత్నించారు. ఇందుకోసం ఆయన ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ ప్రతిపాదించిన సాపేక్ష సిద్ధాంతంలోని E=mc సూత్రాన్ని, క్వాంటమ్ మెకానిక్స్ నుంచి ష్రోడింగర్స్ సూత్రాన్ని మేళవించారు. ద్రవ్యరాశితో కూడిన వస్తువు కాంతి వేగంతో ప్రయాణించలేదని ఐన్‌స్టీన్ సూత్రం చెబుతుంది. ఒక నిర్ణీత సమయంలో, నిర్ణీత ప్రాంతంలో ఏదో ఒక రేణువును గుర్తించే అవకాశం లేకపోలేదని ష్రోడింగర్స్ సూత్రం వివరిస్తుంది. అయితే మొదట్లో వీటి మేళవింపు పనిచేయలేదు. అందువల్ల డిరాక్ రుణావేశం గల మరో రకం ఎలక్ట్రాన్‌ను అదనంగా జోడించారు. అదేంటో, దాని ఉద్దేశమేంటో తెలియని ఓ కొత్త రహస్యాన్ని జోడించినప్పుడు ఫలితాలు వెలువడటం శాస్త్రలోకాన్ని విస్మయపరిచింది. దీంతోనే డిరాక్ పని సులభమైంది. తాను అన్వేషిస్తున్నది నిజంగానే ఉందనీ అవగతమైంది. అది వ్యతిరేక పదార్థమనే విషయం అప్పుడు శాస్త్రవేత్తలకు తెలియలేదు. దాదాపు పదేళ్ల తర్వాత అంతరిక్షం పైభాగంలోని ఖగోళ కిరణాలను గమనించటంతో వ్యతిరేక పదార్థం ఉనికి బయటపడింది. డిరాక్ ఊహా సిద్ధాంతం నిజమేనని దీంతో రుజువైంది. ఇది క్వాంటమ్ ఫీల్డ్ సిద్ధాంతం అనే మరో భౌతికశాస్త్ర విభాగానికీ దారితీసింది.

## దేవుడు గొప్ప గణితవేత్త!

డిరాక్ 1963లోనే దేవుడిని గొప్ప గణితవేత్తగా వర్ణిస్తూ సైన్స్ పత్రికల్లో వ్యాసాలు రాశారు. "ప్రాథమిక భౌతిక సూత్రాలు మహా సుందరమైన, శక్తిమంతమైన గణిత సిద్ధాంత రూపంలో వర్ణితమయ్యాయి. దీన్ని అర్థం చేసుకోవాలంటే అతి గొప్ప గణితశాస్త్ర ప్రమాణాలు అవసరం. ప్రకృతి ఈ రూపంలో ఎందుకు నిర్మితమైందని మీరు ఆలోచిస్తుండొచ్చు. ప్రస్తుతం మనకు గల అవగాహనను బట్టి చూస్తే అదలా నిర్మాణం కావాల్సి ఉందనే అర్థమవుతోంది. మనం దీన్ని అంగీకరించాల్సిందే. ఆ పరిస్థితిని ఎవరైనా వర్ణించాలనుకుంటే దేవుడు మహాగొప్ప గణితవేత్త అనే వర్ణించాలి. ఆయన విశ్వ నిర్మాణంలో గొప్ప గణితాన్ని వాడుకున్నారు" అని డిరాక్ పేర్కొనటం ఇప్పటికీ ఆలోచింపజేస్తోంది. విశ్వంలో దేవుడి రుజువును గుర్తించామని నమ్మే రిచర్డ్ స్విన్‌బర్న్, రాబిన్ కొలిన్స్ వంటి చాలామంది శాస్త్రవేత్తలు దీన్ని 'సరైన మేళవింపు' వాదనగా పేర్కొంటున్నారు. గురుత్వాకర్షణ బలం, ప్రొటాన్లు, ఎలక్ట్రాన్ల ద్రవ్యరాశి నిష్పత్తి.. విశ్వంతో ముడిపడిన స్థిరాంశాలను దీనికి నిదర్శనంగా చూపుతున్నారు. ఏదో అత్యున్నత శక్తి పనిచేస్తున్నట్టు విశ్వంలోని వివిధ మూలకాలు, అంశాల ఉనికి, వాటి స్థితి తెలియజేస్తోందని వివరిస్తున్నారు. ఉదాహరణకు- గురుత్వాకర్షణ సమాన స్థితిలో ఉండటం. ఇది ఒకింత బలహీనంగా ఉంటే నక్షత్రాలు, నక్షత్ర మండలాలు, గ్రహాలు ఏర్పడేవే కావు. ఒకవేళ ఇంకాస్త బలంగా ఉన్నట్టయితే కృష్ణబిలంలో విశ్వం కుప్పకూలి పోయేది. అలాగే ప్రొటాన్-ఎలక్ట్రాన్ ద్రవ్యరాశి నిష్పత్తి చాలా భిన్నంగా ఉన్నట్టయితే డీఎన్ఏ వంటి సంక్లిష్ట అణువులు ఏర్పడటం సాధ్యమయ్యేది కాదు. విశ్వం విస్తరిస్తున్న వేగమూ గమనించదగిందే. ఇది మరీ వేగంగా విస్తరించినా, త్వరగా కుప్పకూలినా విశ్వంలో జీవం పుట్టుకొచ్చేదే కాదు.



ప్రతి సంవత్సరం వరల్డ్ మొబైల్ కాంగ్రెస్ వినూత్న టెక్నాలజీలతో కనువిందు చేస్తుంది. అధునాతన గ్యాడ్జెట్లతో విస్తుగొలుపుతుంది. ఈసారీ కొత్త పరిజ్ఞానాలతో మొబైల్ టెక్నాలజీని ఇంకాస్త విస్తృతం చేసింది. ఒక్క మొబైల్ ఫోన్లు మాత్రమే కాదు.. స్మార్ట్ రింగులు, సోలార్ కోట్ల దగ్గరి నుంచి జేబులో ఇమిడిపోయే ప్రొజెక్టర్ల వరకూ ఎన్నో ఆశ్చర్యకరమైన పరికరాలతో ఔరా అనిపించింది. కొన్ని ప్రయోగాత్మక పరికరాలైతే.. కొన్ని అందుబాటులో ఉన్నాయి. మరికొన్ని త్వరలోనే దర్శనమివ్వచ్చు. కొన్ని ఇప్పుడప్పుడే అందుబాటులోకి రాకపోయినా భవిష్యత్ గ్యాడ్జెట్ల రూపకల్పనకు పునాది వేయనున్నాయి.

# మొబైల్ సభ!

### పరికరాలకు సౌరశక్తి

ధరించిన కోటు మొబైల్ ఫోన్‌ను ఛార్జింగ్ చేస్తే? అదీ సౌర విద్యుత్తుతోనే సాధ్యమైతే? ఆంకర్ సోలిక్స్ కంపెనీ అలాంటి వినూత్న జాకెట్‌నే పరిచయం చేసింది. దీనికి వెనక, పక్కల, అంచుల్లో పైనుంచి కిందికి సూక్ష్మ సౌర ఫలకాలుంటాయి. ఇవి సౌరశక్తి సాయంతో విద్యుత్తును తయారు చేసుకుంటాయి. యూఎస్‌బీ కేబుల్ సాయంతో మొబైల్ ఫోన్ల వంటి పరికరాలనూ ఛార్జ్ చేస్తాయి. చీకట్లో దీని అంచులు ఎల్ఈడీ బల్బులతో వెలుగులీనుతుంటాయి కూడా.



- లెనోవా కొత్తగా యోగా సోలార్ పీసీ పరికరాన్నీ ప్రదర్శించింది. దీని మూత మీద 84 సౌర కణాలుంటాయి. వీటికి 20 నిమిషాల సేపు ఎండ తగిలేలా చేస్తే గంట వరకూ వీడియోను ప్లే చేసేంత విద్యుత్తు ఉత్పత్తి అవుతుంది. ఛార్జింగ్ చేయటానికి విద్యుత్తు సదుపాయం లేని చోట్ల ఇదెంతో అనువుగా ఉంటుందని భావిస్తున్నారు.
- లెనోవా ఒక్కటే కాదు, చైనాకు చెందిన ఇన్‌ఫినిక్స్ కూడా వెనకాల సౌర ఫలకంతో కూడిన ఫోన్‌ను రూపొందించింది. పెరోవ్‌స్కైట్ సౌర కణాలతో కూడిన దీనిలోని సోలార్ ఎనర్జీ రిజర్వింగ్ వ్యవస్థ ఫోన్‌ను 2 వాట్ల వేగంతో ఛార్జ్ చేయగలదు. ఫోన్‌ను ఎండలో పెట్టి వెళ్లినా మరీ ఎక్కువగా వేడెక్కదు.

### పీసీ కంట్రోల్ రింగ్

ఆరా రింగ్ 4, సామ్‌సంగ్ గెలాక్సీ రింగ్ వంటి స్మార్ట్ ఉంగరాలను చాలానే చూసి ఉంటారు. ఇవి చాలావరకూ ఆరోగ్యాన్ని, ఫిట్‌నెస్‌ను ట్రాక్ చేస్తుంటాయి. స్మార్ట్‌వాచ్‌లకు ప్రత్యామ్నాయంగానూ అవతరిస్తున్నాయి. కానీ లెనోవా తీసుకొస్తున్న ఏఐ ఆధారిత స్మార్ట్ రింగ్ మాత్రం వీటికి భిన్నం. దీంతో 3డీ ల్యాప్‌టాప్‌ను కంట్రోల్ చేయొచ్చు. లెనోవా సంస్థ వినూత్నమైన థింక్‌బుక్ 3డీ ల్యాప్‌టాప్‌ను రూపొందించే పనిలోనూ పడింది. ఇది 3డీ బ్యాక్‌లైట్ సాయంతో తెరమీద ఒకేసారి 2డీ, 3డీ చిత్రాలు కనిపించేలా చేస్తుంది. కొత్త ఏఐ ఆధారిత రింగు దీంతోనే అనుసంధానమై పనిచేస్తుంది. బొటనవేలును రెండు సార్లు తడితే కంటెంట్‌ను ఫార్వర్డ్ చేస్తుంది. ఒకసారి తడితే వెనక్కి లేదా చుట్టుపక్కల అంశాలకు కదులుతుంది. వేళ్లను తాకించనప్పుడూ ఇది కదలికలను గుర్తించగలదు. ఈ 3డీ ల్యాప్‌టాప్, రింగ్ రెండూ కాన్సెప్ట్ పరికరాలే. మార్కెట్లోకి రావటానికి కొంత కాలం వేచి చూడక తప్పదు.



### కేసుతో ఫోన్ ఛార్జింగ్



హెచ్ఎండీ సంస్థ ప్రదర్శించిన యాంప్డ్ ఇయర్‌బడ్స్ చూడటానికి అంత ప్రత్యేకంగా కనిపించదు. కానీ దీని కేస్ మాత్రం చెప్పుకోదగిందే. దీనికి గల 16,000 ఎంఏహెచ్ బ్యాటరీతో వైర్‌లెస్‌గా ఫోన్‌నూ ఛార్జ్ చేసుకోవచ్చు. ఐఫోన్ 16ని దాదాపు మూడు సార్లు పూర్తిగా ఛార్జ్ చేయగలదంటే దీని సామర్థ్యమెంతో ఊహించుకోవచ్చు.

### షావోమీ ఆప్టికల్ సిస్టమ్



మిర్రర్‌లెస్ కెమెరాలతో సమానంగా స్మార్ట్‌ఫోన్లు కెమెరా సామర్థ్యాలను సంతరించుకుంటే? షావోమీ అలాంటి కాన్సెప్ట్‌నే ప్రదర్శించింది. అదే మాడ్యులర్ ఆప్టికల్ సిస్టమ్. సెన్సర్లతో కూడిన దీని లెన్స్‌లు స్పష్టమైన ఇమేజ్‌లను సంగ్రహిస్తాయి. లెన్స్‌లు ఫోన్‌తో అనుసంధానం కావటం వల్ల వెంటనే ఫోన్‌లో చూసుకోవచ్చు. షేర్ చేసుకోవచ్చు. ఫోన్‌కు దీన్ని అటాచ్ చేసినప్పుడు కాస్త విచిత్రంగా అనిపించొచ్చు గానీ మిగతా సమయాల్లో మామూలు ఫోన్‌గానే కనిపిస్తుంది.

### ప్రాజెక్ట్ మూహన్ ప్రత్యక్షం



అత్యాధునిక ఎక్స్ఆర్ హెడ్‌సెట్‌ను తేనున్నామని గూగుల్, సామ్‌సంగ్ సంస్థలు చాలాకాలంగా ఊరిస్తున్నాయి. ఎట్టకేలకు అది ప్రత్యక్షమైంది. ప్రాజెక్ట్ మూహన్ అని పిలుచుకునే ఇదో వీఆర్, ఏఆర్ సమ్మిళిత హెడ్‌సెట్. ఆండ్రాయిడ్ ఎక్స్ఆర్ ఆపరేటింగ్ సిస్టమ్‌తో పనిచేసే ఇది ప్రామాణిక గూగుల్ యాప్స్‌తో పాటు గూగుల్ జెమినీని సైతం సపోర్టు చేస్తుంది. ఇతరత్రా ఫీచర్ల గురించి ఇంకా తెలియరాలేదు గానీ గూగుల్, సామ్‌సంగ్ తమ హెడ్‌సెట్ మీద సంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. తొలిసారి ప్రజలకు చూడటానికి అందుబాటులోకి తెచ్చాయి.

### చలికి రంగు మారే ఫోన్

వాతావరణ ఉష్ణోగ్రతను తెలుసుకోవటానికి ఫోన్‌లో వెదర్ యాప్‌ను వాడుతూనే ఉంటాం. మరి ఫోన్‌ను తెరవకుండానే ఉష్ణోగ్రత ఎంతుందో అంచనా వేయగలిగితే? రియల్‌మీ 14 ప్రొ, 14 ప్రొ ప్లస్ అలాంటి అవకాశాన్నే కలిగిస్తాయి. వీటి ముత్యం రంగు బ్యాక్ కవర్‌లో థర్మోక్రామిక్ వర్ణద్రవ్యాలు ఉంటాయి. ఇవి ఉష్ణోగ్రత బాగా తగ్గినప్పుడు తెలుపు నుంచి నీలం రంగులోకి మారతాయి. థర్మోమీటరంత కచ్చితంగా కాకపోయినా ఉష్ణోగ్రతను బాగానే అంచనా వేస్తాయి. ఈ ఫోన్లను ముందుగా మనదగ్గరే జనవరిలో పరిచయం చేశారు. ఇప్పుడు యూరప్ దేశాలకు విస్తరిస్తున్నాయి.



### వెనక్కి వంగే ల్యాప్‌టాప్

లెనోవా సంస్థ 'కోడ్‌నేమ్ ఫ్లిప్' అనే థింక్‌బుక్ ఏఐ పీసీని పరిచయం చేసింది. ఇంటెల్ కోర్ అల్ట్రా ప్రాసెసర్‌తో కూడిన ఇది ఏఐ ఆధారిత పనులకు తోడ్పడటమే కాకుండా వెనక్కి వంగే ఓఎల్ఈడీ తెరతో వస్తుండటం విశేషం. దీని మూలంగా 13 అంగుళాల ల్యాప్‌టాప్ తెర నిలువుగా 18.1 అంగుళాల వరకూ విస్తరించగలదు. ఒకేసారి రకరకాల పనులు చేసుకోవటానికిది తోడ్పడుతుంది. షేర్ మోడ్‌తో వెనక్కు వంచిన తెరను ఇతరులతోనూ పంచుకోవచ్చు. ఇతరులతో కలిసి పనిచేసేటప్పుడు ఇదెంతగానో ఉపయుక్తం. అన్ని స్క్రీన్లనూ మడతపెట్టి ట్యాబ్లెట్ రూపంలోకీ మార్చుకోవచ్చు.



### మడత ప్రొజెక్టర్



ఫోన్ చిన్న తెరలో సినిమాలు చూడటం కష్టంగా ఉందా? ఇంట్లో ఖాళీ గోడ ఎదురుగా ఉందా? అయితే సినిమాలేంటి? టీవీ కార్యక్రమాలను చూడటం దగ్గరి నుంచి గేమ్స్ ఆడుకోవటం వరకూ చేసుకోవచ్చు. జేబులో మడత పెట్టుకోగల ఆర్జెన్ జిప్ ప్రొజెక్టర్ ఇలాగే తోడ్పడుతుంది. ఇది మామూలు మడత ఫోన్ల కన్నా కాస్త పెద్దగానే ఉంటుంది. దీనికి ఒక వాట్ స్పీకర్ కూడా ఉండటం గమనార్హం. బరువు కేవలం 227 గ్రాములే. మడత విప్పి లెన్స్‌ను ప్రొజెక్ట్ చేస్తే సరి. హెచ్‌డీఎంఐ డాంగిల్ ద్వారా దృశ్యాలను చూపిస్తుంది. 80 అంగుళాల వెడల్పు వరకూ చిత్రాలను సృష్టిస్తుంది. ప్రస్తుతానికి గరిష్ఠంగా 720 పిక్సెల్ రెజల్యూషన్‌లోనే దృశ్యాలను ప్రొజెక్ట్ చేస్తున్నప్పటికీ తర్వాతి వర్షన్‌లో 1080 పిక్సెల్స్ వరకూ పెంచాలని కంపెనీ భావిస్తోంది.

### ఫోనే మిర్రర్‌లెస్ కెమెరా



స్మార్ట్‌ఫోన్ సంస్థలు తమ ఫోన్ల కెమెరా సామర్థ్యాన్ని డిజిటల్ కెమెరాలతో పోలుస్తుంటాయి. కానీ నిజానికి సెన్సర్ సైజు, లెన్స్ విషయంలో కెమెరాలకు సాటిరావు. రియల్‌మీ సంస్థ ప్రదర్శించిన ఇంటర్‌ఛేంజెబుల్ లెన్స్ కాన్సెప్ట్ పరికరం ఈ లోటును తీర్చనుంది. ఇది మిర్రర్‌లెస్ కెమెరా వంటి లెన్స్ మౌంట్ సిస్టమ్‌తో కూడి ఉంటుంది. మిర్రర్‌లెస్, డీఎస్ఎల్ఆర్ కెమెరాల మాదిరిగా వివిధ ఫోకల్ లెంథ్‌ల లెన్స్‌లను సపోర్టు చేస్తుంది. అందువల్ల ప్రొఫెషనల్ కెమెరాలాగా ఇష్టమైన విధంగా కెమెరా సామర్థ్యాలను సరిచేసుకోవచ్చు.

### చల్లని ఎండ!




ఆరోగ్యానికి ఎండ ఎంతగానో తోడ్పడుతుంది. మరి ఆఫీసులోకి, ఇంట్లోకి ఎండ రాకపోతే? దీనికి పరిష్కారం చూపటానికే సన్ఎల్ఈడీ లైఫ్ సైన్స్ సంస్థ సన్‌బూస్టర్ పరికరాన్ని రూపొందించింది. ఇదో యూఎస్‌బీ గ్యాడ్జెట్. వెబ్‌క్యామ్ మాదిరిగా ల్యాప్‌టాప్ లేదా కంప్యూటర్ మీద అమర్చుకోవచ్చు. అప్పుడది నియర్ ఇన్‌ఫ్రారెడ్ కాంతిని ముఖం మీద వెదజల్లుతుంది. నిర్ణీత మోతాదులో ఇలాంటి కాంతి పడితే ఆరోగ్యం మెరుగుపడటానికి, ఉత్సాహం పెరగటానికి, మగత వదలటానికి తోడ్పడుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి. విశ్రాంతి తీసుకునే సమయంలో గుండె వేగమూ తగ్గుతున్నట్టు తేలింది. ఎండ అంతగా కాయని చలికాలంలో ఈ పరికరం మేలు చేస్తుంది. ఇందులో మూడు 850 నానోమీటర్ నియర్ ఇన్‌ఫ్రారెడ్ ఎల్ఈడీ బల్బులుంటాయి. నారో బీమ్ ఆప్టిక్స్‌తో చర్మం మీద కాంతి పడేలా చేస్తుంది. కంప్యూటర్ ముందు నుంచి లేవగానే ఆఫ్ అవుతుంది. శాస్త్రీయంగా నిర్ణీత మోతాదులో కాంతిని వెదజల్లేలా దీన్ని తీర్చిదిద్దారు. రోజంతా అవసరం లేదు.. రెండు, మూడు గంటలు ఆన్ చేసుకుంటే చాలు.




# ఏఐ ఓనమాలు

ఓపెన్ ఏఐ గతవారం జీపీటీ 4.5ని పరిచయం చేసింది. అంతకు కొద్దిరోజుల ముందే ఎక్స్ఏఐ గ్రాక్ 3 మోడల్‌ను ప్రవేశపెట్టింది. ప్రపంచంలోనే అతి తెలివైన ఏఐగా దీన్ని వర్ణించింది. దీని కన్నా ముందు ఆంత్రోపోనిక్ సంస్థ క్లాడ్ చాట్‌బాట్‌ను, జనవరిలో చైనా అంకుర సంస్థ డీపీసీక్‌ను తీసుకొచ్చాయి. ఇవన్నీ రోజురోజుకీ కృత్రిమ మేధ (ఏఐ) ఎంత వేగంగా విస్తరిస్తోందో అనటానికి నిదర్శనాలే. అయితే ఇవి మచ్చుతునకలు మాత్రమే. ముందుముందు మరింత విశ్వరూపం ధరించటం ఖాయం. అయితే కృత్రిమ మేధకు సంబంధించిన విషయాలు చాలామందిని అయోమయంలో నెట్టేస్తుంటాయి. ఎంఎల్, న్యూరల్ నెట్‌వర్క్స్, ఆల్గోరిథమ్స్ వంటి సాంకేతిక పరిజ్ఞాన పదాలతో విస్మయం గొలుపుతాయి. వీటిల్లో కొన్నింటిని అర్థం చేసుకోవటానికి ప్రయత్నిద్దాం.

### కృత్రిమ మేధ అంటే?

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ). ఈ పేరులోనే కృత్రిమ మేధ అర్థం ధ్వనిస్తోంది. ఇది కంప్యూటర్ వ్యవస్థలకు మనుషుల మాదిరిగా ఆలోచించే, కారణాన్ని గుర్తించే, నేర్చుకునే సామర్థ్యాన్ని కల్పిస్తుంది. సంక్లిష్ట సమస్యలను పరిష్కరించటానికి తోడ్పడుతుంది. ఏఐ మీద పరిశోధన 1956లో అమెరికాలోని డార్ట్‌మౌత్ కాలేజీలో ఒక చిన్న వర్క్‌షాప్‌లో మొదలైంది. దీన్ని జాన్ మెక్‌కార్తీ అనే యువ గణిత శాస్త్రవేత్త ఆరంభించారు. ఆయనకు ఆలోచించే మిషన్‌ను రూపొందించాలనే కోరిక బలంగా ఉండేది. ఈ వర్క్‌షాప్ నిర్వహణకు సహకరించాలని ఆయన మార్విన్ మిన్‌స్కీ (హార్వర్డ్ యూనివర్సిటీ), నాథనియల్ రోచెస్టర్ (ఐబీఎం), క్లాడ్ షానోన్ (బెల్ టెలిఫోన్ ల్యాబొరేటరీ)ని సైతం అభ్యర్థించారు. వీరిని ఏఐ వ్యవస్థాపకులనీ భావిస్తుంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనే పదాన్నీ మెక్‌కార్తీనే వెలుగులోకి తెచ్చారు. మొదట్లో ఈ పేరు ఎవరికీ నచ్చలేదు. ఎందుకంటే ఇంటెలిజెన్స్‌ను సృష్టించాలనేదే లక్ష్యం. కృత్రిమమైంది కాదు. కానీ పిలవటానికి ఏదో ఒకటి కావాలి కాబట్టి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అని పేరు పెట్టారు. అయితే ప్రస్తుతం ఏఐని ఒక టెక్నాలజీగా పిలవటం గమనిస్తున్నాం. విడిగా ప్రత్యేక పరిజ్ఞానంగానూ పరిగణిస్తున్నారు. తమ ఉత్పత్తులను మెరుగు పరచటానికి, స్మార్ట్‌గా మలచటానికి ఏఐని వాడుకుంటున్నామని సంస్థలు ప్రకటించుకుంటున్నాయి. చాట్‌జీపీటీ వంటి ఏఐ సాధనాలకు ఏఐ మోడళ్ల సాయం చేస్తుండటం చూస్తూనే ఉన్నాం.

### మెషిన్ లెర్నింగ్ అంటే?

మనుషులు నేర్చుకునే తీరును కంప్యూటర్ వ్యవస్థలు అనుకరించటానికి, ఎలాంటి సూచనలు ఇవ్వకపోయినా తమకు తామే పనులు చేయటానికి ఉపయోగపడేది మెషిన్ లెర్నింగ్ (ఎంఎల్). ఇందులో డేటా సాయంతో కంప్యూటర్లకు శిక్షణ ఇస్తారు. కొత్త సమాచారాన్ని అంచనా వేసేలా తీర్చిదిద్దుతారు. మరో విధంగా చెప్పాలంటే- అంక గణితం, సాంఖ్యక శాస్త్రం, తప్పుల సవరణను మేళవించటం ద్వారా మెషిన్ లెర్నింగ్ వ్యవస్థలు భారీ డేటా సముదాయాల్లో సంబంధాలను, తీరుతెన్నులను గుర్తిస్తాయి. కొత్త సమాచారం మీద ఒక నిర్ణయానికి వస్తాయి. ఎంత ఎక్కువ డేటాను అందిస్తే అంత ఎక్కువగా తర్ఫీదు పొందుతాయి. కొత్త లక్ష్యాలను పూర్తి చేయటానికి మరింత ఎక్కువగా నేర్చుకుంటాయి. అదీ ప్రోగ్రామింగ్ చేయకుండానే. నిజ జీవితంలో మెషిన్ లెర్నింగ్ వాడకానికి మంచి ఉదాహరణ సిఫారసు వ్యవస్థలు. స్పోటిఫై, నెట్‌ఫ్లిక్స్, యూట్యూబ్ వంటి కంపెనీలు యూజర్ల ప్రవర్తనను గమనించే మోడళ్ల సాయంతో వాళ్లు విన్న పాటలు, చూసిన వీడియోల తీరును పసిగడతాయి. ఈ డేటా సాయంతో ఎవరికి, ఎలాంటివి నచ్చుతాయో సూచిస్తాయి.

### న్యూరల్ నెట్‌వర్క్ అంటే?

ఇదొక మెషిన్ లెర్నింగ్ ప్రోగ్రామ్ లేదా మోడల్. మనిషి మెదడులాగా నిర్ణయాలు తీసుకోవటం దీని ప్రత్యేకత. మన మెదడులోని నాడీ కణాలను అనుకరిస్తూ ఆయా దృగ్విషయాలను గుర్తిస్తుంది. ఆయా అంశాలను బేరీజు వేసుకొని, నిర్ణయాలు తీసుకుంటుంది. ప్రతి న్యూరల్ నెట్‌వర్క్‌లోనూ నోడ్స్ (కృత్రిమ నాడీ కణాలు) పొరలుంటాయి. ఒక ఇన్‌పుట్ పొర.. ఒకటి లేదా ఎక్కువ అదృశ్య పొరలు.. ఒక అవుట్‌పుట్ పొర ఉంటాయి. ప్రతీ నోడ్ మరో దాంతో కనెక్ట్ అవుతుంది. వీటికి ఒక పరిమితి ఉంటుంది. ఏదైనా ఒక నోడ్ అవుట్‌పుట్ పరిమితిని మించితే తర్వాతి పొరకు డేటాను పంపుతుంది. శిక్షణకు ఉపయోగించే డేటా మీదే న్యూరల్ నెట్‌వర్క్స్ ఆధారపడతాయి. క్రమంగా కచ్చితత్వాన్ని మెరుగుపరచుకుంటూ వస్తాయి. ఒకసారి కచ్చితత్వాన్ని సాధించే స్థితికి చేరుకున్నాక కంప్యూటర్ విజ్ఞానం, కృత్రిమ మేధలో శక్తిమంతమైన టూల్స్‌గా మారతాయి. అత్యంత వేగంగా సమాచారాన్ని వర్గీకరించటం, క్రోడీకరించటానికి తోడ్పడతాయి. మనుషులతో పోలిస్తే చాలా త్వరగా స్పీచ్, ఇమేజ్‌లను గుర్తిస్తాయి. న్యూరల్ నెట్‌వర్క్‌కు ఒక మంచి ఉదాహరణ- గూగుల్ సెర్చ్ ఆల్గోరిథమ్. న్యూరల్ నెట్‌వర్క్స్‌ను కొన్నిసార్లు ఆర్టిఫిషియల్ న్యూరల్ నెట్‌వర్క్స్ (ఏఎన్ఎన్) అనీ పిలుచుకుంటారు. డీప్ లెర్నింగ్ మోడళ్లకు ఇదే గుండెకాయ.

### డీప్ లెర్నింగ్ అంటే?

ఇది మెషిన్ లెర్నింగ్‌లో ఒక విభాగం. వివిధ పొరలతో కూడిన డీప్ న్యూరల్ నెట్‌వర్క్స్ సాయంతో పనిచేస్తుంది. మనిషి మెదడు మాదిరిగా సంక్లిష్టమైన నిర్ణయాలను సిమ్యులేట్ చేస్తుంది. మెషిన్ లెర్నింగ్‌కూ డీప్ లెర్నింగ్‌కూ మధ్య ముఖ్యమైన తేడా న్యూరల్ నెట్‌వర్క్ నిర్మాణమే. సంప్రదాయ మెషిన్ లెర్నింగ్ మోడళ్లు ఒకట్రెండు కంప్యుటేషనల్ పొరలతో కూడిన మామూలు న్యూరల్ నెట్‌వర్క్స్‌ను వాడుకుంటాయి. అదే డీప్ లెర్నింగ్ మూడు, అంతకన్నా ఎక్కువ పొరలను.. ఆ మాటకొస్తే వందలాది, వేలాది పొరలతో మోడళ్లకు శిక్షణ ఇస్తుంది. దీనికి బయటి నుంచి పర్యవేక్షణ అవసరం లేదు. ముడి, గజిబిజి డేటా నుంచి స్వభావాలను, లక్షణాలను, సంబంధాలను వెలికి తీసి కచ్చితమైన అవుట్‌పుట్ అందిస్తుంది. అంతేకాదు, అవుట్‌పుట్‌ను విశ్లేషించుకొని, మెరుగుపరచుకొని మరింత కచ్చితత్వం పెంచుకోవటానికీ ప్రయత్నిస్తుంది. డిజిటల్ అసిస్టెంట్లు, వాయిస్ ఎనేబుల్డ్ టీవీ రిమోట్లు, క్రెడిట్ కార్డు మోసాల గుర్తింపు, స్వయంచాలిత వాహనాలు, జనరేటివ్ ఏఐ వంటి వాటికిది ఎంతగానో ఉపయోగపడుతోంది.

### ఆల్గోరిథమంటే?

సమస్యను పరిష్కరించటానికి లేదా కంప్యుటేషన్ నిర్వహించటానికి తోడ్పడే ప్రక్రియ. హార్డ్‌వేర్‌లో గానీ సాఫ్ట్‌వేర్‌లో గానీ అంచెలంచెలుగా ఆయా పనులు చేయటానికి ఆల్గోరిథమ్స్ కచ్చితమైన సూచనల జాబితాగా పనిచేస్తాయి. సమాచార, సాంకేతిక రంగంలోని అన్ని విభాగాల్లోనూ వీటిని విస్తృతంగా వాడుకుంటున్నారు. గణితం, కంప్యూటర్ ప్రోగ్రామింగ్, కంప్యూటర్ విజ్ఞానం వంటి వాటిల్లో ప్రస్తుత సమస్యను పరిష్కరించే చిన్న ప్రక్రియగా ఇవి ఉపయోగపడతాయి. డేటా ప్రాసెసింగ్ కోసం స్పెసిఫికేషన్లుగానూ తోడ్పడతాయి. ఆటోమేటెడ్ వ్యవస్థల్లోనూ కీలక పాత్ర పోషిస్తాయి. సామాజిక మాధ్యమాల్లో యూజర్ రికమెండేషన్ వంటి మరింత సంక్లిష్టమైన పనులకు లేదా అంకెల సముదాయాలను విభజించటానికి ఆల్గోరిథమ్‌లు దోహదం చేస్తాయి. ఇవి సాధారణంగా ప్రత్యేకమైన గణనను వర్ణించే ఇన్‌పుట్, సూచనలతో పని మొదలెడతాయి. గణన పూర్తయ్యాక అవుట్‌పుట్‌ను అందిస్తాయి.

# గూగుల్ ఏఐ సెర్చ్ మోడ్!



ఇటీవల ఏఐ ఆధారిత ఓవర్‌వ్యూను పరిచయం చేసిన గూగుల్ సంస్థ తాజాగా మరో కొత్త ఏఐ మోడ్ సెర్చ్ ఫీచర్‌ను ప్రకటించింది. దీని ద్వారా మాటలతోనే అవసరమైన అంశాలను వెతకొచ్చు. అంటే స్నేహితుడితో మాట్లాడుతున్నట్టుగానే దీంతో మాట్లాడొచ్చన్నమాట. అడిగిన విషయానికి సంబంధించి అనుబంధ ప్రశ్నలనూ వేసి, మరింత లోతుగా తెలుసుకోవటానికి తోడ్పడుతుంది. ఆయా ప్రశ్నలకు సరైన సమాచారాన్ని ఇవ్వటానికి ప్రయత్నిస్తుంది. సెర్చ్ ఫలితాల్లో సోర్స్‌లనూ లింక్ రూపంలో అందిస్తుంది. పేరాల మధ్య ఇమేజెస్‌నూ జోడిస్తుంది. వాస్తవ ప్రపంచ సమాచారాన్ని నాలెడ్జ్ గ్రాఫ్ రూపంలోనూ చూపుతుంది. అలాగే వస్తువుల షాపింగ్ డేటానూ అందిస్తుంది. గూగుల్ అధునాతన క్వాలిటీ, ర్యాంకింగ్ వ్యవస్థ విశ్వసనీయమైన వనరుల నుంచి తీసుకున్న సమాచారాన్ని నిర్ధరిస్తుంది. అలాగే జెమినీ 2.0 అన్ని వయసులవారికీ అర్థమయ్యేలా సులభమైన రూపంలో జవాబులివ్వటానికి తోడ్పడుతుంది. ఇది ప్రశ్నను విస్తరించే పద్ధతిని వినియోగించుకోవటం ద్వారా ఉప అంశాలుగా విడగొట్టి, వివిధ డేటా సోర్సులతో శోధిస్తుంది. ఇలా తేలికగా అర్థం చేసుకునేలా జవాబులిస్తుంది. సంప్రదాయ గూగుల్ సెర్చ్ కన్నా ఇది మరింత లోతైన సమాచారాన్ని తెలుసుకోవటానికి తోడ్పడుతుంది. అయితే సోర్సు లింక్ విశ్వసనీయతను నిర్ధరించుకోలేని పరిస్థితుల్లో మామూల్ సెర్చ్ ఫలితాల మాదిరిగానే ఫలితాలను సూచిస్తుందని గుర్తించాలి. ఈ ప్రయోగాత్మక ఏఐ మోడ్ ప్రస్తుతం అమెరికాలో అందుబాటులో ఉంది. తర్వాత గూగుల్ వన్ ఏఐ ప్రీమియం చందా తీసుకున్నవారికి సెర్చ్ ల్యాబ్స్ ద్వారా అందుబాటులోకి తేనున్నారు.

# పొడి బ్యాక్టీరియాతో బయోసిమెంట్

సిమెంట్ తయారీ, కాంక్రీట్ మరమ్మతును మెరుగుపరచటానికి బయోసిమెంట్‌ను ఉత్పత్తి చేసే బ్యాక్టీరియా ఎంతగానో తోడ్పడుతుంది. కానీ ఈ సూక్ష్మక్రిములను నిర్మాణాలు జరిగేచోట వృద్ధి చేయటం పెద్ద సమస్య. తాజాగా పరిశోధకులు దీనికి పరిష్కారాన్ని కనుగొన్నారు. బ్యాక్టీరియాను గడ్డకట్టించి, ఎండించే ప్రక్రియను రూపొందించారు. అలాగని బ్యాక్టీరియా ఏమీ నశించదు. దీన్ని ప్యాకెట్లలో నింపొచ్చు. ముడి పదార్థాల్లో కలిపి అప్పటికప్పుడే బయోసిమెంట్‌ను తయారుచేయొచ్చు. టైల్స్ తయారీ, చమురు బావి మరమ్మతు, తాత్కాలిక రోడ్ల కోసం మట్టిని గట్టిపరచటం వంటి ప్రక్రియలకు ఇది బాగా తోడ్పడుతుంది. సివిల్ ఇంజినీర్లకు మట్టిని గట్టిపరచటం, కాంక్రీట్ మరమ్మతు పెద్ద సవాళ్లుగా నిలుస్తున్నాయి. యూరియాను అమ్మోనియం, కార్బోనేట్‌గా విడగొట్టటం ద్వారా బయోసిమెంట్ ఉత్పత్తికి వీలు కల్పించే స్పోరోసార్సినా పాశ్చరీ అనే బ్యాక్టీరియాను వాడుకోవటానికి పరిశోధకులు ప్రయత్నిస్తున్నారు. దీనికి క్యాల్షియంను జోడిస్తే ప్రతిచర్య ఫలితంగా క్యాల్షియం కార్బొనేట్ ఏర్పడుతుంది. ఇది ఇసుక, మట్టి రేణువులు గట్టిగా అతుక్కోవటానికి తోడ్పడుతుంది. అప్పటికే ఉన్న కాంక్రీటులో పగుళ్లనూ పూరిస్తుంది. అయితే ప్రస్తుతం నిర్మాణాలు జరిగే చోట బయోసిమెంట్‌ను ఉత్పత్తి చేయటానికి ప్రత్యేకమైన సదుపాయాలు అవసరమవుతున్నాయి. దీన్ని మరింత అందుబాటులోకి తేవటానికి పరిశోధకులు ఎక్కువకాలం మన్నే స్పోరోసార్సినా పాశ్చరీ రకాన్ని రూపొందించారు. ఎరువుల్లో వాడే ఫ్రీజ్-డ్రైయింగ్ పద్ధతులతో తీర్చిదిద్దిన దీన్ని ప్లాస్టిక్ బ్యాగుల్లో నింపొచ్చు, ఎక్కడికైనా తరలించొచ్చు. ఇది మూడు నెలల వరకూ వాడుకోవటానికి సిద్ధంగా ఉండటం విశేషం. ఈ పొడి బ్యాక్టీరియాను ఎలాంటి నైపుణ్యం లేని నిర్మాణ కార్మికులైనా ఉపయోగించొచ్చు.




ప్యాకెట్‌లోని బ్యాక్టీరియాకు కొన్ని ముడి పదార్థాలు కలిపితే ఇలా బయోసిమెంట్ కడ్డీగా మారుతుంది.

(c) eenadu

## కరెంట్ అఫైర్స్

■ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇటీవల జడ్-మోర్ సొరంగాన్ని ఎక్కడ ప్రారంభించారు?



జ: జమ్ముకశ్మీర్ (ఇది శ్రీనగర్, లద్దాఖ్‌ల మధ్య అన్ని వాతావరణాలలో కనెక్టివిటీని మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. 6.5 కి.మీ. పొడవు కలిగిన ఈ సొరంగం శ్రీనగర్-లేహ్ జాతీయ రహదారిపై దాదాపు 8,652 అడుగుల ఎత్తులో ఉంది. 2015లో ప్రారంభించిన ఈ ప్రాజెక్టు వ్యయం రూ.2400 కోట్లు).

### మాదిరి ప్రశ్నలు

■ ఇంటర్నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ రెడ్ లిస్ట్ ఆఫ్ థ్రెటెన్డ్ స్పీసిస్ మొదటి మల్టీ-టాక్సన్ గ్లోబల్ మంచినీటి జంతుజాల సర్వేను నిర్వహించింది. దీని ప్రకారం భారత్‌లోని ఏ ప్రాంతాన్ని అంతరించిపోతున్న మంచినీటి జాతులకు కీలకమైన ప్రపంచ హాట్‌స్పాట్‌గా గుర్తించారు? జ: పశ్చిమకనుమలు

■ ఇంధనం, సిమెంట్ సామర్థ్యాలను పెంచే లక్ష్యంతో ఏ రాష్ట్రంలో అదానీ గ్రూప్ రూ.75,000 కోట్ల పెట్టుబడిని ప్రకటించింది? జ: ఛత్తీస్‌గఢ్

■ ఇటీవల వార్తల్లోకి వచ్చిన ఎన్ఆర్‌టీ అండ్ ఎన్ఎస్ పూర్తి రూపం ఏమిటి? జ: నేషనల్ రివర్ ట్రాఫిక్ అండ్ నేవిగేషన్ సిస్టమ్ (దేశంలో అంతర్గత జలమార్గ రవాణా భద్రత, సామర్థ్యాన్ని పెంచే లక్ష్యంతో అస్సాంలోని కాజిరంగాలో జరిగిన ఇన్‌ల్యాండ్ వాటర్‌వేస్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ 2వ సమావేశంలో కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్, జలమార్గాలమంత్రి సర్బానంద సోనోవాల్ ఎన్ఆర్‌టీ & ఎన్ఎస్‌ను ప్రారంభించారు.)

మరింత సమాచారం

ఇంటర్మీడియట్-2025 మోడల్ పేపర్లు నిపుణుల సమాధానాలతో...
నీట్-2025 మోడల్ పేపర్లు పూర్తి జవాబులతో..

# TENTH

## Biology



## Controls movement of air

### Respiration — 2 Marks Q&A

**1) What does the high level of lactic acid indicate about the condition of respiration?**

A: When the oxygen level is low, carbohydrate breaks down for energy in an aerobic way and produce lactic acid. Lactic acid levels get higher when strenuous exercise or other conditions.

**2) Write the precautions taken by you in the heat evolved during respiration experiment?**

A: Take care that the bulb of the thermometer should dip in the Sprouts. Close the flask with this tight fitting cork.

**3) How do you appreciate the function of Larynx?**

A: This stiff box contains our vocal cords. When air passes out of the lungs and over the vocal cords, it causes them to vibrate. So no Larynx no sound. That's why I appreciate the Larynx.

**4) What is the significance of the pharynx?**

A: Pharynx is a common passage of digestive and respiratory system.

**5) What is the importance of Epiglottis?**

A: Epiglottis, a flap like muscular valve controls movement of air and food towards their respective passages.

**6) What will happen if epiglottis is functionless?**

A: If Epiglottis is functionless,
★ Air may enter in to the digestive system.
★ Food may enter in to the respiratory system.
★ If food enters in to the respiratory system, it affects the gaseous exchange in human beings and leads to death.

**Some more Imp questions (2 Marks)**

1) What is the Respiratory pathway in human beings?
2) What is the location of the Diaphragm?
3) What is the importance of the Larynx?

for answers

Pesara Prabhakar Reddy

SUBSCRIBE CHANNEL

# ముంచెత్తే నీరు.. సుడులు తిరిగే గాలి!

మూడువైపుల్లో సముద్రాలు, మరో వైపున మంచుతో నిండిన హిమాలయాలు, దేశమంతా నదులు, నీటివనరులతో ఉన్న భారతదేశానికి భౌగోళిక అనుకూలతలతో పాటు ప్రకృతిసిద్ధమైన విపత్తుల అవకాశాలూ అధికమే. ఉపఖండంలో రుతుపవన ఆధారిత వాతావరణం ఉండటంతో వర్షాకాలంలో అధిక వర్షాలతో వరదలు, వేసవిలో తుపాన్లు సర్వసాధారణంగా మారాయి. ఏటా అతివృష్టిని సృష్టిస్తూ, అంతులేని నష్టాలకు కారణమవుతున్న ఈ రెండు ప్రధాన ప్రకృతి విపత్తులు, వాటికి కారణాల గురించి పోటీ పరీక్షార్థులు సమగ్రంగా తెలుసుకోవాలి. దేశంలో వచ్చే వరదలు, తుపాన్ల రకాలు, వాటి లక్షణాలు, వీటి తాకిడికి గురయ్యే ప్రాంతాలు, ప్రభావాలు, తలెత్తే సమస్యలపై 'విపత్తు నిర్వహణ, సంసిద్ధత' కోణంలో అవగాహన పెంచుకోవాలి.




## వరదలు

విశాలమైన భూభాగం అకస్మాత్తుగా నీటితో నిండిపోయి, ఎక్కువకాలం అలాగే ఉంటే ఆ ప్రాంతం వరద ముంపునకు గురైందని అంటారు. ఏదైనా ప్రాంతంలో రోజుకి 15 సెం.మీ.ల కంటే ఎక్కువ వర్షపాతం ఉంటే అక్కడ వరదలు సంభవించే అవకాశం ఉంది. భారతదేశంలో దాదాపు 40 మిలియన్ హెక్టార్ల భూమి వరదల ప్రభావిత పరిధిలో ఉంది. దేశంలో సుమారు 60% జనాభా ఈ ప్రాంతంలోనే నివసిస్తోంది. జాతీయ వరదల కమిషన్ అంచనా ప్రకారం దేశంలో ఏటా సరాసరిన 7.4 మిలియన్ హెక్టార్ల భూమి వరదలకు గురవుతుండగా, ఇందులో దాదాపు 3.7 మిలియన్ హెక్టార్ల పంట భూములు వరదలతో నీటమునుగుతున్నాయి. దేశంలో వరదలకు ప్రధానంగా రెండు కారణాలు ఉన్నాయి.

**1) ప్రకృతి సంబంధ కారణాలు:**

**రుతుపవనాలు:** దేశంలోకి రుతుపవనాలు ప్రవేశించి విస్తరించినప్పుడు కొన్ని చోట్ల బలంగా కేంద్రీకృతమై సగటు వర్షపాతానికి కొన్ని రెట్లు ఎక్కువగా కురవడంతో వరదలు సంభవిస్తాయి. సాధారణంగా దేశంలో వేసవి తర్వాత వర్షాకాలం వస్తుంది. వేసవిలో మంచు కరిగి హిమాలయ నదులు అప్పటికే నిండుగా ప్రవహిస్తూ ఉంటాయి. ఈ దశలో రుతుపవనాల వల్ల కురిసే భారీవర్షాల ద్వారా వచ్చే అదనపు నీరు కూడా నదుల్లో చేరడంతో ఉత్తర భారతంలోని మైదాన ప్రాంతాలు వరదలకు గురవుతాయి.

**తుపానులు:** అక్టోబరు - నవంబరు నెలల్లో తరచూ ఏర్పడే తుపానుల వల్ల తూర్పుతీర ప్రాంతం తరచూ వరదలకు గురవుతూ ఉంటుంది.

**2) మానవ సంబంధ కారణాలు:** పోడు వ్యవసాయం వల్ల అడవులు తరిగిపోయి, నేలలు క్రమక్షయానికి గురై ఆ మట్టి నదుల్లో, డ్యాముల్లో పేరుకుపోయి వరదలు సంభవిస్తూ ఉంటాయి. ఈశాన్య రాష్ట్రాల్లో ఈ రకమైన వ్యవసాయం ఎక్కువగా జరుగుతోంది.

* పర్వత ప్రాంతాల్లో గడ్డిని విపరీతంగా మేపడం వల్ల, ఆ నేలలు క్రమక్షయానికి గురై ఆ మట్టి నదుల్లో, డ్యాముల్లో పేరుకుపోవడంతో వరదలు సంభవిస్తాయి. * పరీవాహక ప్రాంతాల్లోనూ, ఇతర ప్రాంతాల్లోనూ అడవులను నరకడం వల్ల నేలలు కోతకు గురై ఆ మట్టి నదుల్లోకి, డ్యామ్‌ల్లోకి చేరి వరదలు వస్తాయి. * డ్యామ్‌ల్లో పూడిక పేరుకుపోవడంతో నీటినిల్వ సామర్థ్యం తగ్గి వరదలు వస్తాయి. * నది ఒడ్డులను ఆక్రమించడం, అక్రమ కట్టడాలను నిర్మించడం వంటి కార్యకలాపాలతో కూడా ఆ ప్రాంతాలు వరదలకు గురవుతాయి. * ప్లాస్టిక్‌ను అధికంగా ఉపయోగించడంతో అవి డ్రైనేజీ వ్యవస్థలకు అడ్డుపడి వరదలకు కారణమవుతున్నాయి.

**వరద ప్రాంతాల గుర్తింపు:** వరదలు ఏర్పడే విధానం ఆధారంగా దేశంలో మూడు రకాల వరద ప్రాంతాలను గుర్తించారు.

**1) వరద తాకిడి ప్రాంతాలు:** దేశంలో ఏదైనా ప్రాంతంలో సంవత్సరానికి ఒకసారి లేదా తరచుగా వరదలు సంభవిస్తుంటే వాటిని 'వరదతాకిడి ప్రాంతాలు' అంటారు. గంగా, బ్రహ్మపుత్ర, కృష్ణ, గోదావరి నదుల పరీవాహక ప్రాంతాల్లో ఈ రకమైన వరదలు వస్తుంటాయి.

**2) మధ్యస్థ వరద తాకిడి ప్రాంతాలు:** ప్రతి అయిదేళ్లకు ఒకసారి వరదలు వచ్చే ప్రాంతాలను 'మధ్యస్థ వరద తాకిడి ప్రాంతాలు' అంటారు. దేశంలో ఉండే అన్ని నదీపరీవాహక ప్రాంతాల్లో ఈ రకమైన వరదలు వస్తూ ఉంటాయి.

**3) అతితక్కువ వరద తాకిడి ప్రాంతాలు:** ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి వరదలు సంభవించే ప్రాంతాలను 'అతి తక్కువ వరద తాకిడి ప్రాంతాలు' అంటారు. ఇవి రాజస్థాన్, గుజరాత్ రాష్ట్రాల్లో ఉంటాయి.

**ప్రభావాలు:** * వరదలతో ప్రాణనష్టం, ఆస్తినష్టం సంభవిస్తుంది. * నేలలు క్రమక్షయంతో సారహీనమవుతాయి. * భూగర్భజలాలు అధికంగా ఉన్న ప్రదేశాల్లో, లవణాలు కేశనాళికీయత ద్వారా పైకొచ్చి భూములు సారం కోల్పోతాయి. ఉదా: పంజాబ్ * వరదలు ఎక్కువైనప్పుడు నదులు తమ దిశను మార్చుకుంటాయి. * మానవీయ కార్యకలాపాలు నెమ్మదిస్తాయి. * పంటలు నీట మునుగుతాయి. * రోడ్డు, రైలు రవాణా, కమ్యూనికేషన్ వ్యవస్థలు స్తంభించిపోతాయి. * అనేక రకాల వ్యాధులు వ్యాపిస్తాయి.

> దేశంలో దాదాపు 40 మిలియన్ హెక్టార్ల భూమి వరదల ప్రభావిత పరిధిలో ఉంది. సుమారు 60% జనాభా ఈ ప్రాంతంలోనే నివసిస్తోంది.

## తుపానులు

ఒక అల్పపీడన ప్రాంతం చుట్టూ గాలులు ఉత్తరార్ధ గోళంలో అపసవ్య దిశలో, దక్షిణార్ధ గోళంలో సవ్యదిశలో తిరుగుతూ ఉంటే అలాంటి పవన వ్యవస్థను 'చక్రవాతం' అంటారు. చక్రవాతాల మధ్య అల్పపీడనం ఏర్పడటాన్ని వాయుగుండాలు అంటారు. ఇవి ఏర్పడే ప్రాంతాలను బట్టి చక్రవాతాలను సమశీతోష్ణ మండల చక్రవాతాలు, అయనరేఖా చక్రవాతాలు అని విభజించవచ్చు. దేశంలో కేవలం అయనరేఖా చక్రవాతాలు మాత్రమే ఏర్పడతాయి. వీటిని కింది విధంగా వర్గీకరించవచ్చు.

**1) అయనరేఖా వాయుగుండాలు:** ఒక అల్పపీడన కేంద్రం చుట్టూ గంటకు 40 కి.మీ.ల వేగంతో గాలి తిరుగుతూ ఉంటే 'అయనరేఖా వాయుగుండం' అని పిలుస్తారు.

**2) అయనరేఖా తుపానులు:** ఒక అల్పపీడన కేంద్రం చుట్టూ గంటకు 40-120 కి.మీ.ల వేగంతో గాలి తిరుగుతూ ఉంటే 'అయనరేఖా తుపాను' అంటారు.

**3) హరికేన్లు:** ఒక అల్పపీడన కేంద్రం చుట్టూ గంటకు 120 కి.మీ. కంటే ఎక్కువ వేగంతో గాలి తిరుగుతూ ఉంటే 'హరికేన్' అంటారు.

భారతదేశంలో హరికేన్లు ఏర్పడినప్పటికీ, అల్పపీడనాలు, తుపాన్లు తరచూ సంభవిస్తుంటాయి. తూర్పు తీరంలో మే - జూన్‌ల్లో, అక్టోబర్- నవంబరుల్లో తుపాన్లు వస్తుంటాయి. మే - జూన్‌ల్లో బంగాళాఖాతం నుంచి వీచే రుతుపవనాలు, భారత్ నుంచి వీచే వేడిగాలుల కలయికతో తుపాన్లు ఏర్పడుతుంటాయి. అక్టోబరు - నవంబరుల్లో బంగాళాఖాతం నుంచి వీచే రుతుపవనాలు, భారత్ నుంచి వీచే వేడిగాలుల కలయికతో ఏర్పడతాయి. ఈ తూర్పు తీర తుపాన్ల తాకిడి ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, ఒడిశా, పశ్చిమ బెంగాల్, పుదుచ్చేరి రాష్ట్రాలకు అధికంగా ఉంటుంది.

* పశ్చిమ తీరంలో మే-జూన్‌ల్లో అరేబియా సముద్రం నుంచి వీచే రుతుపవనాలు, భారతదేశం నుంచి వీచే వేడిగాలుల కలయికతో ఏర్పడతాయి. పశ్చిమతీర తుపాన్ల తాకిడి గుజరాత్ రాష్ట్రానికి అధికం.

**తుపాన్ల లక్షణాలు:** * ఇవి సముద్ర ప్రాంతాల్లోనే ఏర్పడతాయి. వేసవిలో ఎక్కువగా వస్తాయి. * తూర్పు నుంచి పశ్చిమానికి ప్రయాణిస్తాయి. * వలయాకారంలో సంభవిస్తాయి. * పవన వేగం ఎక్కువ. * ఎక్కువ పీడన ప్రవణత కలిగి ఉంటాయి. * వర్షపాతం కూడా అధికం. * కొన్ని గంటలపాటు ఉంటుంది. అయితే ఒక ప్రాంతంలో తుపాను కేంద్రీకృతమై ఉంటే చాలా రోజుల వరకు కొనసాగుతుంది. * తుపాను కేంద్ర ప్రాంతం ప్రశాంతంగా ఉండి, వర్షపాతం ఉండదు. దీనినే 'కన్ను' అంటారు. * కేంద్రం వద్ద ఉష్ణోగ్రత సమానంగా విస్తరించి ఉంటుంది. * వర్షపాతం తీరంలో అధికంగా ఉంటుంది. * తుపాన్లు వెళ్లే మార్గంలో ఉన్న ప్రాంతాల్లో వర్షం ఎక్కువ, దూరంగా ఉన్న ప్రాంతాల్లో తక్కువగా ఉంటుంది. * తుపాను ప్రభావం 222-888 కి.మీ. వరకు ఉంటుంది.

**తుపాను తాకిడి ప్రాంతాలు:** 1) **తూర్పు తీరప్రాంతాలు:** తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, ఒడిశా, పశ్చిమ బెంగాల్ తీరప్రాంతాలు 2) **పశ్చిమ తీరప్రాంతాలు:** గుజరాత్ తీరప్రాంతం.

**తుపాన్ల ప్రభావాలు:** * ప్రాణ, ఆస్తి, జంతు నష్టం. తీరప్రాంతాల్లో జరిగే 90% జంతు, ప్రాణ నష్టాలకు ఈ తుపాన్లే కారణం. గత రెండు దశాబ్దాల్లో తుపాన్ల వల్ల మరణించిన వారి సంఖ్య దాదాపుగా 20 లక్షలు. * భూమిపై వీచే బలమైన గాలుల వల్ల వాహనాలు, భవనాలు, వంతెనలు దెబ్బతింటాయి. * రోడ్డు, రైలు రవాణా, విద్యుత్తు, కమ్యూనికేషన్ వ్యవస్థలు ధ్వంసమవుతాయి. * తుపాన్ల వల్ల వరదలు ఏర్పడి నేల క్రమక్షయానికి గురవుతుంది. తీరప్రాంతాల్లోని పంటలు నీట మునిగిపోతాయి. * అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉంది. * అంతర్జాతీయ వాణిజ్యాన్ని ప్రభావితం చేస్తాయి. * చక్రవాతాలు సముద్రంలో నీటిని కలియబెట్టడంతో తుపానులు పునరావృతం అయ్యే అవకాశం ఉంది. * మానవీయ కార్యక్రమాలకు ఆటంకం ఏర్పడుతుంది.



రచయిత: ఈదుబిల్లి వేణుగోపాల్

# 'భూమి కదలికలను నేను చూశాను!'

## ఆధునిక యుగారంభం

చరిత్రను, మానవ సమాజ వికాసాన్ని మేలిమలుపులు తిప్పిన కీలక మార్పులెన్నింటికో ఐరోపా వేదికగా నిలిచింది. పదిహేనో శతాబ్దంలో కాన్‌స్టాంటినోపుల్ మార్గం మూసుకుపోవడంతో భారత్‌తో పాటు ఇతర ఆసియా దేశాలకు సముద్ర మార్గాన్ని కనిపెట్టే కార్యక్రమాన్ని ఐరోపా మొదలు పెట్టింది. రైతుల తిరుగుబాటుతో అక్కడి సమాజంలో బానిసత్వం అంతమైంది. అచ్చుయంత్రం అద్భుత ఆవిష్కరణగా నిలిచింది. సాంస్కృతిక పునరుజ్జీవంతో మత ప్రాధాన్యం తగ్గి మానవతావాదం, తార్కికవాద దృక్పథాలు శరవేగంగా వ్యాపించాయి. సంక్షేమ రాజ్యం భావన ఆవిర్భవించింది. కళాకారుల నైపుణ్యంతో అద్భుత కళాఖండాలు రూపుదిద్దుకున్నాయి. విజ్ఞానదాయక ఆలోచనలకు, అదే సమయంలో వలసవాద ధోరణులకు నాంది పలికిన నాటి పరిణామక్రమాన్ని పరీక్షార్థులు అధ్యయనం చేయాలి. ఆధునిక యుగానికి దారితీసిన అప్పటి సామాజిక, మత, రాజకీయ సంస్కరణలు, వైజ్ఞానిక ఆవిష్కర్తలు, సంస్కరణవాదులు, వెలువడిన రచనల గురించి తెలుసుకోవాలి.


గూటెన్‌బర్గ్ మొదటిసారిగా ముద్రణ యంత్రంపై బైబిల్‌ను ముద్రించినప్పటి దృశ్యానికి చిత్రరూపం

## డీఎస్సీ 2025 - చరిత్ర

1. సాంస్కృతిక పునరుజ్జీవనం అంటే...?
   1) ప్రాచీన గ్రీకు సంస్కృతిని వెలుగులోకి తెచ్చి ప్రాచుర్యం కల్పించడం.
   2) ప్రాచీన రోమన్ సంస్కృతిని వెలుగులోకి తెచ్చి ప్రాచుర్యం కల్పించడం.
   3) ఫ్యూడలిజం యొక్క సామాజిక వ్యవస్థను పునరుద్ధరించడం
   4) 1, 2

2. కిందివాటిని జతపరచండి.

| | |
|---|---|
| ఎ) జాకబ్ బర్క్‌హార్డ్ | 1) ది సివిలైజేషన్ ఆఫ్ ది రినైసాన్స్ ఇటలీ |
| బి) మాకియవెల్లి | 2) ది ప్రిన్స్ |
| సి) డాంటే | 3) డివైన్ కామెడీ |
| డి) థామస్ మోర్ | 4) యుటోపియా |

   1) ఎ-1, బి-2, సి-3, డి-4
   2) ఎ-4, బి-2, సి-3, డి-1
   3) ఎ-1, బి-3, సి-2, డి-4
   4) ఎ-1, బి-3, సి-4, డి-2

3. కిందివాటిలో గణతంత్ర ప్రభుత్వాలు ఉన్న నగరాలేవి?
   1) ఫ్లోరెన్స్ 2) వెనిస్ 3) 1, 2 4) రోమ్

4. కాన్‌స్టాంటినోపుల్‌ను తురష్కులు ఆక్రమించిన సంవత్సరం?
   1) 1453 2) 1456 3) 1120 4) 1470

5. కింది వాటిలో సరికాని వాక్యాన్ని గుర్తించండి.
   1) ఎరాస్మస్ 'ప్రెయిస్ ఆఫ్ ఫాలి' అనే గ్రంథాన్ని రచించాడు.
   2) డొనాటెల్లో వాస్తవ పరిమాణంలో శిల్పాలు చెక్కి కొత్త దారి చూపించాడు.
   3) ఆండ్రియాస్ వెసాలియస్ మనిషి శరీరాన్ని కోసిన మొదటి వ్యక్తి.
   4) కాన్‌స్టాంటినోపుల్ పతనం 1543లో జరిగింది.

6. పునరుజ్జీవన కాలంలో ఇటలీ మానవతావాద సంస్కృతి వేగంగా వ్యాపించడానికి తోడ్పడిన అంశం ఏది?
   1) చర్చి 2) ముద్రిత పుస్తకాలు
   3) ఫ్యూడలిజం 4) పైవన్నీ

7. క్యాథలిక్ చర్చికి వ్యతిరేకంగా ఎవరు చేసిన ఉద్యమాన్ని ప్రొటెస్టెంట్ సంస్కరణవాదంగా వ్యవహరిస్తారు?
   1) మార్టిన్ లూథర్ 2) ఉల్రిచ్ జ్వింగ్లి
   3) జాన్ కాల్విన్ 4) లయోలా

8. 'భూమి కదలికలను నేను చూశాను' అని అన్నది ఎవరు?
   1) రోజర్ బాకన్ 2) గెలీలియో
   3) కోపర్నికస్ 4) మెర్కేటర్

9. ఎవరి అనుచరులను 'జెస్యూట్లు' అంటారు?
   1) కాల్విన్ 2) ఇగ్నేషియస్ లయోలా
   3) జ్వింగ్లి 4) మార్టిన్ లూథర్

10. కింది వాటిలో అసత్యవాక్యాన్ని గుర్తించండి.
    1) చైనీయులు కాగితాన్ని కనిపెట్టారు.
    2) జోహాన్స్ గూటెన్‌బర్గ్ ముద్రణ యంత్రాన్ని కనుగొన్నాడు.
    3) ముద్రిత పుస్తకాల వల్ల ప్రజల్లో చదివే అలవాటు తగ్గింది.
    4) గుండెకి, రక్త ప్రసరణకి మధ్య సంబంధాన్ని విలియం హార్వే కనుగొన్నాడు.

11. 'భూకేంద్రక సిద్ధాంతం' అసత్యం అని నిరూపించి భూమి ఒక గ్రహం మాత్రమే అని పేర్కొన్నది ఎవరు?
    1) గెలీలియో 2) న్యూటన్
    3) కోపర్నికస్ 4) రోజర్ బాకన్

12. భూకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
    1) రోజర్ బాకన్ 2) మార్టిన్ లూథర్
    3) ఉల్రిచ్ జ్వింగ్లి 4) టాలమీ

13. పురాతన కాలంలో యూరప్ ఏ సామ్రాజ్య ఆధిపత్యంలో ఉంది?
    1) ఒట్టోమాన్ 2) రోమన్ 3) గ్రీక్ 4) పైవన్నీ

14. ఏ సంవత్సరంలో రైతాంగం చేసిన తిరుగుబాటుతో ఇంగ్లండ్‌లో బానిసత్వం అంతమైంది?
    1) 1281 2) 1381 3) 1481 4) 1581

15. సాంస్కృతిక పునరుజ్జీవనం ఏ ఖండంలో మొదలైంది?
    1) యూరప్ 2) ఉత్తర అమెరికా
    3) ఆఫ్రికా 4) ఆసియా

16. భారతదేశానికి సముద్రమార్గం కనుగొన్నది?
    1) వాస్కోడిగామా 2) కొలంబస్
    3) అమెరిగో వెస్పూచి 4) డిరాజియో

17. ఏ శతాబ్దం నుంచి 'పునరుజ్జీవనం' పదాన్ని వాడుతున్నారు?
    1) 15వ శతాబ్దం 2) 16వ శతాబ్దం
    3) 18వ శతాబ్దం 4) 19వ శతాబ్దం

18. ఇటలీలో ఏ శతాబ్దం నుంచి ఏ శతాబ్దం వరకు మానవతా సంస్కృతి వికసించింది?
    1) 12-13 2) 13-14 3) 14-17 4) 17-19

19. పునరుజ్జీవన కాలంలో వెనీస్, జినోవా నగరాల గురించి సరైన వాక్యాలను గుర్తించండి.
    1) యూరప్‌తో పోలిస్తే ఇవి భిన్నంగా ఉండేవి.
    2) మతగురువులు రాజకీయ ఆధిపత్యం చెలాయించేవారు కాదు.
    3) బలమైన ఫ్యూడల్ భూస్వాములు ఇక్కడ లేరు.
    4) పైవన్నీ సరైన వాక్యాలే.

20. పురాతన గ్రీకు సాహిత్యం వేటికి సంబంధించినది?
    1) మనిషి స్వభావం 2) మనిషి ఆసక్తి
    3) 1, 2 4) మతానికి చెందినది

21. ఇటలీలో ముందుగా మొదలైన మానవతావాదం తర్వాత ఏయే దేశాలకు విస్తరించింది?
    1) ఫ్రాన్స్ 2) ఇంగ్లండ్
    3) నెదర్లాండ్స్ 4) పైవన్నీ

22. మోనాలిసా చిత్రపటాన్ని గీసింది ఎవరు?
    1) లియోనార్డో డావిన్సీ 2) రాఫెల్
    3) మైఖెలాంజెలో 4) ఎరాస్మస్

23. ఏ సంవత్సరంలో గూటెన్‌బర్గ్ మొదటిసారిగా తాను కనుగొన్న ముద్రణ యంత్రంపై 150 బైబిల్స్‌ని ముద్రించాడు?
    1) 1453 2) 1455 3) 1451 4) 1543

24. 'సాహిత్య అధ్యయనం వల్ల మహిళలకు ఎలాంటి లాభం, గౌరవం లభించకపోయినప్పటికీ ప్రతిఒక్క మహిళ వీటిని తప్పనిసరిగా చదవాలి' అని అన్నది ఎవరు?
    1) కాసాండ్ర ఫెడేల్ 2) ఇసాబెల్లా డి ఎస్టే
    3) మేరీ ఆంటువానెట్ 4) కాసాండ్ర ఎస్టే

25. మతగురువులు పాపప్రక్షాళన కోసం వినియోగించిన పద్ధతి?
    1) పన్నులు వసూలు చేయడం 2) అధిక ధరలు
    3) పాప పరిహారపత్రాలు అమ్మడం
    4) బైబిల్ అమ్మడం

26. మార్టిన్ లూథర్ క్యాథలిక్ చర్చికి వ్యతిరేకంగా ప్రచారోద్యమాన్ని ఏ సంవత్సరంలో మొదలుపెట్టారు?
    1) 1751 2) 1571 3) 1577 4) 1517

27. 'శరీర నిర్మాణశాస్త్రం' పుస్తకాన్ని రాసింది ఎవరు?
    1) థామస్‌మూర్ 2) మెర్కేటర్
    3) వెసాలియస్ 4) ఏదీకాదు

28. జాకబ్ ఒక్‌హర్డ్ ఏ దేశానికి చెందినవాడు?
    1) స్విట్జర్లాండ్ 2) ఇంగ్లండ్
    3) జర్మనీ 4) జపాన్

29. సాంస్కృతిక పునరుజ్జీవనానికి తొలికేంద్రం ఏది?
    1) రోమ్ 2) ఫ్లారెన్స్ 3) వెనీస్ 4) లోరైన్

30. మానవతావాదం ఉద్దేశం?
    1) మనిషిని న్యాయశాస్త్ర కోవిదుడుగా చేయడం.
    2) మానసిక వికాసాన్ని అందించడం.
    3) మానసికంగా, శారీరకంగా వ్యక్తిని దృఢపరచడం.
    4) సాహిత్య అవగాహన కల్పించడం.

31. "మానవతావాదం మతపరమైనది కాదు. అది వ్యక్తి సాంఘిక, వ్యక్తి నైపుణ్యానికి చెందినది" అని చెప్పినవారు?
    1) సిసిరో 2) మాకియవెల్లి
    3) బ్రమాంటే 4) బ్రూణలెస్చి

32. మాకియవెల్లి ప్రకారం....?
    1) రాచరిక అధికారాన్ని ప్రశ్నించడం పెద్దనేరం.
    2) రాజ్యం మతానికి ప్రాధాన్యతను ఇవ్వాలి.
    3) రాజు ప్రజల నుంచి ఎన్నికయ్యారు. అందుకే రాజ్యం సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలి.
    4) పైవన్నీ

33. పెట్రార్క్‌కు సంబంధించి సరికానిది?
    1) ఈయన పునరుజ్జీవన ఉద్యమ పితామహుడు.
    2) మానవుని సుఖసంతోషాలకు అధిక ప్రాధాన్యత ఇచ్చాడు.
    3) చరిత్ర రాతప్రతులను భద్రపరిచేవాడు.
    4) ఈయన 'ది లాస్ట్ సప్పర్' అనే చిత్రాన్ని గీశాడు.

34. బొకాషియా రచించిన గ్రంథాల్లో మానసిక శాస్త్రానికి సంబంధించింది?
    1) ఫియామెట్టా 2) డి కామెరాన్
    3) డివైన్ కామెడీ 4) ఏదీకాదు

35. స్పెయిన్ సాంస్కృతిక పునరుజ్జీవనానికి ఆద్యుడు అని ఎవరిని పిలుస్తారు?
    1) థామస్‌మోర్ 2) ఎరాస్మస్
    3) సర్వాంటెస్ 4) మార్టిన్ లూథర్

36. 'సొసైటీ ఆఫ్ జీసస్'ను స్థాపించింది ఎవరు?
    1) మార్టిన్ లూథర్
    2) ఇగ్నేషియస్ లయోలా
    3) హెన్రీ-111 4) బార్డిలోమియో డయాజ్


కోపర్నికస్


గెలీలియో

37. ప్రార్థించే చేతులు అనే పేరుతో చిత్రాన్ని వేసిన వ్యక్తి ఎవరు?
    1) లారింజో గిబర్టి 2) ఆండ్రియస్ వెసాలస్
    3) డ్యూరర్ 4) మైఖెలాంజెలో

38. కిందివాటిలో లియోనార్డో డావిన్సీకి సంబంధం లేనిది ఏది?
    1) మోనాలిసా చిత్రం 2) ది లాస్ట్ సప్పర్ చిత్రం
    3) ఫ్లయింగ్ మిషన్ 4) ఫ్లారెన్స్‌లో డ్యూమా

39. మైఖెలాంజెలోకు చెందనిది?
    1) పైటాశిల్పం
    2) సెయింట్‌పీటర్స్ చర్చిపై గుండ్రటి పైకప్పు
    3) డేవిడ్ శిల్పం 4) గట్టమెలాటా విగ్రహం

40. డొనాటెల్లోకు సంబంధించి సరైనది?
    1) ఈయన ఫ్లారెన్స్‌కు చెందినవాడు.
    2) గట్టమెలాట అశ్విక విగ్రహాన్ని రూపొందించాడు.
    3) గట్టమెలాట విగ్రహాన్ని కాంస్యంతో చేశాడు.
    4) పైవన్నీ సరైనవే



రచయిత: కాకులూరు వెంకటేశ్వర్లు

### సమాధానాలు

1-4, 2-1, 3-3, 4-1, 5-4, 6-2, 7-1, 8-2, 9-2, 10-3, 11-3, 12-4, 13-2, 14-2, 15-1, 16-1, 17-4, 18-3, 19-4, 20-3, 21-4, 22-1, 23-2, 24-1, 25-3, 26-4, 27-3, 28-1, 29-2, 30-3, 31-1, 32-3, 33-4, 34-1, 35-3, 36-2, 37-3, 38-4, 39-4, 40-4.

(c) eenadu

## చిత్రశ్రేణి

**పోటీపరీక్షల్లో రీజనింగ్ విభాగం నుంచి చిత్రశ్రేణికి సంబంధించిన ప్రశ్నలు అడుగుతుంటారు. ఇందులో ఒక చిత్రాన్ని ఇచ్చి, దాన్ని పలు భాగాలుగా విభజిస్తారు. ఒక భాగంలో ఖాళీ ఏర్పర్చి, ప్రశ్న గుర్తు ఇస్తారు. మిగతా భాగాలను సంతృప్తిపరిచేలా అభ్యర్థి ఐచ్ఛికాల్లో ఒకదాన్ని ఎంచుకోవాల్సి ఉంటుంది. ఈ విధమైన ప్రశ్నలు చూడటానికి సులభంగానే ఉన్నా పరీక్షార్థులను కొన్నిసార్లు గందరగోళానికి గురిచేస్తాయి. నిశిత పరిశీలనతోనే ఈ రకమైన ప్రశ్నలకు సమాధానాలు కనుక్కోవచ్చు.**



పోటీ పరీక్షల ప్రత్యేకం
రీజనింగ్

# నిశిత పరిశీలనతోనే సమాధానం సాధ్యం

సూచన (ప్ర. 1 – 7): కింది ప్రశ్నల్లో '?' గుర్తు ఉన్న స్థానంలో వచ్చే చిత్రాన్ని గుర్తించండి.

1.


సాధన:


**సమాధానం: 2**

2.


సాధన:


**సమాధానం: 1**

3.


సాధన:


**సమాధానం: 4**

4.


సాధన:


**సమాధానం: 3**

5.


సాధన:


**సమాధానం: 4**

6.


సాధన:


**సమాధానం: 4**

7.


సాధన:


**సమాధానం: 3**





సాధన:


**సమాధానం: 4**



రచయిత
బూసర గణేష్,
విషయ నిపుణులు

## 586 Word of the Day

### *Delusion*

***Telugu meaning:*** భ్రాంతి, మాయ

***English meaning:*** The word delusion (డెల్యూషన్) is a noun that describes a false belief or impression, often held despite contrary evidence.

***Synonyms:*** Misconception, Illusion

***Antonyms:*** Reality, Truth

***Usage:*** **1.** He lived under the delusion that he was a great singer, even though no one enjoyed his performances.

**2.** Her belief that she could succeed without effort was nothing, but a delusion.

## కరెంట్ అఫైర్స్



కలకత్తా హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జోయ్‌మల్యా బాగ్చీ 2025, మార్చి 10న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా నియమితులయ్యారు. ఈ విషయాన్ని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్‌రామ్ మేఘ్‌వాల్ వెల్లడించారు. ఆయన సుప్రీంకోర్టులో ఆరేళ్లకు పైగా సేవలందించనున్నారు. జస్టిస్ బాగ్చీ ప్రమాణం తర్వాత సుప్రీంకోర్టులో న్యాయమూర్తుల సంఖ్య 33కు చేరుకుంటుంది. హైకోర్టు న్యాయమూర్తుల పదవీ విరమణ వయసు 62 కాగా, సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు 65 ఏళ్లు.



అభ్యుదయ రచయితల సంఘం అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పెనుగొండ లక్ష్మీనారాయణ కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు-2024 అందుకున్నారు. 2025, మార్చి 8న సాహిత్య అకాడమీ అధ్యక్షుడు మాధవ్ కౌశిక్ చేతులమీదుగా అవార్డు స్వీకరించారు. లక్ష్మీనారాయణ రచించిన 36 ప్రగతిశీల వ్యాసాల సంకలనం 'దీపిక'కు ఈ అవార్డు వరించింది. సాంస్కృతిక పునరుజ్జీవ ఉద్యమం, సాంస్కృతిక విధాన ఆవశ్యకత, తెలంగాణ సాయుధ పోరాట సమయంలో ఆంధ్రప్రదేశ్ కవులు, రచయితల సంఘీభావంలాంటి సంక్లిష్ట వ్యాసాలు 'దీపిక'లో ఉన్నాయి.



విఖ్యాత సంగీత విద్వాంసులు గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (76 ఏళ్లు) 2025, మార్చి 9న తిరుపతిలో మరణించారు. ఆయన వెయ్యికి పైగా అన్నమయ్య కీర్తనలు స్వరపరిచి, ఆలపించారు. గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ 1948 నవంబరు 9న రాజమహేంద్రవరంలో జన్మించారు.



రైల్వే (సవరణ) బిల్లు 2024కు రాజ్యసభ మూజువాణి ఓటుతో 2025, మార్చి 10న ఆమోదముద్ర వేసింది. ఈ బిల్లును 2024, డిసెంబరు 11న లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లు 1905 నాటి రైల్వే చట్టం స్థానంలో అమల్లోకి వస్తుంది. రైల్వే బోర్డు మరింత స్వతంత్రంగా వ్యవహరించడానికి, దాని పనితీరును మెరుగు పరచడానికి ఇది దోహదపడుతుందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

మరిన్ని కరెంట్ అఫైర్స్ కోసం క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## దండి మార్చ్ డే

మార్చి 12
చరిత్రలో ఈనాడు

భారతదేశంలో ఏటా మార్చి 12న 'దండి మార్చ్ డే'గా నిర్వహిస్తారు. 1930లో ఇదే రోజున మహాత్మా గాంధీ ఉప్పుపై పన్ను శాసనాన్ని వ్యతిరేకిస్తూ యాత్ర ప్రారంభించారు. ఆయన 79 మంది అనుచరులతో కలిసి సబర్మతి ఆశ్రమం నుంచి గుజరాత్ పశ్చిమ తీరంలోని దండి గ్రామానికి కాలినడకన బయలుదేరారు. దీన్నే శాసనోల్లంఘన ఉద్యమం అని కూడా అంటారు. ఏప్రిల్ 6న ఆయన తన అనుచరులతో దండి చేరుకున్నారు. వారు అక్కడ కొంత ఉప్పు తయారుచేసి శాసనధిక్కారానికి పాల్పడ్డారు. ఈ శాసనోల్లంఘన ఉద్యమం భారతీయుల్లో స్వతంత్ర కాంక్షను రగిల్చింది. తర్వాతి కాలంలో భారత జాతీయోద్యమానికి స్ఫూర్తిగా నిలిచింది.

**ఉద్యమ నేపథ్యం:**

- బ్రిటిష్ కాలంలో ఉప్పు తయారీపై ప్రభుత్వానికే గుత్తాధిపత్యం ఉండేది. ప్రజలెవరూ దీన్ని తయారు చేయకూడదు. దానిపై పన్ను కూడా ఉండేది. భారతీయులందరికీ ఉప్పు నిత్యావసర ఆహార పదార్థం. దీంతో ప్రభుత్వానికి వచ్చే ఆదాయం కూడా ఎక్కువగానే ఉండేది.



## జనరల్ స్టడీస్ - ఇండియన్ జాగ్రఫీ

### భారతదేశ భౌగోళిక స్వరూపాలు

**భారతదేశాన్ని ఉపఖండంగా పేర్కొంటారు. దీనికి ఉత్తరాన హిమాలయాలు, తూర్పున బంగాళాఖాతం, పశ్చిమాన అరేబియా సముద్రం, దక్షిణాన హిందూ మహాసముద్రం ఎల్లలుగా ఉన్నాయి. మన దేశంలో అత్యంత పురాతన పీఠభూములు, నవీన ముడత పర్వతాలు, నిక్షేపణ మైదానాలు, అవశిష్ట పర్వతాలు, తీరప్రాంత మైదానాలు, ఎడారులు ఉన్నాయి.**




### వర్గీకరణ

భారతదేశ భౌతిక లక్షణాలను కింది భౌగోళిక విభాగాలుగా వర్గీకరించారు. అవి:

- హిమాలయ పర్వతాలు
- బృహత్తర మైదానాలు
- ద్వీపకల్ప పీఠభూమి
- భారత ఎడారి
- తీరమైదానాలు
- ద్వీపసముదాయం/ దీవులు

భారతదేశంలోని ట్రాన్స్ హిమాలయాలు, కారకోరం శ్రేణుల్లోని ముఖ్యమైన కనుమలు, బృహత్ మైదానాలు – భౌగోళిక విభజన, దక్కన్ పీఠభూమి, పశ్చిమ – తూర్పు కనుమలు, భారతదేశ తీరరేఖ/ తీరమైదానాలు, ద్వీప సముదాయం/ దీవులు మొదలైన అంశాలతో సహా పూర్తి సమాచారం ఈ-బుక్ రూపంలో 'ఈనాడు ఈప్రతిభ జనరల్ స్టడీస్ ఈ-బుక్స్' కోర్సులో అందుబాటులో ఉంది. మరిన్ని వివరాలకు క్యూఆర్ కోడ్ స్కాన్ చేయండి.

## Latest Updates

### *Specialist Officer Posts*

Punjab National Bank (PNB), Delhi is inviting applications for the Specialist Officer posts. The total number of posts is 350. The application fee is Rs.1000. Eligible candidates can apply online before 24 March 2025.

### *Quality Control Officer Posts*

Indian Oil Corporation Limited (IOCL) invites applications for the Quality Control Officer posts. The total no. of posts is 97. The application fee is Rs. 600. Eligible candidates can apply online before 21 March 2025.

### *Field Supervisors*

Power Grid Corporation of India Limited in Maharashtra is inviting applications for the Field Supervisor posts on contractual basis. The total no. of posts is 28. The application fee is Rs. 300. The last date for online applications is 25 March 2025.

### *Did You Apply..?*

***Today (March 12) is the last date for the following jobs.***

- IDBI PGDBF 2025-26 Recruitment - 650 posts.
  ***Eligibility:*** Graduate Degree.
- 115 Managerial posts PGCIL, New Delhi.
  ***Eligibility:*** BE, B.Tech, B.Sc.

*For more information and other notifications - scan QR code*

## Bank Exams
### *English*

## *Reading Comprehension*

***Directions (Qs.1-5):*** *Read the following passage carefully and answer the questions given after reading it. Certain words/phrases have been printed in bold to help you locate them while answering some of the questions.*

Wildlife conservation plays a crucial role in maintaining ecological balance and ensuring sustainable economic development in India. With its vast and diverse range of flora and fauna, India is home to several unique and endangered species, making conservation efforts vital for preserving biodiversity. The interconnectedness of wildlife with the environment influences natural ecosystems, agriculture, and even climate stability. Protecting wildlife is not just about saving individual species but about **preserving** entire ecosystems that support life on Earth. Wildlife contributes significantly to ecosystem stability by regulating prey populations, supporting pollination, and maintaining genetic diversity. Large predators, such as tigers and leopards, help control herbivore populations, preventing overgrazing and ensuring the health of forests. Similarly, pollinators like bees, butterflies, and birds play an essential role in the reproduction of various plant species, supporting agricultural productivity and food security. **Forests that serve as habitats for wildlife act as carbon sinks, helping .......... climate change, while wetlands provide critical ecosystem services such as water purification, groundwater recharge, and flood control.** The loss of any species disrupts the delicate balance of nature, leading to unforeseen ecological consequences. Beyond its ecological benefits, wildlife conservation is also essential for economic sustainability, particularly through eco-tourism, which generates employment and revenue for local communities. National parks and wildlife sanctuaries such as Jim Corbett, Kaziranga, Ranthambore, and Sundarbans attract millions of visitors annually, contributing significantly to the tourism industry. This influx of tourists supports local businesses, including hotels, restaurants, and transportation services, providing livelihoods for thousands of people. Many Indigenous communities benefit directly from conservation efforts through eco-tourism initiatives, reducing their dependence on environmentally destructive activities such as deforestation and poaching. Additionally, biodiversity is critical for agriculture and medicine, as forests provide medicinal plants that contribute to both traditional and modern pharmaceutical industries. Many life-saving drugs are derived from plant and animal species found in forests, highlighting the importance of preserving these natural resources. Furthermore, conserving genetic diversity in wildlife allows scientists to develop more **resilient** crop varieties, which can withstand the impacts of climate change, pests, and diseases. Sustainable use of forest products, including honey, medicinal herbs, and timber, provides economic benefits to rural populations while promoting conservation initiatives.

**1.** What could be a suitable title for the passage?
A) The Significance of Wildlife Conservation in India's Future
B) The Role of Tourism in India's Wildlife Protection
C) Challenges of Wildlife Conservation on India's Economy
D) The Impact of Industrialization on India's Biodiversity
E) Climate Change and Its Effect on Wildlife

**2.** Choose the word that best matches the meaning of "preserving" in the passage.
A) Ignoring B) Destroying
C) Protecting D) Abandoning
E) Reducing

**3.** Select the word that appropriately fills the blank in the sentence:
A) worsen B) increase C) intensify
D) stimulate E) mitigate

**4.** What word represents the opposite meaning of "resilient" as used in the passage?
A) Adaptable B) Strong C) Durable
D) Fragile E) Robust

**5.** How does eco-tourism contribute to wildlife conservation, as mentioned in the passage?
A) It helps protect people by reducing deforestation.
B) It generates employment and revenue for local communities.
C) It replaces traditional agricultural practices.
D) It eliminates human-wildlife conflicts.
E) It increases industrial growth in protected areas.

*Scan the QR code for Key*

**Writer**
*P. Manoj Kumar, Subject Expert*

(c) eenadu

# అదిరే కెరియర్‌కు..

# హైడ్రోజన్ టెక్నాలజీ!



హైడ్రోజన్.. మీథేన్‌కు చక్కటి ప్రత్యామ్నాయమైన సహజ వాయువు. విశ్వంలో అధికంగా లభించే మూలకం. భూమ్మీద నీరు, మొక్కలు, జంతువులు, మనుషుల్లో.. అధిక స్థాయిలో హైడ్రోజన్ పరమాణువులు ఉంటాయి. దీన్ని నేచురల్ గ్యాస్, న్యూక్లియర్ పవర్, బయోగ్యాస్, రెన్యూవబుల్ పవర్ రిసోర్సుల నుంచి సేకరించే వీలుంది. ఇలా సేకరించిన హైడ్రోజన్‌ను గృహ, వ్యాపార అవసరాలకు వినియోగించడంలో నిపుణుల అవసరం ఉంటుంది.

**'పరిశుభ్రమైన శక్తి':** నేచురల్ గ్యాస్‌లో మీథేన్ వాయువే ప్రధానమైన వనరు. ఇది పూర్తిగా సహజమైనదే అయినప్పటికీ దీన్ని కాల్చేటప్పుడు వేడిమి పుట్టడంతోపాటుగా కార్బన్ డయాక్సైడ్, ఇతర విష వాయువులు అనుబంధంగా విడుదలై గాలిలో కలుస్తాయి. ఇది వాతావరణ కాలుష్యానికి కారణమవుతోంది. కానీ హైడ్రోజన్‌ను వినియోగించేటప్పుడు ఇటువంటి సమస్య ఉండదు. అందుకే దీన్ని 'క్లీన్ ఎనర్జీ రిసోర్స్'గా పిలుస్తున్నారు. పర్యావరణాన్ని కాపాడుకోవడం కోసం, రాబోయే యాభై ఏళ్లలో పూర్తిగా కర్బన ఉద్గారాలను అరికట్టడం కోసం ప్రపంచవ్యాప్తంగా అనేక రకాలైన హైడ్రోజన్ ఉత్పత్తి విధానాలు అభివృద్ధి చెందాయి. ఇవి మన దేశంలోనే కాక ఇతర దేశాల్లోనూ యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నాయి.

> పీఎన్జీ, ఎల్పీజీతో గ్రీన్ హైడ్రోజన్ బ్లెండింగ్ జరిపే యూనిట్‌ను తొలిసారిగా తిరుపతిలో హీరో ఫ్యూచర్ ఎనర్జీస్ సంస్థ ప్రారంభించింది. వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడితో మొదలైన ఈ సంస్థ సుమారు 2 వేల మందికి ఉద్యోగాలు కల్పించేందుకు సిద్ధం అవుతోంది. ఏడాదికి 25 టన్నుల గ్రీన్ హైడ్రోజన్‌ను ఉత్పత్తి చేయనుందీ ప్లాంట్. ఇటీవలే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ ప్లాంట్‌ను వర్చువల్‌గా ప్రారంభించారు

**కూర్చుని తింటే కొండలైనా కరిగిపోయినట్టే.. ఖనిజ వనరులను శక్తిఉత్పాదన కోసం వాడేకొద్దీ అవీ అడుగంటిపోతాయి. ఇదే సందర్భంలో ఇలా ఖనిజాలను వాడటం వల్ల విడుదలయ్యే కర్బన ఉద్గారాల కారణంగా వాతావరణ మార్పులు సంభవించి మానవాళి అనేక ఉత్పాతాలను ఎదుర్కొంటోంది. ఈ రెండు సమస్యలకూ సరైన పరిష్కారమే 'పునరుత్పాదక శక్తి (రెన్యూవబుల్ ఎనర్జీ)'. అందునా ఈ రంగంలో ఎన్నో అవకాశాలను మోసుకొస్తోంది 'హైడ్రోజన్ టెక్నాలజీ'.**

★ హైడ్రోజన్‌ను హీట్ జనరేషన్, ప్రొపల్షన్, పవర్ జనరేషన్.. ఇతర కెమికల్ ప్రక్రియలు, మెటీరియల్ ఉత్పత్తిలో వినియోగిస్తారు. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే పవర్ వెహికల్స్‌లో ఉపయోగిస్తున్నారు. కానీ పెద్దస్థాయి వ్యాపారాల్లో ఇంకా పూర్తిగా వినియోగంలోకి రాలేదు. దీన్ని భారీస్థాయి అవసరాలకు వాడేటప్పుడు నిల్వ చేయడం అంత సులభం కాదు. ఇందుకోసం స్థిరమైన మౌలిక సదుపాయాలు పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయలేదు. రవాణాలోనూ అన్ని జాగ్రత్తలు తీసుకోవడం అవసరం. అందుకే అడుగడుగునా నిపుణుల పర్యవేక్షణ కావాలి. హైడ్రోజన్ టెక్నాలజీలో తాజాగా జరుగుతున్న మార్పులు నూతన అవకాశాలను వెలికి తీస్తూ ఆవిష్కరణలను ముందుకు తీసుకువెళ్తున్నాయి. విదేశాల్లో ఎగుమతుల విషయంలోనూ ఈ అంశం ముందు వరుసలో ఉంది.

### ఇంజినీరింగ్ పరిధిలో..

1 **ఎలక్ట్రికల్ ఇంజినీర్:** ఎలక్ట్రిక్ పరికరాలు, సిస్టమ్స్ రూపకల్పన, అభివృద్ధి, పరీక్షించడం.. తద్వారా హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, వాడకం పూర్తిచేయడం వంటి పనులు నిర్వహిస్తుంటారు.

2 **మెకానికల్ ఇంజినీర్:** హైడ్రోజన్ ఫ్యూయల్ సెల్స్, ట్యాంకులు, ఇతర మెకానికల్ వ్యవస్థల రూపకల్పన, అభివృద్ధి చేయడంలో వీరు పాలుపంచుకుంటారు.

3 **ప్రాసెస్ ఇంజినీర్:** హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, డెలివరీ కోసం ప్రక్రియలు సిద్ధం చేస్తారు. ఈ క్రమంలో భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తూ ప్రమాణాలు పాటిస్తారు.

4 **ప్రాజెక్ట్ ఇంజినీర్/మేనేజర్:** హైడ్రోజన్ టెక్నాలజీ ప్రాజెక్టుల తాలూకా ప్లానింగ్, ఎగ్జిక్యూషన్, పూర్తిచేయడం వంటివి పరిశీలిస్తారు. ఇందులోనే ప్లాంట్ నిర్మాణం, మౌలిక సదుపాయాల అభివృద్ధి.

### ప్రత్యేకంగా..

**హైడ్రోజన్ స్పెషలిస్ట్:** రెన్యూవబుల్ టెక్నాలజీ ప్రాజెక్టుల్లో హైడ్రోజన్ టెక్నాలజీ సంబంధ పనితీరును నిర్దేశించడం, నిర్వహించడం, పరిశీలించడం వంటివి చేస్తారు.

**ఫ్యూయల్ సెల్ ఇంజినీర్:** వివిధ అప్లికేషన్ల కోసం హైడ్రోజన్‌ను విద్యుత్తుగా మార్చే ఫ్యూయల్ సెల్స్ డిజైన్ చేయడం, అభివృద్ధి చేయడం చేస్తారు.

**హైడ్రోజన్ డెలివరీ స్పెషలిస్ట్ :** హైడ్రోజన్ ఫ్యూయల్‌ను రవాణా చేసే సందర్భంలో లాజిస్టిక్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ పరిశీలిస్తారు.

### రిసెర్చ్, అనాలిసిస్..

**రిసెర్చ్ అనలిస్ట్:** హైడ్రోజన్ టెక్నాలజీ, మార్కెట్ ట్రెండ్స్, పాలసీ వంటి అంశాల మీద పరిశోధన చేస్తారు.

**శాస్త్రవేత్త:** హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, వినియోగంలో టెక్నాలజీ ఉపయోగం మీద పరిశోధనలు నిర్వహిస్తారు.

### ఏం చదవాలి?

ఈ రంగంలో రాణించేందుకు గ్రాడ్యుయేషన్ స్థాయిలో రెన్యూవబుల్ ఎనర్జీ, కెమికల్ ఇంజినీరింగ్, ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్.. చదువుకుని ఉండాలి. హైడ్రోజన్ ఉత్పత్తి, నిల్వ, వినియోగంలో ఉపయోగించే టెక్నాలజీ మీద పట్టు అవసరం. పాలసీ - రెగ్యులేషన్, భద్రత అంశాలు, విపణి, బృందాన్ని నడిపించడం వంటివాటిపై అవగాహన ఉండాలి. దేశంలోని అన్ని ప్రముఖ ఇన్‌స్టిట్యూట్లు దీనికి సంబంధించిన కోర్సులు అందిస్తున్నాయి. ప్రాథమిక అవగాహన కోసం వివిధ ఆన్‌లైన్ లెర్నింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో సైతం కోర్సులు నేర్చుకోవచ్చు.

★ రెన్యూవబుల్ ఎనర్జీ రంగంలో హైడ్రోజన్ టెక్నాలజీ పాత్ర పెరుగుతున్నకొద్దీ.. ఇందులో నాణ్యమైన నిపుణుల అవసరం పెరుగుతోంది. డీకార్బనైజేషన్ కోసం, అలాగే వివిధ ఇంజినీరింగ్, రిసెర్చ్, ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్‌లో ఈ స్కిల్స్ ఉన్నవారు ముఖ్యపాత్ర పోషించనున్నారు.

★ ఈ కోర్సుల్లో గ్రీన్ హైడ్రోజన్ ప్రాథమిక అంశాలు, ఎలక్ట్రోసిస్ టెక్నాలజీ, హైడ్రోజన్ నిల్వ - వినియోగం, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ డిజైన్ - నిర్వహణ.. ఇంకా మరెన్నో నేర్పిస్తారు. సర్టిఫికేషన్ అనంతరం ఇంటర్న్‌షిప్, ఉద్యోగాల కోసం ప్రయత్నించవచ్చు.

# వికాసానికి పాఠాలు

**బ్రయాన్ ట్రేసీ రాసిన 'క్రియేటివిటీ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్' యువతీ యువకులకూ, విద్యార్థులకూ మార్గదర్శకంగా నిలుస్తుంది. ఈ పుస్తకం సాధారణ, సంక్లిష్ట సమస్యలను సమర్థంగా ఎలా పరిష్కరించుకోవాలో, సృజనాత్మక ఆలోచనల ద్వారా విజయాన్ని ఏ విధంగా సాధించాలో వివరిస్తుంది.**




సమస్యలను అవకాశాలుగా చూడడం, సృజనాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడం, స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం, సమయపాలన లాంటివి అనుసరిస్తే జీవితంలో, కెరియర్‌లో ఉన్నతంగా ఎదగవచ్చునని రచయిత ప్రబోధిస్తారు. ఈ పుస్తకంలో చర్చించిన అంశాలను పరిశీలిద్దాం.

### సమస్యలు కాదు.. అవకాశాలు

సమస్యలను జీవితంలో అడ్డంకులుగా భావిస్తుంటాం. కానీ ప్రతి సమస్యా ఒక నూతన అవకాశాన్ని అందిస్తుంది. విద్యార్థులు ఎదుర్కొనే సమస్యలు కొత్త నైపుణ్యాలను నేర్పించగలవు. ఉదాహరణకు- ప్రాజెక్ట్ సమయంలో ఎదురయ్యే సమస్యలు సమయ నిర్వహణ, టీమ్ వర్క్, సమస్యా పరిష్కార నైపుణ్యాలను నేర్పిస్తాయి. అందుకని సమస్యల గురించి భయపడకుండా వాటిని సవాలుగా స్వీకరించాలి.

### సృజనాత్మకత

సృజనాత్మకత అనేది నైపుణ్యం. దాన్ని సాధన ద్వారా అభివృద్ధి చేసుకోవచ్చు. ప్రతిరోజూ కొత్త ఆలోచనలతో ప్రయోగాలు చేయాలి. వివిధ కోర్సులు, సెమినార్లు, వర్క్‌షాపుల్లో పాల్గొంటే.. ఆలోచనా శక్తిని వృద్ధి చేసుకోవచ్చు. సృజనాత్మక ఆలోచనలు పెంచుకుంటే అవి ఇతరుల కన్నా ముందంజలో ఉంచుతాయి.

### స్పష్టమైన లక్ష్యాలు

సమస్యా పరిష్కారంలో మొట్టమొదటి అడుగు- స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకోవడం. లక్ష్యాలు లేకుంటే ఎక్కడికి వెళ్లాలో తెలియదు. విద్యార్థులు అకడమిక్, వ్యక్తిగత, వృత్తిపరమైన లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. స్పష్టమైన లక్ష్యాలు దిశానిర్దేశం చేస్తాయి. ప్రేరణను అందిస్తాయి.

### సమస్యల విశ్లేషణ

సమస్యలను సమర్థంగా పరిష్కరించడానికి ముందుగా వాటిని విశ్లేషించడం అవసరం. సమస్యను చిన్న భాగాలుగా విభజించి, ప్రతి భాగాన్నీ విడిగా అర్థం చేసుకుంటే మరింత స్పష్టత పొందవచ్చు. ఈ విధానం చాలా ఉపయోగకరం. ఎందుకంటే ఇది సంక్లిష్ట సమస్యలను సులభతరం చేస్తుంది.

### సహకారం.. టీమ్ వర్క్

పుస్తకం

సమస్యా పరిష్కారంలో టీమ్ వర్క్, సహకారం చాలా ముఖ్యమైనవి. ఇతరులతో కలిసి పనిచేయడం ద్వారా మరింత సృజనాత్మక ఆలోచనలను పొందవచ్చు. విద్యార్థులుగా క్లాస్‌మేట్స్‌తో కలిసి ప్రాజెక్టులు, అసైన్‌మెంట్లు చేస్తూ ఈ నైపుణ్యాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు. టీమ్ వర్క్ ద్వారా మరింత ప్రభావవంతంగా పనిచేయగలరు.

### నిరంతర సాధన

సృజనాత్మకత, సమస్యా పరిష్కార నైపుణ్యాలు నిరంతర సాధన ద్వారా మెరుగుపడతాయి. ప్రతిరోజూ కొత్త విషయాలు నేర్చుకోవడం, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం చాలా ముఖ్యం. వివిధ కోర్సులు, కెరియర్‌కు సహకరించే పుస్తకాలు, ఆన్‌లైన్ వనరుల ద్వారా జ్ఞానాన్ని విస్తరించుకోవచ్చు.

### సానుకూల మనస్తత్వం

సమస్యలను ఎదుర్కొనేటప్పుడు ఇది చాలా ముఖ్యం. సానుకూల ఆలోచనలు శక్తిని అందిస్తాయి. సమస్యలను సులువుగా మారుస్తాయి. అందుకే ఎదుర్కొనే సవాళ్లను సానుకూలంగా స్వీకరించాలి.

### సమయపాలన

ఇది సమస్యా పరిష్కారంలో చాలా కీలకమైనది. సమయాన్ని సమర్థంగా నిర్వహిస్తేనే మరింత మెరుగైన ఫలితాలు సాధ్యమవుతాయి. ఉన్న వ్యవధిని సరిగ్గా ప్లాన్ చేసుకుంటే అకడమిక్, వ్యక్తిగత లక్ష్యాలను సాధించవచ్చు.

– రహ్మాన్ & సంపత్

# ఇంటర్న్‌షిప్స్

## వర్క్ ఫ్రమ్ హోమ్

### అసోసియేట్ డిజిటల్ కంటెంట్ క్రియేషన్

సంస్థ: ఇండియన్ డాక్యుమెంటరీ ఫొటో కలెక్టివ్
నైపుణ్యాలు: అడోబ్ ఇలస్ట్రేటర్, ఇన్‌డిజైన్, ఫొటోషాప్, కేన్వా, కోరల్ డ్రా, డిజిటల్ ఆర్ట్, సెర్చింజిన్ ఆప్టిమైజేషన్
స్టైపెండ్: రూ.7,000
☛ https://bit.ly/41QBabY

### టెలికాలింగ్

సంస్థ: శ్యామ్ శాక్
నైపుణ్యం: సేల్స్
స్టైపెండ్: రూ.5,000
☛ https://bit.ly/3FtqeZ1

### ఇన్‌ఫ్లుయెన్సర్ మార్కెటింగ్

సంస్థ: వియ్ డూ మార్కెటింగ్
నైపుణ్యం: సోషల్‌మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: రూ.12,000
☛ https://bit.ly/4ix1NrY

### మార్కెటింగ్

సంస్థ: సబ్‌ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ మేనేజ్‌మెంట్
నైపుణ్యం: సోషల్‌మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: రూ.3,500
☛ https://bit.ly/41EFidI

### ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్

సంస్థ: బైయోగో
నైపుణ్యం: ఏఐ, మెషిన్ లెర్నింగ్, పైతాన్
స్టైపెండ్: రూ.25,000
☛ https://bit.ly/3QVNW2E

### లీడ్ జనరేషన్

సంస్థ: 123 ఫైనాన్షియల్స్
నైపుణ్యం: డిజిటల్ మార్కెటింగ్, ఇంగ్లిష్, లీడ్ జనరేషన్
స్టైపెండ్: రూ.5,000
☛ https://bit.ly/3FdMXIu

### హ్యూమన్ రిసోర్సెస్

సంస్థ: అడోర్
నైపుణ్యం: ఇంగ్లిష్ మాట్లాడటం
స్టైపెండ్: రూ.2,000
☛ https://bit.ly/3FiyRWv

### యూఎక్స్/ యూఐ డిజైన్

సంస్థ: ఎక్స్1 రేస్ ఎల్ఎల్‌పీ
నైపుణ్యం: యూఎక్స్/యూఐ డిజైన్
స్టైపెండ్: రూ 15,000-.25,000
☛ https://bit.ly/4kFg4EP

వీటన్నిటికీ దరఖాస్తు గడువు: ఏప్రిల్ 9

### లాజిస్టిక్స్ అండ్ ఆపరేషన్స్

సంస్థ: రైడ్ యూ లాజిస్టిక్స్ యూజీ
నైపుణ్యం: ఇంగ్లిష్ మాట్లాడటం
స్టైపెండ్: రూ.10,000- 12,000
☛ https://bit.ly/3QWUFJB

### ఫ్రంట్ ఎండ్ డెవలప్‌మెంట్

సంస్థ: హే క్లాడీ
నైపుణ్యాలు: ఏఐ, బబుల్.ఐఓ, సీఎస్ఎస్, జావా స్క్రిప్ట్, నోడ్.జేఎస్, రియాక్ట్ జేఎస్, యూఐ/యూఎక్స్ డిజైన్
స్టైపెండ్: రూ.2,000
☛ https://bit.ly/4hrtu4u

ఈ రెండిటికీ దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10

### సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: నేపుల్స్ వెంచర్స్ ఎల్ఎల్‌పీ
నైపుణ్యాలు: ఏఐ, ఫొటోగ్రఫీ, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్
స్టైపెండ్: రూ.7,000- 8,000
దరఖాస్తు గడువు: మార్చి 27
☛ https://bit.ly/4bFI4UF

# మాంగనీస్ ఓర్ ఇండియాలో చేరతారా?

**నాగ్‌పుర్‌లోని ఎంఓఐఎల్ లిమిటెడ్ (మాంగనీస్ ఓర్ ఇండియా లిమిటెడ్ 75 మైన్ ఫోర్‌మెన్, మైన్‌మేట్, బ్లాస్టర్, వైండింగ్ ఇంజిన్ డ్రైవర్ పోస్టులను భర్తీ చేయనుంది.**



1 **మైన్ ఫోర్‌మ్యాన్–12:** మైనింగ్ అండ్ మైన్ సర్వేయింగ్ డిప్లొమా, మైన్‌ఫోర్‌మెన్స్ సర్టిఫికెట్/ సెకండ్ క్లాస్ మేనేజర్స్/ ఫస్ట్‌క్లాస్ మేనేజర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి. లేదా పదో తరగతి, మైన్‌ఫోర్‌మెన్స్ సర్టిఫికెట్/ సెకండ్ క్లాస్ మేనేజర్స్/ ఫస్ట్‌క్లాస్ మేనేజర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, మూడేళ్ల అనుభవం ఉండాలి.

2 **సెలక్ట్ గ్రేడ్ మైన్ ఫోర్‌మ్యాన్–5:** బీఈ/ బీటెక్ (మైనింగ్), మైన్ ఫోర్‌మెన్స్ సర్టిఫికెట్/ సెకండ్ క్లాస్/ ఫస్ట్‌క్లాస్ మేనేజర్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, ఏడాది అనుభవం. లేదా మైనింగ్, మైన్ సర్వేయింగ్ డిప్లొమా, మైన్ ఫోర్‌మెన్స్ సర్టిఫికెట్/ సెకండ్ క్లాస్/ ఫస్ట్‌క్లాస్ మేనేజర్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, మూడేళ్ల అనుభవం. లేదా పదోతరగతి, మైన్ ఫోర్‌మెన్స్ సర్టిఫికెట్, ఆరేళ్ల అనుభవం.

3 **మైన్‌మేట్ గ్రేడ్ 1–20:** పదోతరగతి, మైన్‌మేట్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, మూడేళ్ల అనుభవం ఉండాలి.

4 **బ్లాస్టర్ గ్రేడ్ 2– 14:** పదోతరగతి, మైన్‌మేట్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, ఏడాది అనుభవం.

5 **వైండింగ్ ఇంజిన్ డ్రైవర్ 2–24:** పదో తరగతి, ఫస్ట్‌క్లాస్ వైండింగ్ ఇంజిన్ డ్రైవర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ, మూడేళ్ల అనుభవం.

**వయసు:** సెలెక్ట్ గ్రేడ్ మైన్‌ఫోర్‌మెన్, మైన్ ఫోర్‌మెన్‌కు 45 ఏళ్లు, వైండింగ్ ఇంజిన్ డ్రైవర్, మైన్‌మేట్ గ్రేడ్-1కు 40 ఏళ్లు, బ్లాస్టరు 35 ఏళ్లు. ప్రత్యేక కేటగిరీలకు చెందినవారికి గరిష్ఠ వయసులో సడలింపు ఉంటుంది.

**దరఖాస్తు ఫీజు:** జనరల్, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్‌లకు రూ.295. ఎస్సీ/ ఎస్టీ/ సంస్థ ఉద్యోగులకు ఫీజు లేదు.

**వేతన శ్రేణి:** ఇంజిన్ డ్రైవర్, మైన్‌మేట్ గ్రేడ్-1కు నెలకు 24,800-44,960, బ్లాస్టర్‌కు రూ.24,100-43,690, సెలెక్ట్ గ్రేడ్ మైన్‌ఫోర్‌మెన్‌కు రూ.27,600-50,040, మైన్‌ఫోర్‌మెన్‌కు రూ.26,900-48,770.

**ఎంపిక**

❖ రాత పరీక్ష, ట్రేడ్ టెస్ట్ ఆధారంగా ఎంపిక చేస్తారు.

❖ సెలెక్ట్ గ్రేడ్ మైన్ ఫోర్‌మ్యాన్, మైన్ ఫోర్‌మ్యాన్, మైన్‌మేట్, బ్లాస్టర్ పోస్టులకు ఆన్‌లైన్‌లో కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ (సీబీటీ) నిర్వహిస్తారు.

❖ సీబీటీ 100 మార్కులు ఆబ్జెక్టివ్ విధానంలో ఉంటుంది. ప్రతి ప్రశ్నకు ఒక మార్కు. జనరల్ నాలెడ్జ్-10 ప్రశ్నలు, రీజనింగ్-10 ప్రశ్నలు, సబ్జెక్ట్ నాలెడ్జ్-80 ప్రశ్నలు అడుగుతారు. ప్రశ్నపత్రం హిందీ, ఇంగ్లిష్‌లలో ఉంటుంది.

❖ సబ్జెక్టు సంబంధిత అంశాలపై పట్టు సాధిస్తే సీబీలో ఎక్కువ మార్కులు సాధించే అవకాశం ఉంటుంది.

❖ ఈ పరీక్షలో జనరల్/ ఈడబ్ల్యూఎస్ అభ్యర్థులు 50 శాతం, ఎస్సీ/ ఎస్టీ/ ఓబీసీ (ఎన్‌సీఎల్) 40 శాతం కనీసార్హత మార్కులు సాధించాలి.

❖ వైండింగ్ ఇంజిన్ డ్రైవర్ పోస్టుకు ట్రేడ్ టెస్ట్ నిర్వహిస్తారు.

❖ ఒకరు ఒక పోస్టుకు మాత్రమే దరఖాస్తు చేయాలి. ఒకటికంటే ఎక్కువ దరఖాస్తులు పంపితే చివరిగా పంపినదాన్ని మాత్రమే పరిగణలోకి తీసుకుంటారు.

❖ దేశవ్యాప్తంగా పది కేంద్రాల్లో, తెలుగు రాష్ట్రాల్లో హైదరాబాద్‌లో పరీక్ష నిర్వహిస్తారు.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 25.03.2025

**వెబ్‌సైట్:** https://moil.nic.in/home

# ఫోరెన్సిక్ సైన్స్ ఎంత మేలు?

**ఇంటర్ (బైపీసీ) చదువుతున్నాను. ఫోరెన్సిక్ సైన్స్‌లో డిగ్రీ చేయాలనుంది. ఈ కోర్సుతో నేర పరిశోధనలో భాగం కావొచ్చా? ఉద్యోగావకాశాలు ఎలా ఉంటాయి? - చందన**



■ సమాజంలో పెరుగుతున్న నేరాలు, సాంకేతిక వినియోగంలో జోరు వల్ల ఫోరెన్సిక్ సైన్స్ సబ్జెక్ట్ చదివినవారికి ఉద్యోగావకాశాలు క్రమంగా పెరుగుతూ వస్తున్నాయి. దీనిలో డిగ్రీతో పాటు విషయ పరిజ్ఞానం, నైపుణ్యాలు పెంచుకుంటే నేరపరిశోధన, సైబర్ సెక్యూరిటీ రంగాల్లో మెరుగైన ఉపాధి అవకాశాలు లభిస్తాయి. ప్రభుత్వరంగంలో ఫోరెన్సిక్ సైంటిస్ట్, క్రైం సీన్ ఇన్వెస్టిగేటర్, ఫోరెన్సిక్ టాక్సికాలజిస్ట్, ఫోరెన్సిక్ బాలిస్టిక్ ఎక్స్‌పర్ట్, సైబర్ ఫోరెన్సిక్ ఎక్స్‌పర్ట్ హోదాల్లో ఉద్యోగాలుంటాయి. ప్రైవేటు రంగానికి వస్తే ఫోరెన్సిక్ కన్సల్టెంట్, సైబర్ సెక్యూరిటీ అనలిస్ట్, ఫోరెన్సిక్ అకౌంటెంట్, ఫోరెన్సిక్ టెక్నాలజిస్ట్ లాంటి విధుల్లో చేరవచ్చు. వీటితో పాటు బోధన, పరిశోధన రంగాల్లో కూడా అవకాశాలున్నాయి. మీరు ఫోరెన్సిక్ సైన్స్‌లో డిగ్రీతోనే ఆపివేయకుండా పోస్ట్ గ్రాడ్యుయేషన్ కూడా చేయండి. ఈ రంగంలో రాణించాలంటే టెక్నికల్/ సైంటిఫిక్ నైపుణ్యాలు, అనలిటికల్ అండ్ ప్రాబ్లమ్ సాల్వింగ్ డిజిటల్ అండ్ సైబర్ ఫోరెన్సిక్ సామర్థ్యాలు, లీగల్ పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు చాలా అవసరం.

– ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

చదువు

కెరియర్, ఉన్నతవిద్యలకు సంబంధించి మీకు ఏ సందేహాలున్నా వాటిని మాకు పంపండి. నిపుణులు సమాధానాలు ఇస్తారు.

మా చిరునామా:
**చదువు,** ఈనాడు కార్యాలయం,
అనాజ్‌పూర్,
అబ్దుల్లాపూర్‌మెట్ మండలం,
రామోజీ ఫిల్మ్‌సిటీ – 501 512
edc@eenadu.in

# ఎన్‌టీపీసీలో అవకాశాలు

**నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్ (ఎన్‌టీపీసీ) లిమిటెడ్... 80 ఎగ్జిక్యూటివ్ పోస్టులను ప్రకటించింది. ఫిక్సెడ్ టర్మ్ ప్రాతిపదికన మూడేళ్ల కాలానికి ఎంపిక చేస్తారు.**



మొత్తం ఉద్యోగాల్లో అన్‌రిజర్వ్‌డ్‌కు 38, ఈడబ్ల్యూఎస్‌లకు 7, ఓబీసీలకు 20, ఎస్సీలకు 11, ఎస్టీలకు 4 కేటాయించారు.

1. ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్ సీఏ/సీఎంఏ–ఇంటర్)–50: గ్రాడ్యుయేషన్, సీఏ/ సీఎంఏ ఇంటర్మీడియట్ పూర్తిచేయాలి. ఫైనాన్స్/ అకౌంట్స్ విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి.

2. ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్ సీఏ/సీఎంఏ–బి)–20: గ్రాడ్యుయేషన్, సీఏ/సీఎంఏ. ఫైనాన్స్/ అకౌంట్స్ విభాగంలో రెండేళ్ల అనుభవం ఉండాలి.

3. ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్ సీఏ/సీఎంఏ–ఎ)–10: డిగ్రీ, సీఏ/సీఎంఏ. ఫైనాన్స్/ అకౌంట్స్ విభాగంలో ఐదేళ్ల అనుభవం ఉండాలి.

**వయసు:** ఫైనాన్స్ సీఏ/సీఎంఏ-ఇంటర్ పోస్టుకు 30 సంవత్సరాలు మించకూడదు. ఫైనాన్స్ సీఏ/సీఎంఏ-బి పోస్టుకు 35 ఏళ్లు మించకూడదు. ఫైనాన్స్ సీఏ/సీఎంఏ-ఎ పోస్టుకు 40 సంవత్సరాలు మించకూడదు. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీలకు మూడేళ్లు, దివ్యాంగులకు పదేళ్లు, మాజీ సైనికోద్యోగులకు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా సడలింపు ఉంటుంది

**దరఖాస్తు ఫీజు:** రూ.300. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ మాజీ సైనికోద్యోగులు/ మహిళలకు ఫీజు లేదు.

**వేతనశ్రేణి:** ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్ సీఏ/ సీఎంఏ-ఇంటర్) పోస్టుకు వేతనం నెలకు రూ.71,000. ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్ సీఏ/సీఎంఏ-బి) పోస్టుకు నెలకు రూ.90,000. ఎగ్జిక్యూటివ్ (ఫైనాన్స్ సీఏ/సీఎంఏ-ఎ) పోస్టుకు నెలకు రూ.1,25,000.

● మూలవేతనానికి అదనంగా హెచ్ఆర్ఏ, రిటెన్షన్ బెనిఫిట్, వైద్య సదుపాయాలు ఉంటాయి.

**ఎంపిక:** విద్యార్హతలు, అనుభవాల ఆధారంగా షార్ట్‌లిస్ట్ చేసి.. రాత పరీక్ష/ కంప్యూటర్ బేస్డ్ టెస్ట్‌కు ఎంపిక చేస్తారు. దీంట్లో అర్హత సాధించినవారికి ఇంటర్వ్యూ నిర్వహిస్తారు. పరీక్ష కేంద్రాలను దరఖాస్తు సమయంలోనే ఎంచుకోవాలి. ఎంపికైనవారిని దేశవ్యాప్తంగా ఉన్న ఎన్‌టీపీసీ స్టేషన్లు/ ప్రాజెక్టులు/ జాయింట్ వెంచర్లు/ అనుబంధ సంస్థల్లో ఎక్కడైనా నియమించవచ్చు.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 19.03.2025

**వెబ్‌సైట్:** https://careers.ntpc.co.in/recruitment/

# నోటీస్ బోర్డు

## ఉద్యోగాలు

### ఐఐఎం రాయ్‌పుర్‌లో ఆఫీసర్లు

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం) రాయ్‌పుర్ రెగ్యులర్ ప్రాతిపదికన వివిధ విభాగాల్లో 17 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

- ◆ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: 03
- ◆ సీనియర్ స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్: 01
- ◆ అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: 05
- ◆ జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్: 04
- ◆ అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్: 04

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో యూజీ/పీజీతో పాటు పని అనుభవం.

**గరిష్ఠ వయసు:** అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సీనియర్ స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్‌లకు 50 ఏళ్లు, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు 45 ఏళ్లు, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు 40 ఏళ్లు, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్‌కు 35 ఏళ్లు.

**మూల వేతనం:** నెలకు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్, సీనియర్ స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్‌లకు రూ.56,100, అసిస్టెంట్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు రూ.47,600, జూనియర్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్‌కు రూ.35,400, అడ్మినిస్ట్రేటివ్ అసిస్టెంట్‌కు రూ.25,000.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 21-03-2025.

ఎంపిక: రాత పరీక్ష, ఇంటర్వ్యూల ఆధారంగా.

వెబ్‌సైట్: https://iimraipur.ac.in/non-faculty-positions/

### ఐఐఎఫ్‌సీఎల్‌లో మేనేజర్లు

ఇండియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ (ఐఐఎఫ్‌సీఎల్) దిల్లీ 6 చీఫ్ ఇన్ఫర్మేషన్ సెక్యూరిటీ ఆఫీసర్, మేనేజర్- గ్రేడ్-బి పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో పీజీతో పాటు పని అనుభవం.

**వయసు:** 31-01-2025 తేదీ నాటికి 40 సంవత్సరాలు మించకూడదు.

**వేతనం:** నెలకు రూ.52,200.

ఎంపిక: రాత పరీక్ష ఆధారంగా.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 01-04-2025.

వెబ్‌సైట్: https://www.iifcl.in/Site/Index/1

### ఎస్‌బీఐ ముంబయిలో...

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్‌బీఐ) ముంబయి 4 మేనేజర్, డిప్యూటీ మేనేజర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

**అర్హత:** పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో ఎంబీఏ, పీజీడీఎం, పీజీపీఎం, ఎంఎంఎస్‌తో పాటు పని అనుభవం.

**వయసు:** 31-12-2024 తేదీ నాటికి 28 - 40 ఏళ్లు ఉండాలి.

**వేతన శ్రేణి:** నెలకు మేనేజర్‌కు రూ.85,920 - రూ.1,05,280, డిప్యూటీ మేనేజర్‌కు రూ.64,820 - రూ.93,960.

ఎంపిక: ఇంటర్వ్యూ ఆధారంగా.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 26-03-2025.

వెబ్‌సైట్: https://sbi.co.in/web/careers/current-openings

## ప్రవేశాలు

### జేఎన్ సీఏఎస్ఆర్‌లో పీహెచ్‌డీ

జవహర్‌లాల్ నెహ్రూ సెంటర్ ఫర్ అడ్వాన్స్‌డ్ సైంటిఫిక్ రిసెర్చ్ 2025-26 విద్యాసంవత్సరానికి కింది పీహెచ్‌డీ, రిసెర్చ్ ప్రోగ్రాంలలో ప్రవేశాలకు దరఖాస్తులు కోరుతోంది. ◆ రిసెర్చ్ ప్రోగ్రామర్ (పీహెచ్‌డీ/ ఎంఎస్ (ఇంజినీరింగ్)/ ఎంఎస్ (రిసెర్చ్)) ◆ మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎమ్మెస్సీ) కెమిస్ట్రీ ◆ మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎమ్మెస్సీ) ఇంటర్-డిసిప్లినరీ బయోసైన్స్ ◆ ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ ◆ పోస్ట్‌గ్రాడ్యుయేట్ డిప్లొమా ఇన్ మెటీరియల్ సైన్స్ (పీజీడీఎంఎస్)

**అర్హత:** ప్రోగ్రామ్‌ను అనుసరించి 55 శాతం మార్కులతో సైన్స్ విభాగంలో డిగ్రీ, కెమిస్ట్రీ ఒక సబ్జెక్టుగా ఉండాలి. బీఎస్సీ/ఎమ్మెస్సీ, బీఈ/ బీటెక్/ బీఎస్ లేదా ఎంఈ/ ఎంటెక్ లేదా బీవీఎస్సీ/ ఎంవీఎస్సీ/ ఎంబీబీఎస్, ఎండీతో పాటు.
◆ గేట్/ జేఈఎస్‌టీ/ జీపీఏటీ/ యూజీసీ-జేఆర్ఎఫ్/ సీఎస్ఐఆర్-జేఆర్ఎఫ్/నెట్-జేఆర్ఎఫ్/ ఐసీఎంఆర్-జేఆర్ఎఫ్/ ఇన్‌స్పైర్ స్కోర్-జేఆర్ఎఫ్, జేఏఎం ఏదైనా ఒక ప్రవేశ పరీక్షలో స్కోరు ఉండాలి. ఎంపిక: షార్ట్ లిస్ట్, ఇంటర్వ్యూల ఆధారంగా.

**ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ:** 10-04-2025.

వెబ్‌సైట్: https://www.jncasr.ac.in/

(c) eenadu

# క్యాన్సర్‌పై యుద్ధం చేస్తేనే అదుపు సాధ్యం



**కొవిడ్‌ను కట్టడి చేసినట్లుగా ప్రణాళికలు రూపొందించాలి**

**‘సర్వైకల్’కు మించి రొమ్ము క్యాన్సర్లు వస్తున్నాయి**

**ముందుగా గుర్తిస్తే 90శాతం నయమైనట్లే**

**అవసరమైన పరీక్షలు ఉచితంగా లేదా రాయితీపై చేయాలి**

**‘ఈనాడు, ఈటీవీ’తో ప్రముఖ క్యాన్సర్ వైద్య నిపుణుడు నోరి దత్తాత్రేయుడు**

ఈనాడు, అమరావతి: ‘క్యాన్సర్ వ్యాధి నిర్ధారణ పరీక్షలు విస్తృత స్థాయిలో ఉచితంగా చేయాలి. 45 ఏళ్లు దాటిన మహిళలు, 50 ఏళ్లు దాటిన పురుషులు క్రమం తప్పకుండా ముందస్తు నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని ప్రాథమిక దశలోనే నియంత్రించే వీలుంటుంది. క్యాన్సర్ కేసుల్లో 10శాతం మాత్రమే వారసత్వంగా వస్తుంటే.. మిగిలినవి జీవన విధానం, ఆహారపు అలవాట్లు, పొగాకు, ఇతర దురలవాట్ల కారణంగా సంక్రమిస్తున్నాయి. ఈ ప్రమాదంపై ప్రజల్లో అవగాహన పెంచాలి. క్యాన్సర్ కేసుల నియంత్రణకు ప్రభుత్వపరంగా ప్రత్యేక వ్యవస్థ నిరంతరం పనిచేస్తుండాలి. కార్పొరేట్, స్వచ్ఛంద సంస్థలను ఈ మహాయజ్ఞంలో భాగస్వాములను చేయాలి. అప్పుడే క్యాన్సర్ కేసులు తగ్గుముఖం పడతాయి’ అని ప్రముఖ క్యాన్సర్ వ్యాధి నిపుణులు నోరి దత్తాత్రేయుడు వెల్లడించారు. ‘ఒకప్పుడు మహిళల్లో సర్వైకల్ క్యాన్సర్ కేసులు ఎక్కువగా ఉండేవి. ఇప్పుడు ఈ స్థానంలో రొమ్ము క్యాన్సర్లు చేరాయి. గతంలో 50 ఏళ్ల వయసు దాటిన తర్వాత రొమ్ము క్యాన్సర్లు బయటపడేవి. ఇప్పుడు 30 నుంచి 35 ఏళ్ల వయసు ఉన్న వారిలోనూ కనిపిస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. పొగాకు, ఇతర దురలవాట్లవల్ల హెడ్ అండ్ నెక్ క్యాన్సర్లు పెరుగుతున్నాయి. వీటిని రాకుండా చూసుకునేందుకు జీవనశైలిని మార్చుకుంటూ... క్రమం తప్పకుండా నిర్ధారణ పరీక్షలు చేయించుకోవడమనేది మన చేతుల్లోనే ఉంది. ఈ నియమాలు క్యాన్సర్ జబ్బులకు మాత్రమే కాకుండా.. మిగిలిన వ్యాధుల బారినపడకుండా కూడా చేస్తాయి’ అని ఆయన చెప్పారు. విజయవాడ వచ్చిన సందర్భంగా మంగళవారం ప్రత్యేకంగా ‘ఈనాడు-ఈటీవీ’తో మాట్లాడారు.

### కేసులు నమోదు ముఖ్యం

కొవిడ్-19పై ప్రకటించిన యుద్ధం మాదిరిగా క్యాన్సర్ కట్టడిపైనా కృషి జరగాలి. ముఖ్యంగా.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు క్యాన్సర్ కేసు సమర్థంగా నమోదయ్యేలా (నోటిఫై) చూడాలి. దీని అమలు ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా ఉంది. ప్రతి రాష్ట్రంలో క్యాన్సర్‌పై పర్యవేక్షించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక వ్యవస్థ ఏర్పాటు చేయాలి.

■ అమెరికా జనాభా 330 మిలియన్లు. అక్కడ 1.7 లేదా 1.8 మిలియన్ క్యాన్సర్ కేసులు ఉన్నాయి. మన దేశ జనాభా మూడు రెట్లు ఎక్కువ. ఇక్కడ 1.4 మిలియన్ క్యాన్సర్ కేసులు ఉన్నట్లు చూపిస్తున్నారు. ఈ గణాంకాల్లో విశ్వసనీయత లేనట్లుగా ఉంది. కేసుల నమోదు (డేటా బేస్)ను గుర్తిస్తూ గ్రామ స్థాయి వరకూ క్యాన్సర్ అట్లాస్‌ను సిద్ధం చేయాలి.

### కుటుంబాలు కుంగుతున్నాయి

భారత్‌లో క్యాన్సర్ వ్యాధి ముదిరిన అనంతరం బాధితులు ఆసుపత్రులకు రావడం ఎక్కువగా కనిపిస్తోంది. ముందస్తుగా గుర్తిస్తే... 90శాతం కేసులను నయం చేసేందుకు వీలుంది. మామోగ్రఫీ, పాప్‌స్మియర్, కొలనోస్కోపీ తదితర పరీక్షలను నిర్ణీత వ్యవధిలో ఉచితంగా లేదా రాయితీపై చేయించుకునే ఏర్పాట్లు చేయాలి. తద్వారా పరీక్షలు చేయించుకునేందుకు ముందుకొస్తారు. క్యాన్సర్ ముదిరితే ట్రీట్‌మెంట్ ఖర్చు మరింత పెరుగుతుంది. పరీక్షల నిర్వహణకు ప్రాధాన్యమిస్తే.. డబ్బు ఎక్కువ ఖర్చుకాదు. కుటుంబాలు కుంగిపోవు, విలువైన ప్రాణాలను కాపాడవచ్చు.

■ పదేళ్ల క్రితంనాటి పరిస్థితులతో పోల్చితే తెలుగు రాష్ట్రాల్లో క్యాన్సర్ చికిత్స 90శాతం వరకు అందుబాటులోకి వచ్చింది. ఇది కార్పొరేట్ ఆసుపత్రుల స్థాయిలో ఎక్కువగా ఉన్నట్లు కనిపిస్తోంది. అయితే పేద, మధ్యతరగతి ప్రజలకు క్యాన్సర్ వైద్యం అందుబాటులోకి తెచ్చేందుకు వీలుగా ప్రభుత్వాసుపత్రుల్లో పూర్తిస్థాయిలో ఏర్పాట్లు చేయాలి.

### రాష్ట్రంలో నియంత్రణకు కృషి చేస్తా

నన్ను రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తున్నట్లు సీఎం ప్రకటించారు. అందుకు ఆయనకు ధన్యవాదాలు. రాష్ట్రంలో క్యాన్సర్ వ్యాధుల నియంత్రణకు శక్తివంచన లేకుండా కృషి చేస్తా. మూడునెలలకు ఒకసారి ఆంధ్రప్రదేశ్‌కు వస్తా. వైద్య ఆరోగ్యశాఖ వారితో వాట్సప్ గ్రూపు ఏర్పాటుచేసి నిరంతరం చర్చిస్తుంటా’ అని ఆయన చెప్పారు.

## లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజనపై తమిళనాడులో 22న సమావేశం

● ఏపీ, తెలంగాణ సహా 6 రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఆహ్వానం!

చెన్నై, న్యూస్‌టుడే: లోక్‌సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అంశంపై చెన్నైలో ఈ నెల 22న సమావేశం జరగనుంది. ఈ భేటీకి ఆరు రాష్ట్రాల ముఖ్యమంత్రులను తమిళనాడు మంత్రుల బృందం నేరుగా కలిసి ఆహ్వానించనుంది. జనాభా ప్రాతిపదికన పునర్విభజన జరిగితే జనాభా నియంత్రణకు కృషి చేసిన రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆందోళన వ్యక్తం చేస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో ప్రాతినిధ్యం తగ్గనున్నట్టు భావిస్తున్న రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కీలక పార్టీల ప్రతినిధులతో చెన్నైలో ఈ సమావేశం జరగనుంది. సమావేశం తర్వాత ఉమ్మడి కార్యాచరణ కమిటీని ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు కేరళ, కర్ణాటక, తెలంగాణ, పశ్చిమబెంగాల్, ఆంధ్రప్రదేశ్, పంజాబ్ రాష్ట్రాల ముఖ్యమంత్రులు, రాజకీయ పార్టీల నేతలను ఆహ్వానించడానికి రాష్ట్ర మంత్రులతో కూడిన బృందం బయలుదేరింది. ఒడిశాలో బిజు జనతా దళ్ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్‌ను తమిళనాడు పరిశ్రమలశాఖ మంత్రి టీఆర్‌బీ రాజా, ఎంపీ దయానిధి మారన్‌తో కూడిన బృందం మంగళవారం కలిసింది. సమావేశానికి ఆహ్వానిస్తూ, తమ ప్రయత్నాలకు మద్దతు కోరుతూ ముఖ్యమంత్రి తరఫున లేఖను అందించింది. పురపాలకశాఖ మంత్రి కేఎన్ నెహ్రూ, ఎంపీ ఎన్.ఆర్.ఇళంగోల బృందం 13న తెలంగాణ వెళ్లనుంది.



నవీన్ పట్నాయక్‌కు స్టాలిన్ పంపిన లేఖ అందిస్తున్న ఎంపీ దయానిధి మారన్

## కర్ణాటక అసెంబ్లీలో తెలంగాణ ‘గ్యారంటీ’లపై చర్చ

ఈనాడు, బెంగళూరు : కర్ణాటక బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న ‘గ్యారంటీ’ పథకాలపై మంగళవారం ఆసక్తికర చర్చ కొనసాగింది. కర్ణాటక ప్రభుత్వం 5 గ్యారంటీల అమలుకు ఏర్పాటు చేసిన సమితులకు కాంగ్రెస్ కార్యకర్తలను అధ్యక్షులుగా నియమించి, వారికి క్యాబినెట్ హోదా కట్టబెట్టడంపై విపక్ష సభ్యులు ఆక్షేపించారు. లక్షల వేతనాలు అందుకునే అధికారులు, ఎమ్మెల్యేలను కాదని కార్యకర్తలను నియమించి వారికి ఏటా రూ.10 కోట్లు వ్యయం చేయడమేంటని భాజపా సభ్యుడు ఎం.టి.కృష్ణప్ప ప్రశ్నించారు. విపక్ష నేత ఆర్. అశోక్ కలుగజేసుకొని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అయిన తర్వాతగానీ గ్యారంటీల అమలు ఎంత కష్టమో తెలిసిందని ఓ సారి అన్నట్లు గుర్తుచేశారు. మరో భాజపా సభ్యుడు సతీశ్‌రెడ్డి స్పందిస్తూ ఆంధ్రప్రదేశ్‌లోనూ గత వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకాల అమలు బాధ్యత పార్టీ కార్యకర్తలకు అప్పగించి ఎన్నికల్లో ఘోర పరాజయం పాలైందని వ్యాఖ్యానించారు. విపక్షాల ఆరోపణలకు ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్ బదులిస్తూ.. కాంగ్రెస్‌కు అధికారం దక్కేందుకు సహకరించిన కార్యకర్తలకు మంచి చేయటం మా బాధ్యతని వివరించారు.

✦ తుంగభద్ర ఎడమ కాల్వ నీరు సద్వినియోగం చేసుకోలేని కారణంగా సమాంతర జలాశయం నవలితో పాటు మరో జలాశయ నిర్మాణానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ప్రభుత్వాలతో త్వరలో చర్చిస్తానని జలవనరుల మంత్రి డీకే శివకుమార్ విధానసభలో ప్రకటించారు. తుంగభద్ర జలాశయంలో వృథా అవుతున్న 27 టీఎంసీల నీటి వాడకానికి ప్రత్యామ్నాయ జలాశయమే మేలని డీకే వివరించారు.

## భారాసది రాజకీయ ఆత్మహత్య: విప్ ఆది శ్రీనివాస్

హైదరాబాద్, న్యూస్‌టుడే: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ద్వేషంతో పార్లమెంటు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపాను గెలిపించి భారాస రాజకీయ ఆత్మహత్య చేసుకుందని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ విమర్శించారు. ప్రధాన మంత్రి మోదీకి అసలైన కోవర్టు, ఫేవరెట్ కేసీఆరే అని ఆరోపించారు. మోదీకి రేవంత్‌రెడ్డి కోవర్టు అంటూ భారాస నేతలు హరీశ్‌రావు, కేటీఆర్‌లు చేసిన వ్యాఖ్యలను ఆయన మంగళవారం ఒక ప్రకటనలో ఖండించారు. ‘అబద్ధాలు ప్రచారం చేయడంలో కేటీఆర్, హరీశ్‌రావులను మించిన వారు లేరు. అధికారం దక్కించుకోవడం కోసం పడరాని పాట్లు పడుతున్నారు. మోదీ ప్రేమ కోసం, భాజపాకు లాభం చేకూర్చడం కోసం తెరాసను భారాసగా మార్చేసి తెలంగాణ తల్లికి ద్రోహం చేశారు. భాజపా పైన యుద్ధం చేస్తున్నది రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ. ఎవరెన్ని కుట్రలు చేసినా ఇందిరమ్మ రాజ్యాన్ని రేవంత్ రెడ్డి ముందుకు తీసుకువెళ్తారు’ అని ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. హరీశ్‌రావు వ్యాఖ్యలను మైనార్టీ కార్పొరేషన్ ఛైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ గాంధీభవన్‌లో విలేకరుల సమావేశంలో ఖండించారు.

## ఎన్టీపీసీలో విద్యుదుత్పత్తికి ఎల్లంపల్లి నీళ్లు ఇవ్వండి

ఈనాడు, హైదరాబాద్: రామగుండంలోని ఎన్టీపీసీ థర్మల్ విద్యుదుత్పత్తి కేంద్రానికి శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టు ద్వారా 2.7 టీఎంసీల నీటిని ఇవ్వాలని ఆ సంస్థ నీటిపారుదల శాఖను కోరింది. ఈ మేరకు మంగళవారం హైదరాబాద్ జలసౌధలో సంస్థ ప్రతినిధులు... ఈఎన్సీలు విజయభాస్కర్‌రెడ్డి, హరిరాం, సీఈ సుధాకర్‌రెడ్డి తదితరులతో సమావేశమయ్యారు. ఎన్టీపీసీ రెండో దశలో 800 మెగావాట్ల యూనిట్‌కు ఎల్లంపల్లి నుంచి నీళ్లు కావాలని విన్నవించారు. సాధ్యాసాధ్యాలపై చర్చించిన శాఖ అధికారులు ప్రభుత్వానికి వివరాలు అందజేస్తామని చెప్పినట్లు తెలిసింది.

## ఉద్యోగాల భర్తీ కాంగ్రెస్‌తోనే సాధ్యం: చనగాని దయాకర్

హైదరాబాద్, న్యూస్‌టుడే: కాంగ్రెస్ ప్రభుత్వంతోనే ఉద్యోగాల భర్తీ సాధ్యమని గ్రూప్-1, 2 ఫలితాలు నిరూపించాయని పీసీసీ అధికార ప్రతినిధి చనగాని దయాకర్ పేర్కొన్నారు. గత భారాస సర్కార్ ఈ పరీక్షలు నిర్వహించడంలో విఫలమైందని మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు.

## ఎన్ని కాన్పులైనా ఉద్యోగినులకు ప్రసూతి సెలవులు

● ‘దేశాభివృద్ధిలో జన భాగస్వామ్యం’ కార్యశాలలో ఏపీ సీఎం చంద్రబాబు



ఈనాడు, అమరావతి: రాష్ట్రంలో సంతానోత్పత్తి రేటును 1.5 శాతం నుంచి 2.1 శాతానికి పెంచడానికి ప్రణాళికలు రూపొందిస్తామని, ప్రోత్సాహకాలు అమలు చేస్తామని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించారు. జనాభా వృద్ధి రేటు తగ్గుతున్న క్రమంలో పెరుగుదలపై అందరూ ఆలోచించాలని పిలుపునిచ్చారు. ఇప్పుడున్న వృద్ధి రేటుతో ముందుకెళ్తే రాష్ట్రంలో జనాభా తగ్గిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు. 2.1 శాతం వృద్ధి రేటు ఉంటేనే జనసంఖ్య తగ్గకుండా కొనసాగుతుందన్నారు. మంగళవారం అమరావతిలోని ఎస్ఆర్ఎం విశ్వవిద్యాలయంలో నిర్వహించిన ‘దేశాభివృద్ధిలో జన భాగస్వామ్యం’ కార్యశాల ముగింపు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు ఉంటే ఎన్నికల్లో పోటీ చేయకుండా చట్టం తెచ్చామని, దాన్ని తీసేసి.. ఇద్దరు పిల్లలకంటే తక్కువ ఉంటే పోటీకి అనర్హులను చేసే పరిస్థితి వచ్చిందన్నారు. ‘ఎక్కువ మంది పిల్లలను కనాలని చెబుతున్నా. ఒక కుటుంబంలో ఎంతమంది పిల్లలు చదువుకుంటున్నా అందరికీ తల్లికి వందనం పథకం వర్తింపజేస్తాం. ఎన్ని కాన్పులైనా ఉద్యోగులకు ప్రసూతి సెలవులు మంజూరు చేస్తాం. కొత్త అంశమేదైనా త్వరగా అమలు చేయడం ఆంధ్రులకు అలవాటు. అందుకే జనాభా నిర్వహణపై తొలిసారిగా సదస్సు మనమే నిర్వహించాం. జనాభా పెరుగుదలలో నిశ్శబ్దం వీడి సంతాన వృద్ధి రేటుపై అందరూ చర్చించాలి. నీటి లభ్యత, ఆహార ఉత్పత్తి పెరగకుండా జనాభా పెరిగితే ఇబ్బందులు వస్తాయి. గతంలో జనాభా తగ్గుదలకోసం పనిచేశాం. 20 ఏళ్ల తర్వాత ఇప్పుడు జనాభా పెరుగుదల గురించి చర్చిస్తున్నాం. జనాభా తగ్గితే పార్లమెంటు సీట్లు తగ్గుతాయన్న భావన ఇప్పుడు ఉంది. మనకు దేశం ముఖ్యం ఆ తర్వాతే రాష్ట్రం. బిహార్, యూపీ వంటి రాష్ట్రాలవల్ల మన జనాభాకు ఇబ్బంది లేకుండా పోయింది. జపాన్, జర్మనీ వంటి దేశాలు భారతీయుల కోసం ఎదురుచూస్తున్నాయి. జనాభా నిర్వహణపై డాక్యుమెంట్ తయారు చేసి ప్రజల అభిప్రాయాలను తీసుకుంటాం’ అని చంద్రబాబు వివరించారు.

## సాక్షికి ప్రకటనల కోసం రూ.371 కోట్లు

ఏపీ మంత్రి పార్థసారథి

ఈనాడు, అమరావతి: గత ప్రభుత్వం సాక్షి పత్రికకు లబ్ధి చేకూర్చేలా రూ.371.12 కోట్లు ప్రకటనలు ఇచ్చిన వ్యవహారంపై విచారణ జరుగుతోందని మంత్రి పార్థసారథి వెల్లడించారు. రెండు జీవోల ద్వారా వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది చేత పత్రిక కొనుగోలు చేయించేందుకు అయిదేళ్లలో రూ.144.60 కోట్లు ఖర్చు చేసినట్లు గుర్తించామన్నారు. గత ప్రభుత్వంలో సమాచార, పౌర సంబంధాల శాఖ డైరెక్టర్‌గా పనిచేసిన అధికారికి ఉన్న విచక్షణాధికారాలను దుర్వినియోగం చేసి.. సాక్షి పత్రికకు నేరుగా లబ్ధి చేకూర్చేలా వ్యవహరించినట్లు అర్థమవుతోందన్నారు. నిబంధనలు అతిక్రమించిన అధికారులపై చర్యలు ఉంటాయని మండలిలో సభ్యుల ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. ‘గత ప్రభుత్వ హయాంలో సాక్షికి ఇచ్చిన ప్రకటనలకు సంబంధించి రూ.196.31 కోట్లు చెల్లింపులు జరిగాయి. ఈ వ్యవధిలో ఇతర పత్రికలకు రూ.488.17 కోట్ల ప్రకటనలిచ్చిన ప్రభుత్వం.. రూ.360.50 కోట్లు చెల్లించింది. పత్రిక సర్క్యులేషన్ ఆధారంగా ప్రకటనలు ఇచ్చే వెసులుబాటు కమిషనర్‌కు ఉంది. ఈ విషయంలో సాక్షి పత్రికకు అర్హతకు మించి, ప్రాధాన్యమిచ్చినట్లు తెలుస్తోంది’ అని మంత్రి వెల్లడించారు.

## డీలిమిటేషన్‌పై దద్దరిల్లిన సభ

దిల్లీ: నియోజకవర్గాల పునర్వ్యవస్థీకరణతో దక్షిణాది రాష్ట్రాలకు నష్టం కలుగుతోందంటూ మంగళవారం ఉదయం రాజ్యసభలో ప్రతిపక్ష సభ్యులు నిరసనకు దిగారు. శూన్య గంట తర్వాత దీనిపైనే చర్చ చేపట్టాలని డిమాండు చేశారు. వెల్‌లోని వెళ్లి నినాదాలు చేశారు. దీంతో సభ 40 నిమిషాలపాటు వాయిదా పడింది. శూన్య గంటలో ఈ అంశాన్ని డీఎంకే ఎంపీ గిరిరాజన్ ప్రస్తావించారు. కుటుంబ నియంత్రణను సమర్థంగా అమలు చేసిన కేరళ, తమిళనాడు, పంజాబ్ వంటి రాష్ట్రాలు డీలిమిటేషన్‌వల్ల నష్టపోతాయని, సరిగా అమలు చేయని ఉత్తర్ ప్రదేశ్, బిహార్, రాజస్థాన్ వంటివి లాభపడతాయని పేర్కొన్నారు. మరోవైపు సభలో డూప్లికేట్ ఓటరు ఐడీ కార్డుల జారీలో ఎన్నికల సంఘం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపిస్తూ చర్చలకు కాంగ్రెస్, తృణమూల్, బిజూ జనతాదళ్, శివసేన (ఉద్ధవ్) సభ్యులు పట్టుబట్టారు.

■ రాష్ట్రాలపై జాతీయ విద్యా విధానాన్ని కేంద్రం బలవంతంగా రుద్దుతోందని ప్రతిపక్షాలు ఆరోపించాయి. మంగళవారం కేంద్ర విద్యాశాఖ పనితీరుపై చర్చలో ఆయా పార్టీల సభ్యులు మాట్లాడారు.

### లోక్‌సభలో విచక్షణ కోల్పోయిన భాజపా ఎంపీ

లోక్‌సభలో మంగళవారం అండమాన్, నికోబార్‌కు చెందిన భాజపా ఎంపీ బిష్ణు పాద రే విచక్షణ కోల్పోయారు. దీంతో ఆయనను మంత్రి కిరణ్ రిజిజు సముదాయించి కూర్చోబెట్టాల్సి వచ్చింది. ట్రెజరీ బెంచ్‌లో కూర్చున్న ఆయన.. ఒక్కసారిగా అరవడం ప్రారంభించారు. దీంతో సభ్యుల దృష్టంతా అటువైపు మళ్లింది. దీంతో వెంటనే రిజిజు వెళ్లి ఆయనను సముదాయించారు. తాను ప్రస్తావించిన అంశాలకు ప్రాధాన్యం ఇవ్వకపోవడంతో ఆయన రెచ్చిపోయారు.

### సభలో వలసల బిల్లు

వలసలు, విదేశీయులకు సంబంధించిన వ్యవహారాలను క్రమబద్ధీకరించేందుకు ఉద్దేశించిన ఇమ్మిగ్రేషన్ అండ్ ఫారినర్స్ బిల్లు-2025ను మంగళవారం ప్రభుత్వం లోక్‌సభలో ప్రవేశపెట్టింది. సహాయ మంత్రి నిత్యానంద రాయ్ దీనిని ప్రవేశపెట్టారు. అయితే ఇది రాజ్యాంగంలోని నిబంధనలను ఉల్లంఘిస్తోందని ప్రతిపక్షం విమర్శించింది.

## క్షేత్రస్థాయి ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే ఉన్నతాధికారుల ఆటలు సాగనివ్వం



● మహారాష్ట్రలో ఓ మహిళను సర్పంచిగా తిరిగి నియమిస్తూ సుప్రీంకోర్టు తీర్పు

దిల్లీ: పంచాయతీలలో ఎన్నికైన ప్రజాప్రతినిధుల పట్ల అధికారులు అనుచితంగా ప్రవర్తిస్తున్న ఘటనలు తమ దృష్టికి వస్తున్నాయని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్ ధర్మాసనం తెలిపింది. ముఖ్యంగా మహారాష్ట్రలో తరచూ ఈ ఘటనలు జరుగుతున్నాయని పేర్కొంది. క్షేత్రస్థాయిలో ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీసేందుకు ఉన్నతాధికారులు చేసే ప్రయత్నాలను అనుమతించబోమని స్పష్టం చేసింది. రాయ్‌గడ్ జిల్లా అయింగఢ్ గ్రామంలో కళావతి రాజేంద్ర అనే మహిళను సర్పంచిగా తిరిగి నియమిస్తూ ఈ వ్యాఖ్యలు చేసింది. ప్రజాప్రతినిధుల కింద విధులు నిర్వహించాల్సిన అధికారులు... ప్రజాస్వామ్య ప్రక్రియలను అపహాస్యం చేసేలా ప్రవర్తించరాదని హితవుపలికింది. 2021 ఫిబ్రవరిలో నిర్వహించిన పంచాయతీ ఎన్నికల్లో అయింగఢ్ సర్పంచిగా కళావతి రాజేంద్ర ఎన్నికయ్యారు. ఆమె తన పదవికి రాజీనామా చేసినప్పటికీ గత ఏడాది మార్చిలో దానిని ఉపసంహరించుకున్నారు. అయితే, కళావతి రాజీనామాకు అదే ఏడాది జూన్ 7న ఆమోదం తెలిపినట్లు ప్రకటించిన జిల్లా కలెక్టర్ ఆ వెంటనే కొత్త సర్పంచి ఎన్నికకు నోటిఫికేషన్ జారీ చేశారు. అర్చనా సచిన్ భోసలే సర్పంచిగా ఎన్నికయ్యారు. కళావతి హైకోర్టును ఆశ్రయించడంతో అర్చనా సచిన్ ఎన్నికను రద్దు చేస్తూ జనవరి 29న ఉత్తర్వులు వెలువడ్డాయి. కళావతి రాజీనామాను ఉపసంహరించుకున్నందున సర్పంచి పదవి ఖాళీ కాలేదని, ఖాళీగా లేని పదవికి నిర్వహించిన ఎన్నిక చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఇదే అభిప్రాయంతో ఏకీభవించిన సర్వోన్నత న్యాయస్థానం కళావతి రాజేంద్రను గ్రామ సర్పంచిగా తిరిగి నియమించింది.

### దివ్యాంగ ఖైదీల హక్కుల అమలు కోరుతూ పిటిషన్

● కేంద్రానికి సుప్రీంకోర్టు నోటీసు

దిల్లీ: దివ్యాంగులైన ఖైదీలకు ప్రత్యేక సదుపాయాలు కల్పించడంతో పాటు అంగవైకల్యం కలిగిన వ్యక్తుల హక్కుల చట్టం, 2016లో పేర్కొన్న అంశాలను అమలు చేయాలని కోరుతూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. సామాజిక కార్యకర్త సత్యన్ నరవూర్ దాఖలు చేసిన పిటిషన్‌ను విచారించిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాలతో కూడిన ధర్మాసనం నాలుగు వారాల్లోగా స్పందన తెలియజేయాల్సిందిగా కేంద్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా, గిరిజన హక్కుల కార్యకర్త స్టాన్ స్వామిల ఉదంతాలను పేర్కొంటూ ఖైదీలుగా ఉన్న దివ్యాంగుల ప్రత్యేక అవసరాలు తీర్చే దిశగా చట్టంలో మార్పులు చేయాలని ఈ సందర్భంగా పిటిషనర్ కోర్టును అభ్యర్థించారు.

## 13న ఉభయ సభలకు సెలవు

దిల్లీ: హోలీ నేపథ్యంలో ఈ నెల 13వ తేదీన లోక్‌సభ, రాజ్యసభలకు సెలవు ఇవ్వాలని సభా వ్యవహారాల కమిటీలు నిర్ణయించాయి. 14వ తేదీని గతంలోనే సెలవుగా నిర్ణయించగా.. తాజాగా 13వ తేదీనీ సెలవుగా ప్రకటించాయి. దీనికి బదులుగా ఈ నెల 29వ తేదీన సభను జరపాలని ఉభయ సభల కమిటీలు నిర్ణయించాయి. ఈ మేరకు ఉభయ సభల సెక్రటేరియట్‌లు బులెటిన్‌లను విడుదల చేశాయి.

## చైనాలో రోబోటిక్ గస్తీ కుక్కలు

బీజింగ్: చైనా ప్రజా భద్రత కోసం కృత్రిమ మేధను, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని విస్తృతంగా వినియోగిస్తోంది. ఇందులో భాగంగా రోబో గస్తీ కుక్కలను, మానవరహిత గస్తీ వాహనాలను ప్రవేశపెట్టింది. పట్టణ ప్రాంతాల్లో భద్రతను, పరిపాలనా సౌలభ్యాన్ని బలోపేతం చేసేందుకు బీజింగ్ ఎకనామిక్ టెక్నలాజికల్ డెవలప్‌మెంట్ ఏరియా(బీడీఏ) మానవ రహిత గస్తీ వాహనాలను, రోబోటిక్ గస్తీ కుక్కలను ప్రవేశపెట్టిందని అధికారిక ప్రకటన తెలియజేసింది. 18 లెవెల్-4 గస్తీ వాహనాలను, 15 అత్యాధునిక గస్తీ కార్లను, రెండు పారిశ్రామిక స్థాయి రోబోటిక్ శునకాలను ప్రవేశపెట్టినట్లు వివరించింది.

## మహారాష్ట్ర మటన్ షాపులకు మల్హార్ సర్టిఫికెట్

ముంబయి: పూర్తిగా హిందువులే నిర్వహించే మాంసపు దుకాణాలను ప్రోత్సహించే ఉద్దేశంతో మహారాష్ట్ర ప్రభుత్వం మటన్ షాపులకు మల్హార్ సర్టిఫికెట్ జారీచేసే పద్ధతిని ప్రవేశపెట్టింది. ఈ రకంగా మల్హార్ సర్టిఫికెట్ పొందిన దుకాణాలను 100 శాతం హిందువులే నిర్వహిస్తారని మహారాష్ట్ర మంత్రి నితేశ్ రాణే ప్రకటించారు. ఈ దుకాణాల్లో ఒకే వేటుతో వధించిన(ఝట్కా) వధ్య జంతువుల మాంసం విక్రయిస్తారు. ‘‘మహారాష్ట్రలో హిందూ సమాజం కోసం ఒక ముఖ్యమైన చర్య తీసుకున్నాం. మల్హార్ సర్టిఫికేషన్ డాట్ కామ్‌ను ప్రారంభించాం’’ అని రాణే తన సోషల్ మీడియా పోస్టులో పేర్కొన్నారు. ఈ సర్టిఫికెట్ లేని దుకాణాల నుంచి మాంసం వీలైనంత వరకూ కొనుగోలు చేయవద్దని ఆయన ప్రజలకు హితవు పలికారు. ఈ చర్య హిందూ యువతను ఆర్థికంగా బలోపేతం చేస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు.

## మస్క్‌కు మద్దతుగా టెస్లా కారు కొంటున్నా: ట్రంప్

ఇంటర్నెట్ డెస్క్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్‌ల మధ్య ఉన్న స్నేహం గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ట్రంప్ ఏర్పాటు చేసిన డోజ్ సారథిగా మస్క్ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఈ విభాగం సలహాలతో ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాల కారణంగా అగ్రరాజ్యంలో మస్క్‌పై వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ఇటీవల టెస్లాను బహిష్కరించాలంటూ అగ్రరాజ్యంలోని పలు ప్రాంతాల్లో నిరసనలు జరిగాయి. ఈ నేపథ్యంలోనే ట్రంప్ కీలక నిర్ణయం తీసుకున్నారు. మస్క్‌కు మద్దతుగా కొత్త టెస్లా కారును కొంటున్నట్లు ప్రకటించారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ‘ఎలాన్ మస్క్ మన దేశాన్ని గొప్పగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అందుకోసం అతను అద్భుతంగా పని చేస్తున్నారు. కానీ రాడికల్ లెఫ్ట్ భావజాలం కలిగిన వ్యక్తులు కావాలనే, కుట్రపూరితంగానే టెస్లాను బహిష్కరించాలని ప్రయత్నిస్తున్నారు. ఆయనకు మద్దతుగా నేను సరికొత్త టెస్లాను కొనుగోలు చేయనున్నా. అమెరికాను మళ్లీ గొప్పగా మార్చడంలో సహాయం చేస్తున్న అతడిని ఎందుకు శిక్షించాలి’ అని ట్రంప్ పేర్కొన్నారు. ఇక ఈ పోస్టుకు మస్క్ స్పందిస్తూ.. అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## మీ కార్లు, కలప, ఇంధనం ఏమీ వద్దు

కెనడాపై ట్రంప్ మండిపాటు

ఇంటర్నెట్ డెస్క్: అమెరికాలోని 3 రాష్ట్రాలకు సరఫరా చేస్తున్న విద్యుత్‌పై ఎగుమతి సుంకాలను 25శాతం పెంచుతున్నట్లు కెనడాలోని ఆంటారియో ప్రకటించింది. దీనిపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ‘ఆంటారియో అధినేత మా రాష్ట్రాలకు విద్యుత్‌పై ఎగుమతి సుంకాలను 25శాతం పెంచుతున్నట్లు ప్రకటించారు. ఇకపై మాకు మీ కార్లు, కలప, శక్తి, విద్యుత్తు, ఇంధనం ఏమీ అవసరం లేదు. ఈ విషయాన్ని మీరు త్వరలోనే తెలుసుకుంటారు’ అని ట్రంప్ హెచ్చరించారు. ప్రస్తుతం అమెరికాకు అత్యధిక ఇంధన ఎగుమతులు కెనడా నుంచే జరుగుతున్నాయి.

## పాక్ దౌత్యవేత్తను అడ్డుకున్న అమెరికా

ఇస్లామాబాద్: తుర్క్‌మెనిస్థాన్‌లో పాకిస్థాన్ దౌత్యాధికారిగా పనిచేస్తున్న అధికారిని అమెరికా తన భూభాగంలోకి అడుగుపెట్టనీయకుండా తిప్పి పంపింది. దౌత్యవేత్త కె.కె. వాగన్ వద్ద వీసాతో పాటు అవసరమైన అన్ని పత్రాలూ ఉన్నప్పటికీ అమెరికా ఈ చర్యకు పాల్పడటం చర్చనీయాంశమైంది. ఆయన ఇమ్మిగ్రేషన్‌పై అభ్యంతరాలున్న నేపథ్యంలో ఈ చర్య తీసుకున్నట్లు అమెరికా విదేశాంగ శాఖ అధికారులు ప్రకటించారు. లాస్‌ఏంజెలెస్‌లోకి వాగన్ ప్రవేశించిన వెంటనే ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆయన ఎక్కడి నుంచి వచ్చారో అక్కడికే తిప్పి పంపారు. దౌత్యవేత్త వ్యక్తిగత పని మీద అమెరికా వెళ్లినట్లు అధికారవర్గాలు ధ్రువీకరించాయి. వీసాల జారీకి సంబంధించి ఆయన చేసిన సిఫార్సులు వివాదాస్పదమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది.

## కారు కిటికీలో మెడ ఇరుక్కొని బాలుడి మృతి

కొత్త వాహనానికి పూజ చేస్తుండగా ఘటన

బలియా: కొత్తగా కొనుగోలు చేసిన కారు ఏడాదిన్నర బాలుడి పాలిట యమపాశమైంది. వాహనానికి పూజలు చేయిస్తున్న క్రమంలో కారులో ఉన్న బాలుడి మెడ కిటికీ అద్దాల్లో చిక్కుకొని మృత్యువాతపడ్డాడు. ఉత్తర్‌ప్రదేశ్‌లోని బలియా జిల్లాలో ఈ ఘటన చోటుచేసుకుంది. బాలుడి బంధువులు తెలిపిన వివరాల ప్రకారం.. చకియా గ్రామానికి చెందిన రోషన్ ఠాకుర్ కొత్తగా కొనుగోలు చేసిన కారుకు పూజ చేయించేందుకు కుటుంబ సమేతంగా చందాదిహ్ గ్రామంలోని ఒక ఆలయానికి వెళ్లారు. కుటుంబ సభ్యులు పూజా కార్యక్రమాల్లో తలమునకలై ఉండగా అతని కుమారుడు రేయాంశ్ కారు కిటికీ లోంచి బయట ఉన్న కోతిని చూస్తున్నాడు. ఇంతలో కారు స్టార్ట్ కావడంతో కిటికీ అద్దాలు వాటంతట అవే మూసుకుపోయాయి. దీంతో అద్దం మధ్యలో బాలుడి మెడ ఇరుక్కుపోయింది. అపస్మారకస్థితిలో ఉన్న రేయాంశ్‌ను స్థానిక ఆసుపత్రికి తరలించారు. పరీక్షించిన వైద్యులు చిన్నారి మృతిచెందినట్లు ధ్రువీకరించారు. ఈ ఘటనపై కుటుంబసభ్యుల నుంచి ఎలాంటి ఫిర్యాదు అందకపోయినా.. దర్యాప్తు చేపట్టినట్లు పోలీసులు వెల్లడించారు.

## తండ్రిపై కర్రలతో దాడి చేసిన కుమార్తెలు

● వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న కొద్ది రోజులకు వీడియో వైరల్



మురైనా: కన్న తండ్రిపైనే కుమార్తెలు అతి దారుణంగా కర్రలతో దాడి చేసిన వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారింది. కాగా కొద్ది రోజుల క్రితమే ఆ వ్యక్తి ఆత్మహత్య చేసుకోవడం గమనార్హం. మధ్యప్రదేశ్‌లోని మురైనాలో ఈ ఘటన వెలుగుచూసింది. అయితే వీడియో కొద్ది నెలల క్రితం రికార్డు చేసిందని భావిస్తున్నారు. వివరాల్లో వెళ్తే.. మురైనాకు చెందిన హరేంద్ర మౌర్య (53) ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్నారు. ఆయనకు ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు. మార్చి 1న ఆయన ఇద్దరు కుమార్తెలకు వివాహం జరిపించారు. అనంతరం కొద్ది రోజులకే తనకు విడాకులు కావాలని భార్య అతడిని కోరింది. దీంతో తీవ్రంగా మనస్తాపానికి గురైన హరేంద్ర మౌర్య మార్చి 8న ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. కేసు నమోదు చేసుకుని పోలీసులు దర్యాప్తు చేపడుతున్న నేపథ్యంలోనే కుమార్తెలు అతడిపై దాడి చేసిన వీడియో బయటకు వచ్చింది. ఫిబ్రవరి 1న తీసినట్లు ఉన్న ఆ వీడియోలో ఇందులో ఇద్దరు కుమార్తెలు కర్రలతో మౌర్యపై దాడి జరుపుతుండగా.. భార్య అతడి కాళ్లను పట్టుకుని నిలువరిస్తోంది. శవపరీక్ష నివేదికలో అతడిది హత్య, లేక ఆత్మహత్య అనే విషయం బయపడుతుందని, దీని ఆధారంగానే తగిన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## టార్పాలిన్ హిజాబ్ ధరించండి

● ముస్లిం పురుషులకు భాజపా నేత సలహా

అలీగఢ్: హోలీ సంబరాల్లో ఎలాంటి ఇబ్బందులూ ఎదురుకాకుండా నిరోధించేందుకు ముస్లిం పురుషులు టార్పాలిన్‌తో తయారుచేసిన హిజాబ్ ధరించాలని భాజపా నాయకుడు రఘురాజ్ సింగ్ సూచించారు. ఈసారి హోలీ పండగ రంజాన్ మాసపు రెండో పవిత్ర శుక్రవారం ఒకేసారి వచ్చాయి. ఉత్తరప్రదేశ్ ప్రభుత్వ కార్మిక, ఉపాధి శాఖ ఉన్నతస్థాయి సలహా సంఘానికి అధ్యక్షునిగా వ్యవహరిస్తున్న రఘురాజ్ సింగ్ మాట్లాడుతూ... ‘‘హోలీ సంబరాలు, శుక్రవారం ప్రార్థనలు ఒకేసారి జరగనున్న దరిమిలా పూర్తి ప్రభుత్వ యంత్రాంగం అప్రమత్తంగా ఉంది. అయితే కొందరికి అభ్యంతరాలున్నాయి’’ అన్నారు. అలాంటి అభ్యంతరాలున్నవారు (ముస్లిం) మహిళల మాదిరిగా హిజాబ్ ధరించాలని, మసీదులను టార్పాలిన్‌తో కప్పాలని, పురుషులు టార్పాలిన్‌తో చేసిన హిజాబ్ ధరించాలని సూచించారు. సనాతన ధర్మ విశ్వాసంలో భాగమైన హోలీ పండగ సత్యయుగం నుంచీ జరుపుకుంటున్నారనీ, రంగులు జల్లుకునేవారు నిర్దిష్ట దూరం నుంచి మాత్రమే అలా చేయాలని నిర్దేశించలేమని ఆయన అన్నారు.

## అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదు: కేంద్రం

ఇంటర్నెట్ డెస్క్: అమెరికాపై సుంకాల తగ్గింపునకు ఎలాంటి హామీ ఇవ్వలేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. ‘సుంకాల తగ్గింపు అంశంపై అమెరికాకు ఎలాంటి హామీ ఇవ్వలేదు. అమెరికా అధ్యక్షుడు పదే పదే లేవనెత్తుతున్న ఈ సమస్య పరిష్కారానికి సెప్టెంబరు వరకు సమయం కోరాం’ అని పార్లమెంటరీ ప్యానెల్‌కు ప్రభుత్వం వెల్లడించింది. భారత్, అమెరికా పరస్పర ప్రయోజనకర ద్వైపాక్షిక ఒప్పందాన్ని కుదుర్చుకునే దిశగా కృషి చేస్తున్నాయని, వెంటనే సుంకాలు సర్దుబాటు చేసుకునే బదులు దీర్ఘకాలిక వాణిజ్య సహకారంపై దృష్టి సారించాయని వాణిజ్యశాఖ కార్యదర్శి వెల్లడించారు.

(c) eenadu